24-12Pg1fR:Layout 1 12/24/22 12:37 AM Page 1

WWW.VAARTHA.COM
epaper.vaartha.com
: fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

PUBLISHED FROM SRIKAKULAM
VISAKHAPATNAM , RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

శ్రీకాకుళం
24-12-2022 శనివారం
సంపుటి : 28 సంచిక : 324,
పేజీలు : 16 వెల : 6.50

## కానిస్టేబుల్ అభ్యర్థుల వయో పరిమితి పెంపు

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబల్ అభ్యర్థులకు సీఎం తీపికబురు తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా కానిస్టేబుల్ భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అయితే ఈ ఉద్యోగాలకు వయో పరిమితిని పెంచాలంటూ ఆయా సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాయి. ఈ డిమాండ్లపై స్పందించిన సీఎం జగన్ కచ్చితంగా పోలీసు ఉద్యోగాలకు వయో పరిమితి పెంచుతామనిప్రకటించారు.అన్నట్లుగానే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం కానిస్టేబుల్ ఉద్యోగాలకు రెండేళ్ల వయోప రిమితిని పెంచింది.



శుక్రవారం సిక్కింలో లోయలో పడిన ఆర్మీ వాహనం

# లోయలో పడిన ఆర్మీ వాహనం

## సిక్కింలో దుర్ఘటన

2లో

### ముగ్గురు అధికారులు సహా 16 మంది జవాన్లు మృత్యువాత



## 'నవరస నటనా సార్వభౌమ'

# సత్యనారాయణ కన్నుమూత

### ఆరు దశాబ్దాలుగా తెలుగు చలనచిత్ర రంగంలో విశేష ఖ్యాతి

### 700 పైగా చిత్రాల్లో నటించిన విలక్షణ నటుడు

### నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

### ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ సిఎంకెసిఆర్

### ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, ఎపి సిఎం జగన్, చిరంజీవి, పవన్ ప్రభృతులు

**హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు కైకాల సత్యనారాయణ (87) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ..ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో శుక్రవారం తెల్లవారుజామున 4గంటలకు తుదిశ్వాస విడిచారు. కాగా కైకాల మృతితో చిత్రపరిశ్రమలో తీవ్రవిషాదం నెలకొంది. తెలంగాణ సిఎం కెసిఆర్‌తోపాటు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిరంజీవి, పవన్‌కల్యాణ్, వెంకటేష్, మోహన్‌బాబు, బ్రహ్మానందం,

≫2



హైదరాబాద్‌లో సత్యనారాయణ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న చిరంజీవి



# వైఎస్సార్సీకి చరమగీతం

## బొబ్బిలి సభలో చంద్రబాబు

**విజయనగరం (బొబ్బిలి):** వైఎస్సార్సీ పని అయిపోయింది,మహా ఉంటే మరో యేడాది అంతే. ముందస్తుగా ఎన్నికలకు వెళ్తే సైకో పోవడం ఖాయమని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. శుక్రవారం రాత్రి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహదారులు జనంతో నిండిపోయాయి. చంద్రబాబు అక్కడకు రాగానే పెద్ద ఎత్తున బాణాసంచాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజ లనుద్దేశించి ఆయన మాట్లాడారు. "రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న తీరును ప్రజలు గమనించాలన్నారు. బొబ్బిలి పులిల్లా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు

≫2

# తెలుగులోనే మనం మాట్లాడుకుందాం

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

### విజయవాడలో తెలుగుసభల వేడుకలు ఆరంభం

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక జీవన వ్యవహారాల్లో తెలుగువారు కచ్చితంగా తమ మాతృభాషలోనే మాట్లాడాలని భారతదేశ పూర్వపు ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేసారు. పరాయి భాషలపై అవగాహన అభ్యసనం అవసర మేగాని, స్వభాషను మరువకూడదన్నారు.తెలుగు భాషా,సాహిత్య పరిరక్షణను రచయితలు కనీస బాధ్యతగ స్వీకరించాలన్నారు.భాషా పరిరక్షణను ప్రజా ఉద్యమంగా చేట్టాలన్నారు.నేటి తరానికి తెలుగుభాషా మాధుర్యాన్ని అందించేందుకు నూతన మార్గాన్వేషణ జరగాలన్నారు.స్వభాషను రక్షించుకుందాం. స్వాభిమానం పెంచుకుందాం అనే నినాదంతో విజయవాడ రాజరాజనరేంద్ర(పిబి సిద్దార్థ) సభా ప్రాంగణంలో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభమయ్యాయి.ప్రపంచ తెలుగురచయితల సంఘం, కృష్ణాజిల్లా రచయితల సంఘం, తానా, ప్రపంచ సాహిత్యవేదిక, సిలికానంధ్ర, సిద్దార్థ అకాడమిల



ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రసంగిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

ఆధ్వర్యంలో 5వ ప్రపంచ తెలుగురచయితల మహాసభలు రెండు రోజులపాటు జరుగుతు న్నాయి. తెలుగుభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.దేశ విదేశాలనుంచి ఈ సభలకు భారీగా రచయిత(త్రు)లు తరలివచ్చారు. ఉభయ తెలుగురాష్ట్రాలతో సహా వివిధరాష్ట్రాలతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, దుబాయ్, ఫ్రాన్స్, సింగపూర్, బోట్స్‌వానా సహా పలుదేశాల సాహితీ ప్రముఖులు, భాషాభిమానులు సుమారు

≫2



# జనవరిలో స్టీల్‌ప్లాంట్ పనులు: సిఎం జగన్

**కడప, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో :** దశాబ్దాలుగా పెండింగ్‌లో రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి క్రిష్ణా జలాలను సీమకు తీసుకువచ్చిన ఘనత తమదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. గాలేరు నగరి, చిత్రావతి, గండికోట వంటి ప్రధాన ప్రాజెక్టులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ద్వార నిధులు కేటాయించి పనులు పూర్తి చేయడం వల్ల పూర్తి స్థాయి సామర్థ్యంతో ఇక్కడ నీటి నిల్వలు ఉన్నాయని పురుద్ఘాటించారు.మూడు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కడప,కమలాపురం నియోజకవర్గాల్లో

≫2

MARUTI SUZUKI ARENA

UPGRADE from 2 WHEELER to 4 WHEELER*
IT'S TIME TO DRIVE AWAY IN COMFORT




BIG SAVINGS ALTO ₹70 100* S-PRESSO ₹88 100* WAGONR ₹65 100* CELERIO ₹58 100* ALTO K10 ₹80 100*

GOLD COIN OFFER ^ADDITIONAL GOLD COIN OFFER UP TO ₹5 000

Scan to know more. SMART FINANCE AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION ▸ Pre-approved loans ▸ Multiple financiers ▸ Custom generated loans ▸ Loan status tracking

ALTO S-PRESSO WAGONR CELERIO ALTO K10

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange offer, 2 ka 4 offer and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. 2 ka 4 offer is applicable on Select models/ variants. ^Gold coin offer is valid on selected variants of Alto 800, S.Presso, WagonR, Celerio and Alto K10 value of coin may vary depending on variant. Gold coin offer is valid on booking and Invoicing done before 31st December 2022. **Terms & Conditions apply. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st December 2022.



శుక్రవారం హైదరాబాద్‌లో సత్యనారాయణ భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న పవన్ కళ్యాణ్



సత్యనారాయణ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

## సత్యనారాయణ కన్నుమూత

>> దర్శకుడు త్రివిక్రమ్‌తోపాటు పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి కైకాల కుటుంబానికి సానుభూతి తెలిపారు. అలాగే ప్రధాని మోదీ, తెలంగాణ గవర్నర్ తమిళిసై, ఏపి సిఎం జగన్‌లు సంతాపంప్రకటించారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలుపగా అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయని మంత్రి తలసాని శ్రీనివాస్ ప్రకటిం చారు. 60ఏళ్లపాటు చిత్రపరిశ్రమకు సేవలందించిన కైకాల సత్యనారాయణ కృష్ణాజిల్లా కౌతవరం గ్రామంలో 1935న జన్మించారు. గుడివాడ కాలేజీలో ఆయన గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. నటనపై ఉన్న ఆసక్తితో కాలేజీ రోజుల్లోనే ఆయన ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. పౌరాణికం, జానపదం, కమర్షియల్, ఇలా ఎన్నో చిత్రాల్లో హీరో, విలన్‌గా ఆయన కనిపించారు. మొత్తం 777 సినిమాల్లో నటించారు. ఎన్టీఆర్, ఎఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబుతోపాటు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ తదితరుల చిత్రాల్లోనూ కీలక పాత్రల్లో సత్యనారాయణ నటించారు. యమధర్మరాజు, దుర్యోధనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, భరతుడు, రావణాసురుడు,ఘటోత్కచుడి పాత్రల్లో మెప్పించారు. ఒకదశలో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత పౌరాణిక చిత్రాల్లో రాణించిన ఏకైక నటుడిగా గుర్తింపు పొందారు. హీరో, విలన్, కమెడియన్, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అన్నిరకాల ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. చివరిసారిగా బాలకృష్ణ హీరోగా నటించిన ఎన్టీఆర్ జీవితచరిత్ర "మహానటుడు "చిత్రంలో వెండి తెరపై కనిపిం చారు. 1994లోబంగారు కుటుంబంచిత్రంలో అద్భుతనటకు గానూ కైకాలకు నందిపురస్కారంలభించింది. 2011లో రఘుపతివెంకయ్య పురస్కారం అందుకున్నారు.1996లో టిడిపినుంచి మచిలీపట్నం ఎంపీగానూ గెలుపొందారు.

**కైకాల మృతి బాధాకరం: సిఎం కెసిఆర్**

నటదిగ్గజం కైకాల సత్యనారాయణ పార్థివదేహానికి తెలంగాణ సిఎం కెసిఆర్ నివాళ్లు అర్పించారు. శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని కైకాల నివాసానికి వెళ్లిన కెసిఆర్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ "కైకాల సత్యనారాయణ విలక్షణమైన నటుడు.ఎలాంటి పాత్రలో నైనా జీవించి, హీరోలకు సమానంగా పేరు తెచ్చుకున్నారు. ఆయన ఎంపీగా ఉన్నరోజుల్లో ..ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం ఉంది. తెలుగు చలన చిత్రపరిశ్రమ ఓ దిగ్గజాన్ని కోల్పోయింది.ఆయనకు సమానమైన నటులు ఈతరంలో ఎవరూ లేరు. కైకాల మృతి చాలా బాధాకరం. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియ జేస్తున్నాం "అని కెసిఆర్ అన్నారు.

**కైకాల భౌతిక కాయం వద్ద కన్నీరు పెట్టిన చిరంజీవి ..**

సత్యనారాయణ పార్థివ దేహం చూసి నటుడు చిరంజీవి కన్నీరు పెట్టుకున్నారు. కైకాల కుటుంబసభ్యులను ఓదార్చి అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఈరోజు తెలుగు చిత్రపరిశ్రమ ఒక మహానటుడుని కోల్పో యింది. మాకు సంబం ధించిన వరకు ఆయన మా కుటుంబ సభ్యుడు. మాకుటుంబం పెద్ద. నన్ను తమ్ముడు అంటూ ఆప్యాయంగా పిలిచే ఒక అన్నయ్యను కోల్పోయినట్లు భావి స్తున్నా. వ్యక్తిగతంగా ఆయన చూపించే ప్రేమను మరిచిపోలేను. ఆయన పుట్టినరోజుకు వీలున్నప్పుడల్లా ఇంటికి వెళ్లి కలిసేవాడిని. ఆయన ఆశీస్సులు తీసుకునేవాడిని. ఆయన్ని దూరం చేసుకోవడం దురదృష్టకరం ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా" అని చిరంజీవి తెలిపారు.

## లోయలో పడిన ఆర్మీ వాహనం

**గ్యాంగ్‌టక్, డిసెంబరు 23:** సైనిక సిబ్బందితో వెళుతున్న ఓ ట్రక్కు మలుపు తిరుగుతుండగా అదుపు తప్పి భారీ లోతైన లోయలో పడిపోయింది. శుక్రవారం ఉత్తర సిక్కింలోని జెమా వద్ద ఈ ప్రమాదంలో 16 మంది సైనిక సిబ్బంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో ముగ్గురు జూనియర్ కమిషన్డ్ అధికారులు, 13 మంది సైనికులు మరణించారని, గాయపడిన నలుగురు సైనికులను విమానం ద్వారా ఆసుపత్రికి తరలించారని రక్షణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ప్రమాదానికి గురైన ఈ ట్రక్కు.. కాన్వాయ్‌గా వెళ్తున్న మూడు వాహనాల్లో ఒకటని, ఈ కాన్వాయ్ శుక్రవారం ఉదయం చట్టెన్ నుంచి తంగు వెళుతుండగా లాచెన్ నుంచి 15 కి.మీ.దూరంలో ఉన్న జెమా వద్ద ఉదయం 8 గంటలకు ఓ ట్రక్కు తక్కువ స్థలంలో మలుపు తిరుగుతుండగా అదుపు తప్పి లోయలో పడిపోయింది. సరిహద్దు పోస్టుల వద్దకు వెళుతున్న ఈ సైనిక వాహనంలో 20 మంది సైనిక సిబ్బంది ఉన్నారు. ప్రమాద స్థలం నుంచి మొత్తం 16 మంది సైనికుల మృతదేహాలను వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురు సైనికుల పరిస్థితి ఎలా ఉందో తెలియరాలేదు. 16మంది సైనికుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గ్యాంగ్‌టక్‌లోని ప్రభుత్వ ఎస్‌టిఎన్‌ఎం ఆస్పత్రికితరలించారు. అనంతరం ఆ సైనికుల మృతదేహాలను సైన్యానికి అప్పగిస్తారు. మృతి చెందిన సైనికులు ఏ రెజిమెంట్‌కు చెందినవారో గుర్తించాల్సి ఉంది.

## జనవరిలో స్టీల్‌ప్లాంట్ పనులు

>> సిఎం జగన్ పర్యటించారు. పెద్దదర్గా సందర్శించిన అనంతరం కమలాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ ప్రాజెక్టు పనులను పూర్తిగా విస్మరించారని, తాను ముఖ్యమంత్రి అయ్యాక వేల కోట్ల రూపాయలను వెచ్చించి పెండింగ్ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. చంద్రబాబునాయుడు ఈ పార్టీ కాకపోతే మరొక పార్టీ ఈ రాష్ట్రం కాకపోతే వేరొక రాష్ట్రం, ఆపార్టీ కాకపోతే మరో పార్టీ అని ఆయన దత్తపుత్రుడురూగా ఈ భార్య కాకపోతే మరో భార్య అని నేస్తున్నారు అనుకొని ఘాటు వ్యాఖ్యలుచేశారు. నాది ఇదే రాష్ట్రం అయిదు కోట్ల మంది ప్రజలే నా కుటుంబం తప్పా వేరే ఆలోచన లేదని ప్రజలనే నమ్ముకున్నానని సిఎం తెలిపారు. సీమకు వెన్నుముక అయిన స్టీల్ ప్లాంటు పనులు జనవరి నెలలో ప్రారంభమవుతాయన్నారు. జిందాల్ కంపెనీ భాగస్వామ్యంతో 8,800 కోట్ల రూపాయలతో వచ్చే నెల ఆఖరులో పనులు ప్రారంభిస్తారని తెలిపారు. అదే విధంగా కొప్పర్తి పారిశ్రామికవాడలో నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ పార్కు పూర్తి అయితే రెండు లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత ఇతర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఇప్పటి వరకు 1,79 వేల కోట్లకు పైబడి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. 550 కోట్ల రూపాయలతో బ్రహ్మం సాగర్ లైనింగ్ పనులు, గండికోట ప్రాజెక్టుకు మరో 600 కోట్లు ఖర్చు చేసి పనులు చేసి 27 టిఎంసిల నీటిని నిల్వ చేశామన్నారు. అదేవిధంగా చిత్రావతిని పూర్తి చేసి 10 టిఎంసిల నీటిని నిల్వ చేశామని బ్రహ్మం సాగర్ ద్వారా కొప్పర్తి పారిశ్రామిక వాడకు నీటి సరఫరా చేస్తామన్నారు. కృష్ణ పట్నం పోర్టు నుంచి రైల్వే లైను పనులు ప్రారంభమయ్యాయని 900 కోట్లతో కమలాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామన్నారు. చెన్నూరు చెక్కెర ఫ్యాక్టరీ కార్మికులకు జీతాలు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఇన్‌ఛార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్, కలెక్టర్ విజయ రామరాజు ఎం.పి. అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రఘురామిరెడ్డి, జడ్పి చైర్మన్ అమర్‌నాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు, ఆర్టీసి చైర్మన్ మల్లికార్జున రెడ్డి,

# తెలుగులోనే మనం మాట్లాడుకుందాం

>>1500ల మంది ఈ సభలకు తరలివచ్చారు. ఇప్పటికి నాలుగుపర్యాయాలు ఈ మహాసభలు జరిగాయి. నాలుగేళ్ళకు ఒక సారి జరిగే ఈ సభల పరంపరంలో అయిదవ మహాసభను ఆదికవి నన్నయ్య తదితర తెలుగు భాషా సౌగంధికను తమ రచనలతో చిరంజీవత్వం కలిగించిన మహాభావులను స్మరించుకుంటూ,నివాళులర్పిస్తూ ఈ వేడుకలు ఆరంభమైనాయి. భారతదేశ పూర్వపు ఉపరాష్ట్రపతి డాక్టర్ ముప్పవరపు వెంకయ్యానాయుడు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. సభలో ఆయన ఈమని శివనాగిరెడ్డి రచించిన పుస్తకాన్ని ,సిలికానంధ్రవారి ఏకోటి మాటల కోట, రాజరాజ నరేంద్ర " గ్రంధాలను ఆవిష్కరిం చారు,ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలుగువారు తమ భాషను మరిచి పోవడం మంచిది కాదన్నారు.మనం ఇంట్లో మాట్లా డుకునే సమయంలో ఇంగ్లీషు పిలుపులు,పదజాలం వినియోగించడం అంత సంస్కారంతో కూడిన అంశం కాదన్నారు.అమ్మ,నాన్న అన్న పిలుపుతో పాటు మన జీవనవిధానంలో తెలుగే నిత్య విని యోగంలో ఉండాలన్నారు.నూతన సాంకేతికంశాలకు అనుగుణంగా తెలుగులో సంస్కరణలు ఉండటంతో పాటు ఉన్నత విద్యావిధానంలో మాతృ భాషను వినియోగించడం అత్యంత అవశ్యక మన్నారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో మాతృభాషను వినియోగించే దిశలో అడుగులు వేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ కృషిని ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించారు.శ్వాస ఎంత ముఖ్యమో భాష కుడా అంతేనన్నారు.ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవా లన్నారు. మాతృభాష కళ్ళులాంటిది,పరభాష కళ్ళజోడు లాంటిదన్నారు.కళ్ళుంటేనే కళ్ళఅదాందలె ఉపయోగపడతాయన్నారు.మాతృభాషలో పట్టు ఉంటే ఇతర భాషలపై అధ్యయనం,అవగాహన శక్తి పెరుగుతుందన్నారు,తాను ప్రారంభంలో పర భాషల పట్ల అంత మక్కువ చూపలేద న్నారు. రాజకీయాల్లో భాగంగా కేంద్రస్థాయిలోకి వెళ్ళినప్పుడు హిందీ,ఆంగ్లంపై పట్టుసాధించనట్లు తెలిపారు. యితే తనకు మాతృభాష మమకారం అధికమన్నారు.ఏ భాషలోనైనా వాగ్ధాటి పెరగాలంటే అందుకు మాతృభాష ఊతంగా నిలుస్తోందన్నారు. పరిపాలనా వ్యవస్థ మాతృభాషలోనే జరగాలన్నారు. న్యాయవ్యవస్థలోను తీర్పులు, వాదనలు తెలుగులోనే జరగాలన్నారు.ఇందుకు వీలు చర్యలు తీసుకోవాలన్నారు.తన ఈ ఆకాంక్షను వెల్లడి చేసినప్పుడు ఒక న్యాయవాది అలా జరిగితే న్యాయం,చట్టం గురించి అం దరికి తెలుస్తుందని వాదిం చారు. మాతృభాష పట్ల చైతన్యం కలిగించే దిశలో ప్రతి ఒక్కరు శ్రమించాలన్నారు.ఇప్పుడంటే పత్రికలు,ప్రసార మాధ్యమాలు ఉన్నాయన్నారు. గతంలో రచనల ద్వారానే మాతృభాషా చైతన్యం ఉండేదన్నారు.11వ శతాబ్దం నుంచి తెలుగు సాంస్కృతిక సంపద వెల్లివిరిసిందన్నారు. తాను ఉదయాన్నే లేచి అన్నమాచార్య కీర్తనలు,ఘంటశాల పాటు వింటానన్నారు.మాతృభాషలో విద్యాభ్యాసం మంచిదన్నారు.మన సుప్రీం కోర్టు జస్టిస్‌గా పనిచేసిన నూతలపాటి వెంకట రమణ మాతృ భాషలోనే చదువుకున్నారన్నారు. ఎఆకులందున అణగిమణిగీ,కవిత కోకిల పలుకవలెనోయ్' అన్న గురజాత దేశభక్తిగీతంలోని పంక్తులు రచయితులకు స్ఫూర్తి కావాలన్నారు.తానా ప్రపంచ సాహిత్యవేదిక అధ్యక్షులు తోట కూర ప్రసాద్ మాట్లాడుతూ ఆంగ్లం నేర్చుకుంటేనే ఉద్యోగాలు వస్తాయనే భావన సరికాదన్నారు.మాతృభాషలోనే ఈ దేశంలోనైనా ప్రాథమిక విద్య కొనసాగుతుందన్నారు. ఫ్రాన్స్ తెలుగు ఆచార్యులు తెలుగుభాషపై బుర్రకథలపై పరిశోధన సందర్భంగా పరిచయం ఏర్పడిందని తెలిపారు,తరువాత ఫ్రాన్స్ తెలుగు నిఘంటువును రూపొందించే అవకాశం వచ్చిందన్నారు.యూరప్ దేశాల్లో అక్కడి మాతృభాషలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభ సభలో స్వాగత ప్రసంగాన్ని గుత్తికొండ సుబ్బారావు చేసారు. లక్ష్య ప్రస్తావనను జీవీ పూర్ణచంద్ చేసారు.పద్మశ్రీ ఆచార్య కొలకనూరి ఇనాక్ భాషా మాధుర్యాన్ని వివరించారు. తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, సిద్దార్ధ అకాడమీ అధ్యక్షులు చదలవాడ నాగేశ్వరరావు, సింగపూర్ తెలుగు సంఘానికి చెందిన రాధిక మంగిపూడి,బోట్సు వానకు చెందిన డాక్టర్ శ్రీవల్లి శ్రీకాంత్ తదితరులు ప్రసంగించారు.సభలో ముఖ్య అతిధి వెంకయ్య నాయుడిని నిర్వహకులు ఘనంగా సత్కరించారు. ఆయనకు మహాసభల సందర్భంగా జ్ఞాపికను అందించారు.సబకు అనుసరణగా అంతర్జాలంలో తెలుగుభాషపై సదస్సును కూచిబొట్ల ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు.విద్యాసాగర్ అనిసింగరాజు(అమెరికా),ఆచార్య గుడివాడ వెంకట్,ఎస్‌వి సూర్యప్రకాశరావు, పెద్ది సాంబశివరావు, రహామానుద్దిన్ షేక్,జాడ సీతాపతిరావు, 64కళలు.కామ్ కళాసాగర్ తదితరులు పాల్గొన్నారు.అంతర్జాలంలో తెలుగుభాషాభ్యున్నతికి ఉపకరించే రీతిలో సాంకేతిక పెరగాలని సభలో పాల్గొన్న వారంతా అభిప్రాయపడ్డారు,అనుసరణగా మహామహోపాధ్యాయ ప్రాచార్య శలాక రఘునాధశర్మ ముఖ్యఅతిదిగా పాల్గొన్న కుదరాట-కొత్తవెలుగు అద్భుతావధానం జరిగింది. డాక్టర్ రాంభట్ల పార్వతీశర్మ,తాతా సందీప్‌శర్మ, గన్నవరం లలితాదిత్య, నల్లాన్ చక్రవర్తుల సాహిత్, ఉప్పలధడియం భరత్‌శర్మ యువావధాలు ఈ సాహిత్య కళలో పాల్గొన్నారు.కుదురాటగండ డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నడిపించారు,వాగ్గేయ్యకార వైభవంపై మోదుమూడి సుధాకర్ కీలక ప్రసంగం చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బుర్రా సాయి మాధవ్ పాల్గొన్నారు.మహాసభల తొలిరోజు కార్యక్రమంలో కె.నేక్షిత(చిత్తూరు) భరత నాట్యప్రదర్శన, మాస్ట్రో గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజల్స్‌గానం కార్యక్రమం జరిగింది. ఇరువెంటి వెంకటేశ్వరశర్మ, కేశిరాజు కృష్ణ, పులి జమున, కుసుమ ఉప్పలపాటి,కొరుప్రోలు మాధవరావు,వలభాపురం జనార్దన్, గుడిపూడి రాధికారాణి, ఆకుండి శైలజ, షేక్ గయాజభాషా, గోలి విజయ, ఎంఎస్ శాంతికృష్ణ, గడ్డం శ్యామల, డాక్టర్ రమణ యశస్వి తదితరులు గజల్స్ గానం చేసారు.తొలి రోజు సభలకు నమోదు చేసుకున్న ప్రతినిధులకు మించి భాషాభిమానులు హాజరయ్యారు.



వెంకయ్యనాయుడిని సన్మానిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులు

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:23/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 325852
2nd Prize Rs.7000/- 58766
3rd Prize Rs.3500/-
10285 16417 20820 27701 31306
54419 64031 70393 90459 98621
4th Prize Rs.200/-
2161 4735 5049 5611 5700 6639 7777
9452 9467 9917
5th Prize Rs.100/-
0548 1063 3402 3471 4656 6245 7286
8501 8713 9043
6th Prize Rs.50/-
0026 1201 2966 4355 5748 6922 8906
0070 1326 2995 4485 5824 6969 8954
0212 1389 3035 4623 5837 7033 9163
0213 1790 3053 4890 6009 7079 9167
0342 2017 3069 4949 6121 7323 9244
0402 2077 3212 4982 6209 7478 9325
0410 2378 3282 5006 6337 7950 9536
0413 2473 3378 5057 6373 8055 9628
0452 2474 3446 5089 6406 8385 9734
0523 2488 3561 5185 6492 8419 9774
0576 2591 3635 5232 6518 8440
0650 2657 3837 5258 6521 8494
0911 2688 4142 5310 6771 8637
1038 2855 4230 5452 6880 8824
1046 2909 4236 5732 6920 8888

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 594938
2nd Prize Rs.7000/- 76648
3rd Prize Rs.3500/-
03423 06205 06989 28224 41729
51434 73796 77657 97175 98252
4th Prize Rs.200/-
0891 3739 4402 5452 5854 7597 8264
9011 9179 9924
5th Prize Rs.100/-
0092 0764 1182 1509 1885 2994 3695
5783 8347 8990
6th Prize Rs.50/-
0010 1243 3172 4289 6396 7426 8908
0090 1394 3194 4545 6489 7563 9096
0204 1460 3396 4561 6531 7619 9105
0205 1528 3538 4817 6619 7757 9215
0468 1585 3624 4827 6735 7911 9524
0536 1735 3656 4855 6736 8067 9662
0549 1751 3772 5114 6755 8205 9744
0728 1875 4003 5486 6790 8324 9842
0739 1931 4007 5615 6892 8330 9978
0798 2034 4023 5678 6930 8411 9985
0828 2093 4032 5835 7089 8475
0913 2459 4100 5869 7103 8487
0996 2603 4193 6091 7123 8632
1142 2677 4220 6329 7152 8736
1219 3149 4271 6368 7230 8884

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:23/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 193167
2nd Prize Rs.7000/- 55615
3rd Prize Rs.3500/-
23141 24800 30174 38796 45762
48416 70183 72269 72564 87029
4th Prize Rs.200/-
0363 2891 3555 4596 5116 6443 6590
7789 9064 9139
5th Prize Rs.100/-
1015 1367 1532 2805 3651 3901 7601
8984 9095 9491
6th Prize Rs.50/-
0098 1412 2565 5179 6665 7291 8428
0133 1595 2849 5294 6680 7319 8495
0139 1620 3135 5365 6764 7487 8511
0281 1647 3397 5443 6776 7519 8536
0479 1686 3463 5457 6781 7521 8912
0548 2005 3714 5494 6848 7594 8999
0722 2187 3715 5554 6878 7647 9053
0887 2192 4336 5556 6925 7697 9056
0919 2194 4436 5855 7013 7949 9192
0947 2233 4456 5996 7166 8221 9418
0981 2256 4467 6024 7198 8258
1047 2270 4644 6066 7212 8260
1216 2318 4726 6089 7221 8346
1344 2441 4772 6193 7233 8368
1357 2558 5003 6512 7267 8399

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 967154
2nd Prize Rs.7000/- 03694
3rd Prize Rs.3500/-
13541 17244 17956 40535 64734
83021 91049 92711 97073 99147
4th Prize Rs.200/-
0105 1305 3110 4790 6527 6718 7586
8384 9333 9407
5th Prize Rs.100/-
0291 2196 2594 2684 5305 5493 6363
7796 8930 9507
6th Prize Rs.50/-
0019 1526 2671 3573 5414 7569 8724
0049 1744 2698 3781 5434 7628 8805
0151 1803 2699 3816 5601 7697 8810
0159 1809 2717 4113 5826 7882 8882
0283 1964 2723 4358 5829 7953 9029
0744 2033 2765 4515 6344 7976 9246
0825 2061 2881 4605 6467 8009 9584
0846 2067 2916 4623 6639 8420 9921
0871 2164 3078 4632 6807 8433 9925
0971 2265 3118 4670 6939 8440 9929
1114 2310 3221 4696 7099 8573
1137 2397 3239 4751 7243 8583
1150 2400 3245 4766 7287 8591
1206 2616 3411 4767 7350 8661
1380 2635 3537 5263 7417 8717

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:23/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 383945
2nd Prize Rs.7000/- 52475
3rd Prize Rs.3500/-
14109 15533 22017 31345 39438
56555 63985 65691 76493 86871
4th Prize Rs.200/-
1048 2238 3112 3895 4939 5215 8170
8331 8378 8819
5th Prize Rs.100/-
1073 3151 3409 5980 6058 7662 7975
8065 8390 9061
6th Prize Rs.50/-
0259 1646 3481 4372 6090 7506 8610
0396 1706 3502 4380 6235 7530 8719
0412 1773 3515 4415 6273 7653 9249
0605 1793 3516 4452 6354 7691 9448
0796 1961 3547 4876 6410 7776 9622
0952 1985 3580 4971 6422 7790 9642
0959 2021 3638 5024 6503 7922 9745
0979 2357 3715 5029 6568 8059 9903
0981 2668 3744 5155 6933 8178 9933
1011 2739 3897 5297 7032 8269 9986
1081 2939 4113 5328 7095 8384
1205 3033 4128 5406 7110 8417
1286 3044 4186 5429 7277 8433
1343 3095 4199 5568 7292 8485
1379 3288 4349 5826 7462 8561

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 829823
2nd Prize Rs.7000/- 74570
3rd Prize Rs.3500/-
04145 08660 08738 08940 12532
37749 55192 57628 85810 88252
4th Prize Rs.200/-
0962 1038 1779 5506 6247 6419 7127
8781 9461 9605
5th Prize Rs.100/-
0080 0426 0456 0986 1666 4031 4264
5135 6512 9677
6th Prize Rs.50/-
0094 1552 2606 4246 5617 7118 8687
0186 1630 2607 4260 5666 7174 8718
0303 1847 2784 4275 5696 7238 8824
0486 1856 2979 4310 5707 7268 9197
0505 1890 2995 4527 5709 7314 9318
0546 1917 3054 4596 5734 7456 9356
0571 1943 3117 4600 5745 7683 9400
0768 1949 3147 4905 5751 7912 9579
0926 2008 3177 4938 6122 7962 9653
1158 2016 3295 4961 6212 7982 9906
1177 2246 3404 4992 6283 8183
1203 2266 3488 5112 6338 8201
1377 2360 3618 5160 6354 8204
1488 2371 3858 5292 6366 8246
1520 2454 4038 5510 6703 8262

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:23/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 489421
2nd Prize Rs.7000/- 59092
3rd Prize Rs.3500/-
00352 04829 21332 30852 44690
57122 76466 83785 84704 85764
4th Prize Rs.200/-
0686 2141 3507 4415 5642 5667 5900
6367 8911 9050
5th Prize Rs.100/-
1140 1349 4012 4951 5222 6073 6882
8006 8099 9078
6th Prize Rs.50/-
0030 1700 3224 4563 5927 7024 9142
0135 1735 3232 4732 5986 7362 9163
0278 1895 3263 4762 6061 7456 9266
0329 1963 3342 4971 6192 7521 9269
0332 2049 3448 4976 6203 7633 9321
0407 2287 3465 5022 6227 7713 9444
0569 2395 3586 5059 6228 7905 9480
0858 2402 3615 5093 6244 7980 9531
0945 2405 3811 5112 6477 8191 9646
1044 2413 3813 5191 6590 8479 9932
1092 2558 3984 5279 6661 8670
1198 2569 4010 5429 6667 8733
1200 2935 4071 5610 6852 8799
1237 3203 4299 5639 6943 8873
1566 3213 4425 5683 6975 9138

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 543343
2nd Prize Rs.7000/- 28402
3rd Prize Rs.3500/-
02995 14270 24989 31348 48948
61364 61458 90411 92922 98247
4th Prize Rs.200/-
1074 2869 3574 4403 4910 5402 7012
8187 8522 9577
5th Prize Rs.100/-
0460 0623 1298 2171 3511 5026 5736
8540 9174 9944
6th Prize Rs.50/-
0053 1688 2566 4298 6312 8139 9512
0145 1825 2704 4312 6460 8378 9514
0205 1887 2888 4404 6538 8425 9552
0388 2057 2954 4491 6581 8598 9560
0390 2159 3142 4617 6778 8645 9614
0488 2162 3222 4844 6833 8688 9658
0757 2182 3259 5058 6998 8762 9675
0865 2194 3394 5063 7080 8898 9704
1025 2195 3467 5145 7281 8984 9797
1054 2258 3702 5285 7317 8987 9941
1277 2294 3737 5734 7576 9097
1355 2354 3777 5899 7856 9223
1502 2414 3959 5922 7911 9338
1539 2437 4006 5977 7926 9395
1676 2513 4237 6219 8071 9424

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:23/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 572602
2nd Prize Rs.7000/- 34131
3rd Prize Rs.3500/-
13266 16077 25040 53102 57488
63624 72461 75924 88102 90151
4th Prize Rs.200/-
0614 2734 4369 4861 5215 5485 5829
8291 8510 9326
5th Prize Rs.100/-
0828 1145 2035 2237 2290 4584 6036
6301 6580 7957
6th Prize Rs.50/-
0301 1538 3056 4302 5582 7275 8946
0404 1572 3077 4333 6050 7277 8982
0530 1755 3109 4420 6229 7354 9082
0546 1876 3333 4476 6262 7450 9103
0601 1923 3367 4522 6408 7546 9236
0604 1992 3541 4544 6419 7718 9367
0733 2023 3566 4652 6542 7750 9459
0795 2088 3721 5026 6606 7893 9896
0886 2194 3776 5141 6835 8031 9904
0952 2297 3810 5186 6903 8122 9958
1087 2543 3848 5199 6965 8285
1227 2659 4095 5224 7018 8286
1314 2879 4145 5246 7147 8601
1414 2898 4146 5497 7160 8613
1434 2975 4167 5555 7264 8704

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 937704
2nd Prize Rs.7000/- 67516
3rd Prize Rs.3500/-
06286 12878 21594 44337 49001
59824 65854 77703 80074 80837
4th Prize Rs.200/-
0754 1887 3010 3577 4064 4509 6029
7763 8410 9679
5th Prize Rs.100/-
1482 1805 2393 2781 3258 3380 4104
5451 7492 7745
6th Prize Rs.50/-
0029 1921 3160 4892 6242 7835 9019
0207 1950 3206 4909 6304 7887 9100
0241 1984 3317 4984 6372 8028 9206
0302 2092 3625 5073 6758 8182 9208
0426 2222 3664 5074 7160 8219 9286
0446 2252 3696 5078 7201 8241 9350
0448 2370 3828 5091 7282 8318 9549
0489 2415 3963 5141 7435 8449 9702
0797 2524 3965 5179 7489 8451 9811
0933 2629 4065 5247 7649 8548 9885
0941 2685 4110 5281 7685 8655
1090 2710 4277 5387 7709 8669
1650 2782 4495 5703 7768 8727
1709 2835 4796 5824 7792 8744
1779 3096 4838 6090 7794 8949

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:23/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 546144
2nd Prize Rs.7000/- 79449
3rd Prize Rs.3500/-
13349 24414 35676 46824 57997
68543 79747 81125 81327 92244
4th Prize Rs.200/-
0124 0174 2398 3243 3602 4382 6103
8397 8906 9663
5th Prize Rs.100/-
0677 1373 3132 3428 4407 5448 6109
6613 8904 9342
6th Prize Rs.50/-
0164 1118 3547 5482 6728 7822 9144
0215 1279 3686 5526 6858 7893 9221
0283 1296 3748 5605 7148 7958 9288
0321 1308 3822 5618 7173 7964 9314
0387 1343 3925 5647 7259 8069 9331
0437 1349 3980 5699 7272 8210 9332
0440 1560 4032 5863 7416 8287 9406
0473 1902 4340 5875 7516 8471 9603
0539 1943 4389 5967 7546 8684 9609
0793 2083 4712 6054 7562 8693 9727
0795 2201 4793 6058 7592 8719
0871 2643 4866 6441 7632 8745
0990 2777 4941 6642 7674 8790
1056 3022 5252 6706 7740 8868
1069 3424 5289 6707 7780 8999

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 745298
2nd Prize Rs.7000/- 56893
3rd Prize Rs.3500/-
12377 23207 23977 34819 45571
56474 67637 78221 89738 91165
4th Prize Rs.200/-
0278 2733 3267 3572 3638 5516 5994
6693 9117 9776
5th Prize Rs.100/-
0634 0823 0998 1343 1679 1714 3763
5993 8010 8988
6th Prize Rs.50/-
0033 1167 3108 5378 6319 7725 8734
0049 1181 3254 5382 6463 7750 9153
0069 1251 3324 5419 6530 7763 9202
0188 1643 3374 5529 6704 7779 9327
0191 1784 3447 5603 6764 7851 9439
0364 1793 3971 5663 6803 7882 9621
0387 1911 3978 5679 7135 7941 9709
0404 1962 4075 5825 7148 8161 9777
0491 2023 4403 5848 7280 8245 9793
0514 2153 4502 5952 7323 8329 9849
0832 2205 4549 6002 7340 8376
0902 2257 4668 6095 7447 8414
0919 2498 4814 6158 7548 8526
0999 2656 4896 6185 7595 8584
1127 3105 4924 6318 7613 8683



శుక్రవారం బొబ్బిలిలో జరిగిన చంద్రబాబు రోడ్‌షోకు అసంఖ్యాకంగా హాజరైన ప్రజలు

## వైఎస్సార్సీకి చరమగీతం

>>లేవు, ఉపాధి లేదు. ఈ పరిస్థితిలో పిల్లల భవిష్యత్తు కాపాడుకోవాల్సి న బాధ్యత మీపైనే ఉంది" అని చంద్రబాబు పేర్కొ న్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమవు తోందని విమర్శించారు. అవినీతి మంత్రులపై చర్య లు తీసుకునే దమ్ము జగన్‌కు లేదని ఎద్దేవా చేశా రు.ప్రజలను దోచుకోవడమే ధ్యేయంగా వైకాపా ప్ర జాప్రతినిధులు పనిచేస్తున్నారన్నారు. సంక్షేమ పథ కాల పేరుతో పదిరూపాయలు ఇచ్చి వందరూపా యలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. ఉత్త రాంధ్రలో ఒక్కప్రాజెక్ట్‌నూ పూర్తి చేయలేక పోయారన్నారు.తాను సంపదను సృష్టించి పేదవారికి ఖర్చు పెడతానని తెలిపారు. జగన్ భస్మాసురుడు లాంటివాడని, ఆయనకు అధికారం కట్టబెట్టడంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ లేదని, కేసులు, అరెస్టులో ప్రజలను భయపెడుతున్నారన్నారు. 40 ఏళ్ల రాజకీయాల్లో ఇలాంటి దుర్మార్గుడైన ముఖ్య మంత్రిని చూడలేదని పేర్కొన్నారు. విశాఖపట్నం రాజధాని ప్రతిపాదన లేదని సుప్రీంకోర్టులో చెప్పారని, విశాఖపై జగన్‌కు ప్రేమలేదని, అక్కడి ఆస్తులపైనే ప్రేమంతా అని విమర్శించారు. రాజధాని పేరుతో గం జాయి కేంద్రంగా మార్చారని, ఉత్తరాంధ్రను దోచుకుంటున్నారని ఆరోపించారు. రుషికొండ, బోడికొండలను ఆక్రమిస్తున్నారని, జగన్ విలాసాలకు రుషికొండ తరిగిపోతోందన్నారు. రూ.40వేల కోట్ల ఆస్తులు విశాఖలో కొట్టేశారని ఆరోపించారు. కలెక్టర్ ఆఫీసు, ఎంఆర్ఒ ఆఫీసులను కూడా తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రలో మొన్నటి వరకూ విజయసాయి పెత్తనం చేశారని, ఇప్పుడు సుబ్బారెడ్డి పెత్తనం సాగిస్తున్నారని అన్నారు. మద్యం ధర పెంచి నిషేధం కోసమంటూ జనాలను జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు. మద్యం అమ్మగా వచ్చిన డబ్బు, ఇసుక అక్రమ సొమ్ము తాడేపల్లిలోని జగన్‌ప్యాలెస్‌కు తరలిపోతోందని ఆరోపించారు. తినేసిన డబ్బులన్నీ కక్కించే వరకూ నిద్రపోనన్నారు. అమ్మఒడి సహాసంక్షేమ పథకాలన్నీ చాలామందికి అందడం లేదన్నారు. రాష్ట్రాన్ని బాగు చేయాలంటే కష్టమని, నాశనం చేయడానికి ఎక్కువ సమయం అవసరం లేదని పేర్కొన్నారు. బీసీలను బానిసలుగా జగన్‌చూస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో సైతాన్ భూతం ఉందని, ఆ భూతాన్ని తరిమేయాలని కోరారు.

## వారం - వర్జ్యం

**24-12-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి మూల
పాడ్యమి మ.01-58; పూర్వాషాఢ రా.01-13
వర్జ్యం ఉ.11-46 ల 01-15
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** శుభ వార్తలు వింటారు. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది. వివాదాలు తీరుతాయి.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. సామాన్య ధన లాభాలుంటాయి.

**కన్య:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. నూతన వ్యక్తులతో పరిచయం.

**తుల:** కుటుంబ సమస్యలు తీరుతాయి. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలించే సూచనలున్నాయి. గృహ యోగం.

**ధనుస్సు:** ఉద్యోగులకు బాగుంటుంది. అనుకోని ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మకరం:** విద్యార్థులకు శుభ యోగం. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కుంభం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలవుతాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**మీనం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
66.06 కోట్లు
మరణాలు-66.81 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 157
మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 12
మృతులు -0



ప్రపంచ తెలుగు మహాసభల్లో ప్రసంగిస్తున్న మాజీ సిజెఐ జస్టిస్ నూతలపాటి వెంకటరమణ

సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వెంకట రమణ

తెలుగు భాష సుసంపన్నమైంది, సంస్కారయుతమైందన్న పద్మశ్రీ గరికపాటి నరసింహారావు

అలరించిన కవి సమ్మేళనాలు, ఆలోచింప చేసిన సదస్సులు

# తెలుగును సామాన్యుడి భాషగా నిలబెట్టాలి

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** వర్తమాన సామాజిక పరిస్థితుల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయని,వాణిజ్య సంస్కృతి తాండవిస్తోందని భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం పూర్వపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ అన్నారు.వాణిజ్య సంస్కృతి తాండవిస్తోందని,మానవతా విలువలు అడుగుంటుతున్నాయని,మనుషులు మధ్య సంబంధ బంధవ్యాలు సన్నగిల్లుతున్నాయన్నారు.ఈ తరుణంలో రచయితల పాత్ర గురించి కీలకాలోచన జరగాలన్నారు.మాతృభాషను కాపాడుకోవాల్సిన కీలకంశాన్ని తెలుగురచయితలు గుర్తించడం ఆహ్వానించదగిన పరిణామన్నారు. 5వ ప్రపంచ తెలుగు రచయితల సభల తొలిరోజు సదస్సుల్లో భాగంగా డాక్టర్ మండలి బుద్ద ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఆదికవి నన్నయ్య వేదికపై తెలుగు వెలుగుల సభలో జస్టిస్ వెంకటరమణ కీలకోపన్యాసం చేస్తూ రచన ప్రయోజనం ప్రపంచ శ్రేయస్సే అని నమ్మిన జాతి మనదన్నారు.కవులకు,రచయితలకు విశ్వశ్రేయస్సు పరమావధి అన్నారు.ప్రజలను చైతన్యవంతులను చేయడంలో మన దేశాన్ని స్వాతంత్ర్యపథంలో నడిపించడంలో అంతకు ముందు,ఆ తరువాత సామాజిక సంస్కరణలకు ఊపునివ్వడంలో తెలుగు సాహిత్యం ఎంతో కీలక పాత్ర పోషించిందన్నారు.దేశమును ప్రేమించుమన్నా, మంచియన్నది పెంచుమన్నా అన్న గురజాడ వ్యాక్యాలు జాతీయెద్యమానికి ఎంత స్ఫూరిదాయకమయ్యో మనకు తెలుసునన్నారు.సామాజిక వ్యక్తిగత విలువలు భాషా సంస్కృతులతో ముడిపడి ఉంటాయన్నారు.భాషను,సంస్కృతిని కాపాడుకోవటానికి రచయితులు నడుం కట్టాల్సిన సమయం ఇదన్నారు.నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తెలుగు అనుసంధానం జరగాలంటే భాషలో ఆధునికత రావాలన్నారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంత భాషలో మార్పులు రావాలన్నారు. వాడుక భాషా ఉద్యమం ద్వారా తెలుగును సామాన్యుడి భాషగా నిలబెట్టకపోతే బహుశా మన భాష మనుగడే కష్టమయ్యేదేమో,న్యాయస్థానాల్లో కుడా మాతృభాషను ప్రవేశపెట్టక తప్పదన్నారు. అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం కోసం,సరైన పదజాలం కోసం పరిశోధన వేగవంతం చేయాలన్నారు,సాంకేతిక నిపుణులు,



పద్మశ్రీ గరికపాటి లక్ష్మీనరసింహారావును సన్మానిస్తున్న, మండలి బుద్ధ ప్రసాద్, ఎన్‌వి రమణ

న్యాయనిపుణులు,భాషావేత్తలు,తెలుగుపండితులతో పాటు రచయితలు కుడా భాగస్వాములు కావాలన్నారు.మాతృభాషలోనే ప్రాథమిక విద్యను నేర్పించడానికి,శాస్త్ర సాంకేతిక పాఠ్యంశాలు తెలుగులో వివరించడానికి వైజ్ఞానిక రచయితల పాత్ర ఎంతైనా ఉందన్నారు.భాష మన ఉనికిని చాటుతుందన్నారు.దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ప్రతి ఇంట్లో తెలుగు వెలుగొందిన నాడో మనోవికాసం జరుగుతుందన్నారు.తద్వారా మనుస్సుల్ని,మనషులను కలపడం సాధ్యమగుతుందన్నారు.మాతృభాష వినియోగంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు.తాను మాతృభాషలోనే చదువుకున్నట్లు తెలిపారు.అందువలనే తాము ప్రసంచజ్ఞానాన్ని తెలుసుకున్నామన్నారు. మాతృభాషలో బోధన అత్యంత అవశ్యకమన్నారు. మాతృభాషాభ్యుదయానికి మండలి బుద్ధప్రసాద్ పడుతున్న తపన మరువలేనిదన్నారు,సుదీర్ఘకాలం నుంచి తనకు ఆయనతో పరిచయ,స్నేహసంబంధాలు న్నాయన్నారు.భాష పట్ల ఆయన చూపించే మక్కువ తనకు ఎంతో స్ఫూర్తినిస్తుందన్నారు. కొన్ని అంశాలు గురించి మనం ఆత్మపరిశీలన చేపుకోవాలి, మనలో త్యాగధనులున్నారు.నిష్కంళక దేశభక్తులున్నారు, అయితే మనలో కొన్ని లోపాలున్నాయి, అందులో ఒకటి మహాపాపిష్టిది ఈర్ష్య,మరొకటిది ప్రమాదకరమైనది గర్వం,మనలో ఒకరుపైకి రావడం,అగ్రశ్రేణికి చేరుకొవడం మన తోటివారికే ఇష్టముండదు,పాతిక అర్జీలు, వంద ఆకాశరామన్న ఉత్తరాలు తయారవుతాయి.ఇలాంటి వాటి వలన మనకు మంచి జరుగదు,సరికాదా కీడు హెచ్చుతుంది. మనమంతా ఒక కుటుంబం వారిమనే సమిష్టి భావం పెంచుకోవాలన్నారు.ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సమస్యలు పరిష్కరించుకోవాలి,దేశం క్షేమం దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలి పోవాలి'- 1942లో మన తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు అన్న ఈ మాటలు అన్నారు. చాలా ఏళ్ళ తరువాత కుడా ఆయన ఈ మాటలనే పీవీ అన్నారన్నారు,దురదృష్టవశాత్తు ఇప్పటికి అవే పరిస్థితులున్నాయన్నారు.ఇతర రాష్ట్రాల్లో ప్రసిద్ధ వ్యక్తులు ఆయా రాష్ట్రాలకు తమ వ్యక్తిత్వంతో గుర్తింపున తీసుకుని వచ్చారన్నారు.దురదృష్టం ఏమిటంటే మన రాష్ట్రంలో ఒక ప్రత్యేకత ఉండటమన్నారు.అది ఎవ్వరికి వ్యక్తిత్వం లేకుండా చేసుకోవడమన్నారు.తెలుగువారంతా ఒక త్రాటిపై నిలిచి,మన జాతి.భాషల పరిరక్షణకు ఉద్యమించాల్సి వుందన్నారు.సభలో ఆయన పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికపాటి నరసింహారావు, పద్మశ్రీ అన్నవరపు నరసింహారావు,పద్మశ్రీ దండమూడి సుమతీ ప్రసాదరావు,చలనచిత్ర గీత రచయిత భువనచంద్ర,72 స్వరాల మేళకర్త రాగాల పరిశోధకుడు,గిన్నీస్ బుక్ రికార్డు గ్రహీత స్వరవీణా పాణిలతో కలిసి పువ్వాడ శివరామ విట్టల్, పువ్వాడ వేణుగోపాల్ సమర్పించిన "గమ్యం- గమనం" పుస్తకాన్ని,పెద్ది సాంబశివరావు కూర్చిన ఇంగ్లీషు, తెలుగు నిఘంటవును ఆవిష్కరించారు.పద్మశ్రీ గరికపాటి నరసింహరావు మాట్లాడుతూ మాతృభాషను పరిరక్షించుకోవడం అత్యంత బాధ్యత్తో కూడిన అంశం అన్నారు.తెలుగు సంప్రదాయాలు మహోన్నతమన్నారు.అనేకంశాలను సులభతరంగా పద్యసాహిత్యంతో ప్రజలు గ్రహించడానికి అవకాశం కల్పించిన అత్యున్నత భాష తెలుగు అన్నారు. తెలుగువారికే పరిమితమైన గొప్ప ప్రక్రియ అవధానం అన్నారు.తెలుగువారు మాతృభాషను విస్మరిస్తే జాతి మనుగడకే ప్రమాదమన్నారు. తెలుగుభాష సుసంపన్నమైనదన్నారు.అనంతర కార్యక్రమంలో మహాసభల విజయానికి కారకులైన సాహితీ బాంధవులకు పురస్కారాలను ప్రధానం చేసారు. జస్టిస్ ఎన్వీరమణతో పాటుగా ఆచార్య గరికపాటి నరసింహారావును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.యండమూరి వీరేంద్రనాధ్‌తో సహా పలువురికి సభా మిత్ర పురస్కారాలు లభిస్తే, సభాఘోషక పురస్కారాలు పువ్వాడ శివరామ విట్టల కోత్త సుబ్రహ్మణ్యం,కలపటపు లక్ష్మీప్రసాద్‌లకు,సభాబంధు పురస్కారాలు పుట్టి నాగలక్ష్మి, వేములపల్లి కేశవరావు,అంబటి లతప్రసన్న,తుమ్మా శ్రీనివాసరెడ్డికి లభించాయి,నందమూరి తారకరామారావు వేదికపై సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శిఖామణి అధ్యక్షతన పత్రికా ప్రతినిధుల సదస్సు జరిగింది.పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు, చలపాక ప్రకాశ్,సింహాద్రి కృష్ణప్రసాద్,యడవల్లి శ్రీనివాసరావు,,సిహెచ్ వీయస్నెస్‌శర్మ,.పొట్లూరి పద్మావతి తదితరులు ప్రసంగించారు.ఈ సదస్సుకు శ్రీబ్నిం ముఖ్యఅతిధిగా, ఇందురమణ,,పీఎంఎస్ ప్రసాద్,గానుగపెంట నరసింహులు,డాక్టర్ ఘంటా విజయకుమార్,దుగ్గరాజు స్వాతి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు,అనుసరణగా ఇదే వేదికపై ఆచార్య బుదాటి వెంకటేశ్వర్లు,ఆచార్య అయల సోమయాజుల ప్రసాద్, సిహెచ్ సుశీలమ్మ, ఆచార్యమన్నవ సత్యనారాయణ, ఎస్ఎస్ లక్ష్మి, డాక్టర్ ఎం,ఆనంద్, డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, వాసరవేణి పరశురాములు,డాక్టర్ మాదాల రుకి ్మణి,కిలపర్తి దాలినాయుడు,ఎవి రాజశేఖర్, ముమ్మళ్ళ లోకనాధం,డాక్టర్ పి.విజయకుమార్, డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ పాల్గొన్నారు.పివి నరసింహరావు వేదికపై రసరాజు అధ్యక్షతన ప్రత్యేక కవిసమ్మేళనం జరిగింది. డాక్టర్ రాధేయ, వడ్డేపల్లి కృష్ణ, సోమేపల్లి వెంకటసుబ్బయ్య ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రసిద్ధ కవులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.యువకవులు,మహిళా కవులతో ప్రత్యేక సమ్మేళనాలు జరిగాయి.ఇవ్వన్ని వినూత్న సామాజికంశాలతో సభికులను అలరించాయి. మహాసభలోఅత్యధికంగా వివిధంశాలపై సదస్సులు జరిగినప్పటికి భాషా చైతన్యం దిశగా ఆలోచింప చేసాయి.మహాసభల్లో ఏర్పాటు చేసిన భారీలోహపు పెన్ను పలువురిని ఆకర్షించింది.సభా ప్రాంగణంలో తెలుగు భాషాసంస్కృతులకు వన్నె తెచ్చే వాతావరణం నెలకొంది.

# ప్రజల్లో స్వాభిమానాన్ని పెంచే బాధ్యత రచయితలదే

**అఖిలభారత తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్**

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న సమాజంలో వేగంగా విస్తరిస్తున్న సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకుని మన మాతృభాష తెలుగును కాపాడుకోవాలని అఖిలభారత తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఏపీ అధికార భాషా సంఘం పూర్వపు అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ద ప్రసాద్ విజ్ఞప్తి చేసారు. విజయవాడలో జరుగుతున్న 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల ప్రారంభ కార్యక్రమంలో ఆయన అధ్యక్షోపన్యాసం చేస్తూ మన మాతృభాషను కాపాడుకోవడం,సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేసుకోవడం ఎలా? అనేది ప్రస్తుతం మన ముందున్న ప్రశ్న అన్నారు. సాంకేతిక రంగ నిపుణులు,భాషావేత్తలతో పాటు రచయితలకు ఇందులో భాగస్వామ్యం ఉందన్నారు. రచయితలు ఈ సమాజానికి ఇచ్చే చేతులై వెలగాలన్నారు. సాహిత్య సృష్టిలో భాష ప్రధాన పాత్ర వహిస్తుందన్నారు. రచయిత భాష ద్వారా తన భావాలను ఆలోచనలను, ఆదర్శాలను లోకానికి పంచుతాడన్నారు. ఆమేరకు జనజాగృతిక కారకుడైతాడన్నారు. భాషను కోల్పోయాక భావాలను పంచే పరిస్థితే లేకుండా పోతుందన్నారు. ఈ రోజు మాతృభాష అలాంటి పరిస్థితిని ఎదుర్కొంటుందన్నారు. రచయిత ఎంత స్పందింపచేసినా స్పందించాల్సిన ప్రజానీకం వాడకంలోంచి తెలుగుభాష అదృశ్యం అయిపోతుందన్నారు.పరభాషా వ్యామోహం తెలుగువారిలో పెచ్చుపెరగడం చేత రచయితల ఘోష జనవాహినిని చేరలేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వాలు కుడా వారి వ్యామోహాన్ని పెంచి పోషించే విధానాలను అనుసరిస్తున్నాయని ఆరోపించారు. తల్లిపాలు శిశువుకు శ్రేష్టమన్నట్లే, తల్లి భాషలో చదివితే భావ తుష్టి,ఆలోచనాత్మక శక్తులు పెరుగుతాయని శాస్త్రవేత్తలు చెప్తున్నాయన్నారు. తల్లిపాలతో పెరిగితే తరువాత పోతపాలైనా, ఘనాహారాన్నైనా స్వీకరించగల గినట్టేనన్నారు. ప్రాథమిక విద్యని తల్లిభాషతో నేర్చుకోవడం ప్రారంభిస్తే,ఇతర భాషలను నేర్చుకోవడం తెలికవుతుందన్నారు.ఇది యునేస్కో నిర్దేశం కుడా అన్నారు.ఈ అంశాన్ని సైతం పాలకులు పెడచెవిని పెట్టడమే కాదు, తెలుగు పేరు చేప్పే తప్పిపోతుందన్న పరిస్థితులు ఇప్పుడున్నాయన్నారు. తెలుగు జాతి భాషా పూర్వకంగా ఏర్పడిందన్నారు.భాష నశించిన రోజున జాతి కుడా నశిస్తుందన్నారు. ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.ఇటీవల విజయవాడలో కలెక్టరు గారు ఒక పాఠశాల సందర్శనకు వెళ్ళినప్పుడు విద్యార్ధులను తమ పేర్లను తెలుగులో రాయమంటే రాయలని పరిస్థితి ఎదురైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన జాతీయ విద్యావిధానం ప్రకారం ప్రాథమిక విద్య మాతృభాషలో బోధించాలని నిర్ణయించడం హర్షదాయకం అన్నారు. ప్రజల్లో భాషాభిమానాన్ని,జాత్యాభిమానాన్ని స్వాభిమానాన్ని పెంచే దిశలో రచయితలు బాధ్య తను స్వీకరించాలన్నారు.రాజరాజ నరేంద్రుడు చిరస్మరణీయుడైన చక్రవర్తి అన్నారు. తెలుగుభాషా సంస్కృతుల్ని పదిలపర్చి భారతీయతను పునరుద్ధించాలని ఒక లక్ష్య నిర్దేశం చేసుకున్న వ్యక్తి అన్నారు. ఆయన లక్ష్యాన్ని కార్యచరణలో పెట్టి, తెలుగు ప్రజల హృదయంలో తెలుగుప్రజల హృదయాల్లో తెలుగుమూర్తిగా నిలిచాడన్నారు.మండలి ఈ సదస్సు తో పాటు అనుసరణగా జరిగిన పలు సభలకు సారధ్యం వహించారు.భాషాభ్యుదయానికి ప్రతి ఒక్కరిలో లక్ష్యనిర్దేశం జరగాలని స్పష్టీకరించారు.

## శ్రీకాళహస్తి ప్రాశస్త్యాన్ని తెలిపే సర్కిల్స్ ఏర్పాటు

# శరవేగంగా పనులు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులే కాకుండా ఈ మార్గంలో వెళ్ళే యాత్రికులు, ప్రయాణీకులు, ప్రజలకు దివ్యక్షేత్రం ప్రాశస్త్యం తెలిసే విధంగా సిర్కిల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. శుక్రవారం ఆయన యుద్ద ప్రాతిపదికపై నిర్మాణం జరుగుతున్న భక్తకన్నప్ప సర్కిల్ పనులను పరిశీలించారు. ధర్మకర్తల మండలి ఏర్పడిన 9 నెలల్లో



భక్తకన్నప్ప సర్కిల్‌ను పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు

ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ నేపధ్యంలో కైలాసగిరుల్లో రూ.18కోట్లతో 21 కిలోమీటర్ల సిమెంటు రోడ్డును నిర్మించారు. అలాగే గంగాసదన్‌ను ప్రారంభించారు. భక్తులకు 125గదులను అందుబాటులోకి తెచ్చారు.అంతేకాక పురాతన కాలం నాటి ఆలయాలు శిధిలావస్తకు చేరుకోగా వాటిని జీర్ణోద్ధారణ గావించుటకు నిర్ణయం తీసుకున్నారు.గంగా హారతులను నిర్వహించారు. ఇలా అభివృద్ధి కార్యక్రమాల్లో యువ ధర్మకర్తల మండలి చైర్మెన్ పరుగులు తీస్తున్నారు.

**ఆధ్మాత్మిక శోభను కల్పించుటకే ..**శుక్రవారం భక్త కన్నప్ప సర్కిల్‌ను పరిశీలించిన చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పురాతనమైన నగరమన్నారు.అయితే ప్రస్తుతం బైపాస్‌లు వస్తున్నాయని పట్టణం ప్రాధ్యాతను తెలియజేయుటకు పట్టణంలోకి వచ్చే ముఖద్వారాలను ఆధ్మాత్మిక శోభతో ఆకర్షించటమే కాకుండా ముఖ సూచికగా ఆకర్షణీయంగా ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. విజయవాడ -తిరుపతి వెళ్ళు భక్తులు, ప్రయాణీకులకు దిక్సూచిగా బసవయ్య పాళెం చెక్‌పోస్టు సర్కిల్ వద్ద నందీ సర్కిల్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. ఇక్కడ 19లక్షలతో సర్కిల్ పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మార్గంలో వచ్చే వారు నందీశ్వరుని దర్శించుకున్న వెంటనే తాము వాయులింగేశ్వరుడు వెలసిన శ్రీకాళహస్తికి వచ్చా మనే భావన కలిగే విధంగా తీర్చి దిద్దామన్నారు. ఆధ్మాత్మిక అనందంతో మురిసే విధంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఇక చెన్నై నుంచి శ్రీకాళహస్తికి వచ్చే మార్గంలో ఎంజిఎం సర్కిల్ వద్ద భక్త కన్నప్ప' సర్కిల్‌గా రూపొందించామని అక్కడ 19లక్షలతో పనులు జరుగుతున్నాయని వివరించారు. ఇక్కడ భక్త కన్నప్ప శివయ్యకు కన్ను అర్పిం చే విగ్రహంను ఏర్పాటు చేసి సుందరశోభితంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.ఈ సర్కిల్ వద్దకు చెన్నై నుంచి వచ్చే భక్తులకు ఓ వైపు ఆధ్మాత్మిక చింతన మరో వైపు సూచికగా ఉంటుందని వివరించారు. వీటిని ఫిబ్రవరిలో జరిగే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల లోపల పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరినట్లు వివరించారు. ఆధ్మాత్మిక శోభను కల్పించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.



# అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు

## వైకుంఠద్వార దర్శన టోకెన్లు జారీపై ఇన్‌ఛార్జి ఇఒ సింఘాల్

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంతపవిత్రమైన వైకుంఠ ఏకాదశి, ద్వాదశి (జనవరి 02,03తేదీలు)తో బాటు 11వతేదీవరకు పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేయాలని టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. ముఖ్యంగా జనవరి 1నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభం, జనవరి 2 వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశిరోజుల్లో సామాన్యభక్తులతోబాటు ప్రముఖులు తిరుమలకు విచ్చేసే అవకాశం ఉన్నందున భక్తులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పనపై టిటిడి అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ, పోలీసు విభాగాలు సంయుక్తంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో జారీచేసిన శ్రీవాణి బ్రేక్ దర్శనాలు, ఆన్‌లైన్‌లో జారీఅయ్యే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలతోబాటు తిరుపతిలో జారీచేయనున్న ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు కౌంటర్ల వద్ద భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా, తోపులాటకు తావులేకుండా పటిష్ట ఏర్పాట్లుచేయాలని అధికారులనుఆదేశించారు.ఇన్‌ఛార్జి ఇఒగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సింఘాల్ తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్‌ఓ నరసింహకిశోర్‌తో కలసి తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేయనున్న వైకుంఠద్వార దర్శనాల కౌంటర్లను పరిశీలించారు. తిరుమలలో కౌస్తుభంవద్ద, తిరుపతిలో తొమ్మిదిప్రాంతాల్లోని కౌంటర్ల వద్ద పక్కాగా భక్తులు టోకెన్లు సాఫీగా తీసుకునేందుకు క్యూలైన్లుఏర్పాటు, నిర్వహణ, తోపులాటకు తావులేకుండా చూడాలన్నారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లోని టోకెన్ జారీచేసే కౌంటర్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతపరంగా, భక్తులకు సౌకర్యాల కల్పన తదితర వాటిపై ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓలు వీరబ్రహ్మం, సదాభార్గవి, అదనపు ఎస్పీ కులశేఖర్, టిటిడి పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం..

## హోళ్విలో నాడు-నేడు పనులు చేస్తుండగా పడిపోయిన బిల్డింగ్

## ఆరుగురు విద్యార్థులకు గాయాలు, ఆస్పత్రికి తరలింపు



కూలిపోయిన పాఠశాల పైకప్పు

**కౌతాళం, డిసెంబరు 23, ప్రభాతవార్త ;** కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని హోళ్వి గ్రాంలోని ఎస్‌డబ్ల్యూ పాఠశాలలో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారాం చోటు చేసుకున్న సంఘటనలో విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నాడు-నేడు కింద అదనపు గదుల పనులు చేపట్టారు.పాతతరగతి గదులను తొలగించడానికి జేసీబీ తో పనులు చేపట్టారు. పాఠశాల పైకప్పు ఒక్కసారిగా తరగతిగది గోడపైపడడంతో గోడకూలింది. విద్యార్థులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. అధికారులు నిర్లక్ష్యంపై గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు ప్రమాదం జరిగి ఉంటే ఎవరు బాధ్యులని ప్రజలు, విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

**బాధితా విద్యార్థి కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి శ్రీనివాసరెడ్డి:** మండలంలోని హోళ్వి గ్రామంలో నాడు-నేడు పనులు చేస్తుండగా స్కూల్ బిల్డింగ్ పడిపోవడంతో స్కూల్ పిల్లలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు ఉలిగయ్య



గాయాలపాలైన విద్యార్థులు

హోళ్వి గ్రామానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. పాఠశాలను పరిశీలించి గాయాలు అయిన పిల్లలను ఆదుకోవాలని, నాడు-నేడు పనులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీజిల్లా ఉపాధ్యక్షుడు చెన్న బసప్ప, తెలుగురైతుజిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, లంకే గోవిందు, బీసీ సెల్ జిల్లా కార్య దర్శి కురుగోడు, హోళ్వి మల్ల ప్పగౌడ్,ఉసేని,శివప్పగౌడ్, నరసింహులు, టీయన్‌ఎస్‌ఎఫ్ ఉపాధ్యక్షులు రామచంద్రనాయుడు, ఐటీ డీపీ అధ్యక్షులు సల్మాన్‌రాజు, భూంపల్లి నీలకంఠ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో రోప్‌వే ఏర్పాటుకు లాజిస్టిక్ మేనేజ్‌మెంట్‌తో ఎంపి చర్చలు

## పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

**శ్రీకాళహస్తి,డిసెంబరు 23 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం 'పర్వతమాల కార్యక్రమం'ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి తిరుపతి పార్లమెంటు



ప్రకాష్‌కౌర్‌కు మ్యాపింగ్ ద్వారా వివరిస్తున్న తిరుపతి ఎంపి గురుమూర్తి

సభ్యుడు మద్దెల గురుమూర్తి నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ముఖ్యకార్య నిర్వహణాధికారి ప్రకాష్‌గౌర్‌నుకలసి చర్చించినట్లు సమాచారం అందించారు. శుక్రవారం అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

**శ్రీకాళహస్తి ప్రాధాన్యతను గుర్తించండి:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. దక్షిణ భారత దేశంలోని పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి చరిత్ర, పురాణ ప్రాశస్త్యం గురించి ఎంపి గురుమూర్తి ప్రకాష్‌గౌర్‌కు వివరించారు. తిరుపతి జిల్లాలోని ఆధ్మాత్మిక కేంద్రాల్లో ప్రపంచ ప్రసిద్ది చెందిన ధార్మిక కేంద్రాల్లో తిరుమలేశుని తరువాత శ్రీకాళహస్తీశ్వరుని కేంద్రంగా ఉందన్నారు. ఇక్కడి ఆలయానికి ప్రతి రోజూ కనీసం 20వేల మంది భక్తులు దేశ నలుమూలల నుంచి వస్తున్నారని వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రాలు,మతపరమైన ప్రాముఖ్యతను మెరుగు పరచటానికి జాతీయ రోప్‌వే కార్యక్రమంలో భాగంగా' పర్వత మాల'ను రూపొందించారన్నారు. ఈ రోప్ వే కింద ఆంధ్ర ప్రదేశ్‌లోని 26 ప్రదేశాలను ఎంపిక చేసారని వివరిస్తూ శ్రీకాళహస్తి ఓ అందమైన నగరమని ఇక్కడ రోప్‌వేకు ఎంతో అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రం నుంచి ఎపిటిడిసి 26 ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించిందని ప్రకాష్‌గౌర్ దృష్టికి తెచ్చినట్లు వివరించారు. అయితే శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ఆలయంకు తూర్పున భక్తకన్నప్ప కొండ ఉందని అక్కడ నుంచి ఉత్తరదిక్కుగా దుర్గమ్మకొండ ఉందని దానికి తూర్పున కుమారస్వామి కొండ ఉందని ఈమూడింటిని కలుపుతూ' రోప్‌వే' ఏర్పాటు చేస్తే ఇదో అందమైన నగరంగా తీర్చి దిద్దుటకు అవకాశం ఉందని ఆయన దృష్టికి తెచ్చారు.అంతేకాక పురాతన కాలంనాటి రాజులు రూపొందించిన నగరంలో ఇరుకు రోడ్లతోజనం సతమతమౌతున్నారని రోప్‌వే ఏర్పాటు చేస్తే రద్దీని తగ్గించవచ్చు. అంతేకాక ఇదో పర్యాటకంగాను అలాగే పట్టణ మంతా విహరించే విధంగా ఉంటుందని కౌర్‌కు వివరించారు. అలాగే తిరుపతికి సంబంధించివివరిస్తూ రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్, కపిల తీర్థం,జూపార్కు వరకు రోప్‌వే ఏర్పాటుచేసే అవకాశం ఉందని ప్రతిపాదించినట్లు ఎంపి జారి చేసినప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో తయారు చేసిన మ్యాప్ ద్వారా కౌర్‌కు వివరించారు.ఈప్రతిపాదనలపై ప్రకాష్‌కౌర్ ఆసక్తిగా ఆలకించి సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం.

## టిటిడి ఇన్‌ఛార్జి ఇఒగా సింఘాల్

# మరోసారి బాధ్యతలు

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులకు సేవచేసే అవకాశం మళ్ళీ తనకు కల్పించడం భగవంతుడిచ్చిన వరంగా భావిస్తున్నానని రాష్ట్రదేవదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, టిటిడి ఇఒ(అదనపు బాధ్యతలు) అనిల్ కుమార్‌సింఘాల్ తెలిపారు. గతంలో టిటిడిలో ఇఒగా పనిచేసిన సమయంలో భక్తులకు కల్పించిన దర్శనం, వసతి తదితర సౌకర్యాలపై భేరీజు వేసు కుంటూ ప్రస్తుతం అమ లవుతున్న విధాలను సక్రమంగా అమలు జరిగేలా పనిచేస్తానన్నారు. దేవుని చెంత భక్తుడిగా సేవలందించే భాగ్యం మరోసారి కలగడం తన అదృష్టంగా భావిస్తున్నా న న్నా ర ు. ఆ స్థానంలో ఇన్‌ఛార్జి ఇ ఒ ( అ ద న పు బా ధ్య త లు ) గా నియమితులైన అనిల్‌కుమార్ సింఘాల్ శుక్రవారం ఉదయం తిరుమలకు చేరు కున్నారు. తొలుత దేవదేవుడి దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నారు. అనంతరం ఆలయంలో బంగారువాకిలివద్ద ఇన్‌ఛార్జి ఇఒగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇన్‌ఛార్జి అదనపు ఇఒ,తిరుపతి జెఇఒ వీరబ్రహ్మం సింఘాల్ చేత ప్రమాణస్వీకారం చేయించారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.256 to 259/2022-23. తేది:20.12.2022. శ్రీకాకుళం PIU డివిజను యందు GGMP, DMF, ZPGF గ్రాంట్ల క్రింద అంచనా విలువ రూ.28.40 లక్షల వ్యయంతో 4 పనులకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. ఆసక్తిగల బిడ్డర్లు బిడ్‌లను ఇ-ప్లాట్‌ఫాం నుండి 27.12.2022. తదుపరి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. తదుపరి వివరములను దిగువ సంతకందారు నుండి పొందవచ్చును.
సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, PIU, శ్రీకాకుళం.
DIPR.No.7204/CL/Advt/1/1/2022-23 తేదీ: 23.12.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్‌నెం.48/TO/DB/EE/R&B/TKL/2022-23,తేది:19.12.2022 శ్రీకాకుళం జిల్లాలో మహేంద్రతనయ -మెలియపుట్టి రోడ్డులో కి.మీ. 41/2-4 వద్ద ప్రస్తుతమున్న పాత పాడయిపోయిన కల్వర్టును 2.00 మీ. స్పాన్ ఆర్‌సిసి స్లాబ్ పునర్నిర్మించుట. 1 నెం. అంచనా విలువ: 12.93 లక్షలు. బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 05.01.2023న సా.3.30గం.లు. తదుపరి వివరములను http://www.apeprocurement.gov.in పై చూడవచ్చును.
సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, R&B డివిజను, టెక్కలి.
DIPR.No.7200/CL/Advt/1/1/2022-23 తేదీ: 23.12.2022

24-12Pg4:Layout 1 12/24/22 12:34 AM Page 1



వార్త

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా,
న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా
అతను మరణించి తీరాలి.

-డేనియల్ వెబ్‌స్టర్

# అప్రమత్తతే అసలు అస్త్రం!

భూ జనారోగ్యమే జాతిమహాభాగ్యం. ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాల్లో లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుచేశారు, చేస్తూనే ఉన్నారు. అటుకేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలుకూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. కానీ నేటికీ పరిపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు, అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు.ఈ రక్కసి ఇప్పటికే ఎంతమందిని బలితీసుకున్నదో, మరెందరిపై ఆ ప్రభావం ఇంకా వదలడం లేదో స్పష్టమైన లెక్కలు లేవనే చెప్పొచ్చు. ఈ వ్యాధి దాడికి అగ్రరాజ్యమని విర్రవీగే అమెరికా లాంటి దేశం కూడా చిగురుటాకులా వణికింది. మూడో దశతో ఈ వ్యాధి ముగిసిపోయిందని భావిస్తున్న తరుణంలో చైనాలో మళ్లీ ఈ వ్యాధి విజృంభించిందనే వార్తలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. భారతదేశానికి సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం కేంద్ర,రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, మానవ వనరులు,ఆక్సిజన్ లాంటివి సిద్ధం చేసుకోవాలని నిర్దేశించారు. రోజువారీ పరీక్షలు పెంచడంతోపాటు జన్యు పరిణామక్రమ విశ్లేషణకు వీలైనంతవరకు అధిక శ్యాంపుల్స్‌ను సేకరించి పంపించాలని సలహా ఇచ్చారు. దీనివల్ల ఎక్కడైనా కొత్తవేరియంట్లు పుట్టుకొస్తే వెంటనే సమాచారం అందడంతోపాటు నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిన్న ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.ఆరోగ్యరంగంలో మౌలిక వసతులు,లాజిస్టిక్స్, వ్యాక్సినేషన్ పరిస్థితి కొంత వేరియంట్ల వ్యాప్తి,వాటి ద్వారా ప్రజారోగ్యంపై పడే ప్రభావం గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి నీతిఆయోగ్ సభ్యుడు తదితర ఉన్నతాధికారులు ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ పరిస్థితుల గూర్చి సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ఆరువారాలుగా ప్రపంచ వ్యాప్తంగా రోజూ ఐదు,ఆరు లక్షల కేసులు నమోదు అవుతున్నట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. ఇక చైనాలో పరిస్థితి చేతులు దాటుతున్నట్లు కూడా చెబుతున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఆ దేశంలో కేసులు పెరిగిపోతున్నాయి. ఒమిక్రాన్‌కు చెందిన బిఎఫ్.7 ఉప వేరియంట్ అనేది చైనాలో ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమని కనుగొన్నారు. జీరో కొవిడ్ పేరుతో కరోనా ఆంక్షల విషయంలో చైనా ముందు నుంచి జాగ్రత్తలు తీసుకుంటూనే ఉంది. నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తున్నారు. అందుకే డెల్టా, ఒమిక్రాన్‌తోసహా పలువేరియంట్లు ఆదేశంలో ఎక్కువగా వ్యాప్తి చెందలేదు. ప్రస్తుతం చైనీయుల్లో సంబంధిత రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నట్లు చెప్పొచ్చు. అందుకే ఇప్పుడు ఈ వ్యాధి విస్తృతంగా వ్యాపిస్తున్నదని అభిప్రాయపడుతున్నారు. దీంతోపాటు చైనాలో ఎక్కువగా అచేతన వైరస్ ఆధారంగా ఉత్పత్తి చేసిన టీకాలను పంపిణీ చేశారు. అవి ఈ కొత్త వేరియంట్‌ను సమర్థవంతంగా అడ్డుకోలేకపోతున్నాయి. భారతదేశానికి సంబంధించినంత వరకు డెల్టా, ఒమిక్రాన్ వంటి వివిధవేరియంట్లు విస్తృతంగానే వ్యాప్తి చెందాయి. ప్రజల్లో కొవిడ్ సంబంధిత రోగనిరోధకశక్తి అధికంగా ఉంది.దీంతో బిఎఫ్.7 పెద్దగా ప్రభావం చూపకపోవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగేగతంలో మహమ్మారి ఉధృతంగా పెరిగిన దానిని బట్టి చూస్తే ఈ సబ్ వేరియంట్‌ను తేలికగా తీసుకోకూడదని కూడా సూచిస్తున్నారు.కొవిడ్ వ్యాప్తి చైనాలో తీవ్రంగా ఉందనిప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భారత్ కూడా అప్రమత్తమైంది.కొవిడ్ నిబంధనలను పాటించేందుకు ప్రజలను సమాయత్తం చేయాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. విదేశాల నుంచివచ్చే ప్రయాణికుల్లో రెండు శాతం మందిని ఎంపిక చేసి విమానాశ్రయంలో పరీక్షలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలను శనివారం నుంచి అమలులోకి వస్తాయని సంబంధిత అధికారవర్గాలుస్పష్టం చేశాయి. అయితే దేశంలో తొంభైఐదు శాతంపైగా టీకాలు పూర్తయిన నేపథ్యంలో లాక్‌డౌన్ పెట్టాల్సిన పరిస్థితులు రాకపోవచ్చునని భారత వైద్యుల సంఘం ప్రతినిధి ఒకరు స్పష్టంచేశారు. అయితే ఇప్పటికీ కూడా దేశంలో వైద్యరంగం మౌలికవసతుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్నది. దేశంలో వైద్యఆరోగ్యరంగం కొన్నేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నదని ఇటీవలనే పార్లమెంటరీ స్థాయీ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. నిధుల కేటాయింపులో సముచిత ప్రాధాన్యత దక్కడంలేదని స్పష్టంగాపేర్కొన్నది. ఫలితంగా ఆస్పత్రుల్లో మౌలిక వనరులు, మౌలికవసతుల కొరత తీవ్రంగా ఉందని నివేదికలో వెల్లడించింది.ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేయాలి. వైపరీత్యాలు ముంచుకొస్తే అత్యుత్తమరీతిలో స్పందించడానికి అవసరమైనమానవ వనరులను ముందుగానే సమకూర్చుకోవాలి. అందుకు అవసరమైన నిధులను పాలకులు కేటాయించాలి.



మనుషులందరూ మట్టి నుంచి వచ్చినవాళ్లే. వారు పరస్పరం గౌరవప్రదంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది.

అంబేద్కర్



మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయే కానీ, సామర్థ్యాలు గుర్తుండవు.

నెపోలియన్

# తెలంగాణలో కాంగ్రెస్‌ను బతకనిస్తారా?

**ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవాలు గ్రహించాలి. వారందరిని హృదయాలను పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకం కావాలని కోరుకోవడం లేదు. మనసులో ఎలా ఉన్నా బహిరంగంగానైనా తామంతా ఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావలసింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు. కంటిముందు కనపడే దృశ్యం. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అధిష్టానవర్గం మనసుపెట్టి ఆలోచించాలి. ఇలాగే ముఠాలు, గ్రూపులు, వర్గాలతో పార్టీ సమావేశాల్లో గొడవలు, వాదులాటలు చేస్తూ, చేయిస్తూ పెద్దపార్టీఅంటూ గొప్పలు చెప్పుకొంటూ ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ పార్టీ ప్రతిష్టను మంటగలుపుతుంటే నవ్వులపాలుకాక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

'తి విరి ఇసుంబున తైలంబు తీయవచ్చు నేమోకానీ కాంగ్రెస్ వాదులను ఐక్యంగా, క్రమశిక్షణతో ఉంచడం బ్రహ్మాతరం కూడా కాదేమోననిపిస్తున్నది.త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ నేతలందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది.కలిసికట్టుగా ఉన్నట్లు కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపు మేరలో కన్పించడం లేదు. వరుస అవమానకర పరాజయాలతో బొప్పిగట్టే దెబ్బలు తగులుతున్నా కాంగ్రెస్ నేతల ప్రవర్తనలో మార్పురాకపోవడం దురదృష్టకరం. ఇటీవల కాంగ్రెస్ అధిష్టాన వర్గం ప్రకటించిన జంబో కమిటీపై వెల్లువెత్తుతున్న విమర్శలు, ఆరోపణలు అసంతృప్తులతో కొందరు నాయకులు చేస్తున్న ఫీట్లు, విన్యాసాలు, ప్రవర్తిస్తున్నతీరు కాంగ్రెస్ అభిమానులకు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నది. 2014నుండి వరుస అవమానకర పరాజయాలతో పార్టీప్రతిష్ట అడుగంటుతూ ప్రజలకు దూరమవుతున్న తరుణంలో ముఠాతగాదాలు, వర్గవైషమ్యాలు వదిలి బయటపడలేకపోతున్నారు. ఒకనాడు కాంగ్రెస్‌పార్టీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఉనికి దాదాపు కనుమరుగైందనే చెప్పొచ్చు. కానీ తెలంగాణలో పరాజయాల మీద పరాజయాలపాలవుతున్నా దింపుడు కళ్లం ఆశలేవో ఉన్నాయి. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో గత ఐదారునెలలుగా జరిగిన,జరుగుతున్న సంఘటనలు కొందరు నాయకులు వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ అభిమానుల్లో ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నది.వచ్చేఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఎవరికి ఇస్తారో? ఏ ప్రాతిపదికన ఎంపికలు జరుగుతాయో? అనేవన్నీ అధిష్టానవర్గమే నిర్ణయిస్తుందనే విషయం రాష్ట్ర నేతలకు తెలియందికాదు. ఇక ఎవరు ఎక్కడినుంచి చక్రం తిప్పుతారో? అధిష్టానం చెవిలో ఇల్లుకట్టుకొని ఎవరు, ఏం చెబుతారో? ఊహలకు అందనివేమికాదు. ఇక మొన్న వేసిన జంబో కమిటీలో కొందరికి అన్యాయం జరిగిందని, కొన్ని వర్గాలను పూర్తిగా విస్మరించారని, ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ఇంచార్జీ మాణిక్యం ఠాగూర్ లక్ష్యంగా కొందరు సీనియర్లు దాదాపు యుద్ధమే ప్రకటించారు.వలసవాదులకు పెద్దపీట వేశారని కొత్త పల్లవి అందుకొన్నారు. కొందరు మీడియాకెక్కారు.కొందరు నేతలు కమిటీలో వచ్చిన పదవులకు రాజీనామా చేశారు. మరికొందరు అయితే ఒకఅడుగు ముందుకు వేసి పార్టీలో కోవర్టులు ఉన్నారని, వారిని పారద్రోలేంతవరకు పార్టీ పరిస్థితి మెరుగయ్యే అవకాశాలు లేవన్నట్లు కూడా మాట్లాడారు. పార్టీలో కోవర్టులెవరు లేరని సీనియర్ నేత జానారెడ్డి వివరించారు. ఈఅసంతృప్తి జ్వాలలు రోజురోజుకు పెరుగుతున్నా అధిష్టానవర్గం అంతగా పట్టించుకోలేదు. ఇదే కాదు ఏ సమస్యనైనా నాన్చినాన్చి ఎవరి ఊహలకు వారిని వదిలి అందరిని టెన్షన్‌లో పెట్టి ఆనందించడం కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి ఏనాటినుంచో అలవాటుగా మారిపోయింది. ఈ విషయంలో కూడా సీనియర్లను పిలిపించి ఆదిలోనే మాట్లాడి ఉంటే ఈ స్థాయికి వచ్చేదికాదు. ఇప్పుడు పరిస్థితి చేయిదాటుతుందనే సమాచారం అందడంతో సీనియర్ కాంగ్రెస్‌నేత దిగ్విజయ్‌సింగ్‌ను ఆఘమేఘాలపై బుధవారం రాత్రికి రాత్రే హైదరాబాద్‌కు పంపారు. గురువారం ఉదయం గాంధీభవన్‌కు చేరుకొని ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేవరకు రాష్ట్ర కాంగ్రెస్‌నేతలతో విడివిడిగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న సమస్యలు అంతర్గత విభేదాలు, పంచాయతీల గూర్చి ఆయన గాంధీభవన్‌లో నేతలతో మాట్లాడుతుండగా మరోవైపు గాంధీభవన్ బయట ఆ పార్టీ నేతలు ఒకరిపై విమర్శలు, ఒకరు తోపులాటలు, వాదులాటలు,చివరకు ఘర్షణలకు దిగే పరిస్థితి ఏర్పడింది. మరొకపక్క సేవ్‌కాంగ్రెస్ దొంగల నుంచి పార్టీని కాపాడండి అంటూ నినాదాలు వెల్లువెత్తాయి.ఈ దశలో కొందరు నేతలు జోక్యం చేసుకొని వ్యక్తిగత దూషణలు చేయవద్దని, అన్ని సమస్యలపై మాట్లాడుకుందామంటూ వేడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.కొందరు నేతలు వ్యవహరిస్తున్నతీరు అభ్యంతరకరమే. ఏ కోణంలోచూసినా కమిటీల కూర్పుకానీ, రేపు జరగబోయే ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికలు కానీ, ఢిల్లీలోని అధిష్టానవర్గమే నిర్ణయిస్తుందని తెలిసికూడా ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారో అర్థం కాదు.ప్రజలకు కార్యకర్తలకు ఆదర్శంగా,అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు ముందు,వెనుక చూసుకోకుండా ఒకరిపై ఒకరు

## ఒక్క మాట

బురద జల్లుకోవడం,వాదులాడుకోవడం పార్టీకి ఎంత నష్టం జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇన్ని ఎదురుదెబ్బలు తిన్నతర్వాత కూడా ఇలా వ్యవహరిస్తున్నారంటే ఏమనుకోవాలి? అభిప్రాయ బేధాలు ఉండవచ్చు. అవి అంతర్గతంగానే వ్యక్తం చేయవచ్చు. అందులో ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. కానీ ప్రస్తుతం జరుగుతున్నదేమిటి? వాదోపవాదాలే కాదు తోపులాటలు, ముష్టి యుద్ధాలు, ఒకరినొకరు విమర్శించుకుంటూ బహిరంగంగా మాట్లాడేందుకు కూడా వెనుకాడడం లేదు. కాంగ్రెస్ సుదీర్ఘచరిత్ర కలిగిన పెద్ద పార్టీ కనుక అందులో ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇది జరుగుతుందని కొందరు పెద్దలు సెలవిస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? ఈ వాదులాటలు, ఘర్షణలు అన్నీ ప్రత్యక్షంగా మీడియాలో ప్రముఖంగా ప్రచారం అవుతున్నా ప్రజాస్వామ్యమంటూ చెప్పుకుంటూ నేతలు సమర్థించుకోవడం సమంజసమేనా ? ఒక్క విషయం కాంగ్రెస్ పెద్దలు గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్ర్య సమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్ పార్టీకి కొన్నివర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆ మాత్రం ఓట్లు రావడం కూడా అందుకేననేది కాదనలేని వాస్తవం. కానీ ఇప్పుడు ఆవర్గాలు కూడా క్రమేపీ పార్టీకి దూరమై పోతున్నాయి.ఫలితంగా ఎన్నో నియోజకవర్గాల్లో డిపాజిట్లు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇక రాజకీయ రంగం కలుషిత మైన మాట నిజం. ఆ మాటకొస్తే రాజకీయ రంగమే కాదు మారినకాలమాన పరిస్థితుల్లో అన్నిరంగాలు అలానే దిగజారిపోతు న్నాయి.కానీ రాజకీయాలు మరింత పతనావస్థకు చేరుకుంటున్నా యి. 'పురుషులందు పుణ్యపురుషులు వేరయా' అన్నట్లు నాయ కుల్లో అనేక రకాలు బయలుదేరారు. మేధాసంపత్తితో తమ ప్రజ్ఞాపాటవాలతో నాయకులు అయ్యేవారు కొందరు అయితే ధనబలం, కులబలంతో నాయకత్వం సంపాదించేవారు ఇంకొందరు. ఈ తర గతులేకాక ఇటీవల కొత్తరకం బయలుదేరింది.గతంలో లేదని చెప్ప లేం కానీ ఇటీవలకాలంలో ఈ వర్గమే ఎక్కువైపోతున్నది.ఏనాడూ ప్రజలతో సంబంధాలు లేనివారు,ప్రజాసేవ చేయనివారు, కేరాఫ్ అడ్రస్‌లేనివారు వెలుగులోకి రావడమేకాదు అత్యంత ప్రచారం పొందుతున్నారు.నాయకులుగా చెలామణి అవుతున్నారు. ఇందుకు వీరిని తప్పు పట్టలేం. వారు ఎవరో, వారిస్థాయి ఏమిటో తెలియకుండా, తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఏదో నాయకుడికి చెంచాగా ఉండడమో తప్పమరో అర్హతలేనివారు ఏదో పదవి కట్టబెట్టిపంపే పార్టీ అనాలోచిత చర్యలను తప్పుపట్టాలి. అర్హత, యోగ్యతలతో నిమిత్తం లేకుండా తమ తోకలుగా, భజనపరులుగా ఉన్నవారినే ఆ పదవుల్లోకి ఎక్కించిన నాయకులను నిందించాలి. రోజురోజుకు ఈ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. మిగిలిన పార్టీల్లో అంతోఇంతో ఉన్నా కాంగ్రెస్ పార్టీకి సంబంధించి నంతవరకు మిగిలిన పార్టీలకంటే ఎక్కువగా ఉంది. తళుకుబెళుకు, నకిలీకార్యకర్తలు ఎక్కువైపోతున్నారు. కాంగ్రెస్‌పట్ల విశ్వాసం,విధేయత, చిత్తశుద్ధి కలిగిన కార్యకర్తలు తగ్గిపోతున్నారు. ప్రజాసేవ కంటే రాష్ట్ర నాయకులనో, ఢిల్లీలోని పెద్దల సేవలోతరిస్తే ఫలితం ఉంటుందనే భావన పెరిగిపోతున్నది.దీంతో ఎంత క్రమశిక్షణరహితంగా వ్యవహరించినా, ఎంత బీభత్సం సృష్టించినా తమను ఎవరు ఏమీ చేయలేరనే విశ్వాసం స్థిరపడిపోతున్నది. ఇలాంటివారి తోటే సమస్యలు ఉద్భవిస్తున్నాయి.పార్టీప్రతిష్ట మంటగలుస్తున్నది. ఫలితంగా కార్యకర్తలు నిర్వీర్యంకావడంతో పార్టీబలహీనమైపోతున్నది. అసలు కాంగ్రెస్ పార్టీకి తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి దాపురించడానికి ఢిల్లీపెద్దలపాత్ర ప్రధానమైందని చెప్పొచ్చు. పై స్థాయి నాయకుల ప్రవర్తన చూసి జిల్లా,మండల నాయకులుకూడా అదే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. పార్టీ బలహీనమవుతున్నా పట్టించుకోవడం లేదు.అందరు చేసినట్లే మేమూ చేస్తాం. అందరికి ఎలా జరిగితే మాకు అలాగే జరుగుతుంది. 'ఏడ్చేదానికి మొగుడు వస్తేనాకు మొగుడు వస్తాడన్నట్లు'గా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవాలు గ్రహించాలి. వారందరిని హృదయాలను పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకం కావాలని కోరుకోవడం లేదు.మనసులో ఎలా ఉన్నా బహిరంగంగానైనా తామంతాఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావల సింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు. కంటి ముందు కనపడే దృశ్యం.ఇప్పటికైనా రాష్ట్రకాంగ్రెస్ నేతలు అధిష్టానవర్గం మనసుపెట్టి ఆలోచించాలి. ఇలాగే ముఠాలు, గ్రూపులు, వర్గాలతో పార్టీ సమావేశాల్లో గొడవలు,వాదులాటలు చేస్తూ, చేయిస్తూ పెద్దపార్టీ అంటూ గొప్పలు చెప్పుకొంటూ ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ పార్టీ ప్రతిష్టను మంటగలుపుతుంటే నవ్వులపాలుకాక తప్పదు. ●

# జడలు విప్పుతున్న కరోనా విశ్వరూపం



పూసాల సత్యనారాయణ

చే సుకున్నోనికి చేసుకున్నంత అన్న చందంగా ఉంది చైనా వైఖరి. కరోనా పుట్టినచోటనే ఆస్పత్రిలో గుట్టలుగా శవాలుపడి ఉండడం పరీక్షల కొరకు కిలోమీటర్ల కొద్ది లైన్లు కట్టడం మరణం అంచున ఉన్నామని సంకేతాలు ఇస్తుంది.రోజుకు దాదాపు నలభైవేల మందికి కరోనా సోకుతున్నట్లు సోషల్ మీడియా కోడై కూస్తుంది. ఆందోళన కలిగిస్తున్న బాధాకరమైన విషయం. చలికాలంలో మూడువేవ్‌లు దేశాన్ని అతలాకుతలం చేస్తాయంటూ నిపుణులు చెబుతున్నారు.జనం పిట్టల్లాగా రాలిపోతున్నా చైనాప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుఉండడం. లెక్కలు గోప్యంగా ఉంచడం వలన నిజందాగక మానదు. చైనా గడ్డు రోజులు ఎదుర్కోబోతుందని జనాభాలో 60 శాతానికి పైగా కరోనాబారిన పడతారని లక్షల మరణాలు సంభవిస్తాయని అంతర్జాతీయ వ్యాధి నిపుణుడు ఎరిక్ ఫీగల్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. 50ఏళ్ల కాలంలో చైనా ఆర్థికపరిస్థితి ఈ ఏడాదే అధ్వాన్నంగా మారిందని అన్ని రంగాలలో ఉత్పత్తిదారుణంగా పడిపోయిందని నివేదికలు చెబుతున్నాయి.దీని కంతటికికారణం కరోనావిసిరిన పంజాకు బలికావడమే. భారత్ విషయానికి వస్తేకరోనా పెద్దగా లేదనేచెప్పాలి.కరోనా కేసుల సంఖ్య దేశవ్యాప్తంగా నిత్యం వందలోపే ఉండడం శుభపరిణామం. ఒక విధంగాచెప్పాలంటే భారత ప్రభుత్వంతీసుకున్న ముందుజాగ్రత్త చర్యలు ప్రజలకు రక్షణ కవచాలుగా మారినాయి అనడంలో అతిశయోక్తిలేదు. అభినందనీయంకూడా. ఇప్పుడు చైనాలో మొదటి దశలో వచ్చిన కేసుల తరహాలోనే భారీగా వెలుగులోకి వస్తున్నాయి.ఇది భారత్‌కు పరోక్షంగా హెచ్చరికలుజారీ చేసినట్లే మరి! చైనా దుందుడుకు చర్యలు మానవాళికి ముప్పు కలిగించినందులకు ఇప్పుడు మూల్యం చెల్లించుకొంటుంది. పలుదేశాల్లో కరోనా నాలుగవదశ విజృంభిస్తున్నవేళ అందరు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. మూఢనమ్మకాలకు



పుట్టినిల్లు అయిన భారత్ విషయానికి వస్తే ఇక్కడ లెక్కకు మించిన దేవుళ్లు ఉన్నారు.వేడుకల పేరిట సమూహాలలోసందడి చేసి కరోనాను రెచ్చగొడుతున్నారు. ఈ తీరు మారకపోతే పెద్దఎత్తున మూల్యం చెల్లిం చుకోకతప్పదు. రక్షించే నాథుడే లేడు. తీర్థయాత్రలు, పెళ్ళిళ్లు, పేరంటాలు, పబ్‌లు, రెస్టారెంట్లు అగ్నికిఆజ్యం పోసినట్లు అవుతుంది.ఈ గడ్డు రోజులలో హంగామాలు అంత అవసరమా! మన రక్షణ మన చేతుల్లోనే ఉందని తెలియదా!మనం చేసుకున్న కర్మలకు వినిపించుకోని కనిపించని భగవంతుడు బాధ్యుడు ఎలాఅవుతాడు. తప్పుడు చేసుకుంటూపోతే ఆయన మాత్రం ఎలా రక్షించుతాడు. వైజ్ఞానిక స్పృహ లేని చదువు కున్న మేధావులా! స్మార్ట్‌ఫోన్ వచ్చి గ్రహాలపై నివాసాలు ఏర్పరచుకునే రోజులలో మూఢత్వం కలిగి ఉండడం తార్కి దృష్టిలేక పోవడం దురదృష్టకరం. బూజుపట్టిన సనాతన సంస్కృతి సంప్రదాయాలు పట్టుకొని వేళాడడం చూస్తుంటే చదువుకున్న వాళ్లలో శాస్త్రీయదృక్పథం వైజ్ఞానిక స్పృహ వికసించకపోవడం గుడ్డి నమ్మకమే కారణం. మనుషులు చేసిన దేవుళ్ల పేరిట కోట్లుగుమ్మరించి ప్రభుత్వ ఖజానా గండి కొడుతున్నారు. మరో దిక్కు ఆకలితో అలమటించి అసువులు బాసేవారిసంఖ్య ప్రపంచ దేశాలతోపోలిస్తే మనదేశంలో రోజురోజుకు గణనీయంగా పెరుగుతుంది. దేశం ఎటువైపు ప్రయాణం చేస్తుందో తెలుస్తుంది. ఎక్కడ ఉంది అభివృద్ధి? ఎక్కడ ఉన్నావే కంబళి అంటే వేసిన చోటనే ఉన్నాను గొంగళి అన్నదట. ముంచుకొస్తున్న ముప్పును గమనించాలి. గుజరాత్‌లో రెండు, ఒడిశాలో రెండు బిఎఫ్7వేరియంట్లు గుర్తించారు. చైనా, అమెరికా, బ్రెజిల్,జపాన్ దేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు భారత్‌ను కలవరపెడుతున్నాయి. అగ్రరాజ్యాలలో కూడా విజృంభించింది. ఇంతకు ముందు కూడా జాగ్రత్తలు పాటించకపోవడం వలన భారీగా కేసులు పెరిగి ప్రాణాలు కోల్పోయారు. కరోనా వ్యాప్తికి అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో మాస్కులు శానిటైజర్లు తప్పనిసరిగా వాడాలి. భౌతిక దూరం పాటించాలి. విదేశాలకు విమాన సర్వీస్‌లు నిలుపువేయాలి. జోడో పాదయాత్రలు రాజకీయ సభలు, సమావేశాలు వాయిదా వేసి అవసరం అనిపిస్తే తప్పనిసరిగా లాక్‌డౌన్‌విధించాలి. ప్రజల ప్రాణాల కన్నా రాజకీయ పదవులు డబ్బులు మిన్నకాదని పాలకులు విజ్ఞతతో గ్రహించాలి. ●

# నేరస్తులకు స్వాగత సత్కారాలా?



తడకమళ్ల మురళీధర్

హ త్య, అత్యాచారం, కుట్ర లాంటి నేరాల కింద యావజ్జీవ శిక్షపడి ప్రభుత్వాల దయతో ముందస్తుగా జైలు నుండి విడుదలైన దోషులకు, బెయిల్‌పై విడుదలైన విచారణ ఖైదీలకు పూల దండలు, బొకేలు, స్వీట్లు, ఊరేగింపులతో, డప్పులతో, జయజయ ధ్వానాలతో, పాదాభివందనాలతో అభిమానులు, రాజకీయ నాయకులు ఘనస్వాగతం పలికే చెడు సంస్కృతి దేశమంతటాపాకింది. జైలు నుండి విడుదలైన మరుక్షణం నుండి రెచ్చగొట్టే ప్రసంగాలు, ప్రత్యర్థి రాజకీయ నాయకులను ఉద్రేకపరిచే బూతు వ్యాఖ్యానాలు, తిట్ల దండకాలు షరామామూలే. ఇటువంటి సంఘటనలను ప్రోత్సహించరాదనే కాబోలు ఇటీవల ఒక నాయకునికి బెయిల్ మంజూరు చేస్తూ ఊరేగింపులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని ఒక ఉన్నత న్యాయస్థానం షరతు విధించింది. గోద్రా అల్లర్లలో హత్య, సామూహిక అత్యాచారం, కుట్ర లాంటి ఘోరమైన నేరాలు చేసినట్లు రుజువై సెషన్స్ న్యాయస్థానం, ఉన్నత న్యాయస్థానాలచే యావజ్జీవ శిక్ష విధింపబడి 14 సంవత్సరాలు పైబడి జైలు జీవితం గడిపి నిబంధనల ప్రకారం ముందుస్తుగా విడుదలైన 11మంది దోషులకు కూడా డప్పుల దరువులు, పూలదండలు, పాదాభివందనాలతో ఘన స్వాగతం లభించిందంటే మనం దీన్నిఏ విధంగా తీసుకోవాలి.సమాజవాది పార్టీకి చెందిన ఆజాం ఖాన్ చీటింగ్ కేసులో 27 నెలల జైలు జీవితం గడిపి బెయిల్ మీద విడుదలైతే పార్టీ కార్యకర్తలు బ్యానర్లు, ఫ్లెక్సీలు కట్టి బ్రహ్మాండంగా స్వాగతం చెప్పారు.అతనిపై భూకబ్జా కేసులతోసహ దాదాపు 88క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నట్లు వార్త. ఆర్‌జెడి నాయకుడు మహమ్మద్ షాబుద్దీన్ హత్యానేరంపై 11 సంవత్సరాల జైలు జీవితం గడిపిన అనంతరం బెయిల్‌పై విడుదల కాగా రాజకీయ పార్టీలు దాదాపు 300 వాహనాలతో జైలు నుండి ఊరేగింపుగా తీసుకువెళ్లాయి. అతనిపై హత్యా, కిడ్నాప్ లాంటి 39క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నాయని సమాచారం. శ్రీకాంత్ త్యాగి అనే రాజకీయ నాయకుడు గ్యాంగ్‌స్టర్ నేరాలపై జైలు జీవితం గడిపి బెయిల్‌పై విడుదలకాగా అతని అనుచరులు పూలదండలు,బొకేలు, స్వీట్లతో 'శ్రీకాంత్ భయ్యా జిందాబాద్' అని నినాదాలు చేస్తూ అట్టహాసం చేశారు. అప్పటి పార్లమెంటు సభ్యుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్విడ్ ప్రోకో కేసులు, అక్రమ ఆస్తులకేసుల్లో 16 నెలలపాటు జైలులో విచారణ ఖైదీగా గడిపి బెయిల్‌పై విడుదలైతే,వందల కొద్దీ కాన్వాయ్‌లతో, బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తుండగా జైలు నుండి ఇంటి దాకా తోడుకొని వెళ్లారు. తర్వాత కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డారు. అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థికి ఓటు వేయడానికి ఒక ఎమ్మెల్సీకి లంచం ఇస్తూ అవినీతి నిరోధక శాఖ వారికి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన కేసులో విచారణ ఖైదీగా నెలపైగా జైలులో ఉండి బెయిల్‌పై విడుదలైతే, వేలమంది అనుచరులు, పార్టీ కార్యకర్తలు టపాసులు పేలుస్తూ డప్పుల దరువులతో, పూలదండలతో ఊరేగింపుగా, కార్యకర్తల జైజై నినాదాలతో జైలునుండి తెలుగుదేశం పార్టీ ఆఫీసు దాకా తీసుకువెళ్లారు. మహిళాకార్యకర్తలు దిష్టితీయడం, హారతులు ఇవ్వడం మామూలే. తర్వాత కాలంలో రేవంత్‌రెడ్డిపార్టీ మారి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడయ్యారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఒక హత్య కేసులో యావజ్జీవ శిక్ష విధింపబడి, ఉన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయగా జైలు నుండి విడుదలైన 8మంది దోషులను ప్రస్తుతం కేంద్రంలో పదవిలోనున్న మంత్రివర్యులు తన నివాసంలోదండలు వేసి సత్కరించినట్లు వార్తలు చదవడమేకాకుండా ఆ ఫొటోలు మీడియాలో హల్‌చల్ చేశాయి. ప్రత్యర్థి పార్టీలు విమర్శలు ఎక్కుపెట్టాయి.దేవుడి ప్రత్యక్ష రూపంగా కొలువబడే హర్యానాకు చెందిన డేరా బాబా గుర్మీత్ రామ్‌రహీం సింగ్ రాజకీయ నాయకులను మించి బాగా పలుకుబడి ఉన్నవాడు. చాలా పెద్ద ఆశ్రమాన్ని నడిపిస్తూ లక్షల మందిని తన భక్తులుగా చేర్చుకున్నాడు.రెండు అత్యాచార కేసుల్లో, రెండు హత్య కేసుల్లో, ఇంకా ఇతర కేసుల్లో 20 సంవత్సరాలు కారాగారశిక్ష, జీవిత ఖైదు విధింపబడి కటకటాలు లెక్కిస్తున్న డేరాబాబా ఆరోగ్యకారణాలు చూపిస్తూ మూడు, నాలుగు పర్యాయాలు 20 రోజులు, 30 రోజులు, 40 రోజులు పెరోల్ మీద జైలు నుండి విడుదలైన ప్రతిసారి జైలు బయట అతడికి గ్రాండ్‌గా స్వాగతం లభిస్తుంది. విచిత్ర మేమంటే ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలకు ముందు అతడు పెరోల్‌పై విడుదల అవుతున్నాడంటే ఇందులో ఏదో మతలబు ఉండవచ్చు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులకు కూడా ఇటువంటి స్వాగత సంబురాలు జరిగి ఉండవు. ప్రత్యక్షం గా మనకళ్లతో చూస్తున్నహత్య, అత్యాచార, రాజకీయనాయకులు, దేవుడి పేరిట క్రిమినల్‌చర్యలకు పాల్పడిశిక్షలు అనుభవించే వారికి ఇటువంటి స్వాగతాలు అవసరమా ప్రజలు ఆలోచించాలి. ●

(రచయిత: జిల్లా జడ్జి రిటైర్డ్)

# ప్రజావాక్కు



## వ్యవసాయ బోర్లకు మీటర్ల బిగింపు

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే ప్రయత్నం పట్ల రైతుల నుండితీవ్రవ్యతిరేకత ఎదురవుతున్నా ఈప్రక్రియలో ముందుకు వెళ్తూనే ఉంది.తాజాగా అమృత్ జల్ పేరుతో మున్సిపల్ సంస్కరణల్లో భాగంగావిజయవాడ పట్టణంలో పలు ప్రాంతాలలో ఇంటి కుళాయిలకు మీటర్లు బిగించడం ప్రారంభమైంది. ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయితే, వచ్చే రెండేళ్లలో రాష్ట్రమంతటా ఈ మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తి చేస్తామని పురపాలక శాఖామాత్యులుఇటీవలే ప్రకటించారు. ఇంటి యజమానులకు చెప్పకుండా, వారి అనుమతి లేకుండా ఏకపక్షంగా నీటి మీటర్ల బిగింపు ప్రక్రియ పట్ల తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతున్నా ప్రభుత్వం వెనుకడుగు వేయకపోవడం బాధాకరం. నీటి మీటర్లవల్ల భారంఉండదని పాలకులు, అధికారులు చెబుతున్నా, భవిష్యత్తులో ప్రజలపై తీవ్ర భారం పడుతుంది. 24 గంటలు నీటి సరఫరా పేరుతో నీటి మీటర్లు పెట్టడం సరికాదు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఇళ్లల్లో బిందెలు, బకెట్లలో నీళ్లు కొనుక్కోవాల్సి వస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇతర శాఖల్లో ఖాళీల భర్తీ మాటేమిటి?

కొలీజియం విధానం వలన న్యాయమూర్తుల ఎంపిక, భర్తీ ఆలస్యమవుతుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి అంటున్నారు. మరి, సి.బి.ఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, వివిధ ట్రిబ్యునళ్ల ఖాళీలభర్తీ ఎందుకు చేయలేకపోతున్నారు? కేంద్ర ఆరోగ్య శాఖలో20వేల పైచిలుకు ఖాళీలు భర్తీ చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ వ్యవస్థలను బలోపేతం చేయకుండా రాజకీయ అవసరాల కోసంవాటిని బలహీనపరిచే కుతంత్రపు ఆలోచనలకు స్వస్తి పలకాలి. లేకుంటే కాంగ్రెస్‌కు పట్టిన గతే బిజెపికి పడుతుంది. ఇది గుర్తుంచుకోవాలి.

-జి.భారతీదేవి, ఏలూరు

## కేసుల పరిష్కారం సాధ్యమేనా?

ప్రజాప్రతినిధుల అవినీతిబాగోతాలు,వారిపై కేంద్ర దర్యాప్తు,నిఘా సంస్థలఅభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడంలేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలాఅవినీతికి పాల్పడి,అభియోగాలను ఎదుర్కొంటున్న వారు,మా వెంట్రుకలు ఎవరూ పీకలేరు అని బాహాటంగానసవాళ్లు విసురుతున్నారు. నిజానికి ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకర హెచ్చరిక అని చెప్పాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కేంద్రానికి, న్యాయానికి జరిగిన సమరంలో..

సమరం అంటూ పెద్దమాటలు అవసరంలేదు. కానీ కేంద్రానికి, అత్యున్నత న్యాయస్థానానికి మధ్యఘర్షణలు మాత్రం ముదురుతున్నాయి.కేంద్ర న్యాయశాఖామంత్రి తరచుగా న్యాయస్థానాన్ని తప్పుపడుతున్నారు. కొన్నివిషయాల్లో విమర్శలు అర్థవంతంగానే ఉన్నా,కొన్ని విషయాలు అనవసరపు విమర్శలుగానే అనిపిస్తున్నాయి. న్యాయస్థానం తన పరిధిలో ప్రతిస్పందిస్తోంది. అయితే ఈతరహా విమర్శలు ప్రతివిమర్శలూఅంతిమంగా ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తాయి. ప్రజలకుఅందాల్సిన న్యాయం పట్ల ఇరువురూకలిసి ఆలోచించాల్సినచోట స్పర్థల వల్ల నష్టమే. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు లక్షలాది ముఖ్యమైన కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ న్యాయవ్యవస్థ సెలవులు బాగా తీసుకోవడంమానలేదు. చిన్నచిన్న కేసులు,బెయిల్‌పై నిర్ణయాలు, ప్రజాప్రయోజనవ్యాజ్యాలపై సమయం వెచ్చిస్తుందన్నట్లు అన్నారు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## మాట నిలబెట్టుకోవాలి!

వైకాపా తన ఎన్నికల వాగ్దాన పత్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సహకార పాల డైరీలకు పాలు పోస్తే ప్రతి లీటరు పాలకు ప్రభుత్వం నాలుగు రూపాయలు సబ్సిడీ ఇస్తుందని పాడి రైతులకు హామీ ఇచ్చారు.మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఆ హామీ నెరవేర్చలేదు. ముఖ్యమంత్రి మాట తప్పారని పాడి రైతులు ఎంతో ఆశగా సబ్సిడీ కోసం ఎదురు చూస్తున్నారు. నిజానికి పశు దాణా ఖర్చు, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులునష్టాల పాలవుతున్నారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతి.అన్నమాట నిలబెట్టుకొని పాడి రైతులకు న్యాయం చేయాలి. ప్రజాప్రతినిధులు ఈ విషయంలో రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## అంతా ప్రజల చేతుల్లో ఉంది

ఈ ఎనిమిదేళ్లలో తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నోపథకాలు రూపొందించి అమలు చేసిందని తమ పార్టీ గురించి మోడీ గురించి కేంద్ర మంత్రులు,బిజెపి నాయకులు సభలు, సమావేశాల్లో గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇందుకోసం రేడియోను ఉపయోగించుకుంటున్నారు.సోషల్ మీడియాలో అదే పనిగా ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టి తమపై పడేలా చూసుకుంటున్నారు. అయితే సంక్షేమ పథకాలే గెలిపించేటట్లయితే గతంలో పనిచేసిన సిఎంలు, ఎమ్మెల్యేలు ఓడిపోయి ఉండే వారు కాదు. పాలకుల నీతినిజాయితీలు ముఖ్యం.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

24-12Pg5:Layout 1 12/24/22 12:33 AM Page 1



# నేపాల్ జైలు నుంచి కిల్లర్ చార్లెస్ శోభరాజ్ విడుదల

**ఖాట్మండు, డిసెంబరు 23:** కరుడుగట్టిన నేరస్థుడు, బికిని సీరియల్ కిల్లర్‌గా పేరుగాంచిన చార్లెస్ శోభరాజ్ (78) నేపాల్‌లోని ఖాట్మండు జైలు నుంచి శుక్రవారం విడుదలయ్యాడు. అమెరికన్ టూరిస్టు కోనీ జో బ్రాంజిచ్, అతడి కెనడా ఫ్రెండ్ లారెంట్ కారియర్‌లను హత్య చేసిన కేసులో చార్లెస్ శోభరాజ్‌కు నేపాల్ కోర్టు జీవితఖైదు విధించగా, క్షీణించిన ఆరోగ్యం, మెరుగైన ప్రవర్తన కారణంగా అతడిని విడుదల చేయాలంటూ నేపాల్ సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో చార్లెస్ శోభరాజ్‌కు శుక్ర వారం తో జైలు జీవితం నుంచి విముర్తి కలి గింది. అతడిని నేపాల్ అధికారులు ఫ్రాన్స్‌కు పంపించిఎ ేయను న్నారు. ఛార్లెస్ శోభ రాజ్ తండ్రి భారతీ



యుడు కాగా, తల్లి వియత్నాం మహిళ. అయితే భర్త నుంచి విడిపోయిన చార్లెస్ శోభరాజ్ తల్లి తర్వాత కాలంలో ఓ ఫ్రెంచ్ సైనికుడిని పెళ్లి చేసుకుంది. దాంతో చార్లెస్ శోభరాజ్‌కు ఫ్రాన్స్ పౌరసత్వం లభించింది. 1970వ దశకంలో వరుస హత్యలతో చార్లెస్ శోభరాజ్ పేరు మార్మోగిపోయింది. ముఖ్యంగా పాశ్చాత్యదేశాల నుంచి వచ్చే టూరిస్టులను లక్ష్యంగా చేసుకుని, వారికి డ్రగ్స్ ఇచ్చి మత్తులో ముంచేయడం, అందినంత దోచుకోవడం, ఆపై వారిని తగలబెట్టడం చేసేవాడు. మొత్తమీద20 వరకు హత్యలు చేశాడు. థాయ్‌లాండ్‌లోని పట్టాయా బీచ్‌లో ఆరుగురు మహిళలను ఇలాగే హతమార్చాడు. వారందరూ బికినీలు ధరించిన స్థితిలో విగతజీవులుగా పడిఉన్నారు. అప్పటినుంచి చార్లెస్ శోభరాజ్‌కు బికినీ కిల్లర్ అనే పేరు స్థిరపడిపోయింది. ఓ సారి ఢిల్లీలో ఫ్రెంచ్ విద్యార్థులకు మత్తుమందు ఇచ్చిన కేసులో తీహార్ జైలుకు వెళ్లాడు. అయితే తన పుట్టినరోజు అని చెప్పిజైలు అధికారులకు నిద్రమాత్రల పొడి కలిపిన స్వీట్లు, కేకు ముక్కలు ఇచ్చి, వారు మత్తుకు గురయ్యాక జైలు నుంచి పారిపోయాడు. ఈ ఘటన 1986లో జరిగింది. అయితే ఈ ఘటన జరిగిన 22 రోజులకే శోభరాజ్‌ను మధుకర్ జెండే అనే పోలీసు అధికారి గోవాలో పట్టుకున్నాడు. ఓ రెస్టారెంట్‌లో శోభరాజ్‌ను అదుపులోకి తీసుకోగా, ఆ రెస్టారెంట్ వారు ఆ పోలీసు అధికారి గౌరవార్థం జెండే ప్లాటర్ పేరుతో ఓ వంటకాన్ని కూడా అతిథులకు వడ్డించడం ప్రారంభించారు. ఇక మళ్లీ జైలుకు వెళ్లిన చార్లెస్ శోభరాజ్ 1997లో విడుదలయ్యాడు. ఫ్రాన్స్‌కు వెళ్లిపోయాడు. తన హత్యలకు సంబంధించిన వివరాలను మీడియాకు భారీ మొత్తానికి అమ్ముకునేవాడు. తనను ఇంటర్వ్యూ చేసినందుకు అత్యధిక మొత్తాల్లో డబ్బు వసూలు చేసేవాడు. ఆ తర్వాత 2003లో చార్లెస్ శోభరాజ్‌ను నేపాల్‌లో ఓ కాసినోలో అరెస్ట్ చేశారు. అమెరికా, కెనడా టూరిస్టులను హత్య చేశాడని నిర్ధారణ కావడంతో కోర్టు జీవితకాల ఖైదు విధించింది. ఇప్పుడీ కేసులోనే శోభరాజ్ రిలీజ్ అయ్యాడు. చార్లెస్ శోభరాజ్, వియత్నాం తల్లి, భారత్‌కు చెందిన తండ్రికి పుట్టినప్పటికీ, వారు కొద్దికాలంలోనే విడిపోవడంతో సవతి తండ్రి అయిన ఫ్రెంచి సైనికుడి పెంపకంలో పెరిగాడు. అయితే తల్లికి, ఫ్రెంచి సైనికుడికి పుట్టిన పిల్లలను బాగా చూసుకుంటూ, తనను నిర్లక్ష్యం చేస్తున్నారన్న భావన అతడిలో వయసుతో పాటే పెరిగిపెద్దదయింది. క్రమేపీ అతడిని నేర ప్రవృత్తి వైపు నడిచేలా చేసింది.

# పార్లమెంటు శీతాకాల సమావేశాలు నిరవధిక వాయిదా



## ఇండోచైనా సరిహద్దు ఉద్రిక్తతల పైనే వాడివేడి నిరసనలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** పార్లమెంటు ఉభయసభలు నిరవదిక వాయిదాపడ్డాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌థంకర్‌లు ఇరువురు కూడా సభలను నిరవధిక వాయిదావేస్తున్నట్లుప్రకటించారు. ఈనెల ఏడవ తేదీ ప్రారంభం అయిన పార్లమెంటు శీతాకాలసమావేశాలు వాస్తవానికి 29వ తేదీవరకూ జరగాల్సి ఉంది. అయితే వారం రోజులు ముందుగానే అంటే శుక్రవారం నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాజ్యసభలో సభా కార్యక్రమాలు 102 శాతం ఉత్పాదకతతో జరిగాయని ఉపరాష్ట్రపతి కార్యాలయం ప్రకటన విదుదలచేసింది. మొత్తం 64 గంటల 50 నిమిషాలపాటు 13సార్లు సమావేశం అయిందని థంకర్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కాంగ్రెస్‌నేత మల్లిఖార్జున్‌ఖర్గేలు సభలో పాల్గొన్నారు. లోక్‌సభ పరంగా సభలో 13సార్లు సమావేశాలుజరిగాయి. మొత్తం 62 గంటల 42 నిమిషాలు ఉత్పాదకత పెరిగిందని స్పీకర్ ఓంబిర్లా వెల్లడించారు. సభాపరంగా పనితీరు 97శాతం ఉత్పాదకతతో పనిచేసినట్లు తెలిపారు. మొత్తంగా 18 గంటల 48 నిమిషాలపాటు లోక్‌సభలో అంతరాయాలు జరిగాయని ఆయన అన్నారు. కొవిడ్, వాతావరణ మార్పులపై చర్చలుజరిగాయని వాతావరణ మార్పులపై చర్చలు అసంపూర్తిగానే మిగిలినట్లు తేలింది. ఇక ఉభయసభల్లో ఎక్కువ అంతరాయాలు నెలకొన్నాయి. వాడివేడిగా నిరసనలు, నినాదాలు కూడా చోటు చేసుకన్నాయి. అరుణా చల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో నెల కొన్న సరిహద్దు ఘర్షణలపైనే చర్చలు జరపాలని ప్రధాన ప్రతిపక్షాలన్నీ పట్టు బట్టాయి. ఇక సభల్లో ఎస్‌టి ఉత్తర్వులు 1950కి సవరణలు ఆమోదం పొందాయి. వన్యమృగ సంరక్షణ సవరణబిల్లు 2021, ఇంధన సంరక్షణ సవరణబిల్లు 2022, యాంటీ మారిటైమ్ పైరసీబిల్లు 2019కి సవరణలు ఆమోదం పొందాయి. విపక్షాలనిరసనలతో ఉభయసభలు అనేకసార్లు వాయిదాలు పడ్డాయి. వాణిజ్యమంత్రి పియూష్ గోయల్ జనవిశ్వాస్ కేటా యింపుల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. స్వల్ప నేరాలను శిక్షార్హమైనవిగా పొందుపరచడాన్ని మిన హాయించడంపై ఈ బిల్లునుప్రవేవపెట్టారు. టిఎంసి ఎంపి మహువా మోయిత్రా చేసిన పప్పు వ్యాఖ్యలు సభలో కలకలం రేపాయి. చైనా మరికొన్ని దేశాల్లో కొవిడ్‌కేసులు ఉధృతిపై కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయలోక్‌సబలో నివేదిక ఇచ్చారు. దేశంలోకూడా కొవిడ్‌ప్రమాణాలను మళ్లీ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక బీహార్ బిజెపి ఎంపిలు పార్లమెం టులోని గాంధీ విగ్రహం వద్ద బీహార్‌లోని హూచ్ విషాదంలో మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. సుమారు 30 మంది కల్తీ మద్యంసేవించి సారన్ జిల్లాలో చని పోయారని వారికి పరిహారం చెల్లిం చాలని పట్టు బట్టారు. ఇక విద్యుత్ రంగాన్ని ప్రైవేటీ కరించ డంపై వామపక్ష పార్టీలకు సంబంధించిన ఎంపిలు గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వ హించారు. కొవిడ్‌కేసులు ఉధృతితో ఎంపిలు, ఇతర సిబ్బంది అధికారులు మొత్తం మాస్క్‌లు ధరించి పార్లమెంటుకు వచ్చారు.
మాస్క్‌లతో రాని వారికి సిబ్బంది మాస్క్‌లను కూడా అందచేసారు. అలాగే దేశంలోని కొన్ని యూనివర్సిటీల్లో అధికారిక భాషగా హిందీని అమలుచేయడంపైనా ఉభయ సభల్లో నిరసనలు వ్యక్తం అయ్యాయి. సెంట్రల్ యూనివర్సిటీల్లో హిందీభాషను నిర్బం ధంగా రుద్దుతున్నారని సభ్యులు ఆరోపించారు. చివరిరోజువరకూ కూడా ఉభయ సభల్లో సభ్యులు భారత్‌చైనా సరిహద్దుల్లోని ఉద్రిక్తతలపై చర్చలు జరపాల్సిందేనని పట్టుబట్టారు. దీనితో అనేకసార్లు ఉభయసభలు కూడా వాయిదా పడ్డాయి.

# రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాల సరఫరా

**న్యూయార్క్, డిసెంబరు 23:** ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో ఉత్తరకొరియా కూడా పరోక్షంగా తలదూర్చింది. మాస్కోకు మద్దతుగా ఈ యుద్ధంలో పాల్గొన్న వాగ్నార్‌ప్రైవేటు సైన్యానికి ఉత్తరకొరియా ఆయుధాలను సరఫరాచేస్తోందని అమెరికా ఆరోపించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెఫ్‌గా పనిచేస్తున్న ప్రిగోజిన్ నేతృత్వంలోని వాగ్నార్ ప్రైవేటు సైన్యానికి ఉత్తరకొరియా ఆయుధసరఫరాచేస్తోంది. కొన్నాళ్లనుంచి ఉక్రెయిన్‌లో ఆపరేషన్‌నిమిత్తం వాగ్నార్‌గ్రూపు ఆయుధ సరఫరాదారులకోసం ప్రపంచ వ్యాప్తంగా గాలిస్తోందని, ఇటీవలే ఉత్తరకొరియా తొలివిడత ఆయుధాలను సరఫరాచేసిందని అమెరికా ధృవీకరించింది. వీటికి చెల్లింపులు కూడా జరిగాయని, వీటిల్లో ఆక్రమణలకు ఉపయోగించే రాకెట్లు, క్షిపణులున్నాయని వాగ్నార్‌గ్రూప్‌ప్రతినెలా సుమారు వందమిలియన్ డాలర్లు వెచ్చిస్తోందని అమెరికా ఉటంకించింది. ప్రపంచ వ్యాప్తంగా రష్యాను ఏకాకిచేయడంతో పుతినే ఆయుధ సాయంకోసం ఉత్తరకొరియాను ఆశ్రయించారని శ్వేతసౌధంప్రతినిధి జాన్‌కెర్బీ అన్నారు. ఈ విషయంపై వాగ్నార్‌గ్రూప్ అధిపతి పుతిన్ చెఫ్‌గా పేరున్న ప్రిగోజిన్ స్పందించారు. అది తప్పుడు ప్రచారమని కొట్టిపారేశారు. మరోవైపు ఉత్తరకొరియా విదేశీ



వ్యవహారాలశాఖకూడా ఈప్రచారం ఆధారరహితమని వెల్లడించింది. ఉత్తరకొరియానుంచి ఎప్పుడూ ఆయుధాలు రష్యాకువెళ్లలేదని తెలిపింది. కొన్ని నెలలనుంచి అమెరికా భద్రతా నిపుణులు ఉత్తరకొరియానుంచి రష్యాకు ఆయుధాలు చేరుతున్నాయని పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆయుధాలను మధ్యప్రాచ్యం, ఉత్తరాఫ్రికా మీదుగా రష్యాకు చేరవేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వాగ్నార్ పిఎంసి రష్యాప్రైవేటు సైన్యం. వాస్తవానికి ఈపేరుతో ఏకంపెనీ కూడా రిజిస్టరుకాలేదు. రష్యాసైన్యానికి చెందిన మాజీ లెఫ్టినెంట్ కల్నర్ దిమిత్రి ఉత్కిన్ ఈసంస్థను ప్రారంభించాడు. జర్మనీ నీయంతకు ఇష్టమైన ఒపేరా కంపోజర్ వాగ్నార్‌పేరిట ప్రారంబించినట్లు రికార్డులున్నాయి. ఉత్కిన్‌ప్రిగోజిన్‌కు మధ్య అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. ప్రిగోజిన్ వ్యాపార లక్ష్యాలు, క్రెమ్లిన్ జాతీయ లక్ష్యాలమధ్య సారూప్యత ఉండటంతో వాగ్నార్ సంస్థకు ఎదురులేకుండాపోయింది. వాగ్నార్‌బృందంలో అత్యధికంగా మాజీ సైనికులే ఉంటారు. వీరికి కొన్ని సందర్భాల్లో సాధారణ రష్యాసైనికులకంటే ఎక్కువ చెల్లింపులు జరుపుతారు.



# నన్ను గాడిదలా తయారు చేశారు


## పాక్ మంత్రి భుట్టో

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఐక్యరాజ్యసమితిలో భారత ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో ఇటీవల వార్తల్లో నిలిచిన సంగతి విదితమే. ఇదే సమయంలో ఆయన విదేశీ పర్యటనలపై స్వదేశంలోనూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా వీటిపై స్పందించిన ఆయన, తనను తాను గాడిదలా అభివర్ణించుకున్నారు. సొంత ఖర్చుతోనే విదేశీ ప్రయాణాలు చేస్తున్నానని, తన విదేశాంగ శాఖ తనతో గాడిదలా పనిచేయించుకుంటోందని వ్యాఖ్యానించారు. అమెరికాలో పర్యటిస్తున్న ఆయన పాక్ జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కొంతకాలంగా పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఇటువంటి సమయంలో బిలావల్ భుట్టో విదేశీ పర్యటనలు చేస్తున్నారంటూ వచ్చిన విమర్శలపై ఆయన స్పందిస్తూ, సొంతంగా ప్రయాణ టిక్కెట్లు, హోటల్ బిల్లులు చెల్లించే ఏకైక విదేశాంగ మంత్రి నేనే కావచ్చు. తమ దేశం, ప్రజలపై ఎటువంటి భారాన్ని వేయడం లేదు. ఒకవేళ ఖర్చులు పెట్టినా, విదేశాంగ మంత్రిగా ఈ పర్యటన నా ప్రయోజనం కోసం కాదు. పాకిస్థాన్‌కు లబ్ధి చేకూర్చేందుకే. చాలా శ్రమిస్తున్నా. ఇతరులు మాత్రం సరదా పర్యటన కోసం విదేశాలకు వెళ్లారు. వీళ్ల మాత్రం నన్ను గాడిదలా పనిచేసేలా చేశారు అని వివరించారు. అయితే పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ఆయన న్యూయార్క్‌లో అరెస్టయ్యారంటూ సామాజిక మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి ముంతాజ్ జెరా బలోచ్ ఆ ప్రచారాన్ని ఖండించారు. అవన్నీ అబద్ధాలని, వాస్తవ విరుద్ధాలని స్పష్టం చేశారు. అధికారిక పర్యటనలో భాగంగానే ఆయన అమెరికాలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు.

# 'చైనాలో కేసులతో మనం భయపడక్కర్లేదు'

## మార్గదర్శకాలను విడుదల చేసిన కేంద్ర ఆరోగ్యశాఖ

**చైనా, డిసెంబరు 23:** చైనాలో కరోనా ఇన్ఫెక్షన్ కేసులు భారీగా పెరిగిపోతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలనూ అప్రమత్తం చేసింది. మస్క్‌లు విధిగా ధరించడం, శానిటైజర్లను ఉపయోగించడం, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సంచరించకపోవడం, భౌతిక దూరం ఇలాంటి చర్యలను పాటించాలంటూ కేంద్ర ఆరోగ్య శాఖ కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. కాకపోతే ఇవి ముందు జాగ్రత్త కోసం చేసినవే. చైనాలో కేసుల తీవ్రతను చూసి మనం భయపడిపోవనక్కర్లేదని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు ఆధారంగా ఉన్న కీలక గణాంకాలను వారు ప్రస్తావిస్తున్నారు. ఈ నెల 21 నాటికి రోజువారీ సగటు కేసుల సంఖ్య 139గానే ఉంది. 2020 మార్చి 31 తర్వాత ఇదే అత్యంత కనిష్టస్థాయి. కరోనా మూడో విడతలో 2021 డిసెంబరు 16 నుంచి కేసులు వెలుగుచూశాయి. కానీ 10 రోజుల తర్వాత డిసెంబర్ 26 నుంచి పెరుగుదల కనిపించింది. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి మన దగ్గర లేదు. నెల క్రితంతో చూస్తే ప్రస్తుతం వారం వారీ సగటు కొత్త కేసులు 30 శాతం తక్కువగా ఉన్నాయి. గరిష్టంగా 100 కేసులకు మంచి నమోదు కావడం లేదు. కేరళలో 67, మహారాష్ట్రలో 22, కర్ణాటకలో 19 కేసులే వస్తున్నాయి. అయితే మన దగ్గర మరణాల రేటు మొదటి రెండు విడతల కంటే మూడో వేవ్‌లో తక్కువగా ఉంది. మొదట ఆల్ఫా వేరియంట్‌లో 1.25 శాతం, రెండో విడత డెల్టా వేవ్‌లో 1.07 శాతం, మూడో విడత కరోనా ఒమిక్రాన్ వేవ్‌లో మరణాల రేటు 0.36శాతం చొప్పున నమోదైంది. ప్రస్తుతం మరణాలు నమోదు కావడం లేదు. మన దగ్గర గతంతో పోలిస్తే కరోనా నిర్ధారణ పరీక్షలు పెద్దగా న్విహించడం లేదు. పరీక్షల కోసం ఎవరూ ముందుకు రావడం లేదు. లక్షణాలు చాలా స్వల్పంగా ఉండడంతో ప్రజలు సాధారణ ఔషధాలను తీసుకుంటున్నారు. పరీక్షల కోసం, వైద్యుల వద్దకు రావడం లేదు. కనుక ఇవన్నీ లెక్కల్లోకి రావడం లేదన్న అభిప్రాయం ఉంది. మన దగ్గర ఇప్పటికే మూడు విడతలు కరోనా వ్యాప్తి చెందడం, దాదాపు అందరూఏ ఇన్ఫెక్షన్ల బారినపడడం, ఎక్కువ మంది రెండు డోసుల టీకాలు తీసుకోవడంతో రోగ నిరోధక శక్తి బలంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. కనుక మనకు మరో విడత కరోనా రిస్క్, మరణాల రేటు అంతగా ఉండకపోవచ్చన్న విశ్లేషణ వినిపిస్తోంది. రెండు డోసుల టీకా తీసుకున్న వారు బూస్టర్ డోస్ తీసుకోవాలని సూచిస్తున్నారు. దీనికి తోడు కరోనా నివారణ చర్యలను అనుసరించడం ద్వారా నిశ్చితంగా ఉండొచ్చని సూచిస్తున్నారు. చైనాలో ఇంతవరకు ఏ వేవ్‌లోనూ పెద్దగా కేసులు రాలేదు. అక్కడి ప్రభుత్వం జీరో కొవిడ్ విధానం పేరుతో ఒక్క కేసు నమోదైనా, సదరు ప్రాంతంలో పూర్తిగా లాక్‌డౌన్ అమలు చేసింది. దీంతో అక్కడి జనాభాలో ఎక్కువ మంది ఇన్ఫెక్షన్ బారినపడలేదు. చైనాలో స్థానికంగా తయారైన టీకాలను ప్రజలకు ఇచ్చారు. ఆ టీకాలు సమర్థవంతమైనవి కావని అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఈ పరిణామాలే ఇప్పుడు అక్కడ పరిస్థితి తీవ్రతకు కారణాలు.



## ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని త్వరలో ముగిస్తాం: పుతిన్ ప్రకటన

**మాస్కో, డిసెంబరు 23:** ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని వేగంగా ముగించాలనుకుంటున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. మాస్కోలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ సంక్షోభాన్ని ముగించడమే మా లక్ష్యం. మేము ఇందుకోసం కష్టపడుతున్నాం. యుద్ధం ముగింపు దశకు వచ్చిందని నిర్ధారించుకోవడానికి యత్నిస్తున్నాం. దీనికి త్వరలోనే మెరుగ్గా ముగిస్తాం. ప్రతి సంక్షోభం ఏదో రకంగానో, చర్చలతోనో ముగుస్తుంది. ఈ విషయాన్ని కీల్‌లోని మా శత్రువులు అర్థం చేసుకోవాలి. అదే వారికి మంచిదవుతుంది అని పరోక్షంగా ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు పేట్రియాట్ వ్యవస్థలను అమెరికా సమకూర్చడం, జెలెన్‌స్కీ పర్యటనపై పుతిన్ స్పందిస్తూ, మాతో తలపడుతున్న వారికి చెబుతున్నాను. అదో రక్షణాత్మక ఆయుధం. దానికి విరుగుడు ఉంటుంది. ఇది సంక్షోభాన్ని మొత్తానికి మరింత సాగదీస్తుంది అని పుతిన్ పేర్కొన్నారు. రష్యా ఆర్మీచీఫ్ వాలేరి గెరిస్మోవ్ మాట్లాడుతూ డొనెట్స్క్‌కు పూర్తిగా స్వేచ్ఛ కల్పించడంపై దృష్టిపెట్టామన్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్తు, రవాణా వంటి మౌలిక సదుపాయాలు ఇక్కడ దెబ్బతింటున్నాయని అన్నారు. విదేశీ పర్యటనలో భాగంగా తొలిసారి అమెరికా వెళ్లిన జెలెన్‌స్కీకి అక్కడ అపూర్వ స్వాగతం లభించింది. ఆయన అమెరికాకు వెళ్లడానికి కొన్ని గంటల ముందే దాదాపు 1.8 బిలియన్ డాలర్ల విలువైన సైనిక ఉత్పత్తులను ఉక్రెయిన్‌కు అందించేందుకు అగ్రరాజ్యం ముందుకొచ్చింది. అంతేకాకుండా క్షిపణి దాడులకు కూడా తట్టుకునేందుకు వీలుగా పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థలు అందిస్తామని స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని అమెరికా భరోసా ఇచ్చింది.

# జోడోయాత్రతో పార్టీకి మరింతపెరగనున్న ఓటుబ్యాంకు

## ఎఐసిసి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** భారత్ జోడోయాత్ర కొనసాగింపువల్ల ప్రజలనుంచి పార్టీకి విశేషంగా ఆదరణ లభిస్తోందని, వందరోజులు పూర్తిచేసున్న జోడోయాత్ర హర్యానా, ఉత్తరప్రదేశ్‌లను దాటుకుని ఢిల్లీ ఆపై జమ్ముకాశ్మీర్‌కు చేరి అక్కడ ముగుస్తుందని పార్టీ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జి జైరామ్‌రమేష్ వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్‌మాట్లాడుతూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వోటు బ్యాంకు మరింతగాపెరుగుతుందని, భారత్‌జోడోయాత్ర ప్రభావం సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి ఎంతోమేలుచేసునందని ఆయన చెప్పారు. ఇప్పటికే అదికారపార్టీ బిజెపి దేశ ప్రజల మనోగతాన్ని పసిగట్టిందని, పార్టీ జోడోయాత్రను నిలిపివేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తోందని వేణుగోపాల్ విమర్శించారు. కాగాప్రస్తుతం జోడోయాత్ర హర్యానాలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# ఇండిగో విమానం టిక్కెట్టు రూ.2 వేలకే! - ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించిన విమానయాన సంస్థ

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలపై తగ్గింపు ధరకే టికెట్లు అందిస్తామని ప్రకటించింది. నేటి నుంచి డిసెంబర్ 25 వరకు మూడు రోజుల పాటు ఈ సేల్ నిర్వహిస్తోంది. దేశీయ ప్రయాణానికి రూ.2,023, అంతర్జాతీయ ప్రయాణాలకు రూ.4999కే టికెట్ ధరను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. 2023 జనవరి 15 నుంచి ఏప్రిల్ 14 మధ్య ప్రయాణానికి ఈ టికెట్లు లభిస్తాయని ఇండిగో ఓ ప్రకటనలో తెలిపింది. టికెట్లు అందుబాటులో ఉన్నంత వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని ఇండిగో వెల్లడించింది. ఈ స్పెషల్ డిస్కౌంట్ ఇతర ఏ ఆఫర్‌తోనూ గానీ, ప్రమోషన్‌తో గానీ, స్కీమ్‌తో గానీ కలిపి వర్తించదని తెలిపింది. అలాగే, ఇండిగో గ్రూప్ బుకింగ్స్ కూడా వర్తించదని పేర్కొంది. హెచ్‌ఎస్‌బిసి కస్టమర్లు మాత్రం అదనంగా క్యాష్‌బ్యాక్ పొందవచ్చని చెప్పింది. విమానయాన రంగం మునుపటి కంటే పుంజుకుందని, దీన్ని సెలబ్రేట్ చేసుకోవడంలో భాగంగా ఈ ఆఫర్‌ను తీసుకొచ్చినట్లు ఇండిగో గ్లోబల్ సేల్స్ హెడ్ వినయ్ మల్హోత్రా తెలిపారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ ఎక్కువ మంది ప్రయాణాలకు ఆసక్తి చూపుతారని, హాలిడే సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ వింటర్ సేల్‌ను తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇండిగోకు మొత్తం 290 విమానాలు ఉండగా రోజుకు 1600 విమాన సర్వీసులను నడుపుతోంది. ఇందులో 76 దేశీయ, 26 అంతర్జాతీయ గమ్యస్థానాలు ఉన్నాయి.



# కర్ణాటక కంటే పటిష్టంగా మహారాష్ట్ర తీర్మానం

## సరిహద్దు వివాదంపై మహా మంత్రి దేశాయి

**నాగ్‌పూర్, డిసెంబరు 23:** కర్ణాటకతో నెలకొన్న సరిహద్దు వివాదంపై వచ్చేవారం ఒక తీర్మానం ఆమోదించనున్నట్లు మహారాష్ట్ర మంత్రి శంభురాజ్ దేశాయి పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానం కంటే పదిరెట్లు అధికశక్తివంతంగా ఉంటుందని ఆయన అన్నారు. ఎక్సైజ్‌మంత్రిగా ఉన్న దేశాయి మాట్లాడుతూ ఈ తీర్మానాన్ని సోమవారం రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తుందని తెలిపారు. కర్ణాటక అసెంబ్లీ గత గురువారంరోజునే మహారాష్ట్రలో నెలకొన్న సరిహద్దు వివాదంపై ఏకగ్రీవంగాతీర్మానించింది. రాష్ట్ర భద్రత, సంక్షేమంపరంగా ఎలాంటి రాజీలేదని, ఒక్క అంగుళం భూమిని కూడా పొరుగురాష్ట్రానికి వదిలే ప్రశ్నేలేదని వివరించారు. ఈతీర్మానాన్ని కర్ణాటక అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి బొమ్మై ప్రతిపాదించారు. మూజువాణి ఓటుతో తీర్మానించారు. దీనిపై నాగ్‌పూర్‌లోని శాసనసభ కాంప్లెక్స్‌లో మంత్రి దేశాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్ర తీర్మానాన్ని ఈ వివాదంపై రూపొందించిందని, ఈ తీర్మానం కర్ణాటక తీర్మానంకంటే పదిరెట్లు శక్తివంతంగా ఉంటుందని సోమవారం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడంజరుగుతుందన్నారు. రెండురాష్ట్రాలముఖ్యమంత్రులు హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో చర్చలుజరిపినప్పటికీ కర్ణాటక ముఖ్యమంత్రి ఉల్లంఘించారని, సమావేశంలో నిర్ణయాలను కర్ణాటక సిఎం గౌరవించడంలేదని దుయ్యబట్టారు. మహారాష్ట్రసిఎం ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌లు మాట్లాడుతూ ఈ వివాదం చర్చలద్వారానే పరిష్కరించుకోవాలని ఆకాక్షిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక సరిహద్దు సమన్వయకమిటీ సభ్యుడు కూడా అయిన దేశాయి ఈ తీర్మానాన్ని మహారాష్ట్రవైపునుంచి ఆమోదించి కేంద్రానికి పంపించనున్నట్లు తెలిపారు. భాషాప్రాతిపదికన రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ జరిగిన 1957నుంచి ఈ సరిహద్దు వివాదంకొనసాగుతోంది. మహారాష్ట్ర కర్ణాటకలోని బెలగావి తమదేనని వాదిస్తోంది. పాత బాంబేప్రెసిడెన్సీ పరిధిలోకి వస్తుందని, మరాఠి మాట్లాడే జనాభా అక్కడెక్కువని వాదిస్తోంది. సుమారు 800మందికిపైగా మరాఠి మాట్లాడే గ్రామాలు ప్రస్తుతం కర్ణాటకలో ఉన్నాయని మహారాష్ట్ర కొత్తవాదన లేవదీసింది.





# ఢిల్లీ మేయర్ ఆప్ అభ్యర్థిగా షెల్లీ ఒబెరాయ్!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 23:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా తమ మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థులను ఆప్ ప్రకటించింది. మేయర్‌గా షెల్లీ ఒబెరాయ్, డిప్యూటీ మేయర్‌గా మొహమ్మద్ ఇక్బాల్ పేర్లను పేర్కొంది. కౌన్సిలర్‌గా షెల్లీ ఒబెరాయ్ తొలిసారి గెలుపొందారు. అంతకుముందు ఆమె ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఢిల్లీ మేయర్‌గా మహిళకు అవకాశం ఇస్తామని ఇంతకు ముందే ఆప్ ప్రక టించింది. చెప్పిన విధంగానే షెల్లీని ఆ పదవికి ఎంపిక చేసింది. ఇక డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఇక్బాల్ విషయానికి వస్తే ఆప్ నేత, ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన షోయబ్ ఇక్బాల్ కుమారుడు ఆయన. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన 17 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందాడు. ఈ ఎన్నికల్లో మొత్తం 250 స్థానాలకు గాను ఆప్ 134 స్థానాలను కైవసం చేసుకోగా బిజెపి 104 స్థానాల్లో గెలుపొందింది.

# 66.06కోట్లకుపెరిగిన కరోనా కేసులు 66.81 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో అయితే వైరస్‌పరిస్థితి మరింత కలవరం కలిగిస్తోంది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 66.06 కోట్లకు కరోనా కేసులుపెరిగి 66.81 లక్షలమంది చనిపోయారు. మరో 38,494 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.21 కోట్లకుపైగా కరోనా కేసులుపెరిగి వారిలో 19.76 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 23.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.05 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.76 లక్షలమంది చనిపోయారు. మరో 9388 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.08 లక్షలమంది చనిపోయారు. మరో 10,056 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.07 కోట్లకుపైగా బాధితులు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.64 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.40 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.32 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 2,58,321 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,999 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.35 కోట్లకుపైగా కరోనా బాధితులునమోదుకాగా వారిలో 23,171 మందిచనిపోయారు. 1.32 కోట్లకుపైగా కరోనా నుంచి రవకిరీకాగా మరో 3,24,192 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 157, ముగ్గురు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,678

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 157 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,678కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,608 మంది కోలుకోగా 3380మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,690కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో వైరస్ కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.



# తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా సానియా మీర్జా!

**లక్నో, డిసెంబరు 23:** గగన విహారాలు చేయడమే కాదు వైమానిక పోరాటాలకు సిద్ధమేనని వనితలు నిరూపించుకొంటున్నారు. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌కు చెందిన సానియామీర్జా తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా చరిత్ర సృష్టించనున్నారు. సానియాది మీర్జాపూర్‌లోని ఓ కుగ్రామం. తండ్రి టివి మెకానిక్. చిన్నతనం నుంచి ఆమెకు ఫైటర్ పైలట్ కావాలని కల. తొలి మహిళా ఫైటర్ పైలట్ అవని చతుర్వేది ఆమెకు ఆదర్శం. అప్పటికే మనదేశంలో ఎంతో మంది వనితలు యుద్ధ విమానాలతో ఆకాశంలో అవలీలగా విన్యాసాలు చేస్తున్నారు. వీటన్నింటిని చూసిన సానియా తన లక్ష్యాన్ని చేరుకునేందుకు జిల్లాలోని ఓ డిఫెన్స్ అకాడమీలో చేరారు. అక్కడ శిక్షణ తీసుకున్న తర్వాత ఎన్డీఏ పరీక్షలకు హాజరై 149వ ర్యాంక్‌తో ఉత్తీర్ణత సాధించారు. అలా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ పైలట్ కానున్న సానియా మీర్జా దేశంలోని తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా చరిత్రకెక్కనున్నారు.



## జనసేన ఆధ్వర్యంలో రైతు దినోత్సవం

**మాడుగుల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మాడుగులలో జాతీయ రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక శతకం పట్టు వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మంది రైతులను అభినందించి సత్కరించారు. గ్రామ పెద్దలు, పాల సంఘం ప్రెసిడెంట్లు, సభ్యులు, రోబ్బా మహేష్, గల్లా గణేష్, ఇల్లపు రమేష, మంచాల శివ, రాకేటి నూకరాజు, కోళ్ల చిన్న, ధరిమిశెట్టి అప్పలరాజు సంతో నూకరాజు, వేపాడ నాగు, తుంపాల మధు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి



**మాడుగుల డిసెంబర్ 23 ప్రభాతవార్త**

మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల మాడుగుల, చీడికాడ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ, మినీ అంగన్వాడి, కార్యకర్తలు ఆయాలు పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మాడుగుల సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి తెలిపారు. మాడుగుల మండలంలో శంకరం అంగన్వాడి కేంద్రంలో టీచర్ పోస్ట్ కోసం అర్హులైన గిరిజన అభ్యర్థిని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే జేడీ పేట పంచాయితీ ఎల్ గవరవరం అంగన్వాడి టీచర్ పోస్ట్‌కు గిరిజన అభ్యర్థిని, మినీ అంగన్వాడీ టీచర్ పోస్టుకు ఓసి అభ్యర్థిని దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే అవురవాడ పంచాయితీ ఏ.వీరనారాయణలో ఆయా పోస్టుకు గిరిజన అభ్యర్థిని దరఖాస్తు చేసుకోవాలని, కింతలి అంగన్వాడి కేంద్రంలో ఆయా పోస్ట్‌కు బీసీ బి అభ్యర్థిని, జలంపల్లి పంచాయితీలో రావిపాలెం కేంద్రం ఆయా పోస్ట్‌కు గిరిజన అభ్యర్థిని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇక చీడికాడ మండలం జి కొత్తపల్లి పంచాయితీ చినగో వాడలో ఖాళీగా ఉన్న ఆయా పోస్ట్‌కి కూడా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 18సం.లు నిండి ఉండాలని, ఓసి అభ్యర్థులు 21సం.ల నుంచి 35సం.ల లోపు వయసు వారే ఉండాలన్నారు. అభ్యర్థులు వివాహితులై స్థానికులై ఉంటూ ధృవపత్రం సమర్పించాలని సూచించారు. అభ్యర్థులు 26 నుంచి జనవరి 5వ తేదీలోగా స్వయంగా కానీ పోస్టు ద్వారా కాని తమ దరఖాస్తులను మాడుగుల ఐసిడిఎస్ కార్యాలయానికి అందజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## రైతు శ్రేయస్సు జనసేన లక్ష్యం

**మాడుగుల డిసెంబర్ 23 ప్రభాతవార్త**



రైతు శ్రేయస్సు జనసేన లక్ష్యమని ఆ దిశగా జనసేనని పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారని మాడుగుల నియోజక వర్గ జనసేన వీర మహిళ వీర సురేఖ అన్నారు. జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు కొణి దల పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం మాడుగుల నియోజకవర్గం వీర మహిళ నాయ కురాలు సురేఖ ఆధ్వర్యంలో మాడుగుల మండలంలో చింతలూరు, వీరనారాయణ, ఎంకే వల్లా పురం, సాగరం, డి.గొటివాడ, పంచాయితీలలో రైతుల సమస్యలు అడిగి తెలుసుకుని వ్యవసా యం వల్ల గిట్టుబాటు ధర అందుతుందా లేదా రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లోని 45 మంది రైతులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ ప్రోగ్రాం కమిటీ సభ్యులు దాసరి అచ్యుతరావు, ఎం.సత్తిబాబు (దయా యాదవ్) గుమ్మాల అప్పలనాయుడు ఎం.అజిత్ మజ్జి శ్రీను, కాలింగి వరహాల నాయుడు, కాలింగ్ కాంతారావు కాలింగ్ ఈశ్వరరావు, దండి రమణ, దొరబాబు, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం పంచాయితీలో జలజీవన్ మిషన్ గ్రామసభ

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మం డలం లక్ష్మీపురం పంచాయితీలో జల జీవన్ మిషన్ గ్రామ సభను స్థానిక సర్పంచ్ కొర్ర త్రినాథ్ అధ్యక్షతన నిర్వహించారు. సర్పంచ్ త్రినాథ్ మాట్లాడుతూ లక్ష్మీపురం పంచాయితీ పరిధిలో 19 గ్రామాలు కలిగి ఉన్నాయని వాటిలో మూడు గ్రామాలు తప్ప మిగతా 16 గ్రామాలలో త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని, త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాని జిల్లా కలెక్టర్‌కి, పీఓకి స్పందనలో వినతిపత్రాలు సమర్పించామని దానితో స్పందించిన కలెక్టర్ 14 గ్రామాల్లో రూ.1 కోటి 37 లక్షలు జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరు చేశారన్నారు. ఐఎస్ఏ సంస్థ కాడ్నెటర్స్ పూజారి మహేశ్వరరావు, చంటిబాబు హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2024 నాటికి ప్రతి గ్రామాల్లో, ప్రతి కుటుంబానికీ స్వచ్ఛమైన మంచి నీరు అందించుటకు ప్రయత్నం జరుగుతుందని దీనికి ప్రజల భాగస్వామ్యం అవసరం ఉందని అందుకే మంచి నీటి నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసి దాని ద్వారా పర్యవేక్షణ బాధ్యలతో పనులు పూర్తి చేయాలని కోరారు. ఉప్ప సర్పంచ్ అర్లబు సత్యం, వార్డు సభ్యులు పి.త్రినాథ్, హరి, సోడా, తిలతమ్మ పాల్గొన్నారు.

## బాలభావన విద్యాలయంలో క్రిస్టమస్ వేడుకలు



**మాధవధార, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

బాలభావన విద్యాలయంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వైస్ ప్రిన్సిపల్ టి.మనోరమణి ఏసుక్రీస్తుపై తెలుగులో ఒక పాట పాడి వినిపించారు. ప్రిన్సిపాల్ శుభశ్రీ టిఎం రమణి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దుకాణాల యజమానులకు నోటీసులు

**హుకుంపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో గల ఐటీడీఏ దుకాణ సముదాయంలో గల దుకాణాల నిర్వహించే యజమానులకు శుక్రవారం ఎంపీడీవో వెంకటరావు నోటీసులు అందించారు. గత 2సం.లుగా దుకాణాల అద్దెలు సక్రమంగా చెల్లించడం లేదని ఇప్పటివరకు ఒక్కొక్కరి వద్ద 60 వేల నుంచి లక్ష రూపాయల వరకు బకాయి ఉందని వారం రోజులు గడువులోగా సొమ్ము మొత్తం చెల్లించాలని లేనిఎడల ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని కలిసి బకాయి ఎందుకు లేట్ అయిందో వివరించుకోవాలని ఆయన తెలిపారు. లేనియెడల దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈవో ఆర్డి పరశురాం వెలుగు ఏపిఎం చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో ఘనంగా పీవీ వర్ధంతి

**యలమంచిలి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో శుక్రవారం పీవీ కాంప్లెక్స్ వద్ద మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు 18వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, పి.వి.నర్సింగరావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎం.పి.పి. బోదెపు గోవింద్, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా, బొద్దపు ఎర్రయ్య దొర, గాయత్రి వేద పాఠశాల సెక్రటరీ పెద్దింటి సూర్యనారాయణ మూర్తి, పట్టాభి మాస్టారు, బాబీ, గాయత్రి వేద పాఠశాల విద్యార్థులు, కౌన్సిలర్లు, పట్టణ వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.



## 108లో ప్రసవం

**జి.మాడుగుల, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

మారుమూల ప్రాంతం నుండి సుఖ ప్రసవం కోసం ఆసుపత్రికి వస్తున్న సమయంలో 108 అత్యవసర వాహనంలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఘటన జి.మాడుగుల మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని బోయితీ పంచాయితీ మండిభ గ్రామానికి చెందిన కొర్ర సలోమకు శుక్రవారం తెల్లవారు జామున పురిటి నొప్పులు రావడంతో 108 వాహ నాన్ని కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. పురిటి నొప్పులతో బాధపడుతున్న సలోమీను జి.మాడుగుల ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో పులుసుమామిడి గ్రామం వద్ద నొప్పులు తీవ్రం కావడంతో 108 సిబ్బంది ఈఎంటి రామకృష్ణ, పైలట్ లక్ష్మణరావు ఆమెకు పురుడు పోశారు. సలోమికు ఆడ శిశువు జన్మించింది. తల్లిబిడ్డకు వైద్యసహాయం అందించ డానికి 108 ద్వారా జి.పి.హెచ్.సికు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.

## సొలభంలో జెడ్పీ నిధులతో బోర్



**జి.మాడుగుల, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

సొలభం పంచాయితీ సొలభం గ్రామంలో జెడ్పీ నిధులతో బోర్ వేయించి స్థానిక సర్పంచ్ ఐ.హనుమంతరావు చేతుల మీదుగా ప్రారంభించారు. మాజీ ఎంపీపీ ఎం.వెంకటగంగారాజు, వార్డ్ సభ్యులు, వాలంటీర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ రోజున అవార్డుల కార్యక్రమం

**పీఎం పాలెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

2022 ఏడాదికి గుడ్‌బై పలుకుతున్న వేళ మరింత వినోదాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో జీ తెలుగు ప్రతీ ఏడాదిలానే ఫంటాస్టిక్ అవార్డుల కార్యక్రమం నిర్వహించిందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. డిసెంబర్ 25 సాయంత్రం 6గం.కు మొట్ట మొదటిసారిగా ఫంటాస్టిక్ అవార్డులను అందించడం ద్వారా క్రిస్మస్ రోజున ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడానికి జీ తెలుగు సిద్ధంగా ఉందన్నారు.

## మనోవేదనతో హెల్త్ అసిస్టెంట్ మృతి.. శోక సముద్రంలో తోటి ఉద్యోగులు



**పాడేరు, డిసెంబర్23,ప్రభాతవార్త**

సుమారుగా 20సం.లు అవుతున్న తను చేస్తున్న అసిస్టెంట్ ఉద్యోగం రెగ్యులర్ చేయడం లేదని మనోవేదనకు గురై అనారోగ్యంతో బస్కి ఆరోగ్య ఉపకేంద్రం కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ కామరాజు మరణించారని ఇది చాలా బాధాకరమైన విషయమని తోటి ఉద్యోగులు వాపోతున్నారు. ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం లేదని వేదనతో ఉద్యోగులు మానసింగా కుంగిపోతూ మరణిస్తున్నారని దీని మూలంగా కుటుంబాలు పిల్లలు యొక్క భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, రెగ్యులర్ కావడం లేదనే మానసిక వేదనకు గురై కాంట్రాక్టు ఉద్యోగులు మరణించడం విచారకరమైన విషయమని, దయచేసి కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఎవరు ఇటువంటి తప్పుడు ఆలోచనలు చేసి తను నమ్ముకున్న కుటుంబాల్ని పిల్లలను అన్యాయం చేయరాదని, ధైర్యంగా ఉండాలని, ప్రస్తుత సమాజంలో ఉద్యోగం లేకుండా ఎందరో కుటుంబాలను పోషించుకుంటున్నారని, వాళ్లని ఆదర్శంగా తీసుకొని జీవనం సాగించాలని యూనియన్ నాయకులు కోరుతున్నారు. మరణించిన ఉద్యోగి కుటుంబన్నీ అన్నివిధాలా ఆదుకోవాలని గిరిజన ప్రాంత వైద్యా ఆరోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు శెట్టి నాగరాజు, లక్ష్మణరావు, తోటి ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో అదానీపరం అడవి

**పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకే దిక్కులేదు -హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్వాసితులను ఆదుకుంటారా? -హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దుచేయాల్సిందే -హైడ్రో పవర్ ప్రాజెక్టు ఉద్యమానికి సిపిఎం మద్దతు: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**పాడేరు, డిసెంబర్23,ప్రభాతవార్త**



హైడ్రోపవర్ ప్రాజెక్టు పేరుతో అడవిని అదానికి కట్ట బెట్టాలనే కుట్రను తిప్పికొట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు మంజూరుచేసిన అనుమతులు రద్దు చేయాలని సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసీ చట్టాలను ధిక్కరించి, రాజ్యాంగానికి విరుద్ధంగా 5వ షెడ్యూల్డ్ నిబంధనలను ఉల్లంఘించి గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుతో అటవీ భూమిని అదానీకి అప్పగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరుచేసిన అటవీ, పర్యావరణ అనుమతులు, రాష్ట్ర ప్రభుత్వ అనుమతులను రద్దుచేయకపోతే గిరిజనుల నుంచి ప్రతిఘటన తప్పదని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ పేరుతో అదానీ గ్రీన్ ఎనర్జీ కార్పొరేట్ కంపెనీలకు జగన్ ప్రభుత్వం 75వేల ఎకరాల భూమిని కేటాయించిందని అందుల్లో గిరిజన ప్రాంతంలో 15వేల ఎకరాల అటవీ భూమి ఉందని పేర్కొన్నారు. గత 10సం.ల కాలంలో అదానీ కార్పొరేట్ కంపెనీలకు 2.50లక్షల ఎకరాల భూమిని పాలకులు ధారదత్తం చేశారని, నేటికి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ప్రత్యేక నిధులు కేటాయించాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు కె.లోకనాథం మాట్లాడుతూ చర్మవ్యాధులతో గిరిజన విద్యార్థులు తీవ్రమైన అనారోగ్యంతో వున్నారని, ఐటిడిఏ కనీసం నివారణ చర్యకు కూడా తీసుకోవడం లేదని అన్నారు. సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలసర్స, జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు కిల్లో సురేంద్ర పాల్గొన్నారు.

## కైకాల మృతికి సిపిఎం సంతాపం

ప్రముఖ నటులు, నిర్మాత, మాజీ పార్లమెంటు సభ్యులు కైకాల సత్యనారాయణ మృతి పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. సత్యనారాయణ పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో పలు విభిన్నమైన పాత్రలు పోషించారు. పార్లమెంటు సభ్యులుగా సేవలందించారు. ఆయన మరణం సినీరంగానికి తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు.

గిరిజన పండించే పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి

## జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డా.వంపూరి గంగులయ్య



**పాడేరు, డిసెంబర్23,ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు లోచలిపుట్టు గ్రామ రైతులతో జనసేనపార్టీ పాడేరు అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య, మండల స్థాయి ప్రధాన నాయకులు కలిసి ఈ ప్రాంతంలోగల రైతుల ప్రధాన సమస్యలను పంట గిట్టుబాటు ధర, మార్కెట్ సదుపాయం, రైతులకు సకాలంలో అందాల్సిన రుణాలు, పనిముట్లు పంపిణీ వంటి అంశాలపై వారితో చర్చించారు. డా.వంపూరు గంగులయ్య మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం మాది రైతు క్షేమాన్ని కోరే ప్రభుత్వమని బాకా లూదే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతులకు ఏ విధంగా మేలు చేశారని రైతు భరోసా అని చెప్పి కుంటి సాకులతో అనర్హతతో కొంత మంది రైతులకు రైతుభరోసా నిలుపుదల చేశారని వ్యవసాయ రుణాలు సకాలంలో అందించక సాగుశాతం వృద్ధి రేటుని తగ్గించి పేదలు, రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు. ప్రతి ఆదివాసీ రైతు పంట చేతికొచ్చాక తన కష్టాన్ని మరిచిపోతాడాని కానీ రైతుని గుర్తించే స్వచ్ఛమైన నాయకులు కొందరు మాత్రమే ఉంటారని ఆ విషయంలో పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం ఎలావుంటుందో మీకు తెలుసు పాలనలో లేకున్నా సమాంతర వ్యవస్థ నడుపుతూ రైతులకు తన సొంత కష్టార్జితం ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్రకటించి అదుకున్నారని ఈ మారు రైతు సోదరులు ఆలోచన చేసి ఒక్క అవకాశం పవన్ కళ్యాణ్‌కి ఇస్తే ప్రజాపాలన ఏమిటో చూపిస్తారని తెలిపారు. జనసేనపార్టీ పాడేరు అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య మండల నాయకులు సోమేలి సోమరాజు, కిల్లో అశోక్ కుమార్, అశోక్ సాలేబు, సత్తిబాబు, నాగేష్ మజ్జి, మూర్తి, హుకుంపేట కార్యనిర్వాహక సభ్యులు పరదని సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రి రక్తనిధిని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా

**పాడేరు, డిసెంబర్23,ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి రక్తనిధి కేంద్రం (బ్లడ్ బ్యాంక్)ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రి పాడేరులో మాతా శిశువులకు అందుతున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను డి.సి.హెచ్.ఎస్ డా.శంకర్ ప్రసాద్‌ని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ సేవలను, ప్రసూతి వార్డును, ఎస్.ఎన్.సి.యూను పరిశీలించి మందుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా మలేరియా అధికారి సాంబ మూర్తి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మినుములూరు పరిధి పాడేరు సచివాలయంలోని పాత బస్టాండ్ సమీపంలో నిర్వహించిన ఫ్రైడే -డ్రై డే కార్య క్రమంలో పాల్గొన్నారు. మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా తీసుకునే జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత గూర్చి ఆరోగ్య విద్యను బోధించారు. డి.సి.హెచ్.ఎస్ డా.శంకర్ ప్రసాద్, జిల్లా మలేరియా అధికారి సాంబ మూర్తి , పాడేరు సబ్ యూనిట్ అధికారి ధనుంజయ్, జిల్లా టి.బి సూపర్ వైజర్ వి.కిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాబోయ్ ఇలాంటి పీవో మాకొద్దు

**5వ రోజు దీక్షలో మద్దతు తెలిపిన గిరిజన, మహిళా సంఘం నాయకులు**



**పాడేరు, డిసెంబర్ 23,ప్రభాతవార్త**

పాడేరు ఐటిడీఏ వద్ద నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరుకుంది. గిరిజన వ్యతిరేకి అయిన పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను తక్షణమే బదిలీ చేయాలని, పాడేరు ఐటీడీఏ వద్ద డిమాండ్లపై నిరాహార దీక్షలు చేపట్టారు. ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మ పృథ్వీరాజ్, మహిళా సంఘం నాయకురాలు లకే రత్నా బాయ్‌లు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఐఏఎస్ అధికారులు ఉంటే గిరిజన ప్రాంతఅభివృద్ధి జరుగుతుందని గిరిజనుల సమస్యలు పరిష్కారం అవుతుందని భావించాం కానీ దానికి భిన్నంగా పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ వ్యవహరిస్తున్నారని, ఐటీడీఏ పీవోకు గిరిజన సమస్యలు వినే తీరిక, ఓపిక, లేదని గిరిజనులు అంటే హేళన చేస్తూ మాట్లాడుతున్న ఎలాంటి చర్య ప్రభుత్వం పీవోపై తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటీడీఏ పీవోను సరెండర్ చేయాలని, పీవో నిర్లక్ష్యం వల్లనే గిరిజన విద్యార్థులు వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, పెదబయలు తహశీల్దార్ ఆత్మహత్యపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించాలని, ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను తప్పించడం కోసం అమాయక ఉద్యోగాలను సస్పెండ్ చేయడం తగ దని, వాళ్ళ సస్పెన్షన్‌ను వెనక్కు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, లేని పక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీ నర్ కూడ రాధాకృష్ణ, కో-కన్వీనర్లు ముప్పాళ లక్ష్మణరావు, బత్తిరి నరేష్, కదేలి చంటిబాబు, చిన్నారావ్ కంబిడి లతకుమారి, బి వరలక్ష్మి, మాణిక్యం, రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపద్దు : ట్రాఫిక్ ఎస్సై ఈశ్వరరావు

**యలమంచిలి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10మందికి యలమంచిలి న్యాయస్థానం జైలు శిక్ష, జరిమానా విధించినట్లు శుక్రవారం ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వరరావు తెలిపారు. ఎస్సై తెలిసిన వివరాల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇటీవల నమోదు చేసిన 10కేసులకు కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు తెలియజేశారు. వీటిల్లో 5 మందికి ఒక రోజు జైలు శిక్ష, ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.10000లు చొప్పున జరిమానా విధించారన్నారు. మద్యం సేవించి వాహనం నడిపడం వలన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## పట్టణంలో పందుల బెడద... పట్టించుకోని యంత్రాంగం

**యలమంచిలి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో ప్రధానంగా వీధుల్లో పందుల అధికంగా ఉండటంతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పందుల బెడద వల్ల చిన్న పిల్లలను బయటకు పంపించలేని పరిస్థితులు పట్టణంలో నెలకొన్నాయి. పట్టణంలో మున్సిపాలిటీ అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు తప్ప ప్రధానంగా దృష్టి సారించడం లేదు. గతంలో కొక్కిరాపల్లిలో గడప గడపకి ప్రభుత్వ కార్యక్రమంలో నిర్వహించినప్పుడు ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మున్సిపల్ అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఎక్కడైనా పందులు సంచరించినట్లు తనదృష్టికి వస్తే కఠినంగా వ్యవహరిస్తానని మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. కానీ సాక్షాత్తు ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు హెచ్చరికలను కూడా లెక్క చేయని మున్సిపల్ అధికారులు పందుల సమస్యను పట్టించుకోని స్థితిలో లేరు. ఇక సామాన్యుడు మున్సిపల్ అధికారులకు పందుల సమస్యను తెలియజేసిన ఫలితం ఉండదని పట్టణ ప్రజలు వాపోతున్నారు. మున్సి పల్ అధికారులు స్పందించి పందుల సమస్య నుండి పట్టణ ప్రజలను కాపాడతారని ప్రజలు కోరుకుంటున్నారు.

## డ్రంకన్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు



**మాధవధార, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఎన్ఏడి జంక్షన్‌కు దగ్గర్లో ఉన్నటువంటి కరాస జంక్షన్‌లో కంచరపాలెం ట్రాఫి క్ సిఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా తాగి వాహనం నడుపుతున్న వ్యక్తులను పరీక్షలు చేసి తాగినట్లు నిర్ధారణ అయిన తర్వాత వారిపై కేసులు నమోదు చేయడమైనది. అలాగే బర్మా జంక్షన్‌లో ఎస్ఐ పాపారావు ఆధ్వర్యంలో డ్రంకెన్ టెస్ట్‌లు నిర్వహించడం జరిగిం దని తెలిపారు. ఈ నెలలో ఇప్పటివరకు 35 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి వారు నడుపుతున్న వాహనాలను సీజ్ చేయడం అయిందని వారిపై కేసులను నమోదు చేసి కోర్ట్‌లో ప్రవేశపెట్టినట్లుగా సిఐ మళ్ల అప్పారావు తెలిపారు. తాగి వాహనాలు నడుపుట నేరమని ఎవరైనా తాగి వాహనం నడిపితే వారిపై కేసులు నమోదు చేయబడునని, అలాగే వాహనాలు సీజ్ చేసి కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుందని సిఐ మళ్ల అప్పారావు తెలియజేశారు. వాహనదారులు త్రాగి వాహనం నడపరాదని ఒకవేళ త్రాగినచో డ్రైవర్లను నియమించుకొని వాళ్ళు డ్రైవ్ చేయ కుండా వేరొకరిని డ్రైవర్స్‌గా నియమించులోని కారులో ప్రయాణించాలని, అలాగే త్రాగి ఉన్నప్పు డు ద్విచక్ర వాహనాలను నడపరాదని త్రాగి ఉన్న సమయంలో ఆటోలో గాని బస్సులో గాని ప్రయాణం చేయాలని ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని తెలియజేశారు. రోడ్ ప్రమాదాల నివారణకు గాను డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ రోజు వేరు వేరు ప్రదేశాలలో వేరు వేరు సమయాలలో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఉత్తరాంధ్ర ప్రజలు ఏకైక రాజధాని అమరావతినే కోరుకుంటున్నారు

**తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**



**భీమునిపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

మన రాష్ట్రంలో ప్రజలు మూడు రాజధానులు కాదని ఏకైక రాజధాని మాత్రమే కోరుకుంటున్నారని, తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఈ విషయం తెలు గుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాజాం పర్యటనలో తేటతెల్లమైందన్నారు. శుక్రవారం తగరపువలస ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడంలో భాగంగా రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్నారన్నారు. ఇదే క్రమంలో ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా రాజాంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించిందన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడాన్ని బట్టి ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రవాసులు మూడు రాజధానులను కోరుకోవడం లేదని, ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని మాత్రమే కోరుకుంటున్నారని స్పష్టమైందన్నారు. గతంలో ప్రజలు మూడు రాజధానులు కోరుకుంటున్నారంటూ చంద్రబాబు నాయుడు విశాఖ వచ్చినప్పుడు ప్రజలు అడ్డుకున్నారని చెప్పుకున్న వైసిపి నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని రామ్ సవాల్ చేశారు. ముఖ్యంగా స్పీకర్ తమ్మినేని సీతారాం, ఉత్తరాంధ్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్, ధర్మాన ప్రసాదరావు, సీదరి అప్పలరాజు సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు మూడు రాజధానులను కోరుకుంటున్నారా లేక ఏకైక రాజధాని కోరుకుంటున్నారో తేల్చుకునేందుకు తను బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. ఉత్తరాంధ్ర మంత్రులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తనతో చర్చకు రావలసిందిగా ఆహ్వానించారు. రణ క్షేత్రమైన విజయనగరం వేదికగానే తాను బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ అన్నా నారా చంద్రబాబు నాయుడు అన్నా భయం పట్టుకుందన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ చంద్రబాబు గురువారం విశాఖపట్నం చేరుకున్న సందర్భంలో నాయకులను, కార్యకర్తలను కలవకుండా అడ్డుకోవడమేనని ప్రస్తావించారు. ఇది ఏమైనాప్పటికీ రాష్ట్రంలో 175కి 175 స్థానాల్లోనూ అధికార వైసిపి ఓటమి చెందడం ఖాయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్లమెంటు కమిటీ పార్టీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, బిసి సెల్ అధ్యక్షుడు దువ్వి పరమేశ్వరరావు, సహాయ కార్యదర్శి దబ్బాడ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆసుపత్రి సందర్శనకై మంత్రికి వినతిపత్రం

**పీఎం పాలెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాలలో కంటివైద్య సేవలు అందిస్తున్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిని సందర్శించాలని ఆంధ్రప్రదేశ్ వైద్య విజ్ఞాన శాఖ మంత్రి విడుదల రజనిని ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ అండ్ సీఈఓ మణిమాల కోరారు. పెందుర్తి సిహెచ్‌సి నిర్వహించిన డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించడానికి వచ్చిన మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించి ఆసుపత్రిలో నూతనంగా సమకూర్చుకున్న ఆప్తాల్మిక్ ఎక్విప్‌మెంట్ ప్రారంభించాల్సిందిగా వినతిపత్రం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు అదీప్‌రాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్, బంగార్రాజు, ఏజీఎం వేణుగోపాల్, అప్పలరాజు, అరుణ్ పాల్గొన్నారు. ఇక్కడ నిర్వహించిన వైద్య శిబిరంలో శంకర్ ఫౌండేషన్ డా.అలేఖ్య, పారామెడికల్ సిబ్బంది 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు.

## తగరపువలసలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం



**పీఎం పాలెం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పెందుర్తి ప్రాంతం ప్రకాష్ నగర్, తగరపువలస రోడ్డు సచివాలయంలో డ్రైడే -ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మంచినీటిపై మూతలు సరిగా ఉంచుకోవాలని అవగా హన కల్పించారు. డెంగ్యూ నివారణ పద్ధతులు, మలేరియా నిర్మూలన పట్ల స్థానికులకు అవ గాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఓపెన్ డ్రైనేజీ శుభ్రం గా ఉంచుకోవాలని స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రైడే-ఫ్రైడే పాటించాలని నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని అవగాహన కల్పించారు. స్థానిక వైద్యులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, శానిటేషన్, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం పాల్గొన్నారు.

## చిలక.. నీ పేరేంటి.. శ్రీ

**యజమాని భుజం వదలని రామచిలుక**



**మాడుగుల డిసెంబర్ 11 ప్రభాతవార్త**

సహజంగా పెంపుడు జంతువులు యజమానిని వదిలి వెళ్ళవు. ఆ ఇంటిని ఆ మనుషులను ఆప్యాయంగా చూసుకుంటాయి. ముఖ్యంగా 90 శాతం మంది ఎక్కువగా కుక్క ల్ని పెంచుకుంటారు. ఎవరో పావురాలు, పిల్లులు వంటివి పెంచుకుంటారు. అక్కడక్కడ రామచిలుకలు పంజరాల్లో కనిపిస్తుంటాయి. అని ఇక్కడ మాత్రం ఓ రామచిలుక ఆ ఇంటి యజమానిని వదిలిపెట్టడం లేదు. ఎక్కడికి వెళ్ళినా యజమాని భుజంపైనే ఉంటుంది. ఎవరైనా పిలిస్తే రానని చెబుతుంటాది. నీ పేరేంటి చిలక అని అడిగితే ముద్దుగా శ్రీ అని బదులు ఇస్తాది. విన్నవారికి ఎంతో చూడముచ్చటగా కనిపిస్తాది. ఎవరైనా ముచ్చటపడి చిలకను చేతిలోకి తీసుకోవాలంటే అంగీకరించదు. తన యజమాని చెబితే భుజం పక్కన భుజం పెడితే పక్క భుజం మీదకి వచ్చి మరల వెళ్ళిపోతుంది. వివరాలు పరిశీలిస్తే ఏలూరుకు చెందిన కొంజేటి విష్ణువర్ధన్ జీవనోపాధికై ఇటీవల చోడవరం చేరుకున్నారు. ఒక డిజిటల్ షాపు వద్ద ప్రభాతవార్తకు విష్ణువర్ధన్ తారసపడ్డాడు. ఈ సందర్భంగా అతడనీ పలకరిస్తే విషయం వివరించాడు. ప్రస్తుతం చోడవరం పాత బస్టాండ్ వద్ద అతడు జ్యూస్ షాపు ఏర్పాటు చేసుకున్నాడు. ఏలూరు నుంచి తనతో చిలక వచ్చేసిందని చెప్పాడు. తాను క్యాంపు వెళ్తే బలవంతంగా కుటుంబ సభ్యులకు అప్పగిస్తానని, లేకపోతే నాతోనే నిరంతరం ఉంటాదని చెప్పాడు. సహజంగా పెంపుడు జంతువులు కుటుంబ సభ్యులతో కలిసి ఉండటం సహజమే కానీ ఇలాంటి పక్షులు ఏకంగా భుజంపైనే ఉండడం అత్యంత అరుదుగా కనిపిస్తుంది. దీంతో ఇది చూసిన వారంతా యజమాని పలకరించకుండా ఉండలేకపోతున్నారు. జ్యూస్ షాపు వద్ద పలకరింపులకు పదవి లేకుండా పోయింది. ఎంతైనా చిలుక చిలుకే కదా!

## వై.వి.సుబ్బారెడ్డి రాక నేడు

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇన్‌చార్జి, టీటీడీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి ఈనెల 24వ తేదీ శనివారం ఉదయం 11.30 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడనుంచి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.



## శుక్రవారాల్లో టౌన్ ప్లానింగ్‌పై స్పందన

### జీవీఎంసి కమిషనర్ రాజాబాబు

అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

టౌన్ ప్లానింగ్ విభాగంపై నిర్వహించే స్పందన కార్యక్రమం ఇకపై శుక్రవారం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ పి రాజాబాబు తెలిపారు. ఇకపై ప్రతి శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగంపై స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని పట్టణ ప్రణాళిక విభాగంపై అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా ప్రతి శుక్రవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జీవీఎంసీ సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక విభాగంపై ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు కమిషనర్ గురువారం తెలిపారు. నగర ప్రజలు టోల్ ఫ్రీ నెం.8187897569 కు ఫోన్ ద్వారా ఫోను ద్వారా కూడా ఫిర్యాదులు తెలుపువచ్చునని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ నియామకాల సాధారణ గరిష్ట వయోపరిమితి పెంపునకు సీఎంకు కృతజ్ఞతలు

### ఏయూ విద్యార్థులు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఏయూ శాఖ



అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

పోలీస్ నియామకాల సాధారణ గరిష్ట వయోపరిమితిని రెండేళ్ల పాటు పెంచిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గరిష్ట వయోపరిమితిని రెండేళ్ళు పెంచేందుకు విశేష కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు గరిష్ట వయోపరిమితిని రెండేళ్లు పెంచేందుకు విశేష కృషి చేసని ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన తరపున అనేకమంది మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చి, సమస్య జగన్మో హన్‌రెడ్డి దృష్టికి వెళ్లేంతవరకు అవిశ్రాంత పోరాటం చేసిన ఉత్తరాం ధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డా.సుంకరి రమణమూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## గ్లోబల్ హెల్త్ సమ్మిట్ బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి విడుదల రజని




అల్లిపుర, డిసెంబర్ 23, ప్రభాతవార్త

వచ్చే ఏడాది జనవరి 6 నుంచి 8వ తేదీ వరకు విశాఖలో అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ నిర్వహిస్తున్న గ్లోబల్ హెల్త్ సమ్మిట్ బ్రోచర్‌ను శుక్రవారం ప్రభుత్వ అతిథి గృహంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి, విశాఖ జిల్లా ఇంచార్జి మంత్రి విడుదల రజని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ హెల్త్ సమ్మిట్ చైర్మన్, రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ టి రవిరాజు, సమ్మిట్ కో చైర్మన్ డాక్టర్ టి రాధ పాల్గొన్నారు. గ్లోబల్ హెల్త్ సమ్మిట్‌కు హాజరు కావాలని మంత్రి విడుదల రజనిని డాక్టర్ రవిరాజు డాక్టర్ రాధ దంపతులు ఆహ్వానించగా అందుకు మంత్రి అంగీకరించారు.

# చంద్రబాబు జెండా అజెండా

# తెలంగాణ కోసమా, ఏపీ కోసమా

- బిజేపి పంచన చేరేందుకు రకరకాల వేషాలు

- ఒంటిరిగా పోటీ చేయలేక మరిన్ని పార్టీలను కలుపుకునే ప్రయత్నం
- మోడీ, అమిత్‌షా కాళ్ళు పట్టుకున్నా చంద్రబాబును దగ్గరకు రానియ్యరు
-ఎన్ని జిమ్మిక్కులు చేసిన చంద్రబాబును జనం నమ్మరు



విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబర్ 23, ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ కో తెలంగాణకు కో ప్రతిపక్ష నాయకుడు అన్నది అర్థం కావడంలేదు, ఈ విషయంలో జనానికే కాదు, బాబుకు కూడా క్లారిటీ లేదని అందుకే రోజుకో ప్రాంతానికి వెళ్ళి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోని ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాలలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూస్తున్న జనం చంద్రబాబు నాయుడు చెప్పే మాటలను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు అంతే కాదు టిడిపి నాయకులు కూడా చంద్రబాబు నాయకత్వాన్ని విశ్వసించడం లేదని అన్నారు. దీంతో అయోమయంలో పడ్డ చంద్రబాబునాయుడు బిజెపితో సహా పలు పార్టీలను కలుపుకోవడానికి వారిని నమ్మించేందుకు తన నటనా చతుర్యాన్ని ప్రదర్శిస్తున్నాడని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. ఇటీవల తెలంగాణలో బాబు నాయుడుని నమ్మకపోవడంతో ఉత్తరాంధ్రలోని రాజాం వచ్చి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు కూడా చంద్రబాబు నాయుడుని పట్టించుకోకపోతే తమిళనాడు వెళ్తాడేమో అని ఆయన అన్నారు. రాజకీయ పరిజ్ఞానం ఉన్నవారు వ్యాఖ్యానిస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. ఈ మతిస్థిమితంలేని నాయకుడి వెంట ఉన్న వారిని కూడా పిచ్చి వాళ్ళనే అనాలని అమర్నాథ్ అన్నారు. కోవిడ్ టీకాలను తీనే కనిపెట్టానని హుదూద్ తుఫానుతానే అడ్డుకున్నానని, చంద్రబాబు నాయుడు చెప్పడాన్ని చూస్తే ఆయన పిచ్చి పరాకాష్టకు చేరింది అని అర్థమవుతుందని అమర్నాథ్ అన్నారు. కొద్దిరోజుల కిందట హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కి బూజులు దులిపి, తాను తెలంగాణలోనే ఉంటున్నానని, తెలుగుదేశానికి పుట్టినిల్లు తెలంగాణయే అని చంద్రబాబునాయుడు చెప్పడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలని అమర్నాథ్ ప్రశ్నించారు. చంద్రబాబు ఖమ్మం వెళ్లి ఇది నా గుమ్మం అంటారు. మరి కుప్పం ఏమిటని అమర్నాథ్ ప్రశ్నించారు. దీన్నిబట్టి చూస్తే ఆంధ్ర రాష్ట్ర చంద్రబాబు నాయుడుకి అవసరం లేదని అర్థం అవుతోందని అన్నారు. ఈ రాష్ట్రానికి తనకు సంబంధం లేదని చంద్రబాబునాయుడు చెప్పగలడా అని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలు కిందట వరకు చంద్రబాబు నాయుడుకు రాష్ట్రంలో ఓటు హక్కు లేదని చంద్రగిరి, కుప్పంలో కనీసం సంతిళ్లులేవని ఇప్పటికీ తెలంగాణాలోనే బసచేస్తూ అప్పుడప్పుడు ఆంధ్రకు వచ్చి వెళ్ళిపోతున్న చంద్రబాబు నాయుడు ఆయన ఆంధ్రప్రదేశ్‌కు ప్రతిపక్ష నాయకుడా తెలంగాణాకా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు సభలకు భారీగా జనం తరలివచ్చినట్టు రకరకాలైన ఫోటోలు తీయించుకోవడం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్టు వ్యాఖ్యలు చేయడాన్ని రాజకీయ కోణంలో చూస్తే చంద్రబాబు ఏదో రకంగా బిజెపీతో పోత్తు పెట్టుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్టు అర్థమవుతుందని అమర్నాథ్ అన్నారు. చంద్రబాబు హావభావాలను ప్రసంగాలను ఆయన ముఖ్య అనుచరలు టీ బీజేపీ నాయకులు సుజనా చౌదరి సీఎం రమేష్ పురందేశ్వరి మోడీల వద్దకు తీసుకువెళ్లి చంద్రబాబు నాయుడు గురించి గొప్పగా వివరించి మోదీ అమిత్‌షాకు చేరువ కావాలని చూస్తున్నారని ఆయన అన్నారు. అమిత్‌షా తిరుపతి వెళ్ళినప్పుడు ఆయన కారుపై రాళ్ళు వేయించి, మోడీ పై దారుణమైన చంద్రబాబు ఇప్పుడు వాళ్ళ పంచన చేరాలనుకుంటే ఏమనుకుంటారోనన్న ఆలోచన కూడా ఆయనకు లేదా అని ప్రశ్నించారు. బాబుకు అంత బలం ఉంటే తమ దగ్గరకి ఎందుకు వస్తాడని మోడీ, అమిత్‌షా ఆలోచించరా మిగతా11లో


11లో

## అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, సుకుమార్ వర్మ



# వడ్లపూడిలో మండల స్థాయి వాలంటీర్లతో సమావేశం

### గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి





గాజువాక, డిసెంబర్ 23, ప్రభాతవార్త

87వ వార్డు పరిధి వడ్లపూడిలోని శ్రీవాసవి గుండా అనంత లక్ష్మి ధ్యానమందిరంలో వార్డు ఇంచార్జ్ కోమటి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం 79, 85, 86, 87, 88వ వార్డులకు చెందిన వాలంటీర్లుతో మండల స్థాయి వాలంటీర్ల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేటి ప్రసాద్, గాజువాక వైఎస్ఆర్ సీసీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు ప్రతి సచివాలయంకు ముగ్గురు కన్వీనర్స్ (తప్పనిసరిగా ఒక మహిళ), సచివాలయంలో 50 ఇళ్లు ఉన్న ప్రతి క్లస్టర్‌కి ఇద్దరు గృహ సారదులును (తప్పనిసరిగా ఒక మహిళ) త్వరలో నియమించడం జరుగుతుందని అన్నారు. వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, కొత్తగా నియమించబడే కన్వీనర్స్, గృహ సారథులను సమన్వయం చేసుకొని ప్రజలకు మరింత చేరువుగా ఉండి, మెరుగైన సేవలను అందించాలని వ్యవస్థ వాలంటీర్లు ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటి వారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వాలంటీర్లు అంటే ప్రత్యేక అభిమానమని కోవిడ్ సమయంలో వాలంటీర్లు చేసిన మిగతా11లో



## ఇదేం ఖర్మ రైతుకు అంటూ టీడీపీ నిరసన


11లో






# నగర అభివృద్ధిలో క్రెడాయ్ : మంత్రి విడదల రజని

విశాఖపట్నం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

నగర అభివృద్ధిలో క్రెడాయ్ ప్రముఖ పాత్రను పోషిస్తుందని మంత్రి విడదల రజని అన్నారు. శుక్రవారం క్రెడాయ్, విశాఖపట్నం చాప్టర్‌కు చెందిన 8వ ప్రాపర్టీ ఎక్స్‌పోను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ విశాఖపట్నం ప్రాముఖ్యతను గుర్తుచేసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా అభివృద్ధి చేయడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. విశాఖ ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ చూస్తున్నారని ప్రజలకు ఎంతో ఉపకరించే ఇలాంటి ఎక్స్‌పోను నిర్వహిస్తున్న విశాఖపట్నం చాప్టర్‌ను మంత్రి అభినందించారు. గౌరవ సెక్రటరీ ఇ.అశోక్‌కుమార్, మంత్రి, చైర్మన్ బయన శ్రీనివాసరావు, అధ్యక్షులు కె.ఎస్ఆర్‌కె రాజు (సాయి)వేదికపైకి స్వాగతం పలికారు. క్రెడాయ్ విశాఖపట్నం సభ్యులు విశ్వాసం నాణ్యత, సకాలంలో డెలివరీ, సరసమైన ధరతో ఇళ్లు నిర్మిస్తున్నారని అధ్యక్షులు అన్నారు. సహజ వనరులు, స్టీల్‌ప్లాంట్, పోర్ట్, అనుసంధానింపబడిన రైల్వే, ఎయిర్‌వే నెట్‌వర్క్ వంటి పీఎస్‌యు యొక్క స్థానం కారణంగా నగరం అభివృద్ధి చెందుతుందని క్రెడాయ్ విశాఖపట్నం దాని మొత్తం అభివృద్ధిలో ప్రధాన పోషిస్తుందని చైర్మన్ అన్నారు. ఎక్స్‌పో కన్వీనర్ వి.శ్రీను స్టాల్స్ యొక్క వివరాలను తెలిపారు

. ఈ సందర్భంగా మంత్రి విడదల రజని క్రెడాయ్ విశాఖపట్నం ద్వైమాసిక బులెటిన్ సంచిక-4ను విడుదల చేశారు. ఎంపీ ఎంవివి సత్యనారాయణ, విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, క్రెడాయ్ ఏపీ అధ్యక్షులు బి.రాజా శ్రీనివాస్, క్రెడాయ్ ఏపీ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.సి. బోస్, క్రెడాయ్ ఏపీ జాయింట్ సెక్రటరీ పీలా కోటేశ్వరరావు, గత చైర్మన్లు కె.ఎస్.చంద్రన్, కె.రామకృష్ణారావు, జివివిఎస్ నారాయణ, ఎస్‌బిఐ, జీఎం, హైదరాబాద్ కృష్ణ శర్మ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతనవస్త్ర అలంకరణలో అమ్మవారి తిరువీధి సేవ

నక్కపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసిఉన్న శ్రీకల్కి వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ధనుర్మాసోత్స వాలలో భాగంగా 8వ రోజు గోదాదేవి అమ్మవారికి నూతన వస్త్ర అలంకరణలో ఆలయ అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, భాగవతం గోపాలాచార్యులఆధ్వర్యంలో గ్రామతిరువీధి సేవ నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయంలో నిత్యకార్యక్రమాలు పూర్తిచేసిన తరువాత గోదాదేవి అమ్మవారి మూలవిరాట్‌కు ఉత్స వమూర్తులకు కార్యక్రమాలు నిర్వహించి నూతనవస్త్ర అలంకరణలు చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారిని ఆంజనేయ వాహనంలోనూ గోదాదేవి అమ్మవారిని పల్లకీలోనూ అధిష్టింపచేసి గ్రామతిరువీధి సేవ నిర్వహించారు. తరువాత గోదాదేవి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక ప్రసాద నివేదనలు పూర్తిచేసి తిరుప్పావైలోని కీళ్‌వానమ్ వెళ్ళెన్లుఎరుమై శిరువీడు 8వ పాశురంతో ప్రత్యేక నీరాజమంత్రపుష్పములు నిర్వహించారు. అనంతరం తీర్థగోష్ఠి భక్తులందరికీ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, సందీప్‌నవీన్, సురేష్ మహేష్‌గ్రామానికి చెందిన నండూరి వెంకటరాజగోపాల్ ఆచార్యులు, ఉపమాక వెంకట సూర్యశ్రీనివాసరావు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు సన్మాన కార్యక్రమాలు

నక్కపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా నక్కపల్లి మండలంలోని దేవవరం గ్రామంలో నక్కపల్లి ఎఫ్‌పిఓ సీఈఓ గింజాలఅప్పారావు, సర్పంచ్ దేవర రాఘవకుమారి ఆధ్వర్యంలోహెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పాయకరావుపేట బ్రాంచ్ మేనేజర్ ఉద్దండం వెంకట్, సిబ్బంది సపోర్టుతో రైతులకు సన్మానకార్యక్రమాలు చేశారు. మెమోంటో పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సత్కార కార్యక్రమంలో ఆదర్శరైతులు దేవరతాతబ్బాయి, గ్రామసర్పంచ్ రాఘవకుమారి సీఈఓ అప్పారావు, గ్రామపెద్దలు రామరాజు, అగ్రికల్చరల్ ఆఫీసర్ సత్యనారాయణలను సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం గురించి సీఈఓ అప్పారావు వివరించారు. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు ద్వారా ప్రజలకు సర్వీసులు, డోనర్సు, సబ్సిడీలు లోన్లు రైతులకు ఎఫ్‌పిఓలకు సబ్సిడీ రుణాలు పట్ల తెలిపారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ కమిటీఛైర్మన్ గొంపబాబ్జి, వియ్యపువరహాలు, సత్తిబాబు హాజరయ్యారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

### చేసిన ప్రేమస్వరూపి మినిస్ట్రీస్

పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి చెందిన కర్రిమంగ అనే నిరుపేద కుటుంబానికి ప్రేమస్వరూపి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీరాష్ట్రఅధికారప్రతినిది జగతాశ్రీనివాస్ శుక్రవారం 10వేల రుపాయలు విలువచేసే నిత్యావసరసరుకులు పంపిణీచేసారు. మండలంలో శ్రీరామపురం గ్రామానికి చెందినప్రేమస్వరూప్ మినిస్ట్రీస్ అనేసంస్థ క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకుని ఇటీవల అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పాల్తేరులోకర్రిమంగ అనే నిరుపేద కుటుంబానికి ప్రేమస్వరూపి మినిస్ట్రీస్ ఆర్థికసహాయంతో అందచేసిన 10వేల రూపాయలు, నిత్యావసరసరుకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఅధికాంప్రతినిది జగతాశ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపుశ్రీనివాసరావు, దేవరపుగోవిందు, అక్కిరెడ్డి వెంకగటనాగేశ్వరరావు, ఊటుకూరిశ్రీను, దేవరపువాసు, గోసల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అవస్థలు పడుతున్న వృద్ధులు, శివారు గ్రామాల ప్రజలు -104 సేవలు కొనసాగించాలి

### ప్రజాప్రతినిధులు డిమాండ్

నక్కపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 104 సేవలు వృద్ధులకు, శివారు గ్రామ ప్రజలకు ఇబ్బందులు దారితీసే పరిస్థితి మండల కేంద్రాల్లో ఉన్న ఆస్పత్రికి వెళ్ళకుండా వారంలో ఏరోజో గ్రామానికి వచ్చే 104 సేవల కోసం ఎదురుచూసే ఆ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా 104 సేవలు ఆయా సచివాలయాల పరిధిలోని వారంలో ఏరోజోకు కేటాయించడం వల్ల ఆ సచివాలయంలో ఉన్న గ్రామాలకు తప్ప శివారు గ్రామాలు, చిన్న పంచాయితీల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మండలంలోని 20 సచివాలయాలు ఉండగా, 13 పంచాయితీలు సచివాలయ కేంద్రాలకే నిత్యం సేవలకోసం వెళ్లవలసివస్తుంది. బంగారమ్మపేట, నెల్లిపూడి, సి.హెచ్.ఎల్.పురం, ఇలా పలు పంచాయితీలు ఆ సచివాలయాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇది ఒక భాగమైతే ఉపమాక సచివాలయ పరిధిలో 9 శివారు గ్రామాలున్నాయి. వీరు సచివాలయానికి రావాలంటే అవస్థలు పడాల్సి వస్తోంది. ఈసేవల్లో 104 సేవలు వినియోగించుకోవాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తుంది. వృద్ధులు ఏదైనా వైద్యపరీక్షలు చేయించుకోవాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. సచివాలయాల వద్దకు వెళ్లే లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా శివారు గ్రామాల ప్రజలు అవస్థలు అన్నీ ఇన్నీ కావు. గురువారం మండలంలోని జానకయ్యపేట సచివాలయ పరిధిలో 104 సర్వీసు సేవలందించేందుకు వెళ్లగా, పక్కనే ఉన్న సి.హెచ్.ఎల్.పురం గ్రామానికి చెందిన పలువురు వృద్ధులు సుగర్, బీపీతో పాటు పలు పరీక్షలు చేయించుకునేందుకు వెళ్లారు. గ్రామానికి 2 కిలోమీటర్లు ఉండటం, రవాణా మార్గం లేకపోవడంతో నడిచివెళ్లడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల జరిగిన మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం నక్కపల్లి 104 సేవలు కొనసాగించాలని తీర్మానం చేశారు. ఎన్ని జరిగినా శివారు గ్రామాలకు 104 సేవలు మాత్రం కొనసాగించలేదు. తక్షణమే శివారు గ్రామాల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని, ఆ ప్రాంతాలకు కూడా ఎంతోకొంత సమయం కేటాయించాలని సిహెచ్ఎల్‌పురం సర్పంచ్ కర్రి గీత, రాజబాబులు ప్రభాతవార్త వద్ద వాపోయారు.మరి సేవలుకొనసాగిస్తారా ! సచివాలయం పరిధికే పరిమితంచేస్తారో వేచి చూడాల్సిందే.

## చందనాడ అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ ఎడ్యుకేషన్

నక్కపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త



మండలంలోని చందనాడ ఐసిడిఎస్ సెంటర్ వద్ద ప్రీస్కూల్ సంసిద్ధత కార్యక్రమాన్ని టీచర్ బి.వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ తల్లా రోజాకి ఈ ప్రీస్కూల్ సంసిద్ధత గర్భిణీలు, బాలింతలకు వివరించారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని చూసిన తల్లులు టీచర్ ను అభినందించారు. కార్యక్రమంలో తల్లా ఆదిలక్ష్మి, సూపర్‌వైజర్ హైమావతి, సాయి పద్మ, ఆశా కార్యకర్త తల్లా రామలక్ష్మి ఉన్నారు.

## ధనుర్మాస సమారాధన కార్యక్రమం



పాయకరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీపాండురంగ దేవస్థానంలో ధనుర్మాసోత్సవ ముక్కోటిఏకాదశి మహోత్సవ గోదాదేవి కళ్యాణమహోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం విశేషంగా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. పాయకరావుపేట, తుని పరిసరప్రాంతాలకు చెందిన భక్తులు తండోపతండాలుగా అన్నప్రసాదం స్వీకరించేందుకు పెద్దఎత్తున తరలివచ్చారు. దేవస్థానం ఇవో వెంకట్రావు భక్తులకు కళ్యాణమండపంలో అన్నసమారాధనకు తగిన సౌకర్యాలు కల్పించినప్పటికీ భక్తులు కోకొల్లలుగా రావడంతో కళ్యాణమండపం కిక్కిరిసింది. ఉదయం 10.30సమయంలో ప్రారంభించిన అన్నసమారాధన కార్యక్రమం సాయంత్రం వరకూ కొనసాగింది. ధనుర్మాసోత్సవాలలో భాగంగా నేటిరోజు కూర్మావతారంలో ఉన్న స్వామివారిని భక్తులు విశేషంగా దర్శించుకున్నారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు శ్రీపాండురంగస్వామివారిని దర్శించుకున్నారు. జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీఛైర్మన్ తోటనగేష్ స్వామిదర్శించుకుని వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి లంకసూరి బాబు, వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్‌యార్డుకమిటీ ఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాస్, వైకాపా శ్రేణులు గారాప్రసాద్, జగతాశ్రీను, ఇసరపు తాతారావు, శేషారత్నం, వోడిపల్లిశ్రీను, సుందరేలత, ధనిశెట్టిబాబి, ధనిశెట్టితిరుమలేశ్వరరావు, కేశనకుర్తి సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## అర్హత గల రైతులకు రుణాలు - హెచ్‌డిఎఫ్‌సి

నక్కపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త:



అర్హత కలిగిన రైతులకు వ్యవసాయ రుణాలు ఇవ్వడానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిద్ధంగా ఉందని పాయకరావుపేట బ్రాంచి మేనేజర్ వెంకట్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని దేవవరం గ్రామంలో గింజాల అప్పారావు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ద్వారా రైతులకు ఇచ్చే రుణాలు పట్ల అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, నర్సింహమూర్తి దంపతులను ఆదర్శరైతులను సత్కరించారు. వీరితోపాటు అంగరాజు రామురాజు, దేవర తాతబ్బాయిలను సన్మానించారు. సిఈఓ అప్పారావు రైతు దినోత్సవానికి సంబంధించిన పలు వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొంప బాబ్జీ, వియ్యపు వరహాలు, యలమంచిలి సత్తిబాబు ఉన్నారు.

## విజేత విద్యార్థిని రత్నంకు అభినందనలు

నక్కపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త



జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచిన నక్కపల్లి జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి చెందిన బి.రత్నం, జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి మురళీధర్‌లు అభినందించారు. ఈమేరకు బుధ వారం కళాశాల ప్రిన్సిపాల్ కె.శైలజా ఆధ్వర్యంలో ప్రథమ బహుమతితో పాటు ప్రశంసాపత్రం నగదు బహుమతిని అందుకున్నారు. ప్రస్తుత వినియోగదారుల పట్ల కష్టంగా తన వ్యాసరచనల ద్వారా లోతైన విషయాలను తెలియజేసిన రత్నంను జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి అభినందించారు. వీరితోపాటు కళాశాల అధ్యాపకులు అప్పారావు, భీమసేన్, తదితరులు విద్యార్థిని రత్నంను అభినందించారు.

## పేట పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శ్రీకారం

పాయకరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త



నాడు నేడు కింద కోటి 27 లక్షల నిధులతో ఇందిరాకాలనీలో స్కూలు ఆధునీకీకరణ అలాగే 18 లక్షలతో వెల్‌నెస్ సెంటర్‌కు శంకుస్థాపన, 4.50 లక్షల జెడ్పీటీసి నిధులతో నేషనల్ హైవేనుంచి ఇందిరాకోలనీ రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఎమ్మెల్యే గొల్లబాబూరావు తెలిపారు. శుక్రవారం పాయకరావుపేట శ్రీశక్తిభవనం వెనుక ఏర్పాటుకానున్న వెల్‌నెస్ సెంటర్‌కు భూమిపూజ కార్యక్రమం చేశారు. రానున్న రోజుల్లో ఇందిరాకాలనీ ప్రాంతం సుందరంగా తయారవుతుందన్నారు. ఇళ్లులేని అర్హులందరికీ ఇళ్ళుఇవ్వడం ఉంటుందన్నారు. రోడ్లు వేస్తామన్నారు. ఇంటింటికీ కొళాయిల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసి లంక సూరిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్ యార్డు కమిటీ ఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాస్, వైకాపా శ్రేణులు గారా ప్రసాద్, జగతాశ్రీను, ఇసరపు తాతారావు, కాదా రామకృష్ణ, ధనిశెట్టి బాబీ, కేశనకుర్తి సత్తిబాబు పాల్గొన్నారు.

## ముకుందరాజుపేటలో ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి - పెద్దఎత్తున నిరసన

### గడప గడపకు ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసిన అనిత

నక్కపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త



ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అంటూ రాష్ట్ర ప్రభుత్వం తీరుపై మండిపడిన టీడీపీ శ్రేణులు శుక్రవారం మండలంలోని ము కుందరాజుపేటలో పెద్దఎత్తున నిరసన తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. గ్రామానికి వచ్చిన టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్ ఛార్జి వంగలపూడి అనిత ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఆమెకు జిల్లా టీడీపీ నాయకులు దార్ల కృష్ణ, నాగరాజు, మండల పార్టీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజల పట్ల ఎంత కక్షపూరితంగా వ్యవహరిస్తుందో అనేక కరపత్రాల రూపంలో ఇంటింటికి చెబుతూ, ప్రజలకు ఈ రాష్ట్రాన్ని జగన్మోహన్‌రెడ్డి నుంచి కాపాడాలంటూ ప్రతీ ఒక్కరూ నడుంబిగించాలని అనిత కోరారు. పెద్ద ఎత్తు టీడీపీ శ్రేణులు గ్రామానికి రావడంతో టీడీపీ జిందాబాద్, రాష్ట్రం బాగుపడాలంటే చంద్రన్న రావాలి అంటూ నినాదాలు హోరెత్తాయి, అనిత వద్దకు రైతులు చేరుకొని పెరుగుతున్న ధరల మధ్య నలిగిపోతున్నామని వాపోయారు. అందరి కష్టాలు పోవాలంటే ముఖ్యమంత్రిగా చంద్రన్న రావాలని, అప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు కురందాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, దేవర సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ, అయినంపూడి అప్పలరాజు, గింజాల శ్రీను, కొంఢ్ర కాసులు, గరికిన సింహాద్రి, అల్లు చంటి, ఆకేటి శాంతి, రమాకుమారి, రమేష్, కొప్పిశెట్టి కొండబాబు, ఆకేటి సత్యనారాయణ, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, అద్దూరి లోవరాజు, కోసూరి శ్రీనుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బుసలు కొట్టిన తెల్ల తాచు - భయభ్రాంతులకు గురైన రైతులు

నక్కపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త



పదడుగుల పొడువు గల తెల్ల తాచు వరిపొలాల్లో బుసలు కొట్టడంతో భయభ్రాంతులకు గురైన రైతులు దానిని అంతమొందించిన సంఘటన. మండలంలోని గొడిచర్ల బైరావాని చెరువుదగ్గర ఉన్న పొలములోని వరికుప్పలు వేస్తుండగా ఒక్కసారిగా రైతుల పైకి దూసుకు వచ్చింది. ఏ రాత్రైనా పొల్లోకి వెలితే రైతులకు ప్రమాదం ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో రైతు గెడ్డమూరి రమణ,పలువురు కూలీలు తెల్ల తాచును అంతమొందించారు. ఈ పామును చూసిన ప్రతీ ఒక్కరూ ఆశ్చర్యానికి గురయ్యారు.

## ప్రపంచ తెలుగు రచయితల సభకు కాపారపు

నక్కపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త:



విజయవాడ సిద్దార్ధ కళాశాల ఆడిటోరియంలో జరుగుతున్న ఐదవ ప్రపంచ తెలుగు మహాసభల్లో తెలుగు భాష ప్రాధాన్యతను, భాష సంరక్షణ అంశంపై నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన చరిత్ర అధ్యాపకులు కాపారపు నాగేశ్వర్రావుకు అవకాశం దక్కింది. ఈ మహాసభల్లో కాపారపు నాగేశ్వర్రావు, తన ప్రతిభను చాటేవిధంగా వ్యవహరించారు. అనంతరం రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు చేతులమీదుగా నాగేశ్వర్రావు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.



## డిపిఓ శిరీషారాణి ఆకస్మిక తనిఖీ

### - పారిశుద్యంపై దృష్టి పెట్టండి

నక్కపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త

జిల్లా పంచాయితీ అధికారి ఆర్. శిరీషా రాణి శుక్రవారం మండలంలోని పలు ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానంగా నక్కపల్లిలో ఉన్న చెత్త నుంచి సంపదను తయారి కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతిష్టాత్మకంగా ఈ షెడ్డుకు మరమ్మత్తులు చేసి పక్కాగా షెడ్డులు నిర్మించడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్ఆర్‌డి వెంకటనారాయణలు మండలంలోని చెత్తసంపద కేంద్రాల నిర్మాణాలు ఉపయోగంలోకి వచ్చిన కేంద్రాలు పరిస్థితులను వివరించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్య నిర్మూలనకు కృషి చేయాలని ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా ఉండకూడదని సూచించారు. ప్రస్తుతం వాతావరణంలో చోటుచేసుకుంటున్న పరిస్థితుల బట్టి గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా కూడా చెత్తా చెదారం ఉండకుండా జగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలు ఎటువంటి ఉపయోగాలు ఉన్నావనేది వివరించాలని అన్నారు. నక్కపల్లి చెత్త సంపద కేంద్రం మరమ్మత్తులు అనంతరం ఉన్న భవనాన్ని చూసి కార్యదర్శి పి.వి.పి.రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, ఉపసర్పంచ్ వీసం రాజులను అభినందించారు. ఆమెతోపాటు జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి ఉన్నారు.







మండలంలోని ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 8వ తరగతి విద్యార్థుల ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమానికి బాలురు హైస్కూల్‌కు వచ్చిన శాసన సభ్యులు, ఎస్సీ,ఎస్టీఅసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబూరావుకు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి, హెచ్.ఎం. లలిత ఎంఈఓ డివిడి ప్రసాద్, పి.డి. కుందూరు రాజు, ప్రగడ రమణ, అప్పారావుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సత్కారం, ఆకట్టుకున్న విద్యార్థినిల కోలాటం దృశ్యం.ఎంపిపిరత్నం, జెడ్పిటిసి కాసులమ్మ, వైస్ ఎంపిపి వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, వైకాపా నాయకులు జనపరెడ్డిశేషారత్నం, శీరం నర్సింహమూర్తి, లొడగల చంద్రరావు, యలమంచిలి తాతబాబు, పల్లా చినబ్బాయి, గొర్ల నాగ అప్పలరాజులు ఉన్నారు. (నక్కపల్లి -ప్రభాతవార్త)

## ఆకట్టుకున్న పద్యం - ఉపాధ్యాయుడికి అభినందనలు

నక్కపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త



నక్కపల్లి బాలుర హైస్కూల్లో హెచ్‌ఎం రాణి లలిత ఆధ్వర్యంలో జరిగిన 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ పంపిణీ కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు సమక్షంలో తెలుగు ఉపాధ్యాయుడు కె.సత్తిబాబు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించిన విద్యా విజయాలపై వర్ణించిన కవిత్వం పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. తెలుగు ఉపాధ్యాయుడు సత్తిబాబును ఎమ్మెల్యేబాబూరావు, ఎంఈఓ డివిడి ప్రసాద్, మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్‌లు సతీసమేతంగా దర్శించుకున్నారు. (గాజువాక, ప్రభాతవార్త)

## పంప్‌హౌస్‌లో మందుబాబుల ఆగడాలపై పంచాయితీ అధికారులపై డీపీఓ సీరియస్

### అర్జెంట్ మోమో జారీ

పాయకరావుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ పంప్‌హౌస్‌లో మందుబాబుల ఆగడాలపై ఈనెల 16వ తేదీన మందుబాబులకు అడ్డా పంప్ హౌస్ గడ్డ,, భయాందోళన చెందుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులుఅనే శీర్షికన ప్రభాతవార్తలో వార్తా కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారివారు (ఐఆర్‌అం డ్‌పిఆర్) స్పందించి వార్త దినపత్రికలో వచ్చిన క్లిప్పింగ్స్ అనకాపల్లి జిల్లా డీపీఓ శిరీషారాణి దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో స్పందించిన డీపీఓ పాయకరావుపేట పంచాయితీ ఇఓపిఆర్‌డి, పంచాయితీ ఇవోలకు గురువారం అర్జెంట్ మోమోజారీచేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి మూడు రోజుల్లోగా పంప్‌హౌస్‌లో పరిస్థితులపై నివేదిక అందజేయాలని మోమోలో పేర్కొన్నారు. అంతేకాక మందుబాబుల ఆగడాలపై దినపత్రికలోవచ్చేవరకూ ఏంచేస్తున్నారని పంచాయితీ అధికారిపై డీపీఓ సీరియస్ అయినట్టు తెలిసింది. ఈనెల 16వ తేదీన మందుబాబులకు అడ్డా,, పంప్‌హౌస్ గడ్డ,, అనేవార్త ప్రభాతవార్తలో ప్రచురితమైనరోజు రాత్రి పాయకరావుపేట పోలీసులు పంప్‌హౌస్‌పై నిఘాపెట్టి మందు సేవిస్తున్న ఐదుగురు మందుబాబులను పట్టుకుని కేసులు నమోదు చేశారు. అదేరోజు ఉదయం పంచాయితీ ఇవో సంఘటనా స్థలాన్ని పరిశీలించి వెళ్ళిపోయారే తప్ప మళ్ళీ పంప్‌హౌస్‌లో మందుబాబులకు ప్రవేశంలేకుండా ఉండేవిధంగా ప్రత్యేక చర్యలు ఏమీ చేపట్టలేదని స్థానిక నాగరాజు పేటవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంప్‌హౌస్ దగ్గర వాచ్‌మన్ నియమిస్తే ఈ ఆగడాలకు అడ్డుకట్టవేయవచ్చని గతంలో వాచ్‌మన్ ఉండేవారని అతనిని తీసేయ్యడంతో పంప్‌హౌస్‌లోనికి మందుబాబులు చొరబడుతున్నారని స్థానికులు అంటున్నారు. గతంలో వాచ్‌మన్ ఉన్నమాట వాస్తవమేనని అయితే ప్రస్తుతం వాచ్‌మన్‌ను నియమించలేదని గేటుకు తాళంవేసి మందుబాబులలోపలకు వెళ్ళకుండా చేస్తామని చెప్పారు. పంప్‌హౌస్ ప్రహారీగోడ ఎత్తు తక్కువగా ఉండటం వల్ల గేటుకు తాళం వేసినా ఈజీగా గోడదూకి లోపలకు వెళ్ళే అవకాశం ఉందని పరిసరప్రాంతవాసులు అంటున్నారు. పంప్‌హౌస్‌లో జరుగుతున్న మందుబాబుఆగడాలు అరికట్టేందుకు డీపీఓ ఏవిధమైన చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

## బాగా చదువుకోవాలి - రానున్న కాలానికి మీరు దేశానికి అవసరం

### - ఇదీ ముఖ్యమంత్రి జగనన్న ఆలోచన - ట్యాబ్‌ల పంపిణీలో ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త:




ప్రతీ ఒక్క పేదవాడు అన్ని సౌకర్యాలతో ఉచితంగా కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఈ దేశానికి, ఈరాష్ట్రానికి ఉపయోగ పడాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి డిజిటల్ విద్యా విధానంతో ముందుడుగు వేస్తున్నారని పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ,ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబూరావు, అన్నారు. మండలానికి 1150మంది విద్యార్థులకు సంబంధించిన బైజ్యూస్ అందించిన సిలబస్‌లతో కూడిన ట్యాబ్‌లను పంపిణీ కార్యక్రమానికి నక్కపల్లి బాలురు హైస్కూల్‌కు వచ్చిన ఆయనకు ఎంఈఓ డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం రాణిలలిత, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతుండగా, మామయ్య జగన్ మామయ్య అంటూ నినాదాలు చేయడం, 10వ తరగతి విద్యార్థిముఖ్యమంత్రి విద్యాబివృద్ధికి కృషిచేసిన తీరుతెన్నులను వివరించడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని, చదువు విలువైన సంపదని, ఆస్తులు, అంతస్తులు మనతో ఉండవు కాని చదువుకుంటే ఏదైనా సాధించగలమని అన్నారు. ప్రధానంగా రాజ్యాంగంమీద అవగాహణ, సమాజం పట్ల ప్రేమ, ఆ సమాజానికి ఏవిధంగ ఉపయోగపడతారనే విధంగా చదవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనకి ఏ ఒక్కరు కూడా అంచనాలు కట్టలేరని పేద వాడు బాగోవాలి, ఆకుటుంబంలో ప్రతీ ఒక్కరూ చదువుకొని ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఉపయోగపడాలనే ఇటువంటి నూతన విధానానికి శ్రీకారం చుట్టారని అన్నారు. సమయం చాలా విలువైనది ఏ ఒక్కరూ వృధా చేయవద్దని, తల్లిదండ్రులు పిల్లలను టివిలకు, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠాలు చెప్పాలనే ఆలోచన ఉందని, ఒక టీచర్‌గా కొంత సమయం నియోజకవర్గంలో వారంలో ఒకరోజైనా ఇంగ్లీష్, సోషల్ బోధించాలనే ఆశతో ఉన్నానని, ఉపాధ్యాయులు ఆ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం హాకీ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో ట్యాబ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జెడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఉపసర్పంచ్ వీసం రాజు, సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మండల వైఎస్సార్ పార్టీ నాయకులు లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, వైకాపా నాయకులు గొర్ల నాగఅప్పలరాజు, పల్లా చినబ్బాయి, స్కూల్ ఛైర్మన్ కర్రి పద్మ, ఉపాధ్యాయులు అప్పారావు, ప్రగడ రమణ, కుందూరు రాజు, కె.సత్తిబాబు, తదితరులు ఉన్నారు

## అల్లూరి జిల్లా ఏజెన్సీలో జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ సురేష్‌కుమార్ విస్తృతంగా పర్యటన

### మారుమూల గిరిజన గ్రామాల్లో -జిసిసి ఎండి పర్యటనకు రైతుల్లో విశేష స్పందన

### జిసిసికే కాఫీని, అటవీ ఉత్పత్తులను -విక్రయించి రైతులు లాభాలను అర్జించాలి

### గిరిజన రైతులకు జిసిసి ఎండి సురేష్‌కుమార్ సూచన

పాడేరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న ఏజెన్సీలో గిరిజన సహకార సంస్థ(జిసిసి) మేనేజింగ్ డైరెక్టర్ సురేష్‌కుమార్ విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా పాడేరు,జి.మాడుగుల మండలాల్లో ఉన్న మారుమూల గిరిజన గ్రామాల్లో ఎండి సురేష్‌కుమార్ విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా మినుములూరు,కోడిగుడ్లు,గుత్తులపుట్టు వారపు సంత,లాడాపుట్టు, గొడుగుమామిడి, పొలభం, కిడ్డంగి, దేగరాయి,లోచలి గిరిజన గ్రామాల్లో ఎండి సురేష్‌కుమార్ పర్యటించి ఆయా గ్రామాల్లో ఉన్న గిరిజన కాఫీ రైతులను కలిసి వారితో మాట్లాడారు.గిరిజన రైతులు పండిస్తున్న కాఫీని గిరిజన సహకరా సంస్థకు రైతులు విక్రయిస్తే మంచి ధర ఇస్తూ వారికి గిట్టుబాటు ధర కల్పిస్తామని దళారీలను నమ్మి ఎంతో కష్టపడి శ్రమకోర్చి పండించే పంటను వళారీలకు అమ్మి మోసపోవద్దని జిసిసికే విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిసిసి ఎండి సురేష్ కుమార్ సూచించారు.అలాగే అటవీ ఉత్పత్తులను జిసిసికే విక్రయించి లాభాలను రైతులు అర్జించాలని ఎండి సూచించారు.రైతులను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికే జిసిసి రుణాలు కూడా అందజేసిందని దీనిని గిరిజన రైతులు అర్ధం చేసుకొని జిసిసి కే కాఫీని,అటవీ ఉత్పత్తులను విక్రయించి ఆర్థికంగా రైతులు బలోపేతం కావాలని ఎండి సురేష్‌కుమార్ పిలుపు నిచ్చారు.రైతులు పండించే కాఫీని ఆయా గ్రామాల్లో ఉన్న కాఫీని ఎండి స్వయంగా పరిశీలించారు.ఎండి సురేష్‌కుమార్ పర్యటించిన గ్రామాల్లో రైతుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి రైతులతో మాట్లాడుతూ ఎంత మేరకు కాఫీ పంట సాగు చేస్తున్నారు ,ఎంత దిగుబడి ఈ ఏడాది కాఫీ పండ్ల సేకరన చేసారు ప్రతీ ఏడాది ఇంత మేరకు వ్యాపార లావాదేవీలు చేస్తున్నారనే దానిపై రైతులతో సుదీర్ఘంగా ఎండి సురేష్‌కుమార్ చర్చించారు.కాఫీని,అటవీ ఉత్పత్తులను జిసిసికే నేరుగా విక్రయించాలని తద్వారా మంచి గిట్టుబాటు ధర పొందాలని ఆయన సూచించారు.ఉదయం నుంచి రాత్రి పది గంటల వరకూ మారుమూల గిరిజన గ్రామాల్లో జిసిసి ఎండి సురేష్‌కుమార్ పర్యటించి గిరిజనుల్లో జిసిసి అందిస్తున్న సేవలపై అలాగే జిసిసికి కాఫీ,అటవీ ఉత్పత్తులను విక్రయించాలని రైతుల్లో అవగాహన చేసారు.జిసిసి ఎండి పర్యటనకు గిరిజన రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది.అలాగే పాడేరు పట్టణంలో ఉన్న జిసిసి సూపర్‌బాజర్‌ను ఎండి సురేష్‌కుమార్ తనిఖీ చేసారు.వినియోగదారులతో మర్యాధపూర్వకంగా ఉంటూ సూపర్‌బజార్ వ్యాపారాభివృద్ధికి కృషి చేయాలని నిర్వాహకులను ఎండి సురేష్‌కుమార్ ఆదేశించారు.జిసిసి ఎండి వెంట పాడేరు డివిజనల్‌మేనేజర్ కె.పార్వతమ్మ,జి.మాడుగుల జిసిసి బ్రాంచ్ మేనేజర్ కొండన్న కాఫీ పూలింగ్ స్టాఫ్,జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో వంశీరెడ్డి

గాజువాక, డిసెంబర్23, ప్రభాతవార్త



జీవీఎంసీ 74వ వార్డు పరిధి టీజీఆర్ నగర్ పరిధి సచివాలయంలో రమేష్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆ వార్డు కార్పొరేటర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని కేక్ కటింగ్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్స్ కుటుంభీకులు జరుపుకునే పండగులు అత్యంత ముఖ్యమైన పండుగల్లో క్రిస్మస్ పండుగ ఒకటన్నారు. మన పారిశ్రామిక ప్రాంతంలో కులమత వర్గ బేధాలు తేడా లేకుండా అన్ని పండుగలను కలిసి మెలిసి జరుపుకు ంటామన్నారు. అనంతరం రమేష్ ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు, చీరలు వంశీరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో గొందేశి సత్తిరెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ్‌సాయికి వినతిపత్రం అందజేసిన గుర్తింపు యూనియన్ నాయకులు



గాజువాక, డిసెంబర్23, ప్రభాతవార్త

హిందూస్థాన్ షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ ప్రతినిధులు ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం వైసీపీ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయ్‌సాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఎల్అండ్ ఎం సీరీస్ సమస్యపై సుదీర్ఘంగా చర్చించి అనంతరం వినతిపత్రం ఇచ్చారు. సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా షిప్‌యార్డు అభివృద్ధి కొరకు పలు విషయాలు చర్చించారు.

## సీతానగరంలో 24 గంటల నిరాహార దీక్ష శిబిరానికి సంఘీభావం తెలిపిన నీరుకొండ

గాజువాక, డిసెంబర్23, ప్రభాతవార్త.



విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కు నిర్వాశితులు, యువ ఉద్యోగులు శుక్రవారం తలపెట్టిన 24 గంటల నిరాహార దీక్ష శిబిరానికి స్టీల్ ఇంటక్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం 680 రోజులుగా పోరాడుతున్న కేంద్రం దూకుడుగా వెళ్తున్నారు అని ఇటువంటి పరిస్థితుల్లో సీతానగరం గ్రామ ప్రజలు ఉద్యమానికి మద్దతుగా దీక్షలు చేపట్టడం గొప్ప విషయమని రానున్న రోజుల్లో ప్రతి ఉక్కు నిర్వాశితులు ఉద్యోగులు అన్ని గ్రామాలలో విశాక ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం పోరాడాలని స్టీల్ ప్లాంట్ ఇంటక్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. అలాగే కొద్ది రోజుల్లోనే ఇంటక్ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు కూడా చెయ్యడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తద్వారా ఈ ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారి పార్టీలకు అతాతంగా అందరూ పోరాడితే కేంద్రం దిగిరాక తప్పదని అన్నారు.

## ఎన్‌జేసీఎస్‌లో ఒప్పందం మేరకు సెయిల్‌తో సమానంగా తక్షణం బోనస్ చెల్లించాలి

గాజువాక, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఉక్కు కార్మికలకు దసరా బోనస్‌గా ప్రకటించిన 40500 రూపాయలలో కేవలం 25వేలు మాత్రమే స్టీల్‌ప్లాంట్ కార్మికులకు చెల్లించారని యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే జనవరి వేతనంలో 6వేల రుపాయలు చెల్లించాలని డిమాండు చేస్తూ స్టీల్‌ప్లాంట్ సీఎండికి స్టీల్ ఇంటక్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు వినతిపత్రం ఇచ్చారు. కార్మికులకు నూతన సంవత్సరం, సంక్రాంతి పండగ దృష్టిలో పెట్టుకొని బోనస్ చెల్లించాలని అలాగే మిగిలిన 9500 రూపాయలు కూడా ఈ ఆర్థిక సంవత్సరంలోపే కార్మికులకు చెల్లించాలని యాజమాన్యాన్ని డిమాండు చెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు.

## వాలంటీర్లతో సమావేశమైన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, డిసెంబర్ 23, ప్రభాతవార్త



బీసీ రోడ్డు టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో 64,65,66,73,74,75,76 వార్డులో ఉన్న గ్రామ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గాజువాక ఎన్నికల పరిశీలకులు బొడ్డేటి ప్రసాద్ విచ్చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న గ్రామ వాలంటీర్ల ద్వారా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతీ ఒక సంక్షేమ పథకం కూడా ప్రజలకు అందేవిధంగా ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతిఒక్క సచివాలయంకి వైసీపీ తరుపున ముగ్గురు ఇంచార్జిలని నియమించి వాలంటీర్లు అందరికి సహాయంగా వాళ్ల ద్వారా ప్రతీ పేదవాడికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం పెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తిప్పల వంశీరెడ్డి, మార్టుపూడి పరదేశి, రాజాన రామారావు, మహ్మద్ ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, బొడ్డు నరసింహ పాత్రుడు, ధర్మాల శ్రీనివాసరెడ్డి, గొందేశి శ్రీనివాసరెడ్డి, నక్క వెంకటరమణ, వెంపట అప్పారావు, మహేశ్వరరెడ్డి, దొడ్డి రమణ, కొయ్య భారతి, రాజన్ వెంకటరావు, రెడ్డి జగన్నాధం, పిట్టారెడ్డి పాల్గొన్నారు.

## సచివాలయ కన్వీనర్ల ఎంపికకు సమీక్ష సమావేశం నిర్వహించిన కెకెరాజు



విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతీ సచివాలయాల పరిధిలో ముగ్గురు కన్వీనర్లు చొప్పున నియమించాలని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకెరాజు ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖ ఉత్తర నియోజక వర్గంలో 14, 24, 25, 26, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 53, 54, 55 వార్డులకు సంబంధించి కార్పొరేటర్లు, అధ్యక్షులు ముఖ్యనాయకులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి సచివాలయ కన్వీనర్లను ఎంపిక చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజక వర్గ ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్, రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, పి.ఉషశ్రీ, కె.కామేశ్వరి, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజని, కె.వి.ఎన్.శశికళ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, నీలి రవి, జి.వి.రమణి, పీలా వెంకటలక్ష్మి, షేక్ జుబేర్, కెపి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, బులుసు జగదీశ్, పోతు సత్యనారాయణ, సీనియర్ నాయకులు డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వినియోగదారుల దినోత్సవం



అల్లిపురం డిసెంబర్ 23, ప్రభాతవార్త

డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవంను శుక్రవారం కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఐ.విజయబాబు మాట్లాడుతూ ప్రస్తుతం కళాశాల స్థాయిలో విద్యార్థులు వినియోగదారుల హక్కులపై అవడాహన కలిగి ఉండాలని ధరలు, వాటి నాణ్యత విషయంలో వినియెగదారులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. కావున వినియోగదారుల తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు టి.రామకృష్ణ మాట్లాడుతూ తమ దగ్గరికి వచ్చిన అన్ని సమస్యలు ఫిర్యాదులు కన్స్యూమర్ ఫోరంలో పరిష్కరించబడతాయి. వినియోగదారులకు ఎటువంటి సమస్యలు తన దృష్టికి తేవాలని తెలియజేశారు. వీటిపై అవగాహన కలిగి వుండాలని తూనికలు కొలతలపై ఏవైనా సమస్య ఉన్నట్లయితే తమ టోల్‌ఫ్రీ నెంబర్ 18004254202 కు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా.కె రవిబాబు, ఎన్ఆర్‌సి కోఆర్డినేటర్ డా.పి శ్రీవాణి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.సిహెచ్ లలిత, జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోలా ఉమమహేశ్వరరావు, డాక్టర్ వి సుధీర్ అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## కాపునాడును భ్రష్టు పట్టించకండి

### గంటాకు తోట రాజీవ్ హెచ్చరిక



అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మూడు ముక్కల రాజకీయ క్రీడతో కాపు కులాన్ని కాపునాడుని భ్రష్టు పట్టించవద్దని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును విశాఖ జిల్లా కాపునాడు అధ్యక్షులు తోట రాజీవ్ హెచ్చరించారు. ఈమేరకు శుక్రవారం ఉదయం నగరంలోని పౌర గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తన ప్రాధాన్యతను పెంచుకోవడానికి కుట్ర పన్నుతున్నారని అన్నారు. కుల సంఘంలోని నాయకులను ఆయన కలిసి టిడిపిలో టిక్కెట్ ఇస్తానని కొద్దిసేపు జనసేన పార్టీలోకి వెళ్తున్నానని అక్కడ మరొకరికి సీట్ ఇస్తానని ఇంకొకరికి వైసీపీ ఆశచూపిస్తున్నారని మండిపడ్డారు. నేడు కొత్తగా కాపు జాతికి ఐక్యత లేదని అంటున్నారని ఐక్యత లేకపోతే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావు ఎలా గెలిచారని మండిపడ్డారు. నేడు కొత్త పాఠం మొదలుపెట్టి వంగవీటి రంగా ఆయనకు గుర్తుకువచ్చి ఆయన వర్ధంతిని పెద్ద సభ ఏర్పాటు చేసి పికినిక్ పేరుతో వర్ధంతి బహిరంగ సభ ఏర్పాటు చేశారని అన్నారు. వంగవీటి వర్ధంతి ఆహ్వాన కార్డులో కాపుల కోసం కృషి చేసిన మిర్యాల వెంకట్రావు ముద్రగడ పద్మనాభం, దాసరి నారాయణల ఫోటోలు ఏవి అని ప్రశ్నించారు. చిరంజీవి ఫోటో పెట్టడం ఏంటని ఆయన నిలదీశారు. గంటా తన వ్యక్తి గత లబ్ధికోసం కాపు జాతిని అభాసపాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎండాడలో కాపుల కోసం తొలుత పది ఎకరాల స్థలం కేటాయించారని తర్వాత 5 ఎకరాలు, ఆ తర్వాత మూడెకరాలు, దాని తర్వాత ఒకటిన్నర ఎకరాలు, నేడు అర ఎకరం కళ్యాణ మండపం కోసం ఉందన్నారు. తెర ముంగు గంటా తెర వెనుక అతని అనుచరలు నడిపిస్తారని విమర్శించారు. గాజువాకలోని కాపుల భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం లేదని టైల్స్ ఏసీ లేక అలా ఉండి పోయిందని ఎన్నికలకు మాత్రం గంటా కోట్లు ఖర్చు చేస్తారని తెలిపారు. తాను గెలిచిన ఉత్తర నియోజకవర్గంపై అతనికి ప్రేమ లేదని విశాఖను ఉద్ధరిస్తానని చెబుతుండడం హాస్యస్పదంగా వుందన్నారు. గంటా తనతో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నార్త్ కాపునాడు అధ్యక్షులు గొలకూడి సుబ్బారావు మాట్లాడుతూ 20 ఏళ్ళుగా గంటాకు కులం గుర్తుకు రాలేదని ఇప్పుడు జాతి గుర్తుకు విచ్చిందన్నారు. కాపు జాతి కోసం కాపు నాడు కోసం మాట్లేడే అర్హత గంటాకు లేదన్నారు. విశాఖకు కూడా ద్రోహం చేశారని తెలిపారు. ఈ సమావేశంలో కాపు నేత నక్క వెంకటరమణారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్య సంక్షేమమే ప్రధాని మోడీ ఆశయం

### ఏపీ సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ సర్వీసెస్ లబ్ధిదారుల సంఘం అధ్యక్షులు రూపాకుల

అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

విశాఖలో సిజీహెచ్ఎస్ ప్రస్థానం జనవరి 9-2017న నాటికి కేంద్ర ఆరోగ్యో శాఖ మంత్రి జగత్‌ప్రకాష్ నడ్డా ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా కేంద్రమంత్రి యుప్పవరపు వెంకయ్యనాయుడు, విశాఖ మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు పాల్గొన్నారు. విశాఖలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న సుమారు 120 సంస్థలతో పనిచేయుచున్న వేలాది ఉద్యోగులు ఆరోగ్య సంక్షేమం కోసం 16వ లోక్‌సభ సభ్యులైన కంభంపాటి చొరవతో అనేక అడ్డంకులను అధిరోహించిన ముప్పవరపు వెంకయ్యనాయుడు సహకారంతో విశాఖకు సిజీహెచ్ఎస్ వచ్చింది. 14, 15వ లోకసభలో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ సిజీహెచ్ఎస్ కొత్తగా ఏ రాష్ట్రానికి ఏర్పాటు చేయము అని ప్రకటించారు. పూర్వం విశాఖలోని లబ్ధిదారులు ఆరోగ్య పరీక్షలు, సర్జరీల నిమిత్తం అనుమతులకై హైదరాబాద్‌కు వెళ్ళవలసిన పరిస్థితి ఉన్నది కానీ నేడు ఆ పరిస్థితి లేదు శ్రీహరి బాబు చొరవతో విశాఖలో 2 డిస్పెన్సరీలు ఏర్పడ్డాయి. నిత్యం ఏ-పిలో సుమారు 300మందికి పైగా లబ్ధిదారులు వైద్య సదుపాయాలు మందులు అందుకుంటున్నారు. లబ్ధిదారులకు ఆరోగ్య సమస్యలైన క్యాన్సర్, లివర్, ప్రాబ్లమ్ గుండెకు శాస్త్ర చికిత్సలు అనేక చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను విశాఖలోని కార్పొరేటర్ ఆసుపత్రులలో ప్రభుత్వ ఆసుపత్రులు పూర్తిగా ఉచితంగా వైద్యం పొందుతున్నారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం కార్యదర్శి ఎఎస్ రామం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని 120 సంస్థలలోని ఉద్యోగులందరరూ సిజీహెచ్ఎస్ గుర్తింపు కార్డులు పొందాలని విశాఖలోని అన్ని కార్పొరేట్ ఆసుపత్రులు సిజిహెచ్ఎస్‌కి అనుబంధ ఆసుపత్రులుగా లబ్ధిదారులకు వైద్యం అందించాలని అన్నారు. జీవిఎస్ నరసింహారావు (ఎంపీ రాజ్యసభ) గురువారం రాజ్యసభలో ప్రభుత్వ ఆరోగ్యశాఖ కార్యదర్శి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. శాశ్వత భవన నిర్మాణమునకు విశాఖ హెల్త్ సిటీలో కేటాయించిన 30 సెంట్ల భూమికి సర్వేనెంబరు, హద్దులు నిర్ణయించి సమగ్ర నివేదికను పంపాలని విశాఖ అధికార యాంత్రాంగంనకు సూచించారు. విలువ 2కోట్ల 90 లక్షల రూపాయలుగా నిర్ధారించారని తెలిపారు. 2018వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఆయుర్వేద, హోమియోపతి వెల్నేస్ సెంటర్స్‌కి ఫార్మసిస్టులను వైద్యులను నియమించి పూర్తిస్థాయిలో వెంటనే ప్రారంభించాలని కోరారు. విశాఖకు నియమించినైదుగురు వైద్యులను హైదరాబాద్‌లో నియామకం చేశారు గుర్తింపు కార్టులు కలిగిన 11వేల మంది ద్వారా వారి కుటుంబ సభ్యులు 27వేల మందికి పైగా వైద్యం పొందుతున్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ అడుగుజాడల్లో ఏపీ అభివృద్ధికి భారతీజనతాపార్టీ కంకణం కట్టుకున్నదని ప్రజా ఆరోగ్య సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపి ప్రజాప్రతినిధులు జివిఎల్, పివిఎన్ మాధవ్ ఇంకా అనేకమంది నాయకులకు ప్రజలందరూ తమవంతు సహాయ అందించాలని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆంజనేయరెడ్డి అబిద్ హుస్సేన్ అన్నారు.

## మోసయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో బైజుస్ కంటెంట్తో ట్యాబ్‌ల పంపిణీ

### యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు



అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం అచ్చుతాపురం మోసయ్యపేట ప్రభుత్వ పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 8వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు బైజుస్ కంటెంట్తో కూడిన ట్యాబ్ యలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణ మూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైంటిఫిక్ లాబ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం, మండలం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఫోటో వుంది 9 అల్లిపురం,

## మాజీ ప్రధాని పీవీ సేవలు మరువలేనివి



అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలు మరువులేనివని ఆంధ్రవిశ్వవిద్యాలయం రిటైర్డ్ రెక్టార్ ప్రొఫెసర్ ప్రసన్నకుమార్ తెలిపారు. స్వర్గీయ పివి నరసింహారావు వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం సర్క్యూట్ హౌస్ వద్ద గల పివి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానిగా పీవీ నరసింహారావు ఉన్నప్పుడు అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ఆర్థికంగా దేశం అభివృద్ధి చెందడానికి పీవీ అనేక చర్యలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ పిఎస్ఎన్ రాజు, రిటైర్ట్ అడిషనల్ ఎస్పీ టిఎస్ఆర్ ప్రసాద్, బిజెపి సిటీ మాజీ అధ్యక్షులు పి.వి.నారాయణ, ప్రముఖ న్యాయవాది కె వి రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి మహాస్వామి రాక



అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి మహాస్వామి రాక పలు ప్రాంతాల్లో భారీగా స్వాగతాలు శాంతిపురం, నుంచి శంకరమఠం వరకు శోభాయాత్ర శంకరమఠంలో విడిది చేసి ప్రతీరోజు అభిషేకాలు అర్చనలు, భక్తులకు ఉదయం, సాయంత్రం స్వామి దర్శనాలు. శుక్రవారం నుంచి కంచి కామకోటి పీఠాధిపతి శంకరాచార్య శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి శనివారం విశాఖనగరానికి రానున్నట్లు శంకరమఠం కార్యనిర్వాహక వర్గం అధ్యక్షులు డా. టి.రవిరాజు తెలిపారు. శుక్రవారం ఒక ప్రముఖ హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన సంబంధిత వివరాలను వెల్లడించారు. గత కొన్ని నెలలుగా స్వామి తన విజయయాత్రను కొనసాగిస్తున్నారని చెప్పారు. శనివారం విజయేంద్రసరస్వతి నగరానికి రానుండడంతో తొలుత అగనంపూడి వద్ద భారీగా స్వాగత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విజయేంద్ర సరస్వతి నెలరోజుల పాటు శంకరమఠంలో విడిది చేస్తారన్నారు. ధనుర్మాసోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో మహాత్రిపుర సుందరీ సమేత చంద్రమౌళీశ్వరస్వామికి అభిషేకం త్రికాలార్చన, ధనుర్మాసం నేపద్యంలో విశేష అర్చనలు నిర్వహిస్తారన్నారు. ప్రతిరోజు భక్తులకు దర్శనం ఇస్తారని అన్నారు. పలు పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు లోక కళ్యానార్థము, సనాతన ధర్మం కోసం స్వామి విశేష కృషి చేస్తున్నట్లు చెప్పారు సమావేశంలో శంకరమఠం సభ్యులు శివప్రసాద్, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, శ్రీనివాసరెడ్డి, లక్ష్మి సలహాదారు కెవి రామమూర్తి, నరసింహామూర్తి తదితరులు పాల్గొని స్వామి పర్యటనకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

## విశాఖలో 5జీ సేవలు



అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

విశాఖ నగరంలో హైస్పీడ్ నెట్‌ను అందించేందుకు ఎయిర్‌టెల్ తన 5జీ సేవలను అందుబాటులోకి తెచ్చింది. 5జీ అంటే ఫిఫ్త్ జనరేషన్ టెక్నాలజీ టెలికం రంగలో ప్రతి పదేళ్లకు ఓసారి కమ్యూనికేషన్ టెక్నాలజీ మారుతోంది. ఇలా 1990 లలో 1జీ తో మొదలై ఆపై 2జీ, 3జీ, 4జీ టెక్నాలజీలు వచ్చాయి. తాజాగా ప్రపంచమంతా 5జీ నెట్ వర్క్‌లతో ఇంటర్నేట్ సేవలు మరింత వేగంగా అందనుండటంతో మొబైల్ ఫోన్‌లు, కంప్యూటర్‌లు ఇతర డివైస్‌ల వాడకంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. దేశవ్యాప్తంగా 11 నగరాల్లో 5జీ సేవలను ప్రధాని మోడీ శ్రీకారం చుట్టారు. తాజాగా విశాఖలో ఎయిర్‌టెల్ తన సేవలను అందుబాటులోకి తెచ్చింది నగరంలో తొలివిడతా ద్వారకానగర్ బీచ్‌రోడ్డు, మద్దిలపాలెం, పూర్ణామార్కెంట్ వంటి ప్రాంతాలు హైస్పీడ్ 5జీ ప్లస్ సేవలు ప్రారంభించింది. ప్రస్తుతం ఉన్న 4జీ ఫోన్లు కూడా 5జీ నెట్ వర్క్‌ను అందుకోగలవు అయితే ఆయా కంపెనీల ఫోన్లలోని హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ కారణంగా కొన్ని ఫోన్లు 5జీ సేవలను పూర్తిస్థాయిలో అందించలేకపోవచ్చని చెప్తున్నారు. ఆయా ఫోన్లు 5జీ సిగ్నళ్లను అందుకుంటాయా సర్వీస్ ప్రొవైడర్ సం ప్రదించి తెలుసుకోవచ్చు.

## టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో క్రిస్మస్ వేడుకలు



గాజువాక, డిసెంబర్ 23, ప్రభాతవార్త

టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలుకు ముఖ్యఅతిధిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి విచ్చేసి అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవమత సోదరులందరికీ క్రిస్మస్ శుబాకాంక్షలు ఏసుప్రభు ఆశీస్సులు గాజువాక నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని అన్నారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మంత్రి రాజశేఖర్, వై.మస్తానప్ప, గొందేశి శ్రీనివాసరెడ్డి, పల్లా చినతల్లి, డి.సంపూర్ణం, ములకలపల్లి వెంకటేశ్, రావాడ శివ, గొందేశి మహేష్‌రెడ్డి, రాజాన వెంకటరావు, కాకినాడ పెంటారావు, పాము రామశాస్త్రీ, గొందేశి రాము, నందికి తాతారావు, కల్పన, ఇసుకపట్ల మీరా, కంచర్ల శ్రీదేవి, అండిబోయిన అప్పారావు, వాసు అప్పలరెడ్డి, గొందేశి అప్పలరెడ్డి, మంత్రి శంకర్‌నారాయణ, సిరట్ల వాసు పాల్గొన్నారు.



## క్రమశిక్షణకు మారుపేరు సుందర్‌రావు



ఆరిలోవ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

క్రమశిక్షణతో తన జీవితాన్ని కొనసాగించి నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన మానవతావాది కుప్పిలి త్రిపుర సుందర్‌రావు అని వ్యక్తులు పేర్కొన్నారు. మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం రామ్‌నగర్‌లో సంతాప సభ నిర్వహించారు. మానవ హక్కుల కౌన్సిల్‌స్టేట్ కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ అధ్యక్షతన సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి సభ్యులు వివిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ సుందర్‌రావు మాస్టారు స్ఫూర్తి ప్రదాత, హిమాలయాలతో పాటు అనేక దేశాల్లో ట్రెక్కింగ్ కార్యక్రమాలు, వాకతాన్, సైక్లింగ్ వంటి అనేక క్రీడా కార్యక్రమాలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి ఆదర్శప్రాయమయ్యారన్నారు. సుందర్‌రావు సన్నిహిత మిత్రులు ఎం గోవిందరావు మాట్లాడుతూ టైపు, షార్ట్ హ్యాండ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అనేకమందికి ఉచిత శిక్షనిచ్చి పేదల జీవితాల్లో వెలుగు రేఖలు నింపారని, ఆయన సేవలో సేవలు అత్యంత ముదావహామన్నారు. ఈ సంతాప సభలో అప్పారావు, మార్టిన్, గణేష్, శ్యామ్, రవికుమార్, సాగర్, లాలం నారీమణి, నారాయణమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొని ఆయన సేవలను కొనయాడారు.

## ముగిసిన కనకమహాలక్ష్మి అమ్మవారి మహోత్సవాలు

### తరలిన అశేష భక్తజనం



అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

బురుజుపేటలో వేంచేసిన ఉత్తరాంధ్ర జిల్లాల కొంగుబంగారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. దీంతో వేలాదిమంది భక్తులు తరలిరావడంతో నగర వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. నెలరోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో దాదాపు 20 లక్షల మంది వరకు దర్శనం చేసుకున్నట్లు ఆలయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష పరివేక్షణలో రాంబాబు ఇతర అధికారుల సమగ్ర సూచనలతో భక్తులకు దర్శన సమస్యలు లేకుండా అంగరంగా వైభవంగా నిర్వహించారు. నగర ప్రముఖులు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, విక్రాంత్, ఎమ్మెల్యే గణేష్‌కుమార్ ఇతర నాయకులు పూజలు నిర్వహించారు. 20వేల మందికి సమారాధన నిర్వహించగా శ్రీనివాస క్యాటరింగ్ అధినేత ఆలయ అభివృద్ధి నిమిత్తం లక్ష రూపాయలు విరాళం అందజేయగా సీనియర్ జర్నలిస్టు గుప్తా సుమతి దంపతలు 200 గ్రాముల వెండి కంచం అమ్మవారికి బహుకరించారు ఈ కార్య క్రమంలో ఏవో రాంబాబు, ఆలయ చైర్మన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు, ధనలత, సత్యవరపు సతీస్, సుబ్రహ్మణ్యం, వెంకటరత్నం, మల్కాపురం సీఐ లూదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇన్‌చార్జి అయిన దామా సుబ్బారావు వార్డు పర్యటనలో భాగంగా కూర్మన్నపాలెం నుంచి ఫకీర్‌తకియా రోడ్డు నిర్మాణం పనులను పర్యవేక్షించడం జరిగింది. (అల్లిపురం, ప్రభాతవార్త)

## ముగిసిన ఐబీసీ ఆల్ట్ హ్యాక్ 2022




అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఎనిమిది రోజుల బూట్ క్యాంప్‌లో 300 మందికి పైగా విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న వెబ్ 3.0 సాంకేతికతపై పూర్తిస్థాయి శిక్షణభారత దేశపు సుప్రసిద్ధ బ్లాక్ చైన్ వెబ్ ఎకోసిస్టమ్ బిల్డర్ ఐబీసీ మీడియా ఆల్ట్ హ్యాక్ 2022 నేడు విజయవంతంగా వైజాగ్‌లో ముగిసింది. వెబ్ 3.0 శక్తిని వినియోగించుకోవడంతో పాటుగా రివార్డింగ్ కేరిర్ కోసం విద్యార్థులను దాదాపు రెండువేల మందికి కీలకమైన పరిశ్రమల నిపుణులు శిక్షణ అందించారు. పయనీర్ పోలాడాట్ నుంచి 75కు పైగా ఉన్నత విద్యాసంస్థల విద్యార్థులకు శిక్షణ పొందారు. ఈ కార్యక్రమం ముగింపు వేడుకలకు ముఖ్యఅతిధిగా ఏపీ ఇనో వేషన్ సొసైటీ సిఈవో టి అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు సరైన సమయంలో ఈ కార్యక్రమం వచ్చింది. దీనిద్వారా వెబ్ 3.0 డెవలపర్ల కొరత తీరనుంది. ఈ తరహా కార్యక్రమాలకు ప్రభుత్వం తోడుండటంతో పాటుగా విద్యార్థులకు సహాయపడనుంది అని అన్నారు. ఐబీసీ మీడియా సీఈఓ ఫౌండర్ అభిషేక్ పిట్టి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులపై ప్రభావం చూపాలని మేము భావిస్తున్నాము. అలాగే వస్తావ ప్రపంచపు సమస్యలకు తగిన పరిష్కారాలను అందించేలా వారి విద్యా అభ్యాసాలకు తగిన పరీక్షలనూ పెడుతున్నాము.

## ప్రీటర్మ్ శిశువులలో పునరుద్ధరించలేని దృష్టి హానికి ప్రధాన కారణం

### విట్రియో - రెటీనా కన్సల్టెంట్ డాక్టర్ మేఘా గులాటి



ఆరిలోవ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ప్రీటర్మ్ శిశువులలో పునరుద్ధరించలేని దృష్టి హానికి ప్రధాన కారణమని ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్య నిపుణులు విట్రియో - రెటీనా కన్సల్టెంట్ డాక్టర్ మేఘా గులాటి అన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు. రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ నిర్వహణకు సమగ్ర సంపూర్ణ సంరక్షణ అందజేస్తూ, అనుభవజ్ఞులైన, ప్రత్యేక డాక్టర్ల బృందంచే నిర్వహించబడుతున్న ఒక అత్యాధునిక రెటీనా సౌకర్యం ఉందన్నారు. ఈ బృందం నగరంలో పిల్లల ఆసుపత్రులు ఎన్ఐసియూలతో నవజాత శిశువులకు ఆర్వోపి పరీక్షలు నిర్వహిం చడంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారన్నారు. ఎల్‌వి ప్రసాద్ ఆసుప్రతిలో 7250 శిశువులను ఆర్వోపికై పరీక్షించమన్నారు. ఇందులో దాదాపు 1300 శిశువులలో ఆర్వోపి ఉన్నదని నిర్ధారించి, అవసరమైన చికిత్స అందించమన్నారు. నగరంలోని ఎన్ఐసియూలలో ఇప్పటివరకూ 750కు పైగా శిశువులకు పరీక్షలు చేశారన్నారు. అందులో 450 శిశువులకు ఆర్వోపి ఉన్నదని గుర్తించి చికిత్స అందించామన్నారు. అపరిణత శిశువులో ముందుగా పుట్టడం కారణంగా కంటిలోపలి భాగం (రెటీనా) పూర్తిగా అభివృద్ధి చెందదన్నారు. అటువంటి రెటీనాలో అసాధారణ రక్త నాళాలు పెరగ వచ్చునని, ఇది కంటిలో రక్తస్రావాన్ని కలిగించవచ్చునని, రెటీనా పేర్పడటానికి పురోగమించవచ్చునన్నారు. దీనినే రెటీనోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ అంటారన్నారు. ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి అపరిణత- బరువు తక్కువ నవజాత శిశువులను పుట్టిన 30 రోజుల్లోపు తప్పనిసరిగా రెటీనా సంబంధిత కంటి పరీక్షకు తీసుకు రావాలని తెలిపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
.....విశ్వాసానికి మరోపేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్ : వైజాగ్
డి.నెం. 9-13-45/2/9, 8వ అంతస్తు,
ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్,
విశాఖపట్నం - 530003

CS-Vizag / SARFAESI/Gajuwaka /2022-23 Dt. 20.12.2022

**అనుబంధం - IV, (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 3వ రూల్‌తో కలిపి చదువవలసిన సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **తేది. 13-10-2022 నాటికి (అసలు +వడ్డీ) ఖాతా నెం. 495900IB00000051, 4959008700000183, 495900EG00000014 మరియు 495900IL00000060 లకు రూ. 92,20,063.45 పై. (అక్షరాలా తొంభై రెండు లక్షల ఇరవై వేల అరవై మూడు రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే) + తేది. 14.10.2022 నుండి** తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు ఈ నోటీసు స్వీకరించిన తేది నాటి నుండి 60 దినములలోగా పూర్తి చెల్లింపు అగువరకు తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : మెస్సర్స్ భాగ్యలక్ష్మి అప్పరెల్స్ & వేర్ హౌసింగ్ సర్వీసెస్ మరియు పార్టనర్స్ శ్రీ పప్పాల భాగ్యలక్ష్మి మరియు శ్రీమతి పప్పాల అప్పల నరసమ్మ** వారిని కోరుతూ **తేది. 14.10.2022న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు. మరియు **ఎన్‌పిఏ తేది. 13.10.2022.**

ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్సు యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది. 20.12.2022న** దిగువ వివరించిన ఆస్తిపై **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు / హామీదారులు /తనఖాదారులకు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించగలరు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలు/కు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది. 13-10-2022 నాటికి రూ. 92,20,063.45 పై. (అక్షరాలా తొంభై రెండు లక్షల ఇరవై వేల అరవై మూడు రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే) మరియు తేది. 14.10.2022** నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు చెల్లింపు పూర్తి అగునంతవరకు తదుపరి వడ్డీ **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరములు**

**సెక్యూరిటీ వివరములు : శ్రీమతి పప్పాల భాగ్య లక్ష్మి మరియు శ్రీమతి పప్పాల అప్పల నరసమ్మ గారి పేరున గల ఆస్తి.**

విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం, సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో, గాజువాక మండలం, అగనంపూడి గ్రామం, లేమర్తి అగ్రహారం, సర్వే నెం. 219/1, ప్లాటు నెం. 76లో, డి.నెం. 1-1-56 వద్ద ఉన్న 144.44 చ॥గ॥లు లేదా 120.77 చ॥మీ॥లు అందు గ్రౌండ్ ఫ్లోర్ 1300 చ॥అ॥ మరియు మొదటి అంతస్తు 1300 చ॥అ॥లు, రెండవ అంతస్తు 1300 చ॥అ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి.

**ఆస్తి హద్దులు : తూర్పు** : ప్లాటు నెం. 75, **దక్షిణం** : రోడ్, **పడమర** : రోడ్, **ఉత్తరం** : ప్లాటు నెం. 39.

తేది : 20-12-2022
ప్రదేశం : విశాఖపట్నం

సం/- కె.శేషు బాబు
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం కోసం ట్యాబులు పంపిణీ



మాడుగుల డిసెంబర్ 23 ప్రభాతవార్త

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ వి రామధర్మజ చెప్పారు. శుక్రవారం మాడుగుల ఆర్ సిఎం బాలికోన్నత పాఠశాలలో ఎంఈఓ బి దేవుడమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంఈఓ మాట్లాడుతూ మాడుగుల మండలానికి 726 ట్యాబులు మంజూరు కాగా మొదట విడతగా 180 విడుదల అయ్యాయని వాటిని పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. బై జ్యూస్ పరిజ్ఞానంతో వీటిని తయారు చేశారని చెప్పారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు టివి రాజారామ్, కొత్తపల్లి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఎట్ల కళావతి ఉప సర్పంచ్ శ్రీనివాసరావు ఎంపిటిసి సి.విజయలక్ష్మి, కో ఆప్షన్ నెంబరు షేక్ ఉన్నీషా బేగం,మాడుగుల పట్టణ వైసీపీ అధ్యక్షుడు బి శ్రీనివాసరావు, వర్తం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సుజాత డొమినిక్, ఉపాధ్యాయులు ముత్యాల నాయుడుతోపాటు మండలంలో వివిధ పాఠశాల చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే జగనన్న లక్ష్యం : ఎంపీపీ అరిసెల సీతమ్మ

### మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబుల పంపిణీ

ముంచంగిపుట్టు డిసెంబర్ 23 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండల కేంద్రంలో ఎనిమిదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు బైజూస్ ట్యాబ్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. మండలంలో గల 19 ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న 3063 మంది విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ ట్యాబ్లను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో గల విద్యాశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మొదటి విడతగా మండలంలో గల 108 మంది 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండలం వైస్ఎంపీపీ పి మండల పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీ పార్టీ సత్యనారా యణ మం డల విద్యాశాఖ అధికారి చెల్లయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండల వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీ రంగంలో ముందుకు వెళ్లాలని లక్ష్యంతో ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బై జ్యూస్ టాబులను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. మండల విద్యాశాఖ అధికారి సోమిలి చెల్లయ్య మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. వైస్ ఎంపీపీ పాటుబొయి సత్యనారాయణ, వైసీపీ పార్టీ నాయకులు జయదేవ్, వినుగురాయి సర్పంచ్ సిరగం నర్సింగారావు, మండల కేంద్రంలో గల బాలుర పాఠశాల-1 ప్రధానోపాధ్యాయులు మోరి మాణిక్యాలరావు, మండలంలోని అన్ని యాజమాన్యాల ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది ఎంఐఎస్ కోఆర్డినేటర్ కె.కాళిదాసు, డిటిఓ కె ప్రసాద్ సిఆర్ పి లు ఎం అనిల్ కుమార్, వి సురేష్, ఎస్ గౌరీ శంకర్, కె హరి, పి సూర్యనారాయణ, బి భాస్కర రావు, సిటిలు పాంగి శకుంతల పాంగి కాంతమ్మ, చెండా కామేశ్వరరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎనిమిదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్య కళాశాల విద్యార్థులకు వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకాలు



మాధవధార, డిసెంబర్ 23 ప్రభాతవార్త

తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులు గత 21డిసెంబర్‌న విశాఖపట్నం లంకపల్లి బుల్లయ్య కాలేజ్‌లో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ ఎల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2022-23లో వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకాలను సాధించారు. ఎస్.పల్లవి 64 కేజీల ఉమెన్స్ విభాగంలో మహిళా విభాగంలో బంగారు పతకం, సిహెచ్ మధు 102 కేజీల పురుషుల విభాగంలో బంగారు పతకం, వి నరసింహనాయుడు 73 కేజీల పురుషుల విభాగంలో బంగారు పతకం సాధించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డా.ఎం.శేషగిరిరావు విద్యార్థుల కోచ్ చల్లా రాము, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది అనేక పోటీలలో పాల్గొని పతకాలను సాధిస్తున్నారని ఈ ముగ్గురు కూడా ఆంతర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు అనగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడం సంతోషంగా ఉందని ఈ విద్యార్థులు ఇంకా ఉన్నత శిఖరాలను నిర్వహించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయి దేవమణి ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు కెప్టెన్ సత్యవేణి, ఎం.ఉదయ్ కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు వయో పరిమితి మూడేళ్లు పెంచాలి

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, డిసెంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు వయో పరిమితి మూడేళ్లు పాటు సడలింపు ఇవ్వాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరారు. పోలీస్ యూనిఫాం వేసుకోవా లన్న లక్ష్యంతో కోచ్లల్లో శిక్షణ పొందుతున్న వేలాదిమంది అభ్యర్థులు వయో పరిమితి కారణంగా రోజులు, వారాలు, నెలలు తేడాతో ఈ ఉద్యోగాలకు అనర్హులుగా మారుతున్నారని మూల వెంకటరావు అన్నారు. అనర్హులుగా మారిన అభ్యర్థులు వేదన వర్ణనాతీతంగా ఉందని గతసారి రిక్రూట్మెంట్లో పోటీచేసి త్రుటిలో చేజారి ఈసారి పట్టుదలతో ఉన్నా ఈ నాలుగేళ్లగా నోటిఫికేషన్ లేని కారణంగా ఈ అవకాశాన్ని కోల్పోవల్సి వస్తుందని కావున రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, రాష్ట్ర డీజీపీ ఈ విషయంపై పునరాలోచించి అందరి అభ్యర్థులకు మంచి చేస్తారని, వయో పరిమితి పెంచడం వలన వేలాది మంది నిరుద్యోగులకు అవకాశం కల్పించినట్లు అవుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ తరుపున ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా అభ్యర్థిస్తున్నట్లు మూల వెంకటరావు కోరారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన అవసరం : ఐటిడిఎ పీఓ

దేవీపట్నం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ఏజెన్సీలోని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నిబంధన ప్రకారం విద్యను బోధించాలని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం దేవీపట్నం మండలం చిన్నభీంపల్లి మండల పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఈ పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నది, మధ్యాహ్న భోజన పథకం వివరంగా నిర్వహిస్తున్నది తదితర వివరాలు ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. ఈ స్కూలుకు పక్కా భవనం ఏర్పాటు చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు, సర్పంచ్ ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకురాగా దానికి సంబంధించిన వివరాలు గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అధికారి వెంట మండల విద్యాశాఖ అధికారి మల్లేశ్వరరావు, మండల పరిషత్ అధ్యక్షులు కుంజం మురళి, గిరిజన సంక్షేమ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేశ్వరరావు, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్రాజెక్టు పేరుతో గిరిజనులకు అన్యాయం చేస్తోన్న వైసీపీ : కిడారి

హుకుంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



అడవి తల్లిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న అడవి బిడ్డలను పవర్ ప్రాజెక్టు పేరుతో వెళ్లగొట్టడానికి వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అరకు నియోజకవర్గ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ జగన్ ప్రభుత్వం అదానీ కంపెనీలతో సుమారు 5200 కోట్లు బేరం కుదుర్చుకుని ముఖ్యమంత్రి సన్నిహితులు విశ్వేశ్వర్ రెడ్డికు కట్టబెట్టడం కోసం గిరిజనుల గొంతు కోయడానికి ఈ ప్రభుత్వం వెనకడుగు వేయలేదని ఆయన విమర్శించారు. అయితే గతంలో నియమించిన సీలేరు మాచ్ కాండ్ పవర్ ప్రాజెక్టు వలన ఎవరికి ఏమి ఒరిగింది లేదని ఈ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన సుమారు 32 గ్రామాల ప్రజలు 6000 నుండి 10000 వరకు జనాభాకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సిరగం సూర్యకాంతం పార్టీ సీనియర్ నాయకుడు శెట్టి లక్ష్మణుడు వెంకటరమణ పాండురంగ స్వామి తామర్ల సత్యనారాయణ ఎంపిటిసి కొమ్మ రమా అచ్చిబాబు వెంకట్ నాగబాబు శివసాగర్ త్రినాథ్ రాజు మురళి పాల్గొన్నారు.

## ఆయుర్వేద మందులతో దీర్ఘకాలిక రోగాలు మాయం



నక్కపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త

ఆయుర్వేద మందుల ద్వారా ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని, అందుచేత ప్రతి ఒక్కరూ ఆయుర్వేద మందులను వాడాలని, ఎటు వంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదని వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డా. కేసీహెచ్ రమేష్ చెప్పారు. శుక్రవారం వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో గ్రామీణ స్థాయి నుంచి ఆయుర్వేద వైద్యానికి మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రం ద్వారా అందించే సేవల గురించి ఆయన వివరించారు. పెద్దలు అయినంపూడి మణిరాజు, సర్పంచ్ ఏడిత నూకరత్నం, ఉప సర్పంచ్ చినబ్బులరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం



చోడవరం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం దుడ్డుపాలెం గ్రామానికి చెందిన రైతు కూలి చేసుకుంటూ అతికష్టం మీద కుటుంబాన్ని నడిపించుకుంటూ పిల్లలకు మంచి చదువు అందిస్తూ జీవనం గడుపుతున్నాడు. అదే స్థాయిలో పిల్లలు కూడా ఎంతో బాధ్యతగా చదువు తున్నారు. వీరిలో పెద్ద అమ్మాయి సుగుణ బాపట్ల వ్యవసాయ విద్యాలయంలో టాప్ 8 ర్యాంక్‌ని సాధించింది. సుగుణ గతంలో సాకేత్ ఫౌండేషన్, ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలిచింది. సాకేత్ ఫౌండేషన్ ఎఫ్ఆర్ఓ బిర్లంగి రామ్‌నరేష్ బిటినాయుడు చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికంగా ఇబ్బందిలో వున్న విద్యార్థులకు అందిస్తున్న సహాయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రేమసమాజానికి వచ్చి వాళ్లను కలవడంతో ఆమెని ప్రోత్సహించాలనే ఉద్దే శ్యంతో రూ.30వేలు సాకేత్ ఫౌండేషన్ ప్రకాశ్‌రావు రూ.8వేలు ఎఫ్ఆర్ఓ రామ్‌నరేష్ రూ.12వేలు అతని స్నేహితులు వర్మ రూ.10వేలు సహాయంగా అందించారు. సుగుణకు రాబోయే కాలంలో ఎటువంటి సహాయం కావాలన్న చేయటానికి ముందుంటామని ఆర్క్ ప్రసాద్, ప్రేమ సమాజం ప్రసాద్ రాజు, రిటైర్డ్ ఆర్‌జెడి తిరుపతి రావు, దేముడు మాస్టర్, డిఫెన్స్ అకాడమీ గణేష్, తెలుగు పండితులు కొండలరావు రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ కృష్ణ, కన్నయశెట్టి, టీవీ రమణ, గోవింద్ మాస్టారు తెలియజేశారు. సుగుణ నేరుగా ఫోన్‌లో మాట్లాడుతూ అగ్రికల్చర్ యూనివర్సిటీ బాపట్లలో చేరినట్టు రామ్ నరేష్‌కి, ప్రకాష్ మాస్టారుకి, వర్మకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రక్రియకు సమన్వయం చేసిన ఆర్‌జెడి తిరుపతి రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పలు గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

### రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించిన టిడిపి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

గూడెంకొత్తవీధి డిసెంబర్ 23 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్ అధ్యక్షతన పలు గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని, నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చాటుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మండలంలో మారుమూల గ్రామాలలో ఎంతటి అభివృద్ధి జరుగుతుందో ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో గెలుపొందడానికి ప్రజలందరూ సహకరిస్తున్నారని పార్టీ బలోపేతానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఏకమై అత్యంత మెజారిటీతో గెలుపొందడానికి కృషి చేయాలని కోరారు. గూడెంకొత్తవీధి మాజీ జెడ్పిటిసి గంట నళిని కృష్ణ, మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు, మాజీ ఎంపిటీసి సభ్యులు రంగారావు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు చెక్క నాగరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ వాడేలు పాండురాజు, లక్ష్మయ్య, కృష్ణ, భూపతి, పాల్గొన్నారు.

## విజ్ఞాన విహార యాత్రలో అరకుడిగ్రీ కళాశాల విద్యార్థులు

అరకులోయ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ స్టడీ టూర్‌ను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్స్ డి.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ ఆదేశాల మేరకు 50 మంది విద్యార్థులతో విశాఖపట్నం స్టడీ టూర్‌కు హాజరయ్యారు. కళాశాల ఆర్ట్స్ విభాగం తరపున నిర్వహించిన టూర్‌లో భాగంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.నాగబాబు, చరిత్ర అధ్యాపకురాలు వై.విజయలక్ష్మి ఆధ్వర్యంలో విశాఖ మ్యూజియం, సబ్‌మెరైన్, విక్టరీ ఎట్‌సీ, టియు 142 ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియంను సందర్శించారు. తరగతి బోధనతోపాటు విజ్ఞాన విహారయాత్ర ద్వారా జ్ఞానం పొందవచ్చని అధ్యాపకులు తెలిపారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

మధురవాడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



కార్ షెడ్ జంక్షన్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కూడలిలో గల మాలతాంబ విద్యానికేతన్‌లో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్.ఐ.ఎఫ్.ఎస్. విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సునీల్ మహంతి మాట్లాడుతూ క్రీస్తుమార్గం అనుసరణీయమని, అందరూ శాంతి యుతంగా జీవించాలని బోధించారన్నారు. లోక రక్షణకు క్రీస్తు రక్తాన్ని చిందించారని, సర్వమత సమ్మేళితమైన దేశంలో సోదరభావంతో మెలగాలంటే విద్యార్థిదశ నుండి అన్ని మతాల ఆచార సాంప్రదాయాల్ని గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ వేషధారణలతో చేసిన నృత్యాలు అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పి.ఎం.రాజు, వైస్ ప్రిన్సిపాల్ గాయత్రీ దేవి, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## జగన్మోహన్ రెడ్డికి ఇవే చివరి ఎన్నికలు

చింతపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త

రాబోయె ఎన్నికలు జగన్మోహన్ రెడ్డికి చివరి ఎన్నికలని ఈ ప్రాంత ప్రజలు అనుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవివి ప్రసాద్, బొర్ర నాగరాజులు అన్నారు. అరకు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం చింతపల్లిలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం జరిగింది. పాడేరు నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల పరిధిలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ జిల్లా నిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నుంచి హాజరైన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ముందుగా హనుమాన్ జంక్షన్‌లో సమావేశమయ్యారు. అక్కడ నుండి మెట్టబంగ్లా పాత బస్టాండ్ మీదుగా సంతబయలు వరకు తెలుగుదేశం నాయకులు ర్యాలీ చేశారు. జగన్ పాలన వద్దు చంద్రబాబు ముద్దు అని కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు అంటూ వినాదాలు చేశారు. గిరిజనులకు ముప్పు తలపెట్టే హైడ్రోపోవర్ ప్రాజెక్టు విషయంలో తన వెనక్కి తగ్గేది లేదని, ఈ విషయంలో గిరిజనుల పక్షాన ఉండి పోరాడుతామని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వరి అన్నారు. గిరిజన హక్కులను తుంగలోకి తొక్కుతోందని వాటిని పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మత్యరాజు వరహాలు రాజు, మాజీ జెడ్పి చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, చింతపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, చింతపల్లి, గూడెం కొత్త వీధి, పాడేరు మాజీ మండలాధ్యక్షుడు బేరా సత్యనారాయణ, కొర్రా బలరామ్, ఉల్లి రామరావు లక్ష్మయ్య, వెంగళయ్య, రామచంద్రుడు, ఖాన్, శ్రీరామ మూర్తి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూర్మతి పంచాయితీలో తారు రోడ్డు పనుల పరిశీలన

జి.మాడుగుల, డిసెంబర్ 23 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలంలో నూర్మతి పంచాయితీ వాకపల్లి గ్రామం నుండి బోయితిలి పంచాయితీ పులుసు మామిడి గ్రామం వరకు తారు రోడ్డు పనులను నుర్మతి సర్పంచ్ టి.సూరిబాబు టీడీపీ సేవ మిత్ర వెంబారి ధర్మారావు యూనిట్ ఇన్‌చార్జి వెంకట్రావు, టీడీపీ నాయకులు సింహాచలం పరిశీలించారు.

## జనసేన ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలు



ఆనందపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

ఆనందపురం మండలం, తర్లువాడ గ్రామపంచాయితీలో జనసేన ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తర్లవాడ గ్రామానికి చెందిన మజ్జి శ్రీను (ఎక్స్ ఆర్మీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పంచకర్ల సందీప్ పాల్గొన్నారు. తర్లువాడలోని పొలాల్లో పర్యటించి రైతు దినోత్సవ సందర్భంగా రైతులను అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో రైతులు పాత్ర రైతులకు జరుగుతున్న అన్యాయాలను వివరించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయాలని రైతులతో మాట్లాడారు. అనంతరం రైతులకు మిఠాయిలు పంచిపెట్టి అభినందనలు తెలియజేశారు. ముందుగా గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికుడు కాళ్లు చచ్చుబడిపోయి అనారోగ్యంతో ఉన్న పారు పిల్ల పైడ్రాజును కలిసి జనసేన పార్టీ తరపున ఆర్థిక సాయం అందజేశారు. జనసేన కార్యకర్తలు, కార్పొరేటర్ అభ్యర్థి పరిమి భువనేశ్వరి, శాఖరి శ్రీనుబాబు, కృష్ణయ్య, మీసాల నాగేశ్వరరావు, తమ్మిన అప్పలరాజు, తాడివాడ శివకృష్ణ, తాడివాడ ప్రశాంత్ నాయుడు, జడ్పిటిసి అభ్యర్థి దుక్క వెంకట్రావు, రాజు, ఎన్ని బంగారు నాయుడు, కొయ్య నాని, కోరాడ క్రిష్ణ రావు, చందల అప్పలరాజు, తాట్రాజు అప్పలరాజు, మజ్జి నాగరాజు, బాయిన. ఆనంద్, జన సైనికులు రైతులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం : ఎమ్మెల్యే గొల్ల బాబురావు







ఎస్.రాయవరం. డిసెంబర్ 23 ప్రభాతవార్త

గ్రామాల్లో గల సమస్యలను నేరుగా పరిశీలించి సత్వర న్యాయం చేకూర్చే ముఖ్య ఉద్దేశ్యమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమమని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబు రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెదగుమ్ములూరు సచివాలయం పరిధిలోగల సీతారాంపురం, నీలాద్రిపురం, పెదగుమ్ములూరు గ్రామంలో పర్యటించిన ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సీతారామపురం గ్రామంలో ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన మైనారిటీ వర్గాల వారందరికీ అనేక ప్రభుత్వ పథకాలు అమలుచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతీ ఒక్కరు కృతజ్ఞతలు తెలుపుకోవాలని ఆయన అన్నారు. గ్రామంలో గల సమస్యలను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాతా గురునాధరావు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, లోవరాజు, చంటి, నూకు నాయుడు, శ్రీను రాజు, అప్పలరాజు, షరీఫ్, ఇస్మాయిల్, అధికారులు, సచివాలయం సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి వెళితే పోలీసులకు సమాచారం ఇవ్వండి : సీఐ గణేష్



నర్సీపట్నం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

రాబోయే పండుగల్లో ప్రజలు ఊర్లోకి వెళితే ఇంట్లో విలువైన వస్తువులు భద్రపరుచుకుని వెళ్లాలని నర్సీపట్నం టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నమ్మి గణేష్ సూచించారు. ఇంటికి తాళాలు వేసుకుని ఇరుగు పొరుగు చెప్పడంతో పాటు దగ్గర్లో ఉన్న పోలీసులు కూడా సమాచారం ఇస్తే మంచిదని గణేష్ తెలిపారు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగు తున్నట్లు మీకు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నేరాల నియంత్రణ కు పోలీసులతో సహకరించాలని పేర్కొన్నారు. నర్సీపట్నం ప్రజలు నిబంధన పాటించి ప్రజలకు సహకరించాలని సిఐ సూచించారు. ఆయనతోపాటు ఎస్సైలు ఉన్నారు.

## వినియోగదారులు చైతన్యం కావాలి: జాయింట్ కలెక్టర్ శివశ్రీనువాసు

పాడేరు, డిసెంబర్ 23,ప్రభాతవార్త



కొనుగోలు, సేవలు పొందే ప్రతి ఒక్కరు వినియోగ దారులేనని, వినియోగదారులందరూ చైతన్యం కావాలని సంయుక్త కలక్టర్ జె.శివ శ్రీనివాసు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య సదస్సులో జె.సి. మాట్లాడుతూ, విద్యార్థులు వారి వారి గ్రామాలలో వినియోగదారులు క్లబ్బులను ఏర్పాటు చేసుకొని వస్తువుల నాణ్యతను పరిశీలించాలన్నారు. వినియోగదారుల చట్టంలో వినియోగదారుల హక్కులతో పాటు, తయారీదారుల బాధ్యతలు కూడా ఉన్నాయని, చట్ట ప్రకారం మోసపూరిత ప్రకటనలు, తప్పుడు కొలతలు, తప్పుడు వివరాలు ప్రకటిస్తే శిక్షార్హులవుతారని వివరించారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం కిలో రూపాయికే బియ్యం, కందిపప్పు కిలో రూ.67లు, పంచదార కిలో రూ.17లు అమ్ముతుందని, వాటిని అధిక ధరకు లేదా తక్కువ బరువుకు అమ్మితే వారు కూడా శిక్షార్హులవుతారని తెలిపారు. కొంతమంది రేషన్ షాపు వినియోగదారులు కిలో రూపాయి చొప్పున బియ్యం కొని బయట వ్యక్తులకు అమ్ముతున్నారని, అలా అమ్మటం కూడా నేరమేనని జె.సి. చెప్పారు. రేషన్ షాపులలో లభించే బియ్యంలో ఫోర్టిఫైడ్ రైస్ కలుస్తుందని, అది అత్యంత బలవర్ధకమైనందున ప్రభుత్వం సరఫరా చేసిన బియ్యాన్ని వినియోగించుకోవాలే తప్ప అమ్మరాదన్నారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ వస్తువులు కొనేముందు దాని నాణ్యత, బరువు, ధర, బ్రాండ్ తప్పనిసరిగా పరిశీలించాలని, అందులో ఉన్న ఇన్గ్రీడియంట్స్ పరిశీలించాలని, ఆరోగ్య భద్రత సూచికలు, మార్కింగులు లేబిల్ పరిశీలించి మాత్రమే కొనుగోలు చేయాలని, లేకుంటే వినియోగదారుడు మోసపోయే అవకాశం ఉంటుందని వివరించారు. సబ్ కలెక్టరు వి.అభిషేఖ్ మాట్లాడుతూ ఏ చిన్న వస్తువు కొనుగోలు చేసినా రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఇంట్లో కుటుంబ సభ్యులను, వారి వీధిలో, గ్రామంలో వినియోగదారుల హక్కులు, రక్షణ గురించి చైతన్యం చేయాలని సూచించారు. జిల్లా పౌర సరఫరా అధికారి శివ ప్రసాద్, పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ గణేష్ కుమార్, జిల్లా వైద్య శాఖాధికారి డా.జమాల్ భాష, జిల్లా విద్యాశాఖాధికారి డా.పి.రమేష్ జిల్లా ఆహార భద్రత అధికారి వేణుగోపాల్, లీగల్ మిత్రాలజి అధికారి అనురాధ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి, జిల్లా వినియోగదారుల స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు నానిబాబు పాత్రుడు, మండల వినియోగదారుల సేవా సంస్థల ప్రతినిధులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పాలకవర్గం

### సభ్యులుగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రమాణ స్వీకారం



పాడేరు, డిసెంబర్23,ప్రభాతవార్త

తాడేపల్లిగూడెంలోని డా.వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో పాడేరు శాసన సభ్యులు, అల్లూరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డా.వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయ పాలక మండలి సభ్యులుగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. పాలకమండలి సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుందని, పాడేరు నియోజకవర్గం చింతపల్లిలో గల డా.వై.ఎస్.ఆర్ పరిశోధన కేంద్రంలో, గిరిజన ప్రాంతం భౌగోళిక పరిస్థితులకు సరిపడే, మంచి ఆదాయ భద్రతను కల్పించే పంటలను కనుగొని ప్రజలకు అందించి, ఇక్కడి గిరిజన రైతుల జీవితాలలో మేలు చేకూర్చాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు. కింతలపూడి ఎమ్మెల్యే ఎల్లాజీ, విశవిద్యాలయం వైస్ ఛాన్సలర్ జానకిరామయ్య పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలపై అవగాహన సదస్సు

ఆనందపురం డిసెంబర్ 24, ప్రభాతవార్త



ఆనందపురం పంచాయితీ పొడుగుపాలెం గ్రామంలో భూగర్భ జలాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీరు వ్యవసాయ పరివర్తన పథకంలో భాగంగా ఆయకట్టు రైతులకు భూగర్భ జలవనరుల శాఖ శారద వాలి డెవలప్మెంట్ సమితి సమన్వయంతో పంటలకు సాగునీటి ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూగర్భ జలవనరుల శాఖ జిల్లా అధికారి జి.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పంట నీరు ప్రణాళిక ప్రతి ఏడాది ఖరీఫ్ పంట పూర్తికాగానే రబీ పంటలు ప్రారంభంలో నీటి ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారిని సంధ్యా రత్నప్రభ పంటల సాధారణ సమస్యలు నెలవారి వర్షపాతం ఖరీఫ్‌లో వేసిన పంటల విస్తీర్ణం హెక్టార్లలో వరి పంట నీటి అవసరం గురించి వివరించారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రమేష్‌బాబు మాట్లాడుతూ మొత్తం భూ గర్భజలాలు చెరువు ప్రభావిత ప్రాంతంలో నీటి లభ్యత ఖర్చు కన్నా ఎక్కువగా ఉందని రబీ పంటల ప్రణాళిక ప్రకారం ఏయే పంటలకు సరిపడా నీరు లభ్యమవుతుందో ముందుగా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. మండల ఉద్యానవన అధికారి పి.స్వాతి మాట్లాడుతూ ఆరుతడి పంటలు వాణిజ్య పంటలు కూరగాయలు వేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలు పరిష్కారానికి అధికారులు శ్రద్ధ పెట్టండి

పాడేరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త



స్పందన అర్జీలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ, జాయింట్ జె.శివ శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి 46 అర్జీలను స్వీక రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టికేతర సమస్యలను త్వరితగిన పరిష్కరించాలని సూచించారు. చింతపల్లి మండలం రాజుపాకలు పంచాయతీకి చెందిన గిరిజనులు వంతల సోమ్య, ఎన్.కనకరత్నం తమకు వంశపారపర్యంగా సక్రమించిన భూములు వెబ్ ల్యాండ్‌లో వేరొ కరి పేరు మీద చూపిస్తుందని ఈ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. డుంబ్రిగుడ మండలం తుంద్రుంగుడ గ్రామస్తుడు బి.సుబదాస్ రేషన్ కార్డు మంజూరు చేయా లని వినతిపత్రం అందజేశారు. కొయ్యూరు మండలం డౌనూరు గ్రామస్తుడు డి.భాస్కరరావు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. డుంబ్రిగుడ మండలం కొర్రాయి పంచాయితీ బిల్లుగుడ గ్రామస్తులు పి.సహదేవ్, కె.రాంబాబు తదితరులు మంచినీటి బోరు మరమ్మతులకు గురైందని కొత్తబోరు, సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. జి.కె. వీధి మండలం మొండిగెడ్డ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎ.ప్రియాంక, వార్డు మెంబరు ఎస్. శాంతి మామిడిపాలెం గ్రామా ల్లో సిసి రోడ్లు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. కొయ్యూరు మండలం పెదమాకవరం గ్రామ పంచాయితీకి చెందిన డి.శ్రావణి లింటల్‌లెవెల్ వరకు ఇల్లు నిర్మాణం చేసిన బిల్లులు మంజూరు చేయాలని కోరారు. సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ బి.దయానిధి, ఎపిఓ జనరల్ విఎస్ ప్రభాకరరావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఇఇ డివి ఆర్‌ఎం రాజు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా కిష్ణ డిఎల్‌పి ఓపిఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆప్యాయంగా పలకరిస్తూ.. ముందుకు సాగిన గడప గడపకు మన ప్రభుత్వం

## కశింకోటలో రెండు రోజుల్లో 800కు పైగా గడపలు సందర్శించిన మంత్రి అమర్నాథ్



కశింకోట డిసెంబర్ 23,ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దూకుడు పెంచారు. కశింకోట మండలంలోని గురు, శుక్రవారాల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంత్రి అమర్నాథ్ 800కు పైగా గడపలు తిరిగి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ.. యోగక్షేమాలు అడుగుతూ..ముందుకు సాగారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తూ, స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకుంటూ, వాటి సత్వర పరిష్కారానికి ఆదేశాలు జారీ చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు మంత్రి అమర్నాథ్. కశింకోటలోని కళ్ళ వారి వీధి, ముస్లిం వీధి, పూసర్ల వారి ఎస్సీ కాలనీ, తదరపూడి వాళ్ళ దొడ్డి,కస్పా వీధి ,రౌత వీధి,కంచిపాటి వీధి,కరణం వీధి తదితర ప్రాంతాల్లో మంత్రి అమర్నాథ్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. అమర్నాథ్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత కశింకోట ప్రాంతాన్ని అన్నివిధాల అభివృద్ధి చేశారు. సీసీ రోడ్ల నిర్మాణానికి పెద్దపీట వేశారు. అక్కడక్కడ వీధి కాలువలు, విద్యుత్ సౌకర్యంలో ఉన్న లోపాలను స్థానికులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశాలు జారీ చేశారు. పిసినికాడ ఎస్సీ కాలనీకి సంబంధించిన శ్మశాన వాటిక ఆక్రమణకు గురైందని దీనిపైదృష్టి తీసుకుని రెల్లి, విశ్వబ్రాహ్మణ, బోయి కులాల వారికి శ్మశాన వాటికను అందుబాటులోకి తేవాలని స్థానిక అంబేద్కర్ యువజన సేవ సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి స్పందించి రెవెన్యూ అధికారులు తగిన చర్య తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా లెంక ప్రవీణ్ కుమార్ కొంతకాలం కిందట క్యాన్సర్ వ్యాధితో మరణించాడు. అతని వైద్యానికి భారీ మొత్తంలో ఖర్చు అయిందని,ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించిన పత్రాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రౌత్ వీధి, పూసర్లవారి వీధి అంగన్వాడీ కేంద్రాలను మంత్రి అమర్నాథ్ సందర్శించి సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గతంలోని ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని, వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చేసి ఒర్వలేని ప్రతిపక్షాలు అర్ధం లేని విమర్శలు చేస్తున్నాయని ప్రజలు వాటికి పట్టించుకోనవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు కశింకోట ఎంపీపీ కలగా అక్కి గున్నయ్య నాయుడు కశింకోట జడ్పీటీసీ దంతులూరి శ్రీధర్ రాజు మంత్రి జయ రజని అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరాబాబు రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి, మలసాల కిషోర్ కశింకోట వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాస్ ఉప సర్పంచ్ నడిపల్లి అక్కి నాయుడు ఎంపీటీసీలు యల్లపు సూరకర్తం చేవెట్టి చంద్రమ్మ సచివాలయం సిబ్బంది వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 'జనసేన'తోనే రైతులకు సంక్షేమ పథకాలు సాధ్యం

## జాతీయ రైతు దినోత్సవంలో మండల జనసేననేతలు



కొయ్యూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త

జనసేనతోనే రాష్ట్రంలో రైతులకు సంక్షేమ పథకాలు అమలు సాధ్యమవని, తెల్లరేషన్ కార్డుగల ప్రతిరైతుకు రూ.5వేల పెన్షన్ సౌకర్యం అమల్లోనికి వస్తుందని ఆపార్టీమండలనేత సాగిన బుజ్జిబాబు తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో పాడేరునియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వంపూరు గంగులయ్య సూచన మేరకు శుక్రవారం మండలంలోని రావణాపల్లి, శరభన్నపాలెం గ్రామాల్లో జనసేన నేతలు గ్రామాల్లోని పొలాల వద్దకువెళ్లి ప్రస్తుతం ప్రభుత్వం గిట్టుబాటుధర ఇవ్వకుండా ఎలా మోసం చేస్తుందో? నన్న విషయాన్ని గుర్తుచేస్తూ, జనసేన అధికారంలోనికి వస్తే రైతుల సంక్షేమానికి చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జనసేన నేతలు గూడెంబ్బుల్లి, దుచ్చరిమష్కి, పుల్లా రాజేష్, నత్తురుశ్రీను, రావణాపల్లిలో సిహెచ్.సిద్ధూ, శరభన్నపాలెంలో జర్రా సూర్యప్రకాష్, వాసాసాయి పాల్గొన్నారు.

# శివ శివానిలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

పరవాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



లోక రక్షకుడు ఏసు క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకుని క్రైస్తవులు క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని శివశివాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం స్టీల్‌ప్లాంట్ ఉక్కు నగరంలోగల శివ శివాని పాఠశాల విద్యార్థులు 2 రోజుల ముందుగానే పాఠశాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు.

# వైస్ఎంపిపి సవాల్‌కు టిడిపి ఆధారాలతో ప్రకటన



గొలుగొండ డిసెంబర్ 23,ప్రభాతవార్త

వైస్ఎంపిపి సుర్ల ఆదినారాయణ చేసిన సవాల్‌కు టిడిపి నాయకులు ఆధారాలతో నిరూపిస్తూ ఊరు వదిలి వెళతావా అంటూ ప్రతి సవాల్ విసిరారు. ఏటీవలే గ్రామంలో టిడిపి నాయకులు వైస్ఎంపిపి తన భార్య పేరుతో ఇందిరమ్మ కాలనీ ఇల్లు మంజూరు చేసుకొని, మరలా నేడు జగనన్న కాలనీలో ఇంటి స్థలం ఇల్లు మంజూరు చేయించారని ఆరోపించారు. ఈ ఆరోపణపై వైస్ఎంపిపి స్పందిస్తూ ప్రతి ఆరోపణ మాజీ సర్పంచ్ అడపురెడ్డి ప్రభాకర్ తమ అక్క పేరుపై కాని ఇల్లు తీసుకున్నారని సమావేశంలో సవాల్ గా అన్నారు. తాను తన భార్య సుర్ల భవాని పేరుపై ఇందిరమ్మ ఇల్లు తీసుకున్నానని నిరూపిస్తే ఊరు వదిలి వెళ్ళిపోతానని సవాల్ చేశారు. అందుకు దీటుగా స్పందించిన టిడిపి నాయకులు ఇందిరమ్మ కాలనీల్లో వైస్ ఎంపిపి భార్య భవాని, అత్త భీమిరెడ్డి సీత నర్సీపట్నం మండలం పెదబొడ్డపల్లి గ్రామం చెందిన పేరుపై కూడా ఇల్లు మంజూరు చేసి పేమెంట్ జరిగినట్లు ఆధారాలు వెల్లడించారు. తప్పుడు పనులు చేయమేమ కాబట్టే టిడిపి మాజీ సర్పంచ్‌పై ఆరోపణలు తగదని హితవు పలికారు. టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి పోర్టుం నుండి గొలుగొండ నుండి గోలుగొండ ఎంపీపీగా పనిచేసి అడపురెడ్డి సత్యనారాయణ నుండి నేటి సర్పంచ్ అడపురెడ్డి గోపాలకృష్ణ వరకు ఏవ్వరు అవినీతి ఆరోపణలు లేకుండా ప్రజా పక్షాన పనిచేశారని గుర్తుచేశారు. మాజీ సర్పంచ్ ప్రభాకర్‌పై చేసిన ఆరోపణలు అవ్వటిలోనే అవసరమని నిరూపించబడ్డాయని అన్నారు. ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తే రాబోవు రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాలసి వస్తుందని హెచ్చరించారు. సవాలు విసిరిన వైస్ఎంపిపి ఆదినారాయణ(బజ్జి) ఊరు వదిలి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడపురెడ్డి ప్రభాకరరావు,కొప్పాజు లక్ష్మి,మాజీ ఎంపిటిసి నాతిరెడ్డి అప్పలనాయుడు, సూరకాకిలి ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ ఎన్ అప్పలనాయుడు, కొరుప్రోలు దర్మరాజు, కొప్పోలు సూరకాసునాయుడు పాల్గొన్నారు.

# సెంటెన్నుల్లో క్రిస్మస్ వేడుకలు ప్రారంభం

గొలుగొండ డిసెంబర్ 23, ప్రభాతవార్త



సెంటెన్ను పాఠశాలల్లో విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందిస్తున్నారని ఎఎల్ పురం సర్పంచ్ లోమల సుజాత అన్నారు. సెంటెన్ను పాఠశాలలో క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిధిగా పాల్గొని వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులు విద్యతో పాటు, క్రీడల్లో కూడా రాణించేలా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఇక్కడ ముందుగా ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలు సందర్భంగా పిల్లలకు యాజమాన్యంకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సెంటెన్ను పాఠశాల డైరెక్టర్ పాల్‌ఎడ్‌వర్, కరస్పాండెంట్ జాన్ పునీయ మాణిక్యం, ప్రిన్సిపాల్ సైమన్,సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు, సమక్షంలో కేకులట్ చేసి వేడుకలు ప్రారంభించారు.పిల్లలంతా క్రిస్మస్‌తాత వేషధారణలో అలరించారు.

# ప్లాటినమ్ ఇవారా నుంచి అద్భుతమైన ఆభరణాలు

అల్లిపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా గడిపేందుకు సమయం ఆసన్నమైంది. పండుగ, పార్టీ సీజన్ తనతో పాటుగా హాజరయ్యేందుకు ప్రత్యేక పండుగలు, సమావేశాలు తీసుకువస్తుంది.ప్రతి సందర్భానికీ తగిన వస్త్రాలను ఎంచుకోవడం కష్టమైన అంశం కావచ్చు కానీ మీ లుక్‌లో కేంద్రకృతంగా మీ ఆభరణాలను మరీ ముఖ్యంగా ప్లాటినమ్ ఇవారా కలెక్షన్ నుంచి అత్యద్భుతమైన ఆభరణాలను ఎంచుకుంటే మీ లుక్‌ను ఎంతో తీర్చిదిద్దుకోవడం మరింత సులభమవుతుంది. నేటి తరం మహిళల స్ఫూర్తితో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ఈ కలెక్షన్ సొగసైన డిజైన్‌లు, మోటిఫ్స్ మరియు సిలౌట్‌ల్యూతీటల దాఫత సంక్లిష్ట, బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తుంది. ప్రతి ఆభరణం తనలోని ప్రతి అంశాన్ని అమితంగా ప్రేమించేవి స్త్రీకి ఓ ఆభరణంగా ఉంటుంది. సూపరినోవా తాకిడి వల్ల పుట్టిన లోహం ప్లాటినమ్ 95శాతం స్వచ్ఛతతో తీర్చిదిద్దబడిన ఆభరణాలు.వీటిలో ఆకర్షణీయమైన నెక్లెస్‌లు ఆకట్టుకునే మణికట్టు ఆభరణాలు మొదలు సంక్లిష్టమైన డిజైన్లతో కూడిన అనేక రకాల డిజైన్లు ఉన్నాయి.

# చంద్రబాబు జెండా అజెండా తెలంగాణ కోసమా ఏపీ కోసమా

7వ పేజీ తరువాయి

అమర్నాథ్ ప్రశ్నించారు. మోడీ, అమిత్‌షా ముందు చంద్రబాబు మోకరిల్లినా వారు ఈయనను దగ్గరకురానివ్వరు అని అన్నారు. అలాగే తెలంగాణ, ఏపీ లో తనకు ప్రజాబలం ఉందని చూపిస్తే తెలంగాణ నేతలైన తనను పిలుస్తారేమోనన్న ఆలోచనతో చంద్రబాబు ఉన్నారని అన్నారు. చంద్రబాబునాయుడు ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కే పరిస్థితి లేదని అన్నారు. మైకు పట్టుకుని మాట్లాడడానికి కూడా ఓపిక లేని చంద్రబాబు పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్తారని ఆయన ప్రశ్నించారు. అయితే ఆయన వెంట ఉన్న పత్రికా యజమానులు సైకిల్‌ని ఏదో విధంగా ముందుకు తీసుకువెళ్తేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని అవేని సాధ్యం కాదని అన్నారు.

**నాలుగేళ్ల పాటు సీఎంగా ఉండి మీరేం చేశారు**

రాజాం సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అమర్నాథ్ అన్నారు. 14ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు ఈ ప్రాంతానికి ఏం చేశాడో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆయన పాలనలో చేసింది ఏదో చెప్పుకోవడానికి లేకపోవడంతో తమ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రకు ఏమాత్రం మేలు చేయని చంద్రబాబు ఈ ప్రాంతంలో అడుగుపెట్టే హక్కు లేదని మంత్రి అమర్నాథ్ అన్నారు. దేశంలోనే పేరెన్నికగన్న విశాఖ నగరాన్ని పరిపాలన రాజధానిగా చేయాలని అసెంబ్లీలో తీర్మానించి ఆ దిశగా అడుగులు ముందుకుక వేస్తున్నామని చంద్రబాబు నాయుడు అడుగడుగునా అడ్డుపడుతున్నారని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే నాలుగు నెలల్లో విశాఖలో అంతర్జాతీయ సదస్సులు సమ్మేళనాలు జరగబోతున్నాయని ఇటువంటి సదస్సులు సాధారణంగా రాష్ట్ర రాజధానులలో నిర్వహిస్తు ఉంటారని నగరానికి కూడా ఆ హోదా ఉందన్న ఉద్దేశంతోటే ఇక్కడ సదస్సులు ఏర్పాటు చేశారని తెలిపారు. విశాఖ నగరంలో జరుగుతున్న అభివృద్ధి మీ సైకో కళ్ళకు కనిపించలేదా అని చంద్రబాబునాయుడుని మంత్రి సూటిగా ప్రశ్నించారు. ఉత్తరాంధ్రకు ఎటువంటి అభివృద్ధి చేయని చంద్రబాబు రైతుల పాదయాత్ర పేరుతో కృత్రిమ యాత్రలను సృష్టించి ఉత్తరాంధ్ర ప్రజలపై దండయాత్రకు పంపించాలని భంగపడ్డారని ఆయన అన్నారు. రామోజీరావు, రాధాకృష్ణ పవన్‌కళ్యాణ్ ను అడ్డం పెట్టుకొని ఏదో రకంగా అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకోవాలన్నది చంద్రబాబు చివరికి కోరికగా కనిపిస్తోందని అన్నారు. అయితే ఇది సాధ్యం కాదని కనీసం డిపాజిట్లు అయినా వచ్చే విధంగా చూపుకోవాలని అమర్నాథ్ ఎద్దేవా చేశారు.

**సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ఇండియాకు అంకురార్పణ**

సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియాను విశాఖలో నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వ గతంలో ముందుకు వచ్చిందని అయితే దాని నిర్మణ పనులు తామే చేపడతామని చంద్రబాబు ప్రభుత్వం చెపితే కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించలేదని దాంతో ఆ పార్కు మన రాష్ట్రానిక రాకుండా పోయిందని మంత్రి అమర్నాథ్ తెలిపారు. కాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశాఖలో ఆ పార్క్ ఏర్పాటు చేయడానికి తగిన మౌలిక సదుపాయాలను కల్పించిందని ఏయూ ప్రాగణంలో 19.5 కోట్ల రూపాయలతో త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని అమర్నాథ్ తెలియజేశారు.

# వడ్లపూడిలో మండల స్థాయి వాలంటీర్లతో సమావేశం

7వపేజీ తరువాయి

కృషిని ఎవ్వరు మర్చిపోలేదని అన్నారు. సచివాలయం గృహ సారథులు నియామకంతో, వాలంటీర్లు విధులకు ఏమాత్రం ఆటంకం ఉండదని, వాలంటీర్లకు ఇచ్చే గౌరవం ప్రాధాన్యం ఏమాత్రం తగ్గదని, ప్రతిపక్షాలు సృష్టించే అపోహాలను నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి 86వ వార్డు ఇన్‌ఛార్జి దామా సుబ్బారావు కార్పొరేటర్, లేళ్ళ కోటేశ్వరరావు, ఇల్లపు వరప్రసాద్, వార్డు ఇంచార్జు అప్పికొండ, మహాలక్ష్మినాయుడు, గంద్రేద్ది మహాలక్ష్మి, నాయుడు నాయకులు పూర్ణనంద శర్మ, మెడికల్ బాబు, ప్రగడ వేణుభాబు ఎన్నేటి రమణ, గోవింద్, చిత్రాడ రమణ, శ్రీను, ఎదురిరాజేష్, వడ్డపూడి ఈశ్వరరావు, పరిపాల్లి గెద్దాడ చిన్న అప్పన్న, ముదదపు దామోదర్‌దానప్పలు, బొండా గోవింద్‌రాజు విజయకుమార్, నాగేశ్వరరావు, కాండ్రేగుల రమణ, లక్ష్మి, గాలి రవణమ్మ, మనోహార్, ఎన్ ప్రసాద్ శంకరావు, వాలంటీర్లు సచివాలయం సిబ్బంది పార్టీ నాయకులు అభిమానులు తదితరలు పాల్గొన్నారు.

# రైతుల సౌలభ్యమే లింకుగ్రావెల్ రోడ్లనిర్మాణ లక్ష్యం

## గ్రావెల్‌రోడ్డు నిర్మాణానికై ఎంపిపి బడుగు రమేష్ భూమి పూజ



కొయ్యూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త

రైతులసౌలభ్యమే లక్ష్యంగా మండలంలోని పలుగ్రామాల్లో గ్రావెల్‌రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నట్టు ఎంపిపి బడుగురమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని మంప పంచాయితీ, గంగవరందరి బాసమడుగు నుండి దిబ్బలపాలెం, ఆకులపాడు, చిక్కుడుపాడు రైతుల పొలాల మధ్య నుంచి చేపట్టనున్న గ్రావెల్‌రోడ్డు నిర్మాణానికిగాను ఎంపిపి బడుగురమేష్ భూమిపూజ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఈ గ్రామాలను కలుపుతూ ఈ లింగురోడ్డు నిర్మించడంవలన ఈ గ్రామాలరైతులకు రవాణాసౌకర్యం కలుగుతుందని, అంతేగాక ముఖ్యంగా వరి,జీడిమామిడి తదితర రైతులు తమ సాగుభూముల నుండి ఫలసాయాలను ఇంటికి, అలాగే బహిరంగమార్కెట్‌కు చేర్చేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు పంచాయితీలో చేపట్టిన అభివృద్ధిపనులను వివరించిన ఎంపిపి, ఇంకా పలుఅభివృద్ధిపనులు చేపట్టనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ త్రినాధ్‌మూర్తిపడాల్, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, ఆగూరు రాంబాబు, అరిమెలకొండబాబు, వాసు, పోలోజుసత్యనారాయణ, నిమ్మల వీరబాబు, వైస్‌సర్పంచ్ పోతురాజు, గాంధీ, ముర్లజోగిరాజు, సాగినరామకృష్ణ, కోసూరువరలక్ష్మి, ముర్లచంటమ్మ, సాగిననడిపయ్య, లోతాసింహాచలం, లోతా సూరిబాబు, ముర్లా పెదమల్లయ్య పాల్గొన్నారు.

# ప్రతిగింజ కొనుగోలు చేస్తామన్నారు.. ఒక్క గింజ కొనలేదు

## వరినూర్పు పొలాల్లో మండల టిడిపి నేతల వినూత్న నిరసన

కొయ్యూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ఎంతోగొప్పగా చెప్పుకుంటున్న రైతుభరోసా కేంద్రాలు, ధాన్యంకొనుగోలు కేంద్రాల నుండి ఇంతవరకు మండలంలో ఒక్క కిలోధాన్యం కూడా కొనుగోలు చేయలేదని మండల టిడిపినేతలు ఎద్దేవా చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని వరిపొలాల్లో పర్యటించిన మండల టిడిపి నేతలు రైతులతో మాట్లాడారు. ప్రతిగింజనూ ప్రభుత్వమే కొనుగోలుచేస్తుందని చెప్పన్న పాలకులు ఒక్క గింజకూడా కొనుగోలుచేయకపోవడమేమిటని ప్రశ్నించారు. 75 కిలోల ధాన్యం రూ.1545కు కొనుగోలుచేస్తామంటూ ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు ఒక్కగింజకూడా కొనుగోలుచేయలేదని ఎద్దేవా చేశారు. దీనితో రైతులంతా తప్పనిపరిస్థితుల్లో దళారులకు అమ్మకతప్పడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేదంటే రైతుల ఆగ్రహానికి గురికాకతప్పదని మండల టిడిపినేతలు తోటదొరబాబు, కొర్రురామమూర్తి, పొటుకూరి సన్యాసిరావు, వజ్రపురమణ, రైతులు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం రైతుల 'షాక్'

## గిట్టుబాటు ధరలేక ఇచ్చిన ధాన్యాన్ని తిరిగి తీసుకున్న రైతన్నలు



కొయ్యూరు, డిసెంబర్23, ప్రభాతవార్త

ప్రభుత్వం 75 కిలోల ధాన్యం రూ.1545లకు కొనుగోలుచేస్తామని ప్రకటించినప్పటికీ ఇంతవరకు ఒక్కగింజకూడా కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులకు అమ్మకతప్పడంలేదు. దళారులు కేవలం రూ.1150, రూ.1200ల చొప్పుననే 75 కిలోల ధాన్యం కొనుగోలుచేస్తున్నప్పటికీ విధిలేని పరిస్థితిలో రైతులు ఆ ధరకే అమ్మకతప్పడం లేదు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెందరి శనివారపుపాడు పొలాల్లో దళారులు రైతులనుండి ఒక్కో రకం ధాన్యాన్ని ఒక్కోరకంగా కొనుగోలు చేస్తామంటూ రావడంతో విధిలేక రైతులు గరిష్టంగా కేవలం రూ.1200 ధరకే విక్రయించడానికి ముందుకొచ్చి తమతమ ధాన్యాన్ని సంచుల్లో ఎత్తి వ్యాపారులకు అప్పగించారు. వ్యాపారులు మరొకరకం ధాన్యంమాత్రం కొనుగోలుచేయమంటూ తెగేసిచెప్పడంతో ఒక్కసారిగా ఆగ్రహానికి గురైన రైతులు తాము అంతవరకు విక్రయించిన ధాన్యాన్ని తిరిగి వ్యాపారుల నుంచి లాగేసుకున్నారు. ప్రభుత్వం సకాలంలో గిట్టుబాటుధరతో కొనుగోలుచేస్తే తమకు ఈ కష్టాలు తప్పేవంటూ రైతులు వాపోతున్నారు.

# అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, సుకుమార్ వర్మ

యలమంచిలి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చదువుతో పాటు ఆటల్లో కూడా విద్యార్థులు, యువకులు రాణించాలని యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) అన్నారు. యలమంచిలి పట్టణ రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలికల సబ్ జూనియర్ 6వ అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీలను స్థానిక శాసన సభ్యులు యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) జ్యోతి ప్రజ్వలన చేసినంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆటల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందన్నారు. సీఎం జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రభుత్వం ఆటలకు అధిక ప్రాముఖ్యత నిస్తుందన్నారు. క్రీడలకు యలమంచిలి పెట్టింది పేరని అన్నారు. నిష్పక్షపాత ధోరణిలో పోటీలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. తదుపరి వాలీబాల్ టోర్నమెంట్ అసోసియేషన్ కార్యదర్శి ప్రసాద్ రాజు మాట్లాడుతూ ఈ మూడు రోజుల పాటు లీగ్ కమ్ నాటౌట్ విధానంలో జరగనున్న ఈ పోటీలలో మెరిట్ ప్రాతిపదికన మాత్రమే క్రీడాకారులను ఎంపిక చేసి ఢిల్లీలో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపిపి గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బి.నాగేశ్వరరావు, ఎ.గుప్తా, పట్టణ,రూరల్ వైసీపీ అధ్యక్షులు ఎర్రయ్యదొర, త్రినాధ్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి బ్రహ్మాజీ, సెక్రటరీ జి.వి.వి.ప్రసాద్‌రాజు, వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌లు సత్యనారాయణ(రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యా యులు), గోవింద్ అప్పారావు, 13 జిల్లాల సెక్రటరీలు, క్రీడాకారులు పాల్గొన్నారు. తొలిరోజు జరిగిన పోటీల్లో బాలుర విభాగంలో కృష్ణా జిల్లా జట్టు గుంటూరు పైన, విశాఖపట్నం జట్టు కడప పైన, వెస్ట్ గోదావరి జట్టు అనంతపురం పైన శ్రీకాకుళం జట్టు ఈస్ట్ గోదావరి జిల్లా పైన విజయ నగరం జిల్లా జట్టు వైఎస్సార్ కడప జిల్లా జట్టు పైన కృష్ణా జిల్లా జట్టు నెల్లూరు జిల్లా జట్టు పైన విజయం సాధించాయి. బాలికల విభాగంలో గుంటూరు జిల్లా జట్టు ప్రకాశం జిల్లా జట్టు పైన వైఎస్సార్ కడప జిల్లా జట్టు అనంతపురం జిల్లా జట్టు పైన విజయం సాధించాయని నిర్వాహకులు తెలియజేశారు.

# ఇదేం కర్మ రైతుకు అంటూ టిడిపి నిరసన

**-నర్సీపట్నం భారీ ర్యాలీ రైతులు బుద్ధి చెప్పాలి : మాజీ మంత్రి అయ్యన్న**

నర్సీపట్నం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఇదేం ఖర్మ రైతుకు అంటూ మాజీ మంత్రి అయ్యన్న నాయకత్వంలో నర్సీపట్నం డివిజన్ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి టిడిపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. నర్సీపట్నం సిపిఎం కాంపౌండ్ నుండి ఆర్డీఓ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. అనంతరం నర్సీపట్నం ఆర్డీఓ ఏఓకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, బత్తుల తాతయ్యనాయుడు, టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, చింతకాయ రాజేష్ ర్యాలీలో రైతులను ఉద్దేశించి ప్రభుత్వ తీరుపై మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అయ్యన్న మాట్లాడుతూ రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపవలసిన అవసరం ఉందని అన్నారు. గత సంవత్సరం పండించిన పంట తీసుకున్న ప్రభుత్వం ఇప్పటివరకు డబ్బులు రైతులకు రాకపోవడం చాలా దారుణం అని అన్నారు. పండించిన పంటను అమ్ముకోవాలో, ఉంచుకోవాలో తెలియని పరిస్థితి రాష్ట్రంలో ఉందని అన్నారు. రైతులు ఇదేం ఖర్మరా బాబు అంటూ లబోదిబోమని ఏడుస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రమైన నష్టం పోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రైతు పండించిన పంటను మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలి అంతేకాకుండా డబ్బులు వెంటనే ఇవ్వాలని అన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 28న నర్సీపట్నం పర్యటనపై హెలికాప్టర్లో నర్సీపట్నం నియోజవర్గం రావడం కాదు విశాఖపట్నం నుంచి రోడ్డు మార్గంలో రావాలని అప్పుడు మీ దమ్ము ఏమిటో తెలుస్తుందని అన్నారు. 2024 తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత మనందరి పైన ఉందని అన్నారు. అనిత మాట్లాడుతూ విత్తనం నుండి విక్రయం వరకు రైతులను మోసం చేసిన వ్యక్తి జగన్ అని మట్టి శాంపిల్స్ దగ్గర నుండి ప్రతీ నీటి చుక్క వినియోగం వరకు రైతు గురించి ఆలోచన చేసిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగులు మందులు, సేంద్రియ పద్ధతులపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచడం అధికారులను రైతు సమస్యలపై అప్రమత్తం చేయడం, తుఫాన్ వంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చేటప్పుడు రైతులను ముందుగానే సిద్ధం చేయడంలో చంద్రబాబు అద్భుతంగా పనిచేసే వారు అని అనిత అన్నారు. తుఫాన్‌లు వచ్చి రైతులు నష్ట పోయినా కంబలి కప్పుకొని పడుకొనే వ్యక్తి జగన్ అని ఆమె విమర్శించారు. అంత కంటే దద్దమ్మలు రాష్ట్ర మంత్రులు అని అన్నారు. నోటిపారుదల మంత్రి, అరగంట రాంబాబుకి కనీసం నీటి పారుదల శాఖపై అవగాహన లేదు అన్నారు. రాష్ట్రంలో క్రైమ్ పెరిగింది కేంద్ర నివేదికలు చెబితే జగన్ తన అధికారులతో ఇంటింటికి చేయిస్తున్న సర్వే నీతి మాలినదిగా ఉందని అన్నారు. వైసీపీ రైతు వ్యతిరేక నిర్ణయాలతో అన్నదాతలు ఎన్నడూ లేనంత సంక్షోభంలోకి వెళ్ళిపోయారు. గిట్టుబాటు ధర లేక రైతులు ఉసురు తీసుకునే రోజులు పోవాలని రైతు ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు బైకులపై వచ్చి ర్యాలీగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని చేసుకోవాల్సిన ఆవశ్యకత మనందరి పైన ఉందని అన్నారు. నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు శ్రేణులు పాల్గొన్నారు.

# హౌసింగు ఇన్‌చార్జి ఎఇగా జి.పాపాయమ్మ



కొయ్యూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మండల హౌసింగ్ శాఖ ఇన్‌చార్జి ఎఇగా ప్రస్తుతం డౌనూరు గ్రామ సచివాలమంలో ఇంజనీరింగ్ అసిస్టెంటుగా పనిచేస్తున్న జి.పాపాయమ్మను నియమిస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు జారీచేసారు. జిల్లాలోని కొయ్యూరు, జికెవీధి, చింతపల్లి, గంగవరం, దేవీపట్నం, ఎటపాక, వై.రామవరం మండలాల్లో ఇంతవరకు హౌసింగుశాఖకు ఎఇలు లేక ఖాళీగా ఉండటంతో వీటిని భర్తీచేయడంలో భాగంగా స్థానిక అధికారులను ఇన్‌చార్జిలుగా నియమించారు. డౌనూరు గ్రామపంచాయితీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి.పాపాయమ్మకు హౌసింగ్ ఎఇ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు.

# శ్రమదానంతో మట్టిరోడ్డు నిర్మించుకున్న తూములోవ గిరిజనులు

కొయ్యూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



'ఎవరో వస్తారని, ఏదోచేస్తారని, ఎదురుచూసి మోసపోకుమా'అని ఓ కవి చెప్పినమాటలు ఆ గిరిజనులకు గుర్తొచ్చాయో? ఏమో? తెలియదుగాని, కాలినడకకు కూడా ఇబ్బందిగా ఉన్న తమగ్రామానికి రోడ్డునిర్మించాలని పలుమార్లు అధికారులను కోరిన బూదరాళ్లపంచాయితీ, తూములోవ గ్రామ గిరిజనులు ఎట్టకేలకు శ్రమదానంతో నిర్మించుకున్నారు. చీడిపల్లి గ్రామం నుండి కేవలం రెండున్నర కిలోమీటర్ల పొడవునా చదునుచేసి మట్టిరోడ్డు నిర్మించుకున్న గ్రామస్థులు ఇప్పటికైనా తమ గ్రామానికి తారురోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. జిల్లాకలెక్టర్, ఐటిడిఎ పిఓలకు వినతులివ్వనున్నట్టు వివరించారు.

# లండగరువులో దారుణహత్య

సింహచలం, ప్రభాతవార్త





విశాఖ 98వ వార్డు లండగరువు ప్రాంతంలో దారుణహత్య జరిగింది. పోలీసులు సమాచారం ప్రకారం లండగరువులో నివాసం ఉంటున్న లండ నాగరాజు వయస్సు (44) శుక్రవారం హత్యకు గురయ్యాడు. నాగరాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఒక కుమారుడు వేరుగా ఉంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా నాగరాజు స్థానికంగా ఉన్న తోటలోకి వెళ్ళగా అక్కడే ఉన్న ఒక జంట వచ్చి నాగరాజుపై దాడిచేశారు. ముందుగా ఇరువురు మధ్య తోపులాటలో గుర్తుతెలియని వ్యక్తులు కర్రతో సుమారు మూడు సార్లు తలపై కొట్టడంతో కిందకి పడిపోయారు. స్థానికులు గమనించే సమయానికి నాగరాజు మృతిచెందాడు. ఇటువంటి సంఘటనలు గతంలో ఎప్పుడు చోటుచేసుకోలేదు. ఈ హత్య జరగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ సంఘటన జరగడానికి పాతకక్షలు ఎటువంటివి అయిన ఉన్నాయా అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 2024 ఎన్నికల్లో శతశాతం గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### – వైసీపీ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి బొత్స



**పార్వతీపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ లో వైసీపీ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. సమావేశంలో విశిష్ట అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యన్నారాయణ పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే 2024 సాధారణ ఎన్నికల్లో శతశాతం 175/175 స్థానాల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం ప్రజల ప్రభత్వం అని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురుంచి విస్తృతంగ ప్రచారం చియాలని అన్నారు. మీరంతా చూపిన క్రమశిక్షణకు, ఎమ్మెల్యేలు చేపట్టిన గడప గడపకు కార్యక్రమం ద్వారా కార్యక్రమాలు చాలా క్రమపద్ధతిలో సఫలీకృతం అయ్యేలా చేస్తుండటం సంతోషంగా ఉందని మీ అందరి సహకారంతో ప్రతి నియోజకవర్గంలో వైసీపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేసి వచ్చే సాదారణ ఎన్నికల్లో అధ్యధిక మెజారిటీతో విజయం సాధించి తీరుతామనే నమ్మకం ఉంది అని అందుకు అందరూ బాగా శ్రమించి వైయస్ జగన్‌ను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నిరుద్యోగ యువతకు సచివాలయంలు వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు కల్పించిన ఘనత మన ప్రభుత్వానికి దక్కుతుంది అని నిరుద్యోగం విజయంలో ప్రతిపక్షాల విమర్శలో పసలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యే మాజీ మంత్రి పాముల పుష్పశ్రీవాణి, పాలకొండ ఎమ్మెల్యే విస్వాశరాయి కళావతి, పార్వతీపురం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఇతల ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పెద్దలు, నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

### – విశ్వబ్రాహ్మణుల సేవా సంఘం



**పాచిపెంట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని విశ్వబ్రాహ్మణుల సేవా సంఘం అధ్యక్షులు కలగర్ల చిన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పాచిపెంటలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద శుక్రవారం సంఘ అధ్యక్షులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం మండల నాయకులు మారోజు సంతు, ముగడ సత్యనారాయణ, చెరుకూరి ఈశ్వరరావు మాట్లాడుతూ మండలంలో ఉన్న విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, డీడీలు కట్టిన వృత్తికి సంబంధించిన పరికరాలను నేటికీ అందించలేదని వారు వాపోయారు. పాచిపెంట మండలంలో ఉన్న విశ్వబ్రాహ్మణులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు స్పందించి మా కుటుంబాలను ఆదుకోవాలని విన్నవించుకున్నారు. ఈ సమావేశం సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా కేటాయించిన డబ్బులను వెనకబడి ఉన్న విశ్వబ్రాహ్మణులకు మంజూరు చేసి సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ మంజూరు చేయాలని ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌లో విశ్వబ్రాహ్మణులకు కేటాయించిన డబ్బులు నిజమైనటువంటి విశ్వబ్రాహ్మణులకు చెందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులతో పాటు సిఐటియు మండల నాయకులు చింత పోలిరాజు పాల్గొన్నారు.

## యువ ఇంజనీర్లు దేశ నిర్మాణంలో భాగస్వాములవ్వాలి




**గరివిడి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** విద్యార్థులు సాంకేతిక విద్యలో నిష్ణాతులుగా తయారై దేశ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని విజయనగరం జెఎన్‌టియు రిజిస్ట్రార్ డాక్టర్ జి.స్వామినాయుడు విద్యార్థి లోకానికి ఉద్బోదించారు. అంకిత భావం, విలువలు నిబద్ధతతో కూడిన విద్యార్జనలకు ప్రతీ విద్యార్థి పాటుపడాలని ఆయన కోరారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వేడుకలను స్వామినాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. విద్యార్థులకు మెరుగైన అవకాశాలు ఉన్న నేపథ్యంలో సాంకేతిక విద్యలో పట్టు సారించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. దేశ నిర్మాణానికి శక్తి ఎంతో అవసరమని నేటి యువత జాతీ ఔన్నత్యాన్ని చాటే విధంగా అన్ని రంగాల్లోనూ తమ ప్రావీణ్యతనకు ప్రదర్శించుకోవాలని సూచించారు. ఫేకర్ సిఈ ఎం.ఎస్.ఎస్ శర్మ, విజయనగరం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (సెబ్) ఆస్మా ఫర్హీన్, అవంతీ ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ప్రియాంక, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్, అవంతీ విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ ఎంవిఎస్ఎస్ నందీస్‌లు ఉపన్యసిస్తూ కమ్యూనికేషన్ స్కిల్స్ అలవరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రణాళికా బద్ధంగా విద్యాభ్యాసం చేసి ఉన్నత భవిష్యత్‌ని సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. దేశపురోగతి యువతపై ఆధారపడి ఉందని భారతదేశ అభివృద్ధికి, దేశపురోగమనానికి యువత ఇంజనీర్లు తోడ్పడాలన్నారు. గత 21 ఏళ్ళుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు మెరుగైన విద్య అవంతీస్ కళాశాల అందివ్వడం పట్ల ఆహుతులైన వక్తలు ప్రశంసలు అందించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆనంద డోలికల్లో ఓలలాడించాయి. ప్రతీ విద్యార్థి తన హావభావాలతో చేసే నృత్యాలు సభికుల్ని మంత్ర ముగ్దుల్ని చేశాయి. ఆలపించే గీతాలు శ్రోతల్ని తన్మయిత్వ పరిచాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్లను అని పాటలతో ఆహ్వానించి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. ఆహుతులను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలను ప్రిన్సిపాల్, యాజమాన్యం అందించింది.

## మైనర్లు వాహనాలు నడపరాదు : సీఐ



**రామభద్రపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మైనరు బాలబాలికలు శుక్రవారం ఎస్పీ ఆదేశాలు మేరకు ప్రయాణించే వారందరికీ తగు జాగ్రత్తలు సూచనలను సబ్‌ఇన్‌స్పెక్టర్ బి.సురేంద్ర నాయుడు ఇవ్వడమైంది. ఆటలో పిల్లలను ప్రయాణింపజేసినప్పుడు చాలా జాగ్రత్తగా కూర్చొబెట్టాలని మైనరులు వాహనాలు నడుపరాదని, నడిపితే శిక్ష తప్పదని, మద్యం సేవించి వాహనాలు నడిన శిక్ష తప్పదని వాహనదారులకు పిల్లలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి



**గరుగుబిల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వారం రోజులలో డబ్బులు రైతులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గరుగుబిల్లి మండలం సంతోషపురం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కరణం రవీంద్ర, నాయకులు బి వి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినప్పటికీ దాన్యం కొనుగోలు సజావుగా సాగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని, రైస్ మిల్లర్లు బస్తా కి రెండు కిలోలు చెప్పున్న అదనంగా తీసుకొంటున్నారని విమర్శించారు. గరుగుబిల్లి మండలంలో రైతులు పండించిన ధాన్యాన్ని పాలకొండ లోని మిల్లులకు తరలించడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం ఇచ్చిన రవాణా చార్జీలు చాలక రైతులు వేలాది రూపాయలు భారాన్ని మోయాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం జంబ్లింగ్ పద్ధతిలో ధాన్యాన్ని తరలించే ప్రక్రియకు బదులు రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లుకు ధాన్య%శీ% తరలించేందుకు అవకాశం కల్పించాలని కోరారు... ప్రతి మిల్లు పరిధిలో ఒక అధికారిని నియమించి ఆ అధికార సమక్షంలో ఆ మిల్లుకు చేరిన ధాన్యాన్ని దింపించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. తేమ పేరుతో మిల్లర్లు అదనంగా ధాన్యం తీసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను నివారించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతులను ఐక్యం చేసి ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు సూర్యనారాయణ, గోపాల్, మునలినాయుడు, రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా జనసేన : గురాన అయ్యలు





**విజయనగరం (ప్రభాత వార్త) :** రైతులకు అండగా నిలవడం తమ బాధ్యత అని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు అన్నారు. శుక్రవారం విజయనగరం దుప్పాడలో రైతు దినోత్సవం సందర్భంగా రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయకపోవడం, తీసుకున్న ధాన్యానికి ఖాతాల్లో నగదు జమ చేయకపోవడంతో రాష్ట్రంలో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. మద్ధతు ధరకు ధాన్యం కొనుగోలు చేసి, రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, పార్టీ నాయుకులు బి.చంద్రునాయుడు, ఆదాడ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మహిళకు ఆశ్రయం కల్పించిన బాబా

### – వార్తకు స్పందన



**సాలూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ఎట్టకేలకు నిరాశ్రాయురాలు అయిన అనాధ గిరిజన మహిళాకు విజయనగరంలో ఉన్న ఖలీల్ బాబా ఆశ్రమంలో ఆశ్రయం దొరికింది. వివరాల్లోకి వెళితే... గతంలో కుటుంబ సభ్యులే పక్షవాతంతో ఉన్న గిరిజన మహిళను పట్టణ శివారులో వదిలివేయడంతో ఆశ్రయం లేక అక్కడే అరుగుపై ఉంటున్న ఆ మహిళ రాత్రి చలిలో ఉంటు ఆకలితో అలమటించడం గమనించిన మాస్టర్ కోడూరు సాయి శ్రీనివాస్ గమనించి ఆమెకు ప్రతిరోజు అల్పాహారం, భోజనం అందించడం జరుగుతుంది. అంతేకాకుండా ఆ అనాధ మహిళకు ఆశ్రయం కల్పించాలని మాస్టారు ఎంతో ప్రయత్నం చేస్తున్నారు. ఈ నెల 20న 'అనాధ మహిళ పై మాస్టారు ఉదారత'అనే శీర్షికతో వార్త దినపత్రికలో వచ్చిన వార్తపై స్పందించి విజయనగరం నుంచి బాబా వృద్ధాశ్రమం వారు మాస్టర్‌కు ఫోన్ చేయడం జరిగింది. వెంటనే ఆనాధ మహిళను మాస్టారు, సభ్యులు విజయనగరం తీసుకువెళ్లి ఖలీల్ బాబా వృద్ధ ఆశ్రమంలో చేర్పించడం జరిగింది. సొంతవారే రోడ్డుమీద వదిలేసిన అనాధ గిరిజన మహిళను ఆశ్రమంలో చేర్పించినందుకు ఖలీల్ బాబాకు, ఈ విషయాన్ని 'వార్త' దినపత్రికలో ప్రచురించిన వార్త యాజమాన్యానికి మాస్టారు కోడూరు శ్రీనివాస్ శుక్రవారం కృతజ్ఞతలు తెలియజేశారు.

## నీటి నిలువ వసతులు పెంచాలి : ఐటీడీఏ పిఓ



**కురుపాం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** నిలువ వసతులను పెంచాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కురుపాం మండలం కె.కొత్తగూడ వద్ద వాటర్ షెడ్ పనులను ప్రాజెక్టు అధికారి శుక్రవారం పరిశీలించారు. నీటి నిలువకు అవసరమగు ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని తద్వారా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండగలదన్నారు. వాటర్ షెడ్ పనులు, చెరువుల వలన భూగర్భ జలం విస్తరిస్తుంది చుట్టు పక్కల ప్రాంతాలు సారవంతం అవుతుందని అన్నారు. వివిధ రకాల పంటలు పండించి ఆదాయం సమకూర్చు కొనుటకు అవకాశం గిరిజనులకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. మెట్ట ప్రాంతాల్లోను, అటవీ ప్రాంతంలోను నీటి వసతులు పెరగడం వలన వనాల విస్తరణకు అవకాశాలు పెరుగుతాయని ఆయన చెప్పారు. ఇంజినీరింగ్ అధికారులు తగు దృష్టి సారించాలని, పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

**ఏకలవ్య పాఠశాల తనిఖీ :**

గుమ్మలక్ష్మీపురం ఏకలవ్య పాఠశాలను ప్రాజెక్టు అధికారి తనిఖీ చేశారు. పాఠశాలలో వసతులను ఆయన పరిశీలించారు. ఆహార పదార్థాలు తయారీ, పాత్రలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో రాజీ ఉండరాదని స్పష్టం చేశారు. ప్రామాణిక విద్యా బోధన ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జె.శాంతీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కబ్జాపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

### సర్వేకు ఆదేశించిన తహశీల్దార్



**వేపాడ డిసెంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని కరకవలస రెవెన్యూ పరిధిలోని ఫాక్తేర్ చెరువులో కొంత భాగం మట్టితో పూడ్చి వేసి కబ్జాకు పాల్పడుతున్నారని గ్రామానికి చెందిన ఎర్రాప్రగడ సూర్యం, అడపా శంకరరావుతదితర రైతులు తహశీల్దార్ కృష్ణంరాజు కు శుక్రవారం రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నెంబర్లు 22/1,22/2లలో బ్రాహ్మణలకు చెందిన 4 ఎకరాల భూమి ఉండగా అందులో ఎకరా 50సెంట్ల భూమిలో చెరువు ఉందన్నారు. బ్రిటిష్ వారి కాలం నుంచి ఆ చెరువులో గ్రామస్తులు పశువులను కడుగుతూ వస్తున్నారని, ఇపుడా చెరువును గ్రామానికి చెందిన వ్యక్తి కొనుగోలుపేరిట కబ్జా చేస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ భూమిని ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 25లో గల గెడ్డను కూడా ఆక్రమించారని అధికారులు స్పందించి సర్వే చేసి ఆక్రమణలు తొలగించి రైతులకు ఉపయోగపడే విధంగా చెరువును కాపాడాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన తహశీల్దార్ కృష్ణంరాజు సర్వే చేసినిజా నిజాలు తేల్చి ఆక్రమణలు తొలగించి రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపడతా మని భరోసా ఇచ్చారు.

## ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు



**గంట్యాడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని కొండతామరపల్లి, కొత్త వెలగాడ గ్రామాల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మార్రాపు సురేష్ మాట్లాడుతూ రైతే రాజ్యానికి వెన్నెముకని రైతులను ప్రతి ప్రభుత్వం ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ రైతులను సాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కిరణ్ ప్రసాద్, చేనేత విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ ప్రియాంక, పిట్ట బాలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న కోళ్ల



**శృంగవరపుకోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** టీడీపీ అధినేత చంద్రబాబు మూడు రోజులు పాటు జిల్లాలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లాలోని రాజాం నియోజకవర్గంలో తృప్తి రిసార్ట్స్ లో బిసి వర్గాలతో నిర్వహించిన సమావేశంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ పూర్వ వైభవానికి, పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, మనఖర్మ కార్యక్రమం ద్వారా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలును గురించి ప్రజల ధృష్టికి తీసుకుని వెళ్లాలని బిసి నేతలకు చంద్రబాబు సూచించినట్లు సమాచారం. ఈకార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలరాంప్రసాథ్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ సంక్షేమానికి ప్రాధాన్యం



**విజయనగరం క్రైం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** నిరంతరం విదులు సమర్థవంతంగా నిర్వర్తించే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ ఎం.దీపిక చెప్పారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించి పోలీస్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీరు ఎక్కడ పని చేస్తున్నారు వారు నిర్వర్తించే విధులు ఎలాంటి ఫలితాలు వస్తున్నాయి. పోలీసుశాఖ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, వారి కుటుంబ వివరాలు తదితర అంశాలపై ఎస్పీ ఆరా తీశారు. విదులు సమర్థవంతంగా నిర్వర్తించి పోలీస్‌శాఖకు మంచిపేరు తీసుకొచ్చి ప్రజలకు మరింత చేరువై సేవలందించాలని కోరారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
శనివారం, 24 డిసెంబర్ 2022

## వైసీపీ పని అయిపోయింది

### – బొబ్బిలి సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు





**విజయనగరం (బొబ్బిలి ) (ప్రభాత వార్త) :** వైసీపీ పని అయిపోయింది... మహా ఉంటే మరో ఏడాది అంతే. ముందస్తుగా ఎన్నికలకు వెళ్తే.. సైకో పోవడం ఖాయమని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. శుక్రవారం రాత్రి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరిలివచ్చారు. రహదారులు జనంతో నిండిపోయాయి. చంద్రబాబు అక్కడకు రాగానే పెద్ద ఎత్తున బాణాసంచాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న తీరును ప్రజలు గమనించాలన్నారు. బొబ్బిలి పులిల్లా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు లేవు, ఉపాధి లేదు. ఈ పరిస్థితిలో పిల్లల భవిష్యత్తు కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమవుతోందని విమర్శించారు. అవినీతి మంత్రులపై చర్యలు తీసుకునే దమ్ము జగన్‌కు లేదని ఎద్దేవా చేశారు. ప్రజలను దోచుకోవడమే ధ్యేయంగా వైకాపా ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రలో ఒక్క ప్రాజెక్ట్‌నూ పూర్తి చేయలేకపోయారన్నారు. తాను సంపదను సృష్టించి పేదవారికి ఖర్చు పెడతానని తెలిపారు. జగన్ భస్మాసురుడు లాంటివాడని, ఆయనకు అధికారం కట్టబెట్టడంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ లేదని, కేసులు, అరెస్టులో ప్రజలను భయపెడుతున్నారన్నారు. 40 ఏళ్ల రాజకీయాల్లో ఇలాంటి దుర్మార్గుడైన ముఖ్యమంత్రిని చూడలేదని పేర్కొన్నారు. విశాఖపట్నం రాజధాని ప్రతిపాదన లేదని సుప్రీంకోర్టులో చెప్పారని, విశాఖపై జగన్‌కు ప్రేమలేదని, అక్కడి ఆస్తులపైనే ప్రేమంతా అని విమర్శించారు. రాజధాని పేరుతో గంజాయి కేంద్రంగా మార్చారని, ఉత్తరాంధ్రను దోచుకుంటున్నారని ఆరోపించారు. రుషికొండ, బోడికొండలను ఆక్రమిస్తున్నారని, జగన్ విలాసాలకు రుషికొండ తరిగిపోతోందన్నారు. రూ.40 వేల కోట్ల ఆస్తులు విశాఖలో కొట్టేశారని ఆరోపించారు. కలెక్టర్ ఆఫీసు, ఎంఆర్ఓ ఆఫీసులను కూడా తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రలో మొన్నటి వరకూ విజయసాయి పెత్తనం చేశారని, ఇప్పుడు సుబ్బారెడ్డి పెత్తనం సాగిస్తున్నారని అన్నారు. మద్యం ధర పెంచి నిషేధం కోసమంటూ జనాలను జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు. మద్యం అమ్మగా వచ్చిన డబ్బు, ఇసుక అక్రమ సొమ్ము తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్‌కు తరలిపోతోందని ఆరోపించారు. తినేసిన డబ్బులన్నీ కక్కించే వరకూ నిద్రపోనన్నారు. అమ్మఒడి సహా సంక్షేమ పథకాలన్నీ చాలామందికి అందడం లేదన్నారు. రాష్ట్రాన్ని బాగు చేయాలంటే కష్టమని, నాశనం చేయడానికి ఎక్కువ సమయం అవసరం లేదని పేర్కొన్నారు. బీసీలను బానిసలుగా జగన్ చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సైతాన్ భూతం ఉందని, ఆ భూతాన్ని తరిమేయాలని కోరారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించనున్న మంత్రి బొత్స




**గజపతినగరం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ శుక్రవారం తెలిపారు. గజపతినగరం పంచాయతీ పరిధిలోని ఎం.వెంకటాపురం గ్రామంలో 75 లక్షల రూపాయలతో ఈ నూతన కార్యాలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పీటీసీ గార తవుడు, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## గడప గడపకు అనూహ్య స్పందన

### – నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** నగరంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి అనుహ్య స్పందన లభిస్తుందని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. 37వ డివిజన్ సున్నపు బట్టీ వీధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలిసి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలు జరుగుతున్నాయో అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థ ద్వారా సకాలంలో పథకాలు అందుతున్నాయని చెప్పారు. ఏ ఇంటికి వెళ్ళిన ప్రభుత్వ పథకం ఏదోరూపంలో అందుతున్నదని చెప్పడం ప్రభుత్వ సుపరిపాలనకు నిదర్శనగా నిలుస్తుందన్నారు. 37వ వార్డు సభ్యురాలు బాలిపద్మావతి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన నవరత్నాల హామీలను శతశాతం అమలు చేస్తున్నారని చెప్పారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శ పాలన అందిస్తున్నారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో సిఎం జగన్మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిని మరోసారి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రోడ్‌షో విజయవంతం చేసే బాధ్యత నాయకులదే



**నెల్లిమర్ల, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనను పార్టీ నాయకులు ప్రతిష్టగా తీసుకోవాలని ఆ పార్టీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న సూచించారు. ఆయన శుక్రవారం సాయంత్రం నెల్లిమర్లలో పర్యటించారు. పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ, మండల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో మాట్లాడుతూ చంద్రబాబు రోడ్‌షో, బహిరంగ సభలను విజయంతం చేయడంలో పార్టీ నాయకులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. కార్యకర్తలను, అభిమానులను భారీ స్థాయిలో తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు సభలకు జనం అన్ని చోట్ల విశేష స్పందన కనిపిస్తున్నదని అన్నారు. సిఎం జగన్‌కు ఇదే చవరిసారి అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని వైసిపి పాలన దిశా నిర్దేశం లేకుండా సాగుతున్నదని అన్నారు. హింస పెచ్చుమీరిపోయిందని అన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ పాలనలో అన్ని రంగాలు కుప్పకూలిపోయాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అప్పుల బాగోతం నడుస్తున్నదని అన్నారు. జగన్ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి లీలావతి, బయిరెడ్డి నాగేశ్వరరావు, అవనాపు సత్యనారాయణ, పోతల రాజప్పనన, ముడిమంచి లక్ష్మి, మజ్జి అన్నపూర్ణ, ముడిమంచి లక్ష్మణరావు, మజ్జి ఆదినారాయణ, కాళ్ళ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిరాకీ



**పాచిపెంట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
గిరి శిఖరాల్లో గిరిజన రైతులు పోడు భూముల్లో సాగు చేసిన పంటలు ఏ విధమైన కృత్రిమ ఎరువులు వాడకుండా పండించడం వలన ఆ పంటలకు మంచి గిరాకి ఉందని వ్యవసాయ సహాయ సంచాలకులు మధుసూదన్ రావు రైతులకు తెలిపారు. మండలంలో ఏజెన్సీ గిరిజన పంచాయతీ అయినా సతాబి గిరిజన గ్రామంలో శుక్రవారం గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేశారు. పురుగుమందులు వాడని చిరు ధాన్యాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, చిరుధాన్యాల సాగును మరింత విస్తారంగా సాగు చేయాలనీ గిరిజనులకు రైతులకు హితవు పలికారు. సహజ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు గిరి శిఖర గ్రామాలు ప్రత్యేకమైనవని ఈ ఉత్పత్తులకు మరింత మార్కెటింగ్ సదుపాయాలను కలుగజేసి ఈ ఫామ్ ఆన్లైన్ మార్కెటింగ్ ద్వారా మంచి ధర వచ్చేటట్టు చేయవచ్చని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2023వ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరముగా ప్రకటించిన సందర్భంగా చిరు ధాన్యాల విత్తనాలను రానున్న ఖరీఫ్ చేసిన కు పంపిణీ చేస్తామని గిరిజన రైతులు చిరుధాన్యాల సాగును పెంచాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖ రాజు మాట్లాడుతూ చలి కాలంలో పండేటటువంటి ద్రాక్ష సిల్వర్ వోక్ వంటి వాటితో పాటుగా ఇతర పంటలను కూడా ప్రయోగాత్మకంగా పరిశీలించాలని, అలాగే శతాభిలో ప్రకృతి సేద్యానికి సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టును తయారు చేయాలని ప్రకృతి సేద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలను కలుగజేసి శతాభి బ్రాండ్ అభివృద్ధి పరిచే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు . సర్పంచ్ రామయ్య మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుకు సుముఖంగా ఉన్నామని కానీ ప్రాసెసింగ్ సదుపాయాలు కలుగజేయాలని చిరుధాన్యాలతో పాటు తేనె వెదుర్లు కాగు చింతపండు నరమామిడి చెక్క కాఫీ వంటి అనేక ఉత్పత్తులు ఫిబ్రవరి నుండి జూలై వరకు అందుబాటులో ఉంటాయని మంచి ధర వచ్చే విధంగా చూడాలని సహాయ సంఖ్యలనీ కోరారు. ఎంపీటీసీ రాజు మాట్లాడుతూ పసుపు పంటను అభివృద్ధి పరిచామని, ఒకటి లేదా రెండు సెంట్లు సాగు చేసిన పసుపు ఈ సంవత్సరం 20 ఎకరాలకు సరిపడా విత్తనాన్ని తయారు చేశామని రాబోయే రోజులలో అల్లం సాగుకు కూడా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఒక్కొక్క గ్రామాన్ని తీసుకుని ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, ప్రకృతి సేద్య ప్రతినిధులు యశోద, తిరుపతినాయుడు, మార్కెటింగ్ ప్రతినిధులు నరసింహ, మానస, విఏఏ కిరణ్ సచివాలయం ఏఎన్ఎం పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై కరపత్రాల ఆవిష్కరణ




**విజయనగరం క్రైం డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
వివిధ రకాల నేరాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు పోలీసులు కరపత్రాలు రూపొందించారు. దొంగతనాలు, సైబరు నేరాలపై అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు, పోస్టర్లను వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కరపత్రాలు ప్రజలకు అందజేసి, నియంత్రణ చర్యలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.

# రైస్‌మిల్లర్ల దోపిడీకి బ్రోకరిజం నడుపుతున్నది ఆర్‌బికె కేంద్రాలే!




**వీరఘట్టం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
రైస్‌మిల్లర్ల దోపిడీకి బ్రోకరిజం నడుపుతున్నది ఆర్‌బికే కేంద్రాలేనని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ధాన్యం తరలించడానికి ప్రభుత్వం వాహనాలను సమకూర్చాలని, దీనిపై తక్షణమే జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా యంత్రాంగం తక్షణ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరను అమలు చేయడంలో ప్రధాన భూమిక నిర్వహించవల్సిన ఆర్‌బికె కేంద్రాలు రైస్ మిల్లర్ల దోపిడీకి వంత పాడడం సమంజసం కాదని దీనిపై తక్షణమే జిల్లా జాయింట్ కలెక్టర్ చొరవ తీసుకుని ఆర్‌బికె కేంద్రాల్లో పని చేస్తున్న వ్యవసాయ సహాయకులకు మిల్లు వద్ద ఉన్న కస్టోడియన్ అధికారులకు ప్రభుత్వ నియమ నిబంధనలు అమలు చేయమని తెలపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంకు విజ్ఞప్తి చేశారు. రైతుకు మద్ధతు ధర అందే విధంగా రైస్ మిల్లర్ల దోపిడీని నిలువరించడానికి, రైతుల్లో చైతన్యం తీసుకు రావడానికి, ప్రభుత్వం కల్పించే నైతిక మద్ధతును రైతుకు ఇవ్వాల్సిన బాధ్యత ఆర్‌బికె కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బందికి ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అన్నారు. ట్రక్‌షీట్ అయినా రైతు వెళ్లి మిల్లర్ని కలవాలని రైతులలో పిరుకు మందు పోసి, రైస్‌మిల్లర్ల దోపిడీకి రైతు లొంగేటట్లు ప్రచారం చేసి 84 కేజీలు పట్టాలని చెబుతుండడంతో రైతులు ఏం చేయాలో తెలియక ప్రభుత్వ ప్రచారం తప్పలేక ఆచరణలో పై అధికారులే వీరి చేత రైతులకు ఇలా చెప్పేస్తున్నారా అనే అనుమానాలు రైతులను వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాను పార్వతీపురం మన్యం జిల్లాలో పలు గ్రామాల్లో ధాన్యం కల్లాల్లో ఉన్న రైతులను కలిసి మాట్లాడడం జరిగిందని ఈ సందర్భంగా అనేక గ్రామాల రైతులు పై విధంగా సమస్యను సంఘం దృష్టికి తెచ్చారని ఆయన తెలిపారు. అప్పలనాయుడు మాట్లాడుతూ జిల్లా జేసీతోను మాట్లాడుతున్నప్పుడు కిందస్థాయి సిబ్బంది ఎవరైనా పైవిధంగా చెబితే వారి వివరాలు మాకు చెప్పండని మమ్మల్ని నిలదీస్తున్నారు. క్రిందిస్థాయిలో ఉన్న చిరుద్యోగులను బలి చేయడం ఇష్టం లేక ఆ వివరాలు మేము చెప్పలేకపోవడంతో రైతు సంఘాల నాయకులు చేతకాని వాళ్లలాగ చూస్తున్నారేమో కానీ రైతులకు అన్యాయం జరుగుతూ ఉంటే చూస్తూ ఇంకా ఊరుకోలేమని ఆయన మండిపడ్డారు. దళారులు తెచ్చే ధాన్యాన్ని తక్షణమే మిల్లు దగ్గర అన్‌లోడింగ్ చేయించి వాహనాలు పంపించి వేయడం రైతులు ధాన్యం తెచ్చే వాహనాలను నిలుపుదల చేసి ఆ డ్రైవర్ల చేత రైతుకు ఫోన్ చేయించి వారికి కావల్సిన అదనపు ధాన్యం, డబ్బులను అన్‌లోడింగ్ బస్తాకు పది రూపాయలు చొప్పున రాబట్టుకోవడం వంటి చర్యలు మానుకోవాలన్నారు. అక్కడున్న కస్టోడియన్ అధికారికి తెలియక కాదని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సందర్భంలోనే రైతులలో అపోహలు సృష్టించి ఆందోళన కలిగించే మిల్లర్లు యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నారని తక్షణమే ఈ చర్యలను ఆపకపోతే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని కనుక మిల్లు వద్ద ఉన కస్టోడియన్ అధికారులు మరియు ఆర్‌బికె కేంద్రాల్లో పని చేస్తున్న వ్యవసాయ సహాయకులు ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**సంతకవిటి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
మంలంలోని శుక్రవారం సిఐ నవీన్ కుమార్ ఆటోడ్రైవర్‌లకు స్కూల్ పిల్లలను తీసుకెళ్లేటప్పుడు పిల్లలను జాగ్రత్తగా తీసుకుని వెళ్ళి జాగ్రత్తగా తెచ్చే బాధ్యత మీపై ఉందన్నారు. ఆటోలో సరిపడనంత మంద పిల్లలని ఎక్కించండి ఫ్రంట్ సిటీలో పిల్లలను కూర్చొబెట్టకండి అలాకాకుండా ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ జనార్ధనరావు ఆటో డ్రైవర్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ విక్రాంత్ పుట్టిన రోజు వేడుకలు



**పాలకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
పాలకొండ పట్టణంలో ప్రముఖ వైసిపి నాయకులు, శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ పుట్టిన రోజు వేడుకలు ఆయన అభిమానులు, కుటుంబీకులు ఘనంగా నిర్వహించారు. ఎంఎల్‌సి నివాసగృహంలో కేక్‌ను కట్‌చేసి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం జరుపుకున్నారు. మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ పాలవలస రాజశేఖరం, జెడ్పిటిసి సభ్యురాలు పాలవలస ఇందుమతి, ఎంఎల్‌సి విక్రాంత్ సతీమణి, పాలకొండ జెడ్పిటిసి సభ్యురాలు పాలవలస గౌరీపార్వతి, కుమారుడు మణికంఠలతో పాటు స్థానిక ఎంఎల్ఏ విశ్వాసరాయి కళావతి కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. అనంతరం పలువురు ప్రముఖులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రాజాం ఎంఎల్ఏ కంబాల జోగులతో పాటు జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, స్థానిక కౌన్సిలర్లంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. ఈ సందర్భంగా పాలకొండ పట్టణంలో చిన్నపాటి ఊరేగింపు నిర్వహించి అభిమానం చాటుకున్నారు. అలాగే సాయంత్రం స్థానిక కోటదుర్గమ్మ అమ్మవారి ప్రాంగణంలో ఉన్న కళ్యాణ మండపంలో ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్, ఎంఎల్ఏ విశ్వాసరాయి కళావతిలకు పౌరసన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ మురళీధరతో పాటు సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, పట్టణ వైసిపి అధ్యక్షులు వెలమల మన్మధరావు, కౌన్సిలర్లు కొరికాన గంగునాయుడు, కడగల వెంకటరమణ, కిల్లారి మోహనరావు, తుమ్మగుంటి శంకరరావు, దుప్పాడ పాపినాయుడు, పల్లా భానులతో పాటు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులను పలకరించిన చంద్రబాబు




**బొబ్బిలి (ప్రభాత వార్త) :**
బొబ్బిలి నియోజవర్గం పర్యటనలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చిరు వ్యాపారులను పలకరించారు. రాజాం నుంచి బొబ్బిలి వెళ్ళే దారిలో ఒక గ్రామంలో అరటిపళ్ళ అమ్ముకునే వ్యక్తితో ముచ్చటించారు. స్వయంగా అరటిపళ్ళ కొనుగోలు చేసి అక్కడ ఉన్న పిల్లలకు, స్థానికులకు ఇచ్చారు. అనంతరం సమీపంలో ఉన్న బెల్లం బట్టీని పరిశీలించారు. బెల్లం తయారీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెరుకు రైతుల పంట దిగుబడులు, గిట్టుబాటు ధరలపై ఆరా తీశారు. స్థానికం ఉన్న షుగర్ ఫ్యాక్టరీలు మూతపడిన అంశాన్ని స్థానికులు చంద్రబాబుకు తెలిపారు.

# బుద్ధ జైబీమ్ సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక



**కొత్తవలస, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
మండలంలో గల బుద్ధ జైభీమ్ అభివృద్ధి సేవ సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. బుద్ధ జైభీమ్ అభివృద్ధి సేవ సంఘం మూడు జిల్లాల నుంచి అధ్యక్షులను నియమించారు. విజయనగరం జిల్లా నుంచి కెర్రు దేముడు, అనకాపల్లి జిల్లా నుంచి పతివాడ నాగభూషణం, విశాఖపట్నం జిల్లా నుంచి టేకేటి అప్పారావు, బుద్ధ జైభీమ్ అభివృద్ధి సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్ల ఈశ్వరరావు, వీళ్ళకి నియామక పత్రాలు అందచేసి జిల్లా అధ్యక్షులుగా నియమించారు. వీరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమను ఉద్దేశించి మాట్లాడుతూ సంస్థను ఉత్తరాంధ్ర జిల్లాలకు కాకుండానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతా కమిటీ లు వేసి అభివృద్ధి చెయ్యాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెర్రు దేముడు, యోగి మరియమ్మలకు శాలువ కప్పి సన్మానించారు. అలాగే దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతుల వర్గాలకు మైనార్టీలకు ఎవరుకైనా సమస్యలు వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం నుంచి దుంబారి రామారావు మాడుగుల నియోజకవర్గం నుంచి మల్లారపు లోవాచంద్, కొత్తవలస మండలం నుంచి యల్లపు నగేష్, బొత్స దేముడు, నర్సింగరావు, సత్యనారాయణ, కుడితి రాంబాబు, వెంకటరావు, బోను రాజు, గాడి ముకుందరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రైవేట్ పాఠశాల ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## – డిప్యూటీ సీఎం రాజన్న దొర



**మక్కువ, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
ప్రైవేటు పాఠశాలలు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దరమే సీఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. మండలకేంద్రమైన మక్కువ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం డిప్యూటీ సీఎం చేతుల మీదగా ట్యాబులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ముందంజలో ఉండాలని ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు కోట్లాది రూపాయలు మౌలిక సదుపాయాలు కల్పించారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యఅభ్యసిస్తున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకి ఎదగాలని సీఎం ముఖ్య ఉద్దేశం అనీ డిప్యూటీ సీఎం అన్నారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులుకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. మండలం మొత్తం 8వ తరగతి విద్యార్థులకు 581 మందికి 180 మందికి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు ఆన్లైన్ క్లాసుల కొరకు వీటిని ఉపయోగించి తమ చదువుని ప్రైవేట్ పాటశాల కన్నా విద్యార్థులు మెరుగు పరుచుకోవచ్చని రాజన్నదొర అన్నారు. దీనికి మొత్తం బైజుస్‌తో కలిపి 32080 కర్చు అయ్యిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండలం జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు, ఎంపీపీ, మండల వైఎస్ఆర్‌సీపీ ప్రెసిడెంట్ మావుడి రంగునాయుడు విద్యాశాఖ అధికారి మల్లేశ్వరరావు, తహశీల్దార్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

### తాడి పుట్టి ఉపాధ్యాయునిపై

# విచారించిన డిప్యూటీ డీఈవో బ్రహ్మాజీ



**మక్కువ, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
మండలంలో పనసభద్ర పంచాయతీ లో గల తాడి పుట్టి గిరిజన గ్రామము లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు విధులకి సక్రమంగా రావడం లేదని గ్రామస్తులు ఫిర్యాదు మేరకు డిప్యూటీ డీఈవో శుక్రవారం గ్రామానికి సందర్శించి పాఠశాల పాధ్యాయునీ పై విచారించారు. ఈ విషయమై ప్రభాతవార్త తో శరవాణిలో మాట్లాడుతూ ఆ పాఠశాలలో ఒకే విద్యార్థి ఆ విద్యార్థికి చదువు చెప్పడానికి పాఠశాల ఉపాధ్యాయులు గత మూడు నెలలుగా విధులకు డు మా కొట్టినట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేశారనీ డిప్యూటీ డిఈఓ తెలిపారు. ఆ మేరకు గ్రామస్థ విటారించి నివేదక ఐటీడీఏ ఉన్నతాధికారులకు తెలియజేస్తానని ఆయన తెలిపారు. ఈయన వెంట సిఆర్‌పిలు టి.వెంకటరమణ, సురేష్, ఉపాధ్యాయులు నూకన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం

## – మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**రేగిడి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 56 బీసీ కులాలకు అట్టహాసంగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కంటే ఒక్క సబ్సిడీతో కూడిన రుణానిన కూడా ఇప్పించలేకపోయారని, ఆ కార్పోరేషన్ కార్యాలయాల్లో కనీసం బెంచీలు కూడా వేయలేనిపరిస్థితి ప్రభుత్వానిదని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా రాజాం నియోజకవర్గంలో ఆయన రెండవరోజు పర్యటనలో భాగంగా శుక్రవారం స్థానిక తృప్తి రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ బీసీల సమావేశంలో మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల వారికి చరిత్రను అధ్యయనం చేసి బీసీ కమిషన్ ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ శాశ్వత పరిష్కారం చేసిందన్నారు. 150 మంది బీసీ కులస్తులకు అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడ్డామని, కులవృత్తులకు సంబంధించిన ఆధునిక పనిముట్లు అందజేశామని, వైకాపా ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్రలో బీసీలు పూర్తిగా వెనుకబడ్డారని విమర్శించారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి వెన్నుముకగా తెలుగుదేశం పార్టీ నిలిస్తే నేడు వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి బిసిలకు తీవ్ర అన్యాయం చేస్తూ 56 కార్పోరేషన్‌ల్లో కనీసం ఒక రూపాయి కూడా నిధులు వెచ్చించకుండా బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని చంద్రబాబు అన్నారు. రూ.300 కోట్లతో బీసీల అభ్యున్నతికి ఆధునిక పనిముట్లుకు నిధులు టీడీపీలో వెచ్చించామని, తోటపల్లి ప్రాజెక్టును పూజ చేసి మద్దువలసకు నీళ్ల తెచ్చి పూర్తి చేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. విద్యావ్యవస్థ, వ్యవసాయం నాశనం చేసి ధాన్యం కొనే పరిస్థితిలో కూడా ఈ ప్రభుత్వం లేదంటే ఎంత దారుణంగా ఉందో ఆలోచించాలని చంద్రబాబు విమర్శించారు. ఎన్‌టిఆర్ హయాంలో 25 శాతం ఉన రిజర్వేషన్లు 36 శాతానికి పెంచామని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 25 శాతానికి పూర్తిగా తగ్గించి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. ఉత్తరాంధ్రలో భూములు దోచుకోవడం, దాచుకోవడం, హత్యలు, నేరాలు బీసీ నేతలపై అక్రమ కేసులు, దాడులు, గనుల ఆక్రమణ వంటి కార్యక్రమాలకే వైకాపా ప్రభుత్వం మొగ్గు చూపుతుందని ఆయన ఆరోపించారు. విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, బొత్స, ధర్మాన వంటి నాయకులు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటూ ఉత్తరాంధ్రపై మూడు ముక్కలాట ఆడుతున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. అచ్చెన్నాయుడుపై ఈఎస్ఈు కేసు, అయ్యన్నపై మహిళపై అఘాయిత్యం కేసులు, సోషల్ మీడియాలో ప్రశ్నించే వారిపై అక్రమ కేసులకు పాల్పడి కేవలం తన పైశాచిక ఆనందానికి సిఎం జగన్ పాల్పడుతున్నారని చంద్రబాబు విమర్శించారు. అనంతరం కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 1500 మంది నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. సమావేశంలో టీడీపీ నాయకులు కళా వెంకటరావు, కావలి ప్రతిభాభారతి, కొల్లు పార్ధసారధి, కోండ్రు మురళీమోహన్, రాజాం నియోజకవర్గం చెరుకు రైతు సంఘం అధ్యక్షులు నారు జనార్ధనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, తెదేపా బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంవీజీఆర్ సిల్వర్ జూబ్లీ వేడుకలు




**విజయనగరం (ప్రభాత వార్త) :**
మహరాజ్ విజయరామ్ గజపతి రాజ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎం.వి.జి.ఆర్), అటానమస్, 25 అద్భుతమైన సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నుండి రెండు రోజుల పాటు రజతోత్సవ వేడుకలను నిర్వహిస్తోంది. ఈ వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాన్సాస్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు, సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు కళాశాల ప్రాంగణంలో ఎం.వి.జి.ఆర్ 25 సంవత్సరాల ప్రయాణ ఫోటో ఎగ్జిబిషన్ అండ్ ఎక్స్‌పో, బాయ్స్ హాస్టల్‌లో డివైట్స్ సిస్టమ్ మరియు 50 కెడబ్ల్యుపి రూఫ్ టాప్ సోలార్ పవర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.వి.జి.ఆర్ ప్రస్తుత, గత పాలకమండలి సభ్యులందరినీ ఆహ్వానించి ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎల్ రాజు పాలకమండలి సమావేశాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం సెషన్‌లో, టిసిఎస్, టెక్ మహీంద్ర, మేధా మొదలైన ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీల వ్యక్తులను ఆహ్వానించి హెచ్.ఆర్.కాంక్లేవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్స్ డీన్ డా. సునీల్ ప్రకాష్ మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ వేడుకలకు పరిశ్రమ నుండి వచ్చిన అతిథులకు ధన్యవాదాలు తెలిపారు. పారిశ్రామిక కనెక్టివిటీ, మద్దతు లేకుండా సంస్థ ఇంత దూరం ఎదగలేమని, ప్లేస్‌మెంట్లలో మరింత విజయాన్ని సాధించలేమని పేర్కొన్నారు. అతను హెచ్.ఆర్.కాంక్లేవ్ యొక్క థీమ్ 'ఫ్రెషర్స్ నుండి పరిశ్రమ యొక్క అంచనాలు, ప్రస్తుత పరిశ్రమ పోకడలు'ను వివరించారు. హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్.ఆర్.మేనేజర్ పి.అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులు స్థానికంగా కాకుండా ఎల్లప్పుడూ ప్రపంచవ్యాప్తంగా ఆలోచించాలని, ప్రపంచ సామర్థ్యాలను కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులను నియమించుకోవడానికి కమ్యూనికేషన్ స్కిల్స్, ఓర్పు, వైఖరి, అనుకూలత, టీమ్ బిల్డింగ్, లీడింగ్ స్కిల్స్ వంటి విద్యార్థుల గుణాలు కంపెనీకి అవసరమన్నారు. రిక్రూట్‌మెంట్ ప్యానెల్ విద్యార్థుల నుండి కంపెనీ ప్రొఫైల్, జాబ్ ప్రొఫైల్, ప్రాథమిక విషయ పరిజ్ఞానం, పని చేస్తున్నప్పుడు నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలనే అంశాలు చూస్తారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన టాలెంట్ అక్విజిషన్ గ్రూప్ టి.సి.ఎస్.కార్తీక్ అభిరామ కృష్ణ మాట్లాడుతూ 25 సంవత్సరాల అద్భుతమైన ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు ఎంవీజీఆర్‌ని అభినందించారు. విద్యార్థులు ఇక్కడ భాగం కావడం, చదువుకోవడం అదృష్టమన్నారు. విద్యార్థులకు, అధ్యాపకులకు యాజమాన్యం అపారమైన సహకారం అందజేస్తున్నందున ఎంవీజీఆర్ అత్యుత్తమ కళాశాలల్లో ఒకటిగా నిలిచిందని వ్యాఖ్యానించారు. విద్యార్థులు తమ కెరీర్ మార్గాలను ఎంచుకోవడంలో తెలివైన సరైన నిర్ణయం తీసుకోవాలని, ఒకసారి ఎంపిక చేసుకున్న వారు కనీసం 5 నుండి 6 సంవత్సరాల పాటు అదే కంపెనీలో నేర్చుకోవడానికి, అనుభవాన్ని పొందేందుకు నిబద్ధతతో పని చేయాలని ఆయన చెప్పారు. నేడు పెరుగుతున్న పారిశ్రామిక వృద్ధికి సమస్య పరిష్కార నైపుణ్యాలు, ఐటి కోడింగ్ నైపుణ్యాలు, విశ్లేషణాత్మక, తార్కిక నైపుణ్యాలు చాలా అవసరమన్నారు. ఐటీ పరిశ్రమలో విజయవంతమైన జీవితాన్ని గడపడానికి నిరోధాన్ని తొలగించి మంచి వైఖరిని కొనసాగించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ డెలివరీ హెడ్ కె.రవిచంద్ర (ఇండియా గవర్నమెంట్ బిజినెస్, టెక్ మహీందార్, విశాఖపట్నం) మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా కంపెనీలో ఎవరైనా ఉద్యోగం పొందాలంటే, ఉద్యోగ ప్రొఫైల్‌లు, కంపెనీ ప్రస్తుత, గత ప్రాజెక్ట్‌లు, అవార్డులు, ఉద్యోగులు, వారి సంస్కృతి గురించి తెలుసుకోవాలన్నారు. ఎల్లప్పుడూ సంస్థ పట్ల గౌరవం కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. లింగంతో సంబంధం లేకుండా, కంపెనీలకు ప్రతిభ అవసరమని, విద్యార్థుల నుండి బలమైన ప్రాథమికాలను ఆశిస్తుందన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్నందున క్రమశిక్షణ లేకపోవడంతో ఎక్కువగా విద్యార్థులు ఇంటర్వ్యూలలో తిరస్కరించబడతున్నారని చెప్పారు. ఏదైనా కంపెనీకి జ్ఞానం, విభిన్న రంగాల సమ్మేళనం చాలా అవసరమన్నారు. విద్యార్థులు తప్పక అన్ లెర్న్ అండ్ లెర్న్ ద్వారా విజయవంతమైన వృత్తిని నడిపించడం నేర్చుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథి విద్యార్థుల నుంచి పరిశ్రమల అంచనాలకు సంబంధించిన ప్రశ్నలు, సందేహాలను స్వీకరించి వాటికి స్పష్టత ఇచ్చారు. ఈ సెషన్‌లో 3వ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా.. ఏడుగురు విద్యార్థులకు గాయాలు



**గజపతినగరం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
మండలంలోని మధుపాడ గ్రామ సమీపాన జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తూ ఆటో బోల్తా పడిన సంఘటనలో ఏడుగురు విద్యార్థులు గాయపడ్డారు. మధుపాడ గ్రామానికి చెందిన ఈ ఏడుగురు విద్యార్థులు మరుపల్లి మోడల్‌స్కూల్, జడ్పీహైస్కూల్‌లో చదువుతున్నారు. స్కూల్ ముగిసిన అనంతరం రోజులాగే ఆటోలో స్వగ్రామం మధుపాడ వస్తుండగా ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన వి.అజయ్‌కుమార్ అమృత, జస్వంత్ లలిత, కృష్ణవేణి, విజయ్‌కుమార్, రోహిత్ గజపతినగరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో ఆసుపత్రికి చేరుకున్నారు.

# ఓటమి భయంతోనే చంద్రబాబు అబద్ధాలు


## వైసీపీ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు




**విజయనగరం (ప్రభాత వార్త) :**
అబద్ధాలు ఆడుతూ, అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేశాడో చెప్పలేక ముఖ్యమంత్రి, మంత్రులను దుర్భాషలడడం చూస్తుంటే ఓటమి భయం చంద్రబాబులో కనిపిస్తుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో పరిశ్రమలు వెళ్లిపోయాయన్న చంద్రబాబు ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేశారు చెప్పాలన్నారు. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయన మాటలు వెనుకబడిన ప్రాంతం, బిసిలకు జగన్ ఏమి చేయలేదన్నారు. బిసి మహిళా మంత్రినీ తొలగించి ఎవరికి మంత్రి పదవి ఇచ్చరో గుర్తు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి బీసీలకు పెద్దపీట వేసి ఉప ముఖ్యమంత్రి పదవులు, జెడ్పీలో 100 శాతం పదవులు ఘనత వైసీపీ ప్రభుత్వానిదన్నారు. మరలా అబద్ధాలు, మోసాలతో అధికారంలోకి రావడానికి చూస్తున్నాంని, అధి జరగదన్నారు. రెండు కిలోల బియ్యం ఎన్టీఆర్ చేస్తే దాన్ని 1996లో రూ.3.50, 2000లో రూ.5 చేసింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. మరలా వైయస్ రూ.2 చేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. 2014లో అబద్ధాలు, మోసం చేసినట్లు గెలవాలని చూస్తున్నారన్నారు. అబద్ధాలు జిల్లా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. వ్యక్తిగత దూషణలు మాని ఉత్తరాంధ్రకు జిల్లాకు ఏమి చేసారో చెప్పాలన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఏమీ చెప్పాలో తెలియక అనేక అబద్ధాలు ఆడుతున్నతున్నారన్నారు. 1,00,228 ఇల్లు మంజూరు చేసిన ఘనత మాదన్నారు. 724 కోట్లు రూపాయిలు కేటాయించి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. హౌసింగ్ పేద వాడికి అర్హత ప్రామాణికంగా ఇచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదన్నారు. టిడిపి ప్రభుత్వంలో ఒక్క పట్టా ఇవ్వలేదని, వైసీపీ ప్రభుత్వం 43వేలకు పైగా ఇల్లు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇసుక ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం తమదన్నారు. పేద వాడికి సంక్షేమ పథకాలు నేరుగా ఇస్తే దాన్ని చూడలేక విమర్శలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలు ముఖ్యమంత్రి చెప్పిన విధంగా పెత్తందార్లుకు పేదలకు మధ్య జరిగే ఎన్నికలు అన్నారు. జిల్లాలో ఉత్తరాంధ్రలో జగన్మోహనరెడ్డి పక్షాన ఉంటారన్నారు. పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేస్తున్నా జగన్మోహనరెడ్డి వెంట ప్రజలు ఉంటారన్నారు. చంద్రబాబు మోసం మాటలను జిల్లా ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, ఎం.ఎస్.ఎన్.రాజు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికైన విద్యార్థులను

# అభినందించిన హెచ్‌ఎం, సిబ్బంది



**వంగర, డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
జాతీయ స్థాయిలో నిర్వహించే వి.వి.ఎం.టాలెంట్ పరీక్షల్లోరాష్ట్ర స్థాయికు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. శుక్రవారం వంగర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఐటీవల జిల్లాలో జాతీయ స్థాయి వివిఎం పోటీల్లో పాల్గొన్నారు. జిల్లాలో ఈ పోటీల్లో జిల్లాలోని ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీకు ఎంపికైనట్లు హెచ్ఎం బి.రవణమ్మ చెప్పారు. విద్యార్థులు బి.శిరీష,పాలవలస. యామినిని అభినందించారు. వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులను జడ్పీహెచ్ఎస్ వంగర హైస్కూల్ హెడ్మాస్టర్ బి.రవణమ్మ, గైడ్ రాముడు, స్కూల్ అసిస్టెంట్లు అభినందించారు. విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

యమధర్మరాజు అంటే తెలుగుతెరకు సత్యనారాయణ మినహా మరొకరు గుర్తురారు. యమగోల చిత్రంతో ప్రారంభమైన ఈ పాత్ర జైత్రయాత్ర యముడికి మొగుడు, యమలీల, రాధామాధవ్, దరువు చిత్రాల దాకా సాగింది. ఉమ్మడి కుటుంబం, దేవుడు చేసిన మనుషులు, శారద చిత్రాలతో ఆయన ఇమేజ్ మారింది.. సాత్వికమైన పాత్రలకు కూడ సత్యనారాయణ బెస్ట్ ఆప్షన్ అయ్యారు. తాతమనవడు, సంసారం సాగరం, రామయ్యతండ్రి, జీవితమే ఒక నాటకరంగ, దేవుడే దిగివస్తే, సిరిసిరి మువ్వ, తాయారమ్మ బంగారయ్య , పార్వతీ పరమేశ్వరులు వంటి చిత్రాల్లో కీలకపాత్రలు పోషించి విలన్ ఇమేజ్ నుంచి బయటపడి కుటుంబ ప్రేక్షకులకు అభిమాన నటుడయ్యారు. చాణక్య చంద్ర గుప్తలో రాక్షస మంత్రిగా, నభూతో నభవిష్యత్ అన్నట్టు నటించిరు. నా పిలుపే ప్రభంజనం..లో సిఎం పాత్రలో విస్మయపరిచారు.. ఒకటా రెండా వందలాది చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించి తెలుగుసినీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు.



తెలుగు సినిమా పుట్టిన నాలుగేళ్లకు ఆయన పుట్టారు తెలుగు సినిమాతో సమాంతరంగా ఎదిగారు. 1931లో తొలి తెలుగు టాకీ సినిమా భక్తప్రహ్లాద చిత్రం విడుదలైతే.. 195 జూలై 25న కైకాల సత్యనారా యణ జన్మించారు.. నటుడిగా షష్టిపూర్తి చేసుకున్నారు. 1959లో సిపాయి కూతురుచిత్రంలో నటిం చారు. ఆయన హీరోగా సినిమాకు పరిచయం అయినా, ఆ సినిమా నిరాశపర్చటంతో విలన్‌గా మారటా నికి తటపటాయించ లేదు.. జానపద బ్రహ్మ విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన ఎన్నెన్నో జానపద చిత్రాల్లో కైకాల విలన్‌పాత్రలు పోషించారు. ఆ తర్వాత సాంఘిక చిత్రాల్లో కూడ విలన్ పాత్రల్లో నటించారు. సత్యనారాయణ నవ్వు పాపులర్ విలనీ ట్రేడ్ మార్క్‌గా ఇండస్ట్రీలో నిలిచిపోయింది..

# దివికేగిన 'నవరస నటనా సార్వభౌమ'



కైకాల సత్యనారాయణ(87) తెలుగు చిత్ర పరిశ్రమలో సీనియర్‌నటుడు.. భారత పార్లమెంట్ మాజీ సభ్యుడు.. అంతేకాదు 60 ఏళ్ల సినీ జీవితంలో 777 సినిమాల్లో నటించారు.. నటుడిగా ఆయన పౌరాణిక, సాంఘీక, చారిత్రక, జానపద పాత్రలు చేశారు. హాస్య, ప్రతినాయక, నాయక, భూమికలెన్నింటినో పోషించారు. ఆయన నటించిన వైవిధ్యమైన పాత్రలకు గుర్తుగా ఆయన 'నవరస నటనా సార్వభౌమ' అనే బిరుదు పొందారు.. తెలుగు సినీ పరిశ్రమలో ఎస్వీ రంగారావు తర్వాత అలాంటి వైవిధ్య భరితమైన పాత్రలు పోషించిన వారిలో సత్యనారాయణ ఒకరు. 1959లో సిపాయి కూతురు అనే చిత్రంతో కైకాల సినీరంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత ఎక్కువగా











పతినాయక పాత్రలు చేశారు.

**వ్యక్తిగత జీవితం :**

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతరం గ్రామంలో కైకాల సత్యనారాయణ 1935 జూలై 25న జన్మించారు. ఆయన తండ్రి కైకాల లక్ష్మీ నారాయణ. కైకాల ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను గుడివాడ, విజయవాడలో పూర్తి చేసి, ది గుడివాడ కళాశాల (ఎఎన్ఆర్ కళాశాల) నుంచి పట్టభద్రుడయ్యారు. 1960 ఏప్రిల్ 10న నాగేశ్వరమ్మతో వివాహం జరిగింది.. ఆయనకు ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

**నాటక రంగ ప్రవేశం:**

కాలేజీ చదువు పూర్తయ్యాక నాటకాలపై ఆసక్తి పెరిగి.. మంచినటుడిగా ఎదగాలనే ఆయన ఆలోచనగా ఉండేది.. అంతేకాదు ఇంటర్ చదువుకునే రోజుల్లోనే పలు నాటక సంస్థల తరపున రాష్ట్రం మొత్తం తిరిగి పల్లె పడుచు, బంగారు సంకెళ్లు, ప్రేమ లీలలు, ఎవరు దొంగ , కులం లేని పల్ల వంటి నాటకాల్లో ప్రతినాయకుడిగా, కథ నాయకుడిగా రంగస్థలంపై మెప్పించారు. 1955లోనే డిగ్రీ పూర్తయిన ఉద్యోగం రాకపోవటంతో అప్పటి రాజమండ్రిలో ఆయన కుటుంబానికి కలప వ్యాపారం ఉండేది.. కొన్నాళ్ల అక్కడున్నారు. స్నేహితుడి సలహా మేరకు సినిమాల్లో వేషాల కోసం మద్రాసు వెళ్లి తన ప్రయత్నాలు చేశారు. మొట్టమొదటిసారిగా ప్రసాద్ ప్రొడక్షన్స్‌లో సహాయ కళా దర్శకుడిగా తన కెరీర్‌ను స్టార్ట్‌చేశారాయన.. బిఎ సుబ్బారావు సలహా మేరకు ప్రముఖ దర్శకుడు కెవి రెడ్డిని కైకాల కలిశారు.. కాగా మేకప్‌టెస్ట్, వాయిస్ టెస్ట్ స్క్రీన్ టెస్టులన్నీ చేసి కూడ అవకాశం కల్పించలేక పోయా రాయనకు.. అలా దొంగరాముడు చిత్రంలో ఆయనకు దక్కాల్సిన పాత్ర ఎఎన్నార్‌కు దక్కింది.

**సినీరంగ ప్రస్థానం ఎలా జరిగిందంటే..**

తన గంభీరమైన కాయంతో, కంచుకంఠంతో సినిమాల్లో వేషాల కోసం ఆయన మద్రాసు వెళ్లారు. అయితే ఆయన తొలిసారిగా గుర్తించింది డిఎల్ నారాయణ.. 1959లో నారాయణ 'సిపాయి కూతరు' అనే సినిమాలో సత్యనారాయణకు ఒక పాత్ర ఇచ్చారు.. ఆ చిత్రానికి చంగయ్య దర్శకత్వం వహించారు.. ఆ సినిమా బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టింది అయినప్పటికీ కైకాల సత్యనారాయణ ప్రతిభను అందరూ గుర్తించారు..అలా గుర్తించటానికి గల కారణం ..కైకాల రూపరేఖలు ఎన్టీఆర్‌ను పోలి ఉండటమే నట..ఎన్టీఆర్‌కు ఒక మంచి నకలు దొరికి నట్టయిం దని అందరూ అను కున్నారు. ఈ విషయాన్ని అప్పుడే ఎన్టీఆర్ కూడ గమనించారట.. 1960 లో ఎన్టీఆర్ తన 'సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి' లో కైకాలకు ఒక పాత్ర నిచ్చారు. ఈసినిమాకు ఎస్‌డి లాల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో కైకాల ఒక యువరాజు పాత్ర చేశారు.. ఇదిలా ఉండగా, సత్యనారాయణను ఒక ప్రతినాయకుడిగా చిత్రించవచ్చు అని కనిపెట్టింది అప్పట్లో బి. విఠలాచార్య.. ఇది సత్యనారాయణ సినిమా జీవితాన్నే మార్చేసింది.. విఠలాచార్య సత్యనారాయణచేత ప్రతినాయకుడిగా 'కనకదుర్గ పూజా మహిమ'లో వేషం వేయించారు.. ఆ పాత్రలో సత్యనారాయణ సరిగ్గా ఇమడటంతో , తర్వాతి సినిమాల్లో ఆయన విలన్‌గా స్థిరపడిపోయారు. ప్రతి నాయకుడిగా పలు సహాయ పాత్రలు కూడ చేశారా యన.. అది ఆయన సంపూర్ణ నటుడిని చేసింది.. తెలుగు చిత్ర పరిశ్రమకు సత్యనారాయణ రూపంలో విలక్షణ నటుడు దొరికినట్లయింది.. 'యమగోల', 'యమలీల' చిత్రాల్లో యముడిగా చేసి ఆబాలగోపాలాన్ని అలరించారు.. కృష్ణుడు, రాముడుగా ఎన్టీఆర్ఎలానో... యముడిగా సత్యనారాయణ అలా.. ఎస్వీ రంగారావు ధరించిన పాత్రలను చాలా వరకు సత్యనారాయణ పోషించారు.. పౌరాణికాల్లో రావణుడు, దుర్యోధనుడు, యముడు , ఘటోత్కచుడు..సాంఘీకాల్లో రౌడీ, కథానాయకుడు తండ్రిగా, కథానాయిక తండ్రిగా, తాత, మొదలైన పాత్రలు చేశారు. సత్యనారాయణ రమా ఫీలక్ష్మ ప్రొడక్షన్ అనే సంస్థను స్థాపించి 'ఇద్దరు దొంగలు', 'కొదమ సింహం', 'బంగారు కుటుంబం', 'ముద్దుల మొగుడు' సినిమాలు నిర్మించారు.

> నటనకు కొత్తభాష్యం చెప్పిన ధీరుడు కైకాల సత్యనారాయణ గంభీరమైన స్వరం, నవరస భరితమైన నటన ఆయన సొంతం.. చారిత్రక, సాంఘిక చలన చిత్రాల్లో తన మార్క్ శైలితో మెప్పించారు. ఏకంగా 777 సినిమాల్లో నటించి ఆబాలగోపాలాన్ని అలరించారు. సత్యనారాయణ ప్రతిభను అందరూ గుర్తించారు..అలా గుర్తించటానికి గల కారణం ..కైకాల రూపరేఖలు ఎన్టీఆర్‌ను పోలి ఉండటమే నట..ఎన్టీఆర్‌కు ఒక మంచి నకలు దొరికి నట్టయిందని అందరూ అనుకున్నారు. ఈ విషయాన్ని అప్పుడే ఎన్టీఆర్ కూడ గమనించారట..

**రాజకీయ జీవితం:**

1996లో కైకాల అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రవేశించారు. మచిలీపట్నం పార్లమెంట్ నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగాపోటీచేసి 11వ లోక్‌సభ సభ్యునిగా ఎన్నికయ్యారు.

**'కైకాల' నటనలోమరపు రాని చిత్రాలు**

సిపాయి కూతురు (1959), లవకుశ (1963), పాండవ వనవాసం (1965), పరమానందయ్య శిష్యుల కథ (1966), ప్రేమనగర్( 1971), తాతా మనవడు (1973), నిప్పులాంటి మనిషి (1974)–షేర్‌ఖాన్, జీవన జ్యోతి (1975), సిరిసిరి మువ్వ(1976), సెక్రటరీ (1976), చక్రధారి (1977), దానవీర శూర కర్ణ (1977)– భీముడు, యమగోల (1977)– యముడు, శుభలేఖ (1982)– అంకెల ఆదిశేషయ్య, శ్రుతిలయలు (1987)– వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు, రుద్రవీణ (1988), నారీనారీ నడుమ మురారి (1990)– జానకి రామయ్య, సూత్రధారులు (1990) –జైలర్, గ్యాంగ్ లీడర్ (1991) –జైలర్, భైరవ ద్వీపం (1994), ముద్దుల ప్రియుడు (1994), యమలీల (1994)– ఘటో త్కచుడు, సాహస వీరుడు– సాగర కన్య (1996), సూర్య వంశం (1998), శుభాకాంక్షలు (1998), సమరసింహారెడ్డి (1999), మురారి (2001), అరుంధతి (2009), నరసింహుడు (2005) వంటివి ఉన్నాయి.

**'కైకాల'ను వరించిన గుర్తింపులు, బహుమతులు :**

ఫిల్మ్‌ఫేర్ అవార్డులు –జీవితకాల సాఫల్య పురస్కారం (2017), నంది అవార్డులు: ఉత్తమ చిత్రం బంగారు కుటుంబం (1994), రఘుపతి వెంకయ్య పురస్కారం –(2011)

**ఇతర గౌరవాలు:**

ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు పురస్కారం, అనంతపురం లో 'నటశేఖర', గుడివాడ పురపాలక సంఘం వేదికపై 'నట శేఖర', కావలి సాంస్కృతిక సంఘంచే 'కళా ప్రపూర్ణ', ప్రముఖ సాంస్కృతిక సంఘం, అనేక మంది పెద్దలు, పురజనుల సమక్షంలో 'నవరస నటనా సార్వభౌమ'. ఇప్పటి వరకు ఆయన నటించిన చిత్రాలు 777 ఉన్నాయి. వీటిలో 28 పౌరాణిక చిత్రాలు, 51 జానపద చిత్రాలు, 9 చారిత్రక చిత్రాలు ఉన్నాయి. కైకాల తన కెరీర్‌లో 200 మంది దర్శకులతో పనిచేశారు.. ఆయన చేసిన సినిమాల్లో సుమారు 223 చిత్రాలు 100రోజులు ఆడాయి.. అదేవిధంగా 59 సినిమాలు అర్ధశత దినోత్సవాలు జరుపుకు న్నాయి. 10 సినిమాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. అంతేకాకుండా మరో 10చిత్రాలు ఒక ఏడాదిపాటు అంతకంటే ఎక్కువ రోజులు థియే టర్లలో ఆడాయి..

**వెంటాడిన అనారోగ్యం:** కొంతకాలంగా కైకాల అనారోగ్యం తో బాధపడుతూ తన 87వ ఏట హైదరాబాదలోని ఆయన స్వగృహంలో శుక్రవారం కన్నుమూశారు.



> సత్యనారాయణను ఒక ప్రతినాయకుడిగా చిత్రించవచ్చు అని కనిపెట్టింది అప్పట్లో బి. విఠలాచార్య.. ఇది సత్యనారాయణ సినిమా జీవితాన్నే మార్చేసింది..

తను నటించిన ప్రతి పాత్రా తన సొంత బిడ్డలాగే భావించి వాటికి ప్రాణ ప్రతిష్ఠ చేసిన కైకాల.తన జీవితాన్ని సినిమాకే అంకితం చేశారు. తెలుగు సినిమా బ్రతికున్నంతకాలం కైకాల చేసిన పాత్రలు వెండితెరపై సజీవంగా ఉంటాయనేది నగ్నసత్యమే అవుతుంది.

కె.సురేష్‌బాబు

# హిట్ అవ్వాలని కోరుకుంటున్నా

## 'మణిశంకర్'ఆడియో లాంచ్‌లో మురళీమోహన్

శివ కంఠమనేని, సంజన గిల్రాని, ప్రియా హెగ్డే, చాణక్య ప్రధానపాత్రలోనటిస్తున్న చిత్రం మణిశంకర్. డబ్బు చుట్టూ తిరిగే ఒక ఆసక్తికరమైన కథ కథనాలతో యాక్షన్ ఎలిమెంట్స్ తో ఒక డిఫరెంట్ మూవీగా తెరకెక్కింది.. ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలను జివికె నిర్వహించారు.. లైట్ హౌస్ సినీ క్రియేషన్స్ పతాకంపై కెఎస్.శంకర్‌రావు, ఆచార్య శ్రీనివాసరావు, ఎంఫణిభూషణ్ సంయుక్తంగా నిర్మించారు.. ఇప్పటికేఈ మూవీ నుండి విడుదలైన





ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రముఖ నటీనటులు మురళీమోహన్, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, నటులు అశోక్ కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా మణిశంకర్ బిగ్ ఆడియో సిడిని వివిపి ప్రైమ్ సిఇఒ సతీష్‌రెడ్డి ఆవిష్కరిం చారు.. మురళీ మోహన్ మాట్లాడుతూ, మణిశంకర్ సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. శివ కంఠమనేని హీరోగా, నిర్మాతగా వస్తుండటం గర్వంగా ఉందన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, హీరో శివ కంఠమనేని, డైరెక్టర్ జి.వెంకట్ కృష్ణణ్, సంజన గిల్రానీ, సినిమాటోగ్రాఫర్ జే.ప్రభాకర్ రెడ్డి, సంగీత దర్శకుడు ఎంఎల్ రాజ తదితరులు ప్రసంగించారు.

# 'దీర్ఘాయుష్మాన్‌భవ' 'కైకాల'కు అంకితం

## మేకర్స్ ప్రకటన

నవరస నటనాసార్వభౌమ కైకాల సత్యనారాయణ మరణం పట్ల ఆయన చివరిగా నటించిన దీర్ఘాయు ష్మాన్‌భవ చిత్రం యూనిట్ సంతాపం తెలిపింది. దాదాపు 60 ఏళ్లపాటు చారిత్రక, సాంఘిక చలన చిత్రాల్లో తనదైన శైలిలో మెప్పించిన ప్రేక్షకుల మనస్సులో చెరగని ముద్ర వేసిన కైకాల నటించిన చివరి చిత్రం దీర్ఘాయుష్మాన్‌భవ టారస్ సినీ కార్స్, త్రిపుర క్రియేషన్స్ బ్యానర్లపై బొగ్గరం వెంకట శ్రీనివాస్, వంకాయలపాటి మురళీకృష్ణ నిరిమంచిన ఈచిత్రానికి పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. కార్తీక్ రాజు మిస్తి చక్రవర్తి జంటగా నటించిన ఈచిత్రంలో కైకాల యుముడి పాత్ర పోషించారు..ఇవాళ కైకాలగారు మనమధ్యలేకపోవటం బాధాకరం అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా మన్నారు.. మా చిత్రాన్ని కైకాల గారికి అంకితం చేస్తున్నామని తెలిపారు.

# 'దాస్ కా ధమ్కీ' ఫస్ట్ సింగిల్



డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం 'దాస్ కా ధమ్కీ'.. టైటిల్ రోల్ పోషిస్తుండటంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో విశ్వక్‌సేన్ కన్పించిన ఈచిత్రం ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. ఫస్ట్‌సింగిల్ ఆల్మోస్ట్ పడిపోయిందే పిల్ల.. లిరికల్ వీడియోకు భారీ స్పందన వచ్చింది.. తాజాగా వీడియో సాంగ్‌ను విడుదల చేయటం ద్వారా మేకర్స్ ఫుల్ ఫీస్ట్‌ను అందిం చారు.. విదేశాల్లో ఈపాటను చిత్రీకరించారు. విశ్వక్‌సేన్, నివేదా పేతురాజ్ జంట బాగుంది.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటేరాజు నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ,హిందీ భాషల్లో విడుదల కానుంది.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 17న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# 'కొరమీను' ట్రైలర్ రిలీజ్

విజయవాడలో నేరస్తులకు సింహ స్వప్నంగా ఉండే ఐపిఎస్ ఆఫీసర్ మీసాల రాజు ఆలియాస్ సీతారామరాజు విశాఖపట్నం సిటీకి ట్రాన్స్‌ఫర్ అయ్యారు అనే డైలాగ్‌తో కొరమీను ట్రైలర్ ఆరంభం అవుతుది.. ఈ డైలాగ్ వచ్చే సమయంలో మీసాల రాజుగా యాక్టర్ శత్రు ఇంట్రడక్షన్ ఇచ్చారు. విశాఖకు వచ్చిన మీసాల రాజుకి మీసాలుండవు.. అదే పోలీసు డిపార్ట్‌మెంట్‌లో హాట్ టాపిక్‌అవుతుంది.. సీతారామరాజుకి అది పెద్ద సమస్యగా మారుతుంది. మరోవైపు విశాఖలో జాలరిపేటలో డ్రగ్స్‌కు సంబంధించిన గొడవ జరుగుతుంటుంది.. ఆ కేసుని మీసాల రాజు టేకప్ చేస్తారు.. మరోవైపు జాలరి పేటలో ఉండే డాన్ కరుణ ఆ ప్రాంతాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని ఉంటాడు.. ఈ పాత్రలో హరీష్ ఉత్తమన్ కన్పించారు.. అలాంటి కరుణాకి రైట్ హ్యాండ్: కోటి. పాత్రను మన కథానాయకుడు ఆనంద్ రవి పోషించారు.. కరుణకి , కోటికి ఓ చిన్న గొడవ , కోటి మీనాక్షి ప్రేమికులు కోటి ప్రేమ విషయం నచ్చని కరుణ అతనికి వారం రోజులు టైమ్ ఇచ్చి జాలరిపేటను విడిచి పోవాలని కండిషన్ పెడతాడు..కాగా ఆనంద్ రవి హీరోగా నటిస్తున్న కొరమీను చిత్రాన్ని మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో ఫుల్‌బాటిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీపతి కర్రి దర్శకత్వంలో పెళ్లకూరు సమన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈమూవీ ఈనెల 31న విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన పాటలు,టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇపుడు తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. విడుదలైన ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర్‌రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 31న గ్రాండ్‌గా రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years



## అంతర్జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



స్థానిక బెల్లుపడ ఎల్లమ్మ ఆలయం వద్ద అంతర్జాతీయ రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం మండలం, మున్సిపాలిటీ కార్యవర్గ నియామకం జరిగింది. కన్వీనర్‌గా జన్నెల సూర్యవరప్రసాదరావు, నియోజకవర్గ కార్యదర్శిగా బి.కామేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దక్కత విశ్వనాథరెడ్డి, పి.కోటేశ్వరరెడ్డి, చిరంజీవులురెడ్డి, పాపారావురెడ్డి, గిన్ని వెంకటరమణరెడ్డి, పైల మన్మధరావు, చాట్ల లోహిదాసు, బడియా దొరబాబు, తిప్పన కూర్మారెడ్డి, రెయ్యి కేశవరెడ్డి, అనపాన పితాంబర్‌రెడ్డి, చల్ల మేఘనాథం తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులకు రక్షణ కరువు

**పాతపట్నం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



పాతపట్నం రేంజ్ అటవీశాఖ పరిధిలో వన్యప్రాణులకు రక్షణ కరువైంది. ముఖ్యంగా చుక్కల దుప్పులు తరచూ నీటి కోసం జనావాసాల్లోకి వచ్చి మృత్యుఒడికి చేరుకుంటున్నాయి. మరికొన్ని వేటగాళ్ల బారిన పడుతున్నాయని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మండలంలోని సూర్యనారాయణపురం గ్రామంలో రెండు చుక్కల దుప్పులు కుక్కలదాడికి గురయ్యాయి. స్థానికులు కుక్కల బారి నుంచి రక్షించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ పి.యశస్వి ఎఫ్‌బిఓ లక్ష్మీనారాయణలు సంఘటన స్థలానికి చేరుకుని రెండు దుప్పులను స్వాధీనం చేసుకుని గాయపడిన దుప్పులకు చికిత్స అందించారు. అందులో ఒక దుప్పి చికిత్స పొందుతూ మరణించగా కోలుకున్న దుప్పిని అటవీప్రాంతంలో విడిచిపెట్టినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. మరణించిన దుప్పిని పోస్టుమార్టం అనంతరం దహనం చేశామన్నా

## డిగ్రీ కళాశాలలో అలరించిన రంగోళి పోటీ

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో రంగోళి పోటీలు నిర్వహించారు. సేవ్ గర్ల్ తదితర సూక్తులతో రంగోళి పోటీలు జరిగాయి. ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్‌పాడి, కన్వీనర్ సీతమ్మ, అధ్యాపకులు రామకృష్ణ, గణపతి, సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, దేవరాజు, లోకేష్, బృందావనం, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా కళాశాల ఆవరణలో వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు, రక్షణ అనే కార్యక్రమంపై రోల్‌ప్లే నిర్వహించారు. ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్‌పాడి, కోఆర్డినేటర్ రామకృష్ణ, సీతమ్మ, నాగేశ్వరరావు, ఈశ్వరరావు, రాధ, సంతోష్‌కుమార్, లోకేష్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



స్వయంశక్తి సంఘ సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. 21, 16, 10, 5, 3 వార్డుల ఐదు సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆసరా, సున్నావడ్డీ, చేయూత, లింకేజీ రుణాలు, రుణాల చెల్లింపు తదితర అంశాలపై చర్చించారు. మూడు రాజధానుల ఆవశ్యకతను వివరిం చారు. కార్యక్రమంలో మిషన్ మేనేజర్ జానకిరామారావు, సిఓలు సంతోష్, బాలరాజు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో రైతులకు సన్మానం

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు సన్మానించారు. ఇన్నీసుపేట, బలరాంపురంలలో రైతులు ఇసురు మహలక్ష్మి, దుంగు లక్ష్మమ్మ, దుక్క సీతమ్మ, సీరపు నర్సింహులు, ఇసురు కూర్మయ్య, దండాసి కామమ్మ, దుంగు జోగమ్మ, మకరాపల్లి సీతమ్మ, ఇసురు బలరాం, ఇసురు ధర్మరాజు, బాకి తులసమ్మ, ఇసురు కాంతమ్మ, దుంగు సీతమ్మ, ఇసురు కూర్మారావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గనాయకులు దాసరి రాజు, బాసి భారతిరెడ్డి, రోకళ్ల భాస్కరరావు, రామకృష్ణ, దుంగు భాస్కరరావు, ఇసురు కూర్మారావు, ఇసురు ఆదినారాయణ, ఇసురు దామోదర్, సీరపు శేషగిరి, దుంగు కుమార్, ఇసురు రుషి, ఇసురు ఢిల్లేస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విధిగా రబీ ఈ-పంట నమోదు చేసుకోవాలి

**మెళియాపుట్టి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

ఈ సంవత్సరానికి గాను రబీ కాలంలో రైతులు పండించే మినుములు, పెసలు, రాగులు, పొద్దుతిరుగుడు, నువ్వులు, ఉలవలు, కట్టెలుకు, మొక్కజొన్న మొదలగు పంటలు మీ రైతు భరోసా కేంద్రంలో మీ గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి దానకర్మయ్య తెలిపారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు వర్తిస్తాయని తెలిపారు. రైతులు విధిగా మీ భూమి ఉన్న గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. శుక్రవారం జాడుపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ పంట ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## 27న పోలీస్‌స్టేషన్‌లో సీజ్ చేసిన వాహనాలు వేలం

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

ఈ నెల 27 మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీజ్ చేసిన వాహనాలను వేలం వేస్తున్నట్లు టౌన్ ఎస్సై కె.గోవిందరావు చెప్పారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను వేలం వేస్తున్నట్లు తెలిపారు.

## వ్యవసాయం దండగనే రోజులు పోయి పండగనే రోజులు రావాలి

**నరసన్నపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ సత్యవరంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు జరిగాయి. రైతు ఎప్పుడూ రాజే. రైతే రాజు, అన్నం పారేయడానికి ఒక నిమిషం చాలు కానీ పండించడానికి కొన్ని నెలలు పడుతుంది అన్న అంశంపైన ఒక చిరునాటికను ఎనిమిదో తరగతి విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. అలాగే ఏరువాక సాగాలే అనే జానపద గేయాన్ని 6, 7 తరగతి విద్యార్థిని విద్యార్థులు లయబద్ధంగా చేశారు. టెక్నాలజీ 5జి, 4జీలు కంపెనీలు ఇస్తే కడుపునిండా మెతుకులు ఇచ్చేది రైతు మాత్రమే. వ్యవసాయం దండగనే కాదు వ్యవసాయం పండగనే రోజులు రావాలి. జైజవాన్, జైకిసాన్ అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, గణిత ఉపాధ్యాయులు కేశవరావు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూసమస్యను పరిష్కరించండి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

మండలంలోని కొత్తపేట పరిధి కిష్టిపురం గ్రామ సమీపంలో గల స్థలం విషయమై సమస్యను పరిష్కరించాలని మండలంలోని చిన్నసాన పంచాయతీకి చెందిన బలగ కిరణ్‌రావు, భగవతులు స్వామి ఎస్సై షేక్ ఖాదర్‌బాషా, తహశీల్దార్ జామి ఈశ్వరమ్మలకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ స్థలం తాము కొనుగోలు చేశామని, అదే స్థలంలో కొంత మంది వ్యక్తులు ఆక్రమించి తుప్పలు ఇంటి కబ్జా చేస్తున్నారని, అందులో మొక్కలు నాటుకుంటే వాటిని సైతం తీసివేశారని వారిని గురించి చర్యలు తీసుకోవాలని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు తహశీల్దార్ వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎస్సైని కూడా వివరణ కోరగా తహశీల్దార్‌తో పర్యటించి వివరణ స్పష్టత ఇస్తామని తెలిపారు.

## క్రోమా ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రారంభం

**ఎల్ఎన్‌పేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

క్రిస్మస్, న్యూఇయర్ పండుగల సందర్భంగా క్రోమా ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రారంభించారు. ఓమ్ని ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, టాటా గ్రూప్‌కు చెందిన క్రోమా ఇప్పుడు అత్యంత ఉత్తేజకరమైన ఆఫర్లను గాడ్జెట్స్ అప్లయెన్సెస్‌పై అందిస్తుంది. ఈ ఆఫర్లు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, హోమ్ అప్లయెన్సెస్, టీవీలు మరెన్నో వాటిపై లభిస్తాయి. ఈ సేల్ స్టోర్లతో పాటు క్రోమా డాట్ కామ్‌పై అత్యుత్తమ హాలిడే సీజన్‌గా చెప్పబడుతున్న జనవరి 2, 2023 వరకు లభ్యమవుతాయి. అదనంగా క్రోమా ఇప్పుడు మూడు బ్యాండ్స్‌ను పరిచయం చేసింది. రెడ్-10 శాతం తగ్గింపు, గ్రీన్-5 శాతం తగ్గింపు, వైట్-శాతం రాయితీని స్టోర్ లోపల చేసే కొనుగోళ్లపై లక్కీడ్రా విజేతలకు లభిస్తాయి. ఈ లక్కీ డ్రా బ్యాండ్స్‌ను రెండు దశలలో స్టోర్లలో రిడీమ్ చేసుకోవచ్చు. మొదటి దశలో డిసెంబర్ 23 నుంచి డిసెంబర్ 25, రెండవ దశ డిసెంబర్ 31 నుంచి జనవరి 1, 2023 వరకు ఉంటాయి. సంవత్సరాంతాన్ని పురస్కరించుకుని క్రోమా విస్తృత శ్రేణి ఆఫర్లను తీసుకువచ్చింది. 5జీ స్మార్ట్‌ఫోన్ 12,999 రూపాయల ప్రారంభ ధరతో లభిస్తుంది. దీనికి అదనపు బోనస్‌గా 4999 రూపాయల విలువ కలిగిన స్మార్ట్ వాచ్‌ను పూర్తి ఉచితంగా ఎంపిక చేసిన బ్రాండ్లపై అందిస్తారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరం

**కొత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



సమాజంలోని ప్రతి ఒక్కరికీ హెచ్ఐవి ఎయిడ్స్‌పై పూర్తిస్థాయి అవగాహన అవసరమని ఐసిటిసి కౌన్సిలర్ భాస్కరరావు అన్నారు. శుక్రవారం మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరు మహాసింగి గ్రామ శివారులో గల శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శ్రీచక్రపాణి కళాబృందం వారిచే హెచ్ఐవి/ ఎయిడ్స్‌పై కళాజాత రూపంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి వచ్చే మార్గాలు, లక్షణాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఐసిటిసి కేంద్రంలో హెచ్ఐవి పరీక్షలు చేయించుకుని తమ హెచ్ఐవి స్టేటస్ తెలుసుకోవాలన్నారు. వ్యాధి రాకుండా తీసుకోవల్సిన ముందస్తు జాగ్రత్తలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గేదెల కృష్ణారావు, అధ్యాపకులు ఢిల్లేశ్వరరావు, సురేష్, మహేష్‌బాబు, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, ఐసిటిసి కౌన్సిలర్ భాస్కరరావు, ల్యాబ్ టెక్నీషియన్ జనార్ధనరావు, లింక్ వర్కర్స్ సర్వేశ్వరరావు, లత, శ్రీనివాస్, గెస్ట్ స్వచ్ఛంద సంస్థ పీర్ ఎడ్యుకేటర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**మందస, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవ వేడుక స్థానిక ప్రధా నోపాధ్యాయులు సిహెచ్. విశ్వ నాథం అధ్యక్షతన ఘనంగా జరి గింది. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ రైతులు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక రైతులను కొంతమందిని దుశ్శాలువతో సిబ్బంది అందరూ కలిసి సత్కరించారు. అదే విధంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు రైతుల యొక్క గొప్పతనం గూర్చి చక్కగా వివరించారు. రైతులకు సంబంధించి విద్యార్థులు కొన్ని పాటలు కూడా పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ శివప్రసాద్ మహంతి, ఉపాధ్యాయులు సోమనాథ్, కరుణాకర్, భీమారావు, సుశాంత్‌కుమార్ రౌలో, ఢిల్లీ, నారాయణరావు, తుంబేశ్వర చౌదరి, శశి, తనూజ, మోహనరావు, హరితరాణి, రమణారావు, వేణుగోపాల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

**మందస, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



మందస పట్టణంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు అట్టహాసంగా ముగిసాయి. వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడా జట్లు మధ్య పోటీలు రసవత్తరంగా జరిగాయి. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలను రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించగా ఈ పోటీలలో అండర్ 17 బాలుర విభాగంలో శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానంలో, విజయనగరం జిల్లా ద్వితీయ స్థానంలో, అనంతపురం తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. బాలికల విభాగంలో విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలోనూ, అనంతపురం జిల్లా ద్వితీయ స్థానంలోనూ, కడప జిల్లా తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో మందస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి లక్ష్మణరావు, ఎంపీపీ దొక్కరి దానయ్య, జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షులు పి.సుందరరావు, జిల్లా వ్యాయామ సంఘ అధ్యక్షులు ఎం.వి.రమణ, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ బి.వి.రమణ, వివిధ పాఠశాలల పీడీలు, కోచ్‌లు, టీం మేనేజర్లు పాల్గొన్నారు.

## జాతీయ రైతుల దినోత్సవం

**ఆమదాలవలస, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామ్మోహన్‌రావు ఆదేశాలుతో ఆమదాలవలస నియోజకవర్గ నాయకులు పైడి మురళీమోహన్, కార్యకర్తల ఆధ్వర్యంలో జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పొలంలో కొంత మంది రైతుల దగ్గరికి వెళ్లి మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం అధినేత చేసిన సేవలు మరియు మన ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ విధంగా రైతులకు అండగా ఉంటారో వివరించడం జరిగింది. రైతులకు జనసేన పార్టీ తరపున సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ధనుంజయరావు, విజయ్, ఈశ్వరరావు, రాజారావు, కోటేష్, రాము, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ హబ్ సెంటర్‌లో ఉపాధి కోర్సులు

**ఆమదాలవలస, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివీద్ధి సంస్థ నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ హబ్ సెంటర్లలో ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా ఆమదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జనవరిలో డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి.సాయి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు టెన్త్ నుంచి పీజీ విద్యార్హత కలిగి 18-27 ఏళ్లలోపు వయసున్న స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులు. ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సుకు మాత్రం టెన్త్ నుంచి పీజీ విద్యార్హత, 18-27 ఏళ్ల లోపు వయసు కలిగిన పురుషులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్లుతో పాటు ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కోసం 7569077449 సెల్ నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## వినియోగించే ప్రతి వస్తువుపై అవగాహన కలిగి ఉండాలి

**హిరమండలం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో హిరమండలం వినియోగదారుల అధ్యక్షుడు ఎ.వి.సురేష్ న్యాయ పరిష్కారంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహశీల్దార్ బి.మురళిమోహనరావు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వినియోగదారులేనని మన దైనందిన జీవితంలో మనం ఉపయోగించే వస్తువులు మరియు సేవలు పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎంపీడిఓ బొడ్డేపల్లి శైలజ మాట్లాడుతూ మనం ఏది కొన్న ఎలాంటి సేవలు ఉపయోగించుకున్న ఖచ్చితంగా బిల్లు తీసుకోవాలని సూచించారు. మన దగ్గర బిల్లు ఉన్నట్లయితే మనకు ఏదైనా నష్టం కలిగినప్పుడు వినియోగదారులు కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చునని తెలిపారు. సిఎస్‌డిటి ఆర్.రవి మాట్లాడుతూ కన్సూ్యమర్స్ కమిషన్‌లో అతి తక్కువ ఫీజుతో న్యాయం పొందవచ్చునని, 5లక్షల రూపాయల వరకు ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగానే వినియోగదారులు న్యాయం పొందవచ్చునన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వకృత్వ మరియు వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ర్యాలీని మండల వినియోగదారుల అధ్యక్షులు ఎ.వి.సురేష్ సారథ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆర్.గోపాలరావు, ఎట జి.సురేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 31లోగా అంగన్వాడీ హెల్పర్ కొరకు ధరఖాస్తు చేసుకోవాలి

**బూర్జ, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

పాలకొండ సిడిపిఓ పరిధిలో ఉన్న బూర్జ మండలం ఉప్పినివలస పంచాయతీ ఎబిసి పేట గ్రామంలో అంగన్వాడీ హెల్పర్ పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ పిఓ గీతారాణి తెలిపారు. 7వ తరగతి ఉత్తీర్ణులై 21 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల, ఓసిలై ఉండి స్థానిక వివాహితైన మహిళకు మాత్రమే అర్హత ఉందని ఆమె తెలిపారు. అర్హత ఉన్న వారు ఈ నెల 31లోగా ధరఖాస్తు చేసుకోవాలని పిఓ కోరారు.

## టాలెంట్ టెస్ట్ విజేత గడియా సుశ్మిత

**పాతపట్నం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



పాతపట్నం మండల స్థాయిలో ఈ నెల 2వ తేదీన మహేంద్ర డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్కాలర్‌షిప్ టెస్ట్‌లో స్థానిక విద్యానికేతన్ జూనియర్ కళాశాలకు చెందిన గడియ సుశ్మిత మండలస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన మొత్తం 8 కళాశాలల నుంచి 683 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ టాలెంట్ టెస్ట్‌లో సుశ్మిత 75 శాతం మార్కులతో ప్రథమస్థానం సాధించడం గొప్ప విషయమని విద్యానికేతన్ కళాశాల అధినేత వై.శాంతిరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం మహేంద్ర కళాశాల డైరెక్టర్లు శాసనపురి మధుబాబు, ఎరుకోల కిరణ్‌లు కలిసి సుశ్మితకు సర్టిఫికేట్‌తో పాటు మూడువేల రూపాయలు స్కాలర్‌షిప్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణితంపై కార్యక్రమాలు

**సారవకోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

ప్రపంచ గణిత శాస్త్రవేత్త మేధావి శ్రీనివాసరామానుజన్ 136 జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన గురించి వివరించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలు సారవకోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కెజిబివి, కిన్నెరవాడ, అలుదు, బుడితి, చిన్న కిట్టాలపాడు, సవర బొంతు ఆశ్రమ పాఠశాలలో గణితంపై పోటీ పరీక్షలు నిర్వహించి వివిధ రకాల కార్యక్రమాలు గణిత ఉపాధ్యాయులు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

## భారత వైమానిక దళంలో డాక్టర్ సుధ

**సోంపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



సోంపేట మండలం సిరిమామిడి పంచాయతీ ఎర్రముక్కాం గ్రామానికి చెందిన అంబటి సుధ భారత త్రివిధ దళాలకు చెందిన వైమానిక దళంలో డాక్టర్‌గా 4వ ర్యాంకు ఆల్ ఇండియాలో దక్కించుకుంది. వైమానిక దళం హైదరాబాద్‌లో ఉద్యోగం పొందింది. చిన్నప్పటి నుంచి డాక్టర్ అవ్వాలని తపనతో ఎంబిబిఎస్, ఎన్ఆర్ఐ కాలేజీ విశాఖపట్నంలో పూర్తి చేసింది. ఇటీవల కాలంలో ఎన్‌టిపిసి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా ఎంపికైనప్పటికి భారత సైన్యంలో సేవ చేయాలనే తపనతో స్థానిక దళంలో డాక్టర్‌గా చేరానని సుధా తెలిపింది. సుధ తండ్రి కృష్ణమూర్తి ప్రస్తుతం మందస మండలం బాడపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లి గీతాంజలి గృహిణి తన విజయానికి తల్లిదండ్రులతో పాటు తన మామయ్య ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ దిలీప్‌కుమార్ అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని సుధ తెలిపింది. సుధకి స్థానిక సర్పంచ్ ఎంపిటిసితో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## అల్తిలో గిరిజన రైతులకు సబ్సిడీపై రాగి విత్తనాలు పంపిణీ

**కొత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం అల్తి ఏరియా గిరిజన పంచాయతీ తామరగూడ గ్రామంలో కురిగాం రైతు భరోసా కేంద్రం ద్వారా వ్యవసాయశాఖ శుక్రవారం 80 మంది గిరిజన రైతులకు 90శాతం సబ్సిడీపై రాగి విత్తనాలను అల్తి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఎస్.విజయ్‌కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్ నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా వీఎఎ నవీన్ మాట్లాడుతూ సబ్సిడీపై అందించిన విత్తనాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్తి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఎస్.విజయ్‌కుమార్, వీఎఎ సిహెచ్ నవీన్, గ్రామ వాలంటీర్లు భాస్కరరావు, సిమ్మయ్య, సరోజినిలతో పాలు 80 మంది గిరిజన రైతులు పాల్గొన్నారు.

## అభ్యుదయ నూతన కార్యవర్గం ఎన్నిక

**పలాస, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



వజ్రపుకొత్తూరు మండలం బెండిగేటులోని అభ్యుదయ ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా కోనారి అప్పారావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షునిగా నక్క తిరుపతిరావు, కార్యదర్శిగా రామ్మూర్తి, సహాయ కార్యదర్శిగా యోగి, కోశాధికారిగా వెంకటరావు, ఉపకోశాధికారిగా తిరుపతిరావును సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ సంఘ పటిష్టతకు కృషి చేస్తానని చెప్పారు. కార్మికుల సమస్యలపై స్పందించి వారికి న్యాయం చేసే దిశగా పని చేస్తానని చెప్పారు.

## రానున్న సంక్రాంతి పండగ సీజన్‌లో అప్రమత్తంగా ఉండాలి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



ప్రజలు రానున్న సంక్రాంతి పండగ సీజన్‌లో అప్రమత్తంగా ఉండాలని టెక్కలి సిఐ ఎస్.సూర్యచంద్రమౌళి కోరారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానాస్పదంగా సంచరించిన వ్యక్తులు గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, జూదం పూర్తిగా నిర్మూలించాలని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు సర్పంచ్‌లు సహకరించాలని ఆయన కోరారు. బంధువుల ఇళ్లకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బంగారానికి మెరుగు పెడతామని గ్రామాల్లో వచ్చిన వారి దగ్గర మోసపోవద్దని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్సై షేక్ ఖాదర్‌బాషా, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, శ్రీజగన్నాథపురం సర్పంచ్ ప్రతినిధి నూక సత్యరాజు, చిట్టివలస సర్పంచ్ ఎస్.వెంకటరమణ, చిన్నసాన సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య, రామేశ్వరం ఎంపిటిసి ప్రతినిధి పంకు రాము, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**బూర్జ, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



సింగన్నపాలెం సిఎస్‌పి రోడ్డులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉప్పినవాస గ్రామానికి చెందిన కరపాటి కుసేల్ అనే యువకుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఒక కాలు కూడాపోయింది. స్థానికులు తెలియజేసిన వివరాలు ప్రకారం మండలంలో గల ఉప్పినివలస గ్రామానికి చెందిన కరాపాటి కుసేల్ కొల్లివలస జంక్షన్ నుంచి తన స్వగ్రామమైన ఉప్పినివలస గురువారం రాత్రి తన బైక్‌పై వస్తుండగా మార్గమధ్యలో గల సింగన్నపాలెం గ్రామ కూడలి వద్ద ఆమదాలవలస వైపు నుంచి పాలకొండ వెళ్తున్న బొలేరో వ్యాన్ ఢీకొంది. దీంతో కుశేలుకు బలంగా దెబ్బలు తగిలాయి. కుడికాలు పూర్తిగా తెగి దూరంగా పడిపోయింది. కుడి చేయికి కూడా బలంగా దెబ్బలు తగలడంతో స్థానికులు గమనించి 108 వాహనానికి సమాచారం తెలియజేయడంతో సిబ్బంది వచ్చి హుటాహుటిన రాగోలు జెమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వైద్యం పొందుతున్నాడు. కుశేల్ ఆటోడ్రైవర్, ఈయనకు భార్య రమాదేవి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ క్షత గాత్రునికి పరామర్శించారు.

## వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగిసిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమం

**కొత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



స్థానిక వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో గిరిజన యువతీ యువకులకు ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల శిక్షణ ఇవ్వడమైంది. రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసినట్లు సంస్థ సిబ్బంది తెలిపారు. శిక్షణలో భాగంగా గిరిజన రైతులకు ప్రకృతి వ్యవసాయం ఉద్దేశ్యం లక్ష్యం ఉపయోగాలు తదితర అంశాలతో పాటు పురుగు మందులు,రసాయన ఎరువుల వలన కలిగే నష్టాలపై అవగాహన పరిచారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఘన ద్రవ జీవామృతం కషాయాలు ఉపయోగించే సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయవచ్చున్నారు. ఏడాదిలో 365 రోజులు భూమిని కప్పి ఉండే పంటలు వేయాలని సుభాష్ పాలేకర్ విధానాలు గ్రామస్థాయిలో అనుసరించి ఆర్థికాభివృద్ధి సాధించవచ్చున్నారు. అలాగే జీడిపై కషాయాలు పిచికారీ చేయాలని అదే విధంగా గుళి రాగి పద్ధతిలో పంటలు వేయాలన్నారు. ఆర్డీఎస్‌ను ప్రతి రైతుతో పంటలు వేయించాలని రిసోర్సు పర్సన్లు తెలిపారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్లు కె.దాసునాయుడు, పి.నాగేశ్వరరావు, వెలుగు అసోసియేషన్ సిబ్బంది ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది ఎం.శివప్రసాద్, అంభోజి, 12 గ్రామాలకు చెందిన 31 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై ప్రజాభిప్రాయసేకరణ సభ

**సారవకోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త**

ఎంఎస్, ఎస్‌జిఎస్ కలర్ గ్రానైట్ మైన్స్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం సంస్థ వారు సర్వే నెం 199 జరాలి మధనాపురం పంచాయతీ పరిధిలో ఉన్న 8.427 హెక్టార్లులో గ్రానైట్ క్వారీ తవ్వకాలు పనులు ప్రారంభించుటకు గురువారం మదనాపురం గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ సభ ఏర్పాటు చేయగా టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పర్యావరణం పరిరక్షణ సంరక్షించేందుకు అన్ని రకాల సౌకర్యాలు పనులు చేయించాలని ఆదేశించారు. సంస్థ అధినేతలు అందుకు తగిన పనులు చేయిస్తారని తెలిపారు. పనులు ప్రారంభించడం వలన ప్రజలకు జీవనోపాధి కలుగుతుందని ప్రజలు అన్నారు. కార్యక్రమంలో పిసిబి శాఖ ఇంజనీరింగ్ అధికారులు, తహశీల్దార్ ప్రవల్లికప్రియ, సర్పంచ్ పి.స్వాతి మోహనరావు పాల్గొన్నారు.

24-12Pg10exHMNWJQE:Layout 1 12/24/22 12:33 AM Page 1



## రెండోటెస్టు తొలి ఇన్నింగ్స్..

# 314 పరుగులకే భారత్ ఆలౌట్!



**ఢాకా:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 314 పరుగులకు ఆలౌట్ అయింది. వికెట్‌నష్టపోకుండా 19 పరుగులతో రెండోరోజు ఆటను ప్రారంభించిన టీమిండియాను బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ దెబ్బతీసాడు. వరుస ఓవర్లలో కెఎల్‌రాహుల్‌పది, శుభమన్‌గిల్ 20లను ఎల్బీగా పెవిలియన్ పంపించాడు. దీనితో భారత్ 38 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. ఈదశలో ఛతేశ్వర్‌పుజారా 55 బంతుల్లో 24, కోహ్లీ 73 బంతుల్లో 24,టీమిండియాను ఆదుకునే యత్నంచేసారు. కానీ పుజారాను తైజుల్ ఔట్‌చేయడంతో టీమిండియా లంచ్‌సమయానికి మూడువికెట్లనష్టానికి 86 పరుగులేచేసింది. ఓర్పుతో ఆడిన విరాట్‌కోహ్లీని టస్కిన్ అహ్మద్ ఔట్‌చేయడంతోభారత్ 94 పరుగులకే నాలుగువికెట్లునష్టపోయింది. ఈదశలో రిషబ్‌పంత్ 105 బంతుల్లో 93 పరుగులుచేసాడు. శ్రేయస్ అయ్యర్ 105 బంతుల్లో 87 పరుగులుచేసి టీమిండియాను ఆదుకున్నారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 159 పరుగులుజోడించారు. దూకుడుగా ఆడినపంత్ సెంచరీచేస్తాడనుకున్నారు. కానీ మెహదీ హసన్‌బౌలింగ్‌లో 93 పరుగులవద్ద ఔట్ అయి శతకం చేజార్చుకున్నాడు. శ్రేయస్ అయ్యర్‌సైతం 87 పరుగులకే వెనుదిరిగాడు.

చివరిలో అశ్విన్ 12, ఉమేష్‌యాదవ్14, ఉనద్కత్ 14 పర్వాలేదనిపించడంతో భారత్ 314 పరుగులకు ఆలౌట్ అయింది. బంగ్లా స్పిన్నర్లు తైజుల్ ఇస్లామ్, షకీల్ అల్‌హసన్‌లకు తలోనాలుగు వికెట్లు దక్కాయి. చివరిసెషన్‌లో ఆరుఓవర్లు బ్యాటింగ్‌చేసిన బంగ్లా వికెట్‌నష్టపోకుండా ఏడు పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు కీలకమైన 87 పరుగుల ఆధిక్యం లభించింది. ఢాకా టెస్టు తొలిరోజు బంగ్లాదేశ్ 227 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. మోమినుల్ 84 పరుగులతో బంగ్లాతరపున టాప్ స్కోరర్‌గానిలిచాడు. బారత బౌలర్లలో ఉమేష్‌యాదవ్, అశ్విన్‌లకు తలో నాలుగు వికెట్లు లభించగా 12 ఏళ్ల తర్వాతటెస్టుల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన జయదేవ్ ఉనద్కత్ రెండు వికెట్లు తీసాడు.



## వేలంలో శామ్‌కర్రన్‌కు రికార్డుధర

### రూ.18.50 కోట్లకు పంజాబ్‌కింగ్స్ సొంతం

**కోచ్చి:** ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్‌కర్రన్ ఐపిఎల్ వేలంలో రికార్డు సాధించాడు. ఐపిఎల్‌లో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా నిలిచాడు. హోరాహోరీగాసాగిన వేలంలో పంజాబ్‌కింగ్స్ ఆతడిని రూ.18.50 కోట్లు వెచ్చించి సొంతంచేసుకుంది. ఐపిఎల్ చరిత్రలో ఈపాటి భారీ ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా కర్రన్ రికార్డుబ్రేక్‌చేసాడు. తాజాగా ఇంగ్లండ్ ఆటగాడు ఆ రికార్డునుబ్రేక్‌చేసాడు. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన కర్రన్‌ను దక్కించుకోడానికి ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. చివరివరకూ చెన్నై సూపర్‌కింగ్స్, పంజాబ్‌కింగ్స్ ఆతడికోసం ధరను పెంచుకుంటూపోయాయి. చివరిలో లక్నో సూపర్‌జెయింట్స్ బరిలోకి దిగినప్పటికీ రూ.32.2కోట్ల పర్స్ ఉన్న పంజాబ్‌కింగ్స్ భారీ ధరకు దక్కించుకుంది. గతంలో చెన్నై జట్టుతరపున సామ్ కర్రన్ ఆడటంతో ఆతడిని తిరిగి దక్కించుకోడంకోసం సిఎస్కె చివరివరకూ ప్రయత్నించింది. కానీ ఫ్రాంచైజీవద్ద 20.45 కోట్ల పర్స్‌మాత్రమే ఉండటంతో వెనక్కితగ్గింది. టి20 ప్రపంచకప్‌లో శామ్‌కర్రన్ అదరగొట్టేప్రదర్శనచేసాడు. ఆరుమ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీయడంతోపాటు ఫైనల్‌లో పాకిస్థాన్‌పై కేవలం 12 పరుగులుఇచ్చి మూడు వికెట్లు తీసాడు. ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా ఎంపికయ్యాడు. పొదుపుగా బౌలింగ్‌తోపాటు లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు విలువైన పరుగులుచేసాడు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్‌కూడా ఐపిఎల్ వేలంలో భారీ ధర పలికాడు. రూ.2 కోట్ల బేస్‌ధరతో వేలంలోకి వచ్చిన ఆతడు రూ.17 కోట్లకు అమ్ముడుపోయాడు. గ్రీన్‌కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్రంగాపోటీపడ్డాయి. చివరకు రూ.17.50 కోట్లకు ముంబై ఇండియన్స్ కొనుగోలుచేసింది. బెన్‌స్టోక్స్‌ను చెన్నై సూపర్‌కింగ్స్ రూ.16.25 కోట్లకు కొనుగోలుచేసింది.

## ముగ్గురు ఆల్‌రౌండర్లకు

# రూ.52.25కోట్లు

### ఐపిఎల్ వేలంలో ఆల్‌రౌండర్లదే హవా



**కోచ్చి:** ఐపిఎల్ 2023 వేలంలో ఆల్‌రౌండ ర్లకు కాసులు కురిసాయి. రెండో సెట్‌లో ఆల్‌రౌండర్లు వేలానికిరాగా వారిని దక్కిం చుకోడంకోసం ఫ్రాంచైజీలె పోటీపడ్డాయి. దీనితో ఐపిఎల్ వేలంలో రికార్డులుబ్రేకన అయ్యాయి. తమవద్ద పర్స్ తక్కువగా ఉన్నా కామెరాన్‌గ్రీన్, బెన్‌స్టోక్స్‌లను సాధించేందుకు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ వెనుకంజవేయలేదు. ఇంగ్లండ్‌కప్ గెలుపులో కీలకంగా ఉన్న శామ్‌కర్రన్ 18.5 కోట్లతో పంజాబ్‌కింగ్స్ కు వెళ్లాడు. ఆకాసేపటికే ఆసీస్‌బ్యాటర్ కామెరాన్ గ్రీన్‌ను 17.5 కోట్లకు ముంబై ఇండియన్స్ కొనుగోలుచేసింది. టి20 ప్రపంచకప్‌కుముందు భారత్‌తో ఆసీస్‌మూడు టి420ల సిరీస్‌లో ఓపెనర్‌గా దిగిన ఈ ఆల్‌రౌండర్ మెరుపు అర్ధసెంచరీలతో సత్తాచాటాడు. ఐపిఎల్‌చరిత్రలో అత్యధిక ధరపలికిన రెండోక్రికెటర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్‌కూడా గరిష్టధర పలికాడు. స్టోక్స్‌ను చెన్నైసూపర్‌కింగ్స్ 16.25 కోట్లకు దక్కించుకుంది. ఒక ఆటగాడికోసం సిఎస్కె ఇంతధర వెచ్చిడం ఇదే తొలిసారి. ఐపిఎల్ చరిత్రలో అత్యధిక ధరపలికన మూడో ఆటగాడిగా స్టోక్స్‌నిలిచాడు. మినీ వేలంలో మగ్గురు ఆల్‌రౌండర్లుకలిసి రూ.52.25 కోట్ల భారీ ధరకు అమ్ముడుపోయారు. కరిబియన్ ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ.5.75 కోట్లకు కొనుగోలుచేసింద.ఇ పాకిస్థాన్‌లో జన్మించిన జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్‌రజాను రూ.50 లక్షల బేస్‌ధరకే పంజాబ్‌కింగ్స్ కొనుగోలుచేసింది.

## సెలక్టర్ పోస్టులకు

# సచిన్, సెహ్వాగ్, ధోనీ

### ఆకతాయిల ఈమెయిల్స్‌తో విస్తుపోయిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** బిసిసిఐ పురుషులసీనియర్‌జట్టు సెలక్టర్లపదవికోసం ఇటీవలే అనేకమంది దరఖాస్తుచేసారు. ఆదరఖాస్తులుపరిశీలించిన కొన్ని సివిలనుచూసి అధికారులు విస్తుపోయారు. మాజీదిగ్గజాలు సచిన్ టెండూల్కర్, వీరేంద్రసెహ్వాగ్‌లతోపాటు టీమిండియా మాజీ సారథి మహేంద్రసింగ్‌దోనీ పేర్లతో దరఖాస్తులు కనిపించాయి. అయితే ఇవన్నీ కొందరు ఆకతాయిలు నకిలీ ఇమెయిల్ ఐడిలతో పంపించినట్లు తేలడంతో బిసిసిఐ విస్తుపోయింది. ఐదుగురుసభ్యుల ప్యానెల్‌కోసం బిసిసిఐకి 600కిపైగా ఈమెయిల్ దరఖాస్తులు వచ్చాయి. వాటిలో కొన్ని దరఖాస్తులను సచిన్, సెహ్వాగ్, ధోనీ పేర్లతో ఉన్న స్పామ్ ఐటిలతో పంపించారు. అంతేకాకుండా పాకిస్తాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్‌హక్‌పేరుతోకూడా దరఖాస్తులు వచ్చాయి. బిసిసిఐ సమయం వృధాచేసేందుకు కొందరు ఆకతాయిలు ఇలాచేసారని బిసిసిఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే ఐదుపోస్టులకోసం పదిమందిని షార్ట్‌లిస్ట్‌చేసినట్లు తేలింది. టి20 ప్రపంచకప్ సమరం నుంచి టీమిండియా సెమీస్‌నుంచే నిష్క్రమించిన తర్వాతచేతన్‌శర్మ నాయకత్వంలోని సెక్షన్‌కమిటీని బిసిసిఐ తొలగించింది. అయితే కొత్త సెలక్టర్లను నియమించేవరకూ ప్రస్తుత ప్యానెల్ విధులుకొనసాగిస్తుంది. కొత్తప్యానెల్‌కోసం మాజీ లెఫ్టఆర్మ్ స్పిన్నర్ మనిందర్‌సింగ్; మాజీ ఓపెనర్ శివసుందర్‌దాస్, వినోద్ కాంబ్లిలు దరఖాస్తుచేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను బిసిసిఐ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## భారీ ధరకు అమ్ముడుపోయిన

# నికోలస్‌పూరన్



**కోచ్చి:** వెస్టిండీస్ మాజీ కెప్టెన్ నికొలస్ పూరన్‌కు లక్ తలుపుతట్టింది. ఐపిఎల్ మినీ వేలంలో పూరన్‌ను రూ.16 కోట్లకు లక్నో సూపర్‌జెయింట్స్ సొంతంచేసుకుంది. వేలం చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడయిన వికెట్‌కీపర్‌గా నికోలస్‌పూరన్ నిలిచాడు. అయితే గత ఏడాది ఫిబ్రవరిలోజరిగిన ఐపిఎల్‌మెగా వేలంలో పూరన్‌ను 10.75 కోట్లకు ఎస్ఆర్‌హెచ్ దక్కించుకుంది. 14 మ్యాచ్‌ల్లో 306 పరుగులుచేసిన పూరన్ పెద్దగారాణించకపోవడంతో మినీవేలానికిముందు ఆతడిని వదిలేసింది. రూ.2కోట్ల కనీసధరతో వేలానికి వచ్చి 16 కోట్లకు అమ్ముడుపోవడం పూరన్‌కే సాధ్యం. తర్వాత టి2ఈ0 ప్రపంచకప్‌లోనూ విండీస్ దారుణంగా విఫలం అయింది. ఆతని కెప్టెన్సీలోని వెస్టిండీస గ్రూప్‌దశకే పరిమితం అయింది. తర్వాత వెస్టిండీస్‌కెప్టెన్‌గా తప్పుకున్నాడు. ఇంత నెగిటివ్ ఉన్నా పూరన్‌కు ఎల్లెస్జీ భారీ ధరను వెచ్చించింది.

# 6వేల కోట్లు చెల్లించేందుకు ఫేస్‌బుక్ సిద్ధం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** కేంబ్రిడ్జి అనలిటికాకు యూజర్ల డేటాను అక్రమంగా విక్రయించిందంటూ వచ్చిన వివాదానికి ముగింపు పలికేందుకు ఫేస్‌బుక్ సిద్ధమైంది. ఈ కేసును పరిష్కరించుకునేందుకు 725 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.6వేల కోట్లు చెల్లించేందుకు మాతృ సంస్థ మెటా ముందుకు వచ్చింది. దీనికి ఈ కేసును విచారిస్తున్న న్యాయమూర్తి అనుమతి లభించాల్సి ఉంది. ఒకవేళ అదే జరిగితే ప్రపంచంలో సమాచార గోప్యత నిబంధనల ఉల్లంఘనల కింద చెల్లించిన అత్యధిక జరిమానాగా ఇది నిలుస్తుంది. అలాగే ఓ ప్రైవేట్ ఫిర్యాదును పరిష్కరించుకునేందుకు ఫేస్‌బుక్ చెల్లించిన అతిపెద్ద మొత్తం కూడా ఇదే అవుతుంది. 2018లో ఈ వివాదం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని సంరక్షించడంలో ఫేస్‌బుక్ విఫలమైందని, ఈ కేసులో యూజర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. సంస్థ అంతర్గత సమాచారాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి దానికి సంబంధించిన




ఆధారాలను సంపాదించారు. దీంతో చేసేది లేక మెటా వివాదాన్ని పరిష్కరించుకునేందుకు సిద్ధమైంది. ఒకవేళ విచారణ కోసం పట్టుబట్టి, కేసులో ఓడిపోయి ఉంటే మెటా ఇంకా భారీ మొత్తంలో జరిమానా చెల్లించాల్సి వచ్చేది. ఈ ముప్పును పసిగట్టి మార్క్ జుకర్‌బర్గ్ నేతృత్వంలోని సంస్థ ఉమందే జాగ్రత్తపడింది. యూజర్లు, వాటాదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా వెల్లడించింది. మరోవైపు యూజర్ల డేటా రక్షణకు సంబంధించిన విధానాల్ని సమీక్షించినట్లు పేర్కొంది.

## ఆర్థికవృద్ధికి మద్దతు అవసరం: జయంత్ ఆర్ వర్మ

**ముంబై, డిసెంబరు 23:** భారత దేశ ఆర్థిక వ్యవస్థ 'అత్యంత బల హీనంగా' ఉందని దాని మద్దతుకు మూలధన పెట్టుబడులు, ప్రైవేట్ వినియోగం పెరగాల్సిన అవసరం ఉందని ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) సభ్యుడు జయంత్ ఆర్ వర్మ అన్నారు. ఆర్థిక వృద్ధికి ప్రధానంగా ఎగుమతులు, ప్రభుత్వ వ్యయం, మూల ధన పెట్టుబడి, ప్రైవేట్ వినియోగం అనే నాలుగు అంశాలు కీలకమని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో ప్రపంచ మందగమనం కారణంగా ఎగుమతుల వృద్ధి తగ్గింది. ఈ నెల ప్రారంభంలో ఆర్‌బిఐ 2023 ఆర్థిక సంవత్సరం కోసం దాని వృద్ధి అంచనాలను ఇంతకుముందు ఉన్న 7శాతం నుంచి 6.8శాతానికి సవరించింది. అయితే ప్రపంచ బ్యాంకు దాని జిడిపి వృద్ధి అంచనాను 6.9శాతానికి సవరించినట్లు వర్మ పేర్కొన్నారు. ఇంకా జయంత్ ఆర్ వర్మ మాట్లాడుతూ, భారత్ ప్రపంచంలోని అనేక ఇతర దేశాల లాగా మాంద్యం ముప్పును ఎదుర్కోలేదని, ఈ రోజు ప్రపంచంలోని ఇతర పెద్ద ఆర్థిక వ్యవస్థల కంటే భారత ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా ఉందని అన్నా రు. భారత దేశం డెమోగ్రాఫిక్ డిమాండ్ ప్రయోజనాలను అనుభవిస్తోంది. అందువల్ల దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధిక వృద్ధి అవసరమని వర్మ సూచించారు. ఈ సంవత్సరం కరెనీ తగ్గుదల వల్ల కరెంట్ ఖాతా లోటు తగ్గుతుంది. కానీ ఇది నియంత్రించదగిన పరిమితుల్లో ఉంటుంది. అలాగే నవంబరులో భారతదేశ ఎగుమతులు 0.59 శాతం నుంచి 31.99 బిలియన్ డాలర్లకు ఫ్లాట్ వృద్ధిని నమోదు చేశాయి. ఈ నెలలో వాణిజ్య లోటు 23.89 బిలియన్ డాలర్లకు విస్తరించినట్లు ఆయన తెలిపారు.




## స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు

### రూ.8 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. వరుసగా నాలుగో సెషన్‌లో నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించక పోవడంతో సూచీలు భారీ నష్టాల్ని మూటగట్టుకున్నాయి. రూపాయి బలహీనతలు, చమురు ధరలు పెరగడం, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడం వంటి పరిణామాలు కూడా మార్కెట్ల సెంటిమెంటును దెబ్బతిశాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న కరోనా కేసులతో పాటు, వడ్డీరేట్లను అమెరికన్ ఫెడ్ మళ్లీ పెంచుతుందనే అంచనాలతో ఇన్వెస్టర్లు సెంటిమెంట్ దెబ్బతిన్నది. దీంతో వారు అమ్మకాలకు మొగ్గుచూపారు. చివరికి సెన్సెక్స్ 980 పాయింట్లు క్షీణించి 59,845 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 320 పాయింట్లు నష్టపోయి 17,806 పాయింట్ల వద్దకు చేరింది. దీంతో ఒక్కరోజే దాదాపు రూ.8లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. ఒక్క టైటాన్ కంపెనీ మాత్రమే తటస్థంగా ముగిసింది. మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిసాయి. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎస్‌బిఐ,న బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టెక్ మహీంద్రా, ఎల్అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, ఐటిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి సంస్థల షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.82 రూపాయల వద్ద నిలిచింది.



# వాణిజ్యం

## ముఖేష్ చేతికి రిలయన్స్ ఇన్‌ఫ్రా

**ముంబై, డిసెంబరు 23:** అప్పుల ఊబిలో కూరుకు పోయిన అనిల్ అంబానీ కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ విక్రయం పూర్తయింది. కంపెనీ ఆస్తులను దక్కించుకున్నది ఎవరో కాదు సోదరుడు ముఖేష్ అంబానీ కావడం విశేషం. దీంతో జియో అనుబంధ రిలయన్స్ ప్రాజెక్ట్స్ అండ్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ చేతికి రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ ఆస్తులు చేరుకున్నాయి. అనిల్ అంబానీకి చెందిన టవర్స్ అండ్ ఫైబర్ ఆస్తులను 100 శాతం వాటాను రూ.3,720 కోట్లకు టెలికం దిగ్గజం రిలయన్స్ జియో ఎట్టకేలకు దక్కించుకుంది. ఇందుకోసం జియో అనుబంధ సంస్థ డబ్బును ప్రత్యేక ఎస్‌బిఐ ఎస్క్రో అకౌంట్లోకి జమ చేసింది. దీంతో దేశవ్యాప్తంగా కంపెనీకి ఉన్న 43,540 మొబైల్ టవర్లతో పాటు 1.78లక్షల కిలోమీటర్లు పొడవైన ఫైబర్ ఆస్తులు జియో వశం చేసుకుంది. అనిల్ అంబానీకి చెందిన అనేక కంపెనీలు లిక్విడిటీ ప్రక్రియను ఎదుర్కొంటున్నాయి. అయితే ఈ కంపెనీలకు దక్కించుకునేందుకు చాలా కంపెనీలు పోటీ పడుతున్నాఇయ. ఇందులో భాగంగా రిలయన్స్ నావల్ డిఫన్స్ అండ్ ఇంజినీరింగ్ వ్యాపారాన్ని కొనుగోలుకు హాజెల్-స్వాన్ కన్సార్టియం ప్రపోజ్ చేసిన ప్రణాళికను నేషనల్‌కంపెనీలా ట్రిబ్యునల్‌ను అంగీకరించింది. అహ్మదాబాద్ ప్రత్యేక బెంజ్ శుక్రవారం ఆమోదాన్ని తెలిపింది. ఇదే క్రమంలో జిందాల్ స్టీల్ అండ్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దాఖలు చేసిన అప్పీళ్లను ఎన్‌సిఎల్‌టి తిరస్కరించింది. రిలయన్స్ నావల్‌కు చెందిన దాదాపు 95శాతం రుణదాతలు అనుకూలంగా ఓటు వేయడంతో హాజెల్ మర్కంటైల్ కన్సార్టియం రిజల్యూషన్ ప్లాన్ ఇప్పటికే ఆమోదించబడింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో రిలయన్స్ జియో జతకట్టింది. ఐఒసి పెట్రోల్ బంకులకు అవసరమైన నెట్‌వర్క్ సర్వీసుల నిర్వహణ బాధ్యతలను రిలయన్స్ జియో చేతికి దక్కాయి.



## 'ద్రోణాచార్య' లిస్టింగ్ అదుర్స్


**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లో భారీ నష్టాలు నమోదవుతున్న తరుణంలో లిస్ట్ అయిన ద్రోణాచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ కంపెనీ షేర్లు ప్రీమియంలో జాబితా కావడంతో ఇన్వెస్టర్లు భారీగా లాభపడ్డారు. తొలిరోజు 93 శాతం ప్రీమియంతో లిస్ట్ అయిన ద్రోణాచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ షేర్ల రికార్డు కొనసాగి రూ.54 షేర్ రూ.102 వద్ద లిస్ట్‌కావడంతో పాటు ఆ తర్వాత 5శాతం అప్పర్ సర్క్యూట్‌కి చేరి రూ.107.10 స్థాయికి చేరుకున్నాయి. ఇటీవటి కాలంలో వచ్చిన కొన్ని ఐపిఒల పనితీరు బాగానే ఉన్నప్పటికీ ఈ రేంజ్ ప్రాఫిట్స్ అందించలేకపోయాయి. చిన్న ఐపిఒగా వచ్చిన ఈ కంపెనీ షేర్లను పొందేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు కూడా మక్కువ చూపారు. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 330 సార్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. డిసెంబరు 13 నుంచి 15 వరకు తెరచి ఉన్న ఐపిఒ శుక్రవారం లిస్ట్ అయింది. ఇదే క్రమంలో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 287.40 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. మార్కెట్లోకి వచ్చిన ఎస్ఎంఇ ఐపిఒ అయిన ద్రోణాచార్య గ్రే మార్కెట్లో విపరీతమైన బూమ్ కలిగి ఉంది. డిసెంబరు 23న లిస్టింగ్ సమయంలో స్టాక్ అసలు ఇష్యూ ధర రూ.54 ఉన్నప్పటికీ, 134శాతం లాభంతో స్టాక్ రూ.126 వద్ద స్టాక్ ఎక్ఛేంజీలో లిస్ట్ కావచ్చని ఇన్వెస్టర్లు అంచనావేశారు. ఇది గనుక జరిగితే తొలిరోజే లక్ష రూపాయలు పెట్టుబడులుపెట్టిన ఇన్వెస్టర్ల సంపద రెండింతలు అంటే రూ.2 లక్షలు అవుతుందని భావించారు. మార్కెట్లు ఈరోజు తీవ్ర నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ షేర్ మంచి పనితీరును కనబరిచింది.

## ఫోన్‌పే ఇకపై భారతీయ కంపెనీయే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** వాల్‌మార్ట్ అధీనంలోని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ తనలో భాగమైన ఫోన్‌పే యాజమాన్య విభజనను పూర్తిచేసింది. దీంతో ఇకపై ఈ రెండు సంస్థలూ విడివిడిగా తమ కార్యకలాపాలను కొనసాగించనున్నాయి. ఐపిఒకి సన్నాహాలు చేసుకుంటున్న ఫోన్‌పే వచ్చే యేడాది భారీ ఎత్తున నిధులను సమీకరించుకునే యోచనలో ఉంది. అదే జరిగితే భారత్‌లోనే అతిపెద్ద ఫిన్‌టెక్ అంకుర సంస్థగా అవతరించనుంది. యాజమాన్య విభజనవల్ల ఇరుకంపెనీల ఎంటర్‌ప్రైజ్ విలువ పెరిగి వాటాదారులకూ ప్రయోజనం చేకూరుతుందని సంయుక్త ప్రకటనలో ఫ్లిప్‌కార్ట్, ఫోన్ పే వెల్లడించాయి. తాజా విభజన ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం వాటాదారులుగా ఉన్న వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫ్లిప్‌కార్ట్ సింగపూర్, ఫోన్ పే సింగపూర్, ఫోన్‌పే ఇండియాలో నేరుగా వాటాలు కొనుగోలు చేశాయి. దీంతోఫోన్‌పే పూర్తిగా భారత్‌కు చెందిన దేశీయ కంపెనీగా అవతరించింది. అక్టోబర్‌లోనే ఈ సంస్థ తమ నమోదిత కార్యాలయాన్ని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించింది. ఫోన్‌పే ప్రస్తుతం నిధుల సమీకరణ కోసం మాతృసంస్థ వాల్‌మార్ట్ సహా జనరల్ అట్లాంటిక్, ఇతర వాటాదారులతో చర్చలు జరుపుతోంది. 700 మిలియన్ డాలర్ల నుంచి ఒక బిలియన్ డాలర్లు సమీకరించే యోచనలో ఉంది. ఇదే జరిగితే ఫోన్ పే విలువరెండింతలై 12బిలియన్ డాలర్లకుచేరుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భారత్‌లో రేజర్‌పే 7.5 బిలియన్ డాలర్ల అతిపెద్ద ఫిన్‌టెక్‌గా ఉంది. నిధుల సమీకరణలో ఫోన్‌పే విజయవంతమైతే విలువపరంగా రేజర్‌పేను అధిగమిస్తుంది. ఈ నిధులతో ఫోన్‌పే తమ కార్యకలాపాలను మరింత విస్తరించనుంది.

## ఎయిర్‌ఏసియా చీఫ్‌గా అలోక్ సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఎయిర్ ఇండియాలో కాస్ట్ ఎయిర్‌లైన్ సిఇఒగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సిఇఒ అలోక్ సింగ్ జనవరి 1 నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఎయిర్ ఇండియా ఎల్‌సిసిలో ఎయిర్‌ఏసియా ఇండియాతో పాటు ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి. ఎయిర్‌ఏసియా ఇండియా ప్రస్తుత సిఇఒ సునీల్ భాస్కరన్ ఇక నుంచి ఏవియేషన్ ట్రైనింగ్ అకాడమీకి నాయకత్వం వహిస్తారు. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియాఇండియా, విస్తారాకంపెనీలు టాటాగ్రూప్‌లో భాగం.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.